ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

మంగళవారము, జూలై 23, 2002

11శా. స. **VIII** స. వాల్యూం -- ***VII*** నంబరు -- 1

శకసంవత్సరము - 1924, శ్రావణం - 1

**TUESDAY, THE 23rd JULY, 2002**

**11 L.A. VIII S. VOL-- VII No. - 1**

***1- SRAVAN , 1924 - S.E.***

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| | | శ్రీ షాబాష్‌ఖాన్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

-------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

## ( ఎనిమిదవ సమావేశము : ఏడవరోజు )

## మంగళవారము, జూలై 23, 2002

## సభ ఉ. గం. 8 .30 ని. లకు సమావేశమైంది

## ( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

------

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
4. జీరో అవర్
5. అర్జీల సమర్పణ
6. సభాసమక్షంలో ఉంచిన పత్రములు
7. ప్రభుత్వ బిల్లు

    2002, ఇండియన్ స్టాంపు (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు

(ప్రవేశపెట్టబడినది)

8. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశములు

1. రాష్ట్రంలో వ్యవసాయ కార్మికులకు కనీసవేతనాల చెల్లింపు గురించి
2. రాష్ట్రంలో వెలుగు కార్యక్రమం అమలు గురించి

9. ప్రభుత్వ బిల్లు

1. 2002,ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త, ఉపలోకాయుక్త (రెండవ సవరణ) బిల్లు

(ఎల్.ఎ.బిల్లు 12/2002)

10. చట్టబద్ధ తీర్మానము

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ విద్యుచ్ఛక్తి సహకార సంఘాల (తాత్కాలిక నబంధనల)(సవరణ) బిల్లు

(ఎ.పి.ఆర్డినెన్సు నెం .3/2002)ను నిరాకరిస్తూ

11. ప్రభుత్వ బిల్లు

2. 2002, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ విద్యుచ్ఛక్తి సహకార సంఘాల (తాత్కాలిక నిబంధనలు) (సవరణ)బిల్లు

(ఎల్.ఎ.బిల్లు 13/2002)

12. చట్టబద్ధ తీర్మానము

2. 2002, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ (సవరణ) ఆర్డినెన్సు

(ఎ.పి.ఆర్డినెన్సు నెం . 5/2002)ను నిరాకరిస్తూ

13. ప్రభుత్వ బిల్లు

3. 2002, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ (సవరణ) బిల్లు

(ఎల్.ఎ.బిల్లు 14/2002)

## సభా కార్యక్రమము

( కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు మరియు భారతీయ జనతా పార్టీకి చెందిన గౌరవ సభ్యులు నిలబడి తాము ఇచ్చిన అడ్జోర్న్‌మెంట్ మోషన్స్‌పై మాట్లాడ ప్రయత్నించారు)

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి (మడకసిర):- అధ్యక్షా, రాష్ట్రంలో రోజు రోజుకూ అవినీతి జాడలు ఎక్కువవు తున్నాయి. తమ పనులు చేయించుకోవడానికి అధికారులను వాడు కుంటున్నారు.

SRI P. GOVARDHAN REDDY (Munugode): What is coming in the way of taking action? Why this Government is coming in the way of A.C.B. to take action against the corrupt officials.

SRI D. NAGENDER(Asifnagar): Ashok Gajapathi Raju Garu always talks about ethics. Let him react to this.

SRI P. GOVARDHAN REDDY: This Government is supporting the corrupt officials. That is the reason why they are not taking action against them.

డా. జి.చిన్నా రెడ్డి (వనపర్తి):- అధ్యక్షా, పారదర్శక ప్రభుత్వం అంటున్నారు. కానీ ఎక్కడా అది కనపడటం లేదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి (మలక్‌పేట):- అధ్యక్షా, రైతులకు ఇస్తున్న వన్ టైమ్ సెటిల్‌మ్మెంట్ గడువు ఈ నెల 27 వ తేదీతో పూర్తికానుంది. దానిని పొడిగించాలి.

( 'రైతుల యొక్క వన్ టైం సెటిల్మెంట్ గడువును పెంచాలి 'అంటూ బిజెపికి చెందిన సభ్యులు నినాదాలు ఇచ్చారు. )

డా. ఎమ్.వి.మైసూరా రెడ్డి (కమలాపురం):- అధ్యక్షా, మేము ఐఏఎస్, ఐపిఎస్ అధికారులకు సంబంధించి అడ్జోర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. మీరు దాని గురించి నిర్ణయం తీసుకునే ముందు మా వాదన కూడా వినాలి. రూల్ 67 ప్రకారం ....

MADAM SPEAKER: No, I will not allow you to go into the subject.

The notice of adjournment motion given by Dr. Y.S. Rajasekhar Reddy & Others and Sri Nomula Narasimhaiah & Others regarding corruption charges against certain I.A.S., I.P.S., I.F.S. and other senior officers and deliberately slowing down the Anti Corruption Bureau enquiry against these corrupt officials and utilising their services for the misdeeds by the Government has been disallowed.

The notice of adjournment motion given by Sri N. Indrasena Reddy and others regarding extension of six months time to the farmers to settle outstanding loans of cooperative banks has been disallowed.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :- రాష్ట్రంలో రైతులందరూ కరువుతో ఇబ్బంది పడుతున్నారు.

SRI P. GOVARDHAN REDDY: This is not good in parliamentary democracy.

SRI N. RAGHUVEERA REDDY: Why they are encouraging? What is their vested interest?

SRI K.R. SURESH REDDY (Balkonda): Let the Government react on the subject. Let us see what the Government says?

MADAM SPEAKER: If you want to discuss it please come in another form. I will allow you to discuss it.

SRI N. RAGHUVEERA REDDY: We want this to be discussed now.

MADAM SPEAKER: There are certain rules, which we have to follow.

ఉ.8.40

(అంతరాయం)

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, ఐఎఎస్, ఐపిఎస్ వాళ్ల మీద ప్రభుత్వానికి ఎందుకు ప్రేమ., జూబిల్లీ హిల్సు, బంజారా హిల్సులో 2,3 కోట్ల రూపాయలు పెట్టి బిల్డింగ్స్ కడుతున్నారు. ప్రభుత్వానికి కనపడడం లేదా?

(అంతరాయం)

శ్రీ ఎన్.వరదరాజుల రెడ్డి(ప్రొద్దుటూరు):అధ్యక్షా, ఐఎఎస్, ఐపిఎస్ వాళ్ల దగ్గర డబ్బు ఉన్నది

(అంతరాయం)

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: అధ్యక్షా, 35 సంవత్సరాలు వీళ్లు డబ్బు సంపాధించడానికి లైసన్సు ఉన్నదా? మూడు సంవత్సరాల నుంచి వీళ్లకు సంబంధించిన అవినీతి ఫైలుకి ముఖ్యమంత్రిగారు ఎందుకు అడ్డుపడుతున్నారు. ఇది చాలా తప్పు, మీరు ఇక్కడ నుంచి రాంగ్ సిగ్నల్సు పంపిస్తున్నారు.

(అంతరాయం)

శ్రీ డి. నాగేందర్: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు సర్‌ప్రయిజ్ విజిట్‌కు వెళ్లినప్పుడు అంగన్‌వాడీ వర్కర్సును, వి.ఎ.ఒ.లను, ఎ.ఎన్.ఎమ్‌లను సస్పెండు చేస్తారు. వీళ్ల మీద ఎందుకు ప్రేమ, వెస్టెడ్ ఇంటరెస్టు .

మేడమ్ స్పీకర్: ఇంకో ఫార్మ్‌లో రండి, నేను ఎలౌ చేస్తాను. ఈ రోజు 304లు పూర్తి చేసుకోండి, మీకొకటి అవకాశం వస్తుంది.

(అంతరాయం)

శ్రీ జె.రత్నాకరరావు(బుగ్గారం): అధ్యక్షా, ఐఎఎస్ ఆఫీసర్సు ఎంఎల్‌ఎలను లెక్కచేయరు, వీళ్లు దొంగలు.

(అంతరాయం)

SRI K.R. SURESH REDDY: Let the Government react to this.

శ్రీ ఎం .మారెప్ప(ఆలూరు): అధ్యక్షా, 500 రూపాయలకు పనిచేసే అంగన్‌వాడీ వర్కర్సును ముఖ్యమంత్రిగారు సస్పెండు చేస్తున్నారు. దున్నపోతు మీద వర్షం పడినట్లు ప్రభుత్వానికి ఉన్నది.

(అంతరాయం)

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: అధ్యక్షా, డిస్‌కషన్‌కు ఎలౌ చేయండి.

మేడమ్ స్పీకర్: ఇంకోఫార్మ్‌లో రండి ఈ రోజు 304లు పూర్తి అయితే రేపు నోటీస్ ఇచ్చినట్లయితే ఎలా చేయడం అవుతుంది. మీరు నోటీస్ ఇవ్వకుండా ఎట్లా మాట్లాడతారు అండీ.

(అంతరాయం)

9.30 అయితే నేను క్వొశ్చన్ అవర్ క్లోజ్ చేస్తాను.

SRI K.R. SURESH REDDY: I want to quote Rule 67.

MADAM SPEAKER: It is already mentioned by your Member.

SRI K.R. SURESH REDDY: I want to quote one part of Rule 67.

MADAM SPEAKER: I know about the Rule 67.

SRI K.R. SURESH REDDY: You are aware about Rule 67. If you see the last paragraph, it is stated like this. "Provided, that the Speaker may, if necessary, hear the Member concerned before refusing his consent under Rule 63 or holding the motion as not being in order:

Provided further that where the Speaker has refused his consent under Rule 63 or is of opinion that the motion proposed to be discussed is not in order he may, if he thinks it necessary, read the notice of motion and state the reasons for refusing consent or holding the motion as not being in order." మా అనుమానం ఏమిటి, మేము ఇచ్చిన ఎడ్జెర్నమెంటు మోషన్ ఆర్డర్‌లో వుందా? లేదా? అని తెలుసుకోడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఒకవేళ వుంటే దానిని ఎందుకు రిజక్టు చేస్తున్నారో తెలుసుకొనే ప్రయత్నం చేస్తున్నాము.

SRI P. ASHOK GAJAPATHI RAJU: I am on a Point of Order. I want to quote Rule 38 according to which unless the Speaker other wise directs, the first hour of every sitting shall available to the asking and answering of questions. గౌరవ సభ్యులు ఇచ్చిన ఎడ్జెర్నమెంటు మోషన్ నోటీసును తమరు డిస్ఎలౌ చేశారు.

ఉ.8.50

తమరు డిస్ఎలౌ చేసినప్పటికీ మా క్వశ్చన్ అవర్ పోయే విధంగా ప్రవర్తించటంతోపాటు వారు ఒక పాయింట్ ఆఫ్ ఆర్డర్ కూడా రూల్ 67 క్రింద రెయిజ్ చేశారు. తమరు డిస్ఎలౌ చేసిన తరువాత తమరిని ప్రశ్నించేవిధంగా, తమరి వైఖరిని ప్రశ్నించేవిధంగా వారి ప్రవర్తన ఉన్నది. మన దురదృష్టం ఏమంటే ఈరోజు ప్రతిపక్షంవారు, ప్రధాన ప్రతిపక్షంగా ఉన్నవారు క్వశ్చన్ అవర్ మాకు వద్దు, హౌస్‌లో మేము చెప్పిందే వేదమని దౌర్జన్యంగా ప్రవర్తిస్తున్నప్పుడు మాకు రక్షణ కల్పించవలసిన బాధ్యత మీపైన ఉన్నదని తెలియచేస్తున్నాను.

SRI K.R. SURESH REDDY: I would like to clarify. The Congress Party always has highest regard towards the Chair. We have never cast any aspersions on the Chair. The Revenue Minister says something against us. It is untrue. We have not said anything. The only point we would like to know is whether the Motion we had given is in order.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: స్పీకర్ మేడమ్, మేము ఒక ఎడ్‌జర్నమెంట్ మోషన్ ఇచ్చాము. ఎడ్‌జర్నమెంట్ మోషన్ ఆర్డర్ ప్రకారం ఉన్నది. మిమ్మల్ని ధిక్కరించాలనే ఉద్దేశ్యమే మాకు లేదు. ప్రొసీజర్ ప్రకారం అడుగుతున్నాము, రిక్వెస్ట్ చేస్తున్నాము. మా ఎడ్‌జర్నమెంట్ మోషన్ డిస్ఎలౌ అయినది కాబట్టి some other formలో రమ్మని తమరు అంటున్నారు.

మేడమ్ స్పీకర్: రూల్ 304, రూల్ 74 క్రింద చేపట్టే డిస్కషన్స్ సమయానికి పూర్తిచేస్తే అన్ని అంశాలు చర్చకు వస్తాయి. ఈ రోజు 304 టైమ్‌లోపల పూర్తిచేసుకుంటే tomorrow you will get it.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: గతంలో ఇదే విషయాన్ని సభలో చర్చించమని ప్రాధేయపడ్డాము, కనీసం టేబుల్ మీద పేర్లు పెట్టమని అడిగాము. నేడు పత్రికల్లో పుంఖానుపుంఖాలుగా వార్తలు వచ్చాయి కాబట్టి మంత్రిగారిని స్టేట్‌మెంట్ ఇవ్వమని చెప్పండి.

MADAM SPEAKER: If you come in another form, I will allow it.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: మేడమ్, ఎలా చేసినప్పటికీ సమయం లేదు కదా?

మేడమ్ స్పీకర్: రూల్ 304, రూల్ 74 టైమ్ ప్రకారం కంప్లీట్ చేసుకోగలిగితే సరిపోతుంది. నేనేమి చేయాలి? సభ్యులు కూడా కోఆపరేట్ చేయాలి కదా? Please co-operate with the Chair.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: ఈ నాలుగు రోజులలోపు ఒక స్టేట్‌మెంట్ ఇప్పించండి సరిపోతుంది.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: మేడమ్, స్టేట్‌మెంట్ ఇప్పించండి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు(నరసన్నపేట): వాళ్లు తేళు కుట్టిన దొంగల్లాగా ఎందుకు కూర్చుంటున్నారో నాకు అర్థంకావటంలేదు.

SRI Y. RAMAKRISHNUDU: Madam, literally speaking the Adjournment Motion has been dis-allowed. So, they have no right to raise any point of order. Even otherwise, the Question Hour is yet to start. During Question Hour also, no point of order can be raised. They have several opportunities to come in different forms. They could raise in Zero Hour also. The Government will then come forward.

మేడమ్ స్పీకర్: దీనిపైన స్టేట్‌మెంట్ ఇస్తారో, లేదో చెప్పండి.

SRI Y. RAMAKRISHNUDU: Let them come in some other form.

MADAM SPEAKER: Now Question Number 4551-H, Minister for Backward Classes.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి: స్టేట్‌మెంట్ ఇస్తారా, లేదా అని మీరే అడిగారు. వారు దానికి సమాధానం చెప్పలేదు.

మేడమ్ స్పీకర్: వారు సమాధానం చెప్పారు, మీరు వినలేదు. అందుకే సమాధానం వినమని చెబుతాను. Now Question Number 4551-H, Minister for Backward Classes.

(ఈ సందర్భంగా కాంగ్రెస్ శాసనసభ్యుల నుండి 'నో, నో' )

MADAM SPEAKER: If you don't want Question Hour,.............

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: జీరో అవర్‌లో రిప్లై ఇవ్వమని చెప్పండి.

మేడమ్ స్పీకర్: జీరో అవర్‌లో ఎట్లా ఇస్తారండీ? What is the intention of the Zero Hour? You come in another form, I will allow you to discuss.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: లేదంటే స్పెషల్ మెన్షన్ క్రింద ఇవ్వండి.

మేడమ్ స్పీకర్: నోటీస్ ఇవ్వండి, I will allow it.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి: డిస్కషన్‌కు రాదు మేడమ్.

మేడమ్ స్పీకర్: డిస్కషన్‌కు రాదని మీరు ఎట్లా చెబుతారండీ? I will allow you to discuss, if you come in another form. Now Question Number 4551-H, Minister for Backward Classes.

శ్రీ ఎన్. నరసింహారావు: అధ్యక్షా, మొదటి ప్రశ్నకు సమాధానం శ్రీకాకుళం జిల్లానుండి చాలా తకువ్కనుంది....... ............

(అంతరాయం)

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి(పులివెందుల): ఈరోజు ఇచ్చిన ఎడ్‌జర్న్‌మెంట్ మోషన్‌పైన ప్రభుత్వానికి ఎటువంటి సదుద్దేశ్యం ఉన్నట్లు కన్పించటంలేదు. 50, 60 మంది సీనియర్ ఆఫీసర్స్‌పైన కొన్ని సంవత్సరాలుగా ఎన్నో అవినీతి ఆరోపణలు వస్తూన్నాయి. వాటిగురించి మేము అసెంబ్లీలో రెయిజ్ చేస్తున్నాము, పత్రికల్లో పుంఖానుపుంఖాలుగా వార్తలు వస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకుండా స్టేట్‌మెంట్ ఇవ్వమంటే ఇవ్వకపోవటాన్ని కాంగ్రెస్‌పార్టీ నిరసిస్తూ వాకౌట్ చేస్తున్నది.

(ఈ సందర్భంగా కాంగ్రెస్ శాసనసభ్యులు సభనుండి వాకౌట్ చేశారు)

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: ఈనాడు కరువు కోరల్లో రాష్ట్రంలోని రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. దానికి తోడు రాష్ట్ర సహకారబ్యాంకువారు వచ్చి వసూళ్లు చేస్తున్నారు. వన్‌టైమ్ సెటిల్‌మెంట్‌కు అవకాశం కల్పించాలని, పోస్ట్‌పోన్ చేయాలని, దానిగురించి చర్చించాలని మేము చెబుతున్నాము. ప్రభుత్వం ఈ విషయమై స్టేట్‌మెంట్ ఇవ్వటానికి, చర్చించటానికి ముందుకురావటంలేదు. ఆ విషయమై మేము ప్రొటెస్ట్ చేస్తూ కూర్చుంటున్నాము.

SRI P. ASHOK GAJAPATHI RAJU: I want to make a submission to the Chair. Parliamentary Practices do not envisage an element of surprise. Here the rule 38 was violated. The inviolability of Question Hour is one angle. The next angle is that the Government is very keen of rooting out dis-honesty. దాంట్లో రెండవ ఆలోచనే ఉత్పన్నం కాదు. If they come in some other form, Government can answer. This type of protest puts everybody in dis-advantageous position. Holding the House to ransom for the sake of publicity and black-mail is incorrect. These are un-parliamentary things.

శ్రీ నోముల నరసింహయ్య(నక్రెకల్): పబ్లిసిటికోసం, మరొకదానికోసం కాదుగాని, తమరిద్వారా ప్రభుత్వానికి ఒక విషయం మనవిచేయదలచాను. ప్రభుత్వ నోటీసుకు రానప్పుడు ఒకమాట అనుకోవచ్చు. కాని పత్రికల్లో వచ్చింది, అనేక విషయాలు వచ్చాయి. ఏ విషయమైనా మీరు చర్చించగలిగినప్పుడే అది సత్పరిపాలన అవుతుంది, గుడ్ గవర్నెన్స్ వస్తుంది. అందుకు ప్రభుత్వం సిద్ధంగా లేనందుకు నిరసనగా ప్రొటెస్ట్ తెలియచేస్తూ వాకౌట్ చేస్తున్నాను.

(ఈ సందర్భంగా సి.పి.ఐ. (ఎం) శాసనసభ్యులు సభనుండి వాకౌట్ చేశారు)

MADAM SPEAKER: Now, Question Number 4551-H, Minister for Backward Classes. After 9.30 I will not allow single supplementaries also.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### మత్స్యకారులకు గ్రూపు ఇన్సూరెన్స్

ప్రశ్న నెం.51 (4551–హెచ్)

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి, సర్వశ్రీ ధర్మాన ప్రసాదరావు, ఎం. వెంకట రమణారావు(కూచినపూడి) – గౌరవనీయులైన వెనుకబడిన తరగతులు, మత్స్య పరిశ్రమల శాఖామంత్రిగారూ, దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) చాలామంది మత్స్యకారులు వారి జీవనాధారం కోసం శ్రీకాకుళం జిల్లానుండి గుజరాత్‌కు వలసవెళ్లిన మాట వాస్తవమేనా?
ఆ) ఆవిధంగా వలసవెళ్లిన కొంతమంది మత్స్యకారులు చేపలుపడుతూ చనిపోయిన మాట వాస్తవమేనా?
ఇ) వారికి ఏదేని గ్రూపు ఇన్సూరెన్స్ లేదను విషయం, ప్రభుత్వం వారికి ఎట్టి ఎక్స్‌గ్రేషియాను చెల్లించలేదను విషయం వాస్తవమేనా?
ఈ) అయినచో, అట్టి కేసులు పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి వచ్చాయా?
ఉ) అందుకు సంబంధించి తీసుకుంటున్న చర్యలేవి?

**వెనుకబడిన తరగతులు, మత్స్య పరిశ్రమల శాఖామంత్రి (శ్రీ ఎస్. నరసింహారావు):**

అ) శ్రీకాకుళం జిల్లానుండి చాలా తక్కువమంది మత్స్యకారులు వారి జీవనాధారం కోసం గుజరాత్ తీరప్రాంతానికి వలసిపోయినట్లు తెలియవచ్చింది.
ఆ) వలస వెళ్లినవారిలో సుమారు 35 మంది కనపడకుండాపోయినట్లు / చనిపోయినట్లు తెలియవచ్చింది.
ఇ) లేదండీ. వారికి భీమా వర్తింపుచేయడమైనది. ఇన్సూరెన్స్ కంపెనీకి పంపిన 6 కేసులలో 5 కేసులను వారు ఇదివరకే పరిష్కారం చేశారు.
ఈ) అవునండీ.
ఉ) జి.ఎ.ఇ. పథకం క్రింద ఆర్థిక సహాయాన్ని అందచేయటానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది.

ఉ.9.00

శ్రీ ధర్మాన ప్రసాద రావు: అధ్యక్షా, 1999 నుండి 2001 వరకు మత్స్యకారుల సంక్షేమ సంఘ నాయకులు మానవ హక్కుల కమీషన్ కు చేసిన విజ్ఞాపనల మేరకు ఇది బయటకు వచ్చింది. శ్రీకాకుళం జిల్లాలో ఐదు వేల మంది, రాష్ట్రంలో 50 వేల మంది మత్స్యకారులుప్రతి సంవత్సరం ......

మేడమ్ స్పీకర్: ప్రశ్న అడగండి. ఇప్పటికే అరగంట పూర్తయింది.

శ్రీ ధర్మాన ప్రసాద రావు: అధ్యక్షా, ఇది ఇంత కాలం అవినీతి అధికారుల మధ్య నలిగిపోయింది. చాలా కాలం తరువాత ఈ ప్రశ్న వచ్చింది. కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వం క్లియర్‌గా కన్విన్స్ కావలసిన అవసరముంది. శ్రీకాకుళం జిల్లా నుండి గుజరాత్ రాష్ట్రానికి చేపల వేటకు వెళ్లిన మత్స్యకారులు చాలమంది చనిపోవడం జరిగింది. అక్కడ చనిపోయిన వారికి అక్కడేదహన సంస్కారాలు జరపడం వల్ల వారి తరఫున కనీసం అడిగేవారు కూడా లేరు. కాబట్టి మీరు రెవిన్యూ అధికారులను అక్కడికి పంపి గత ఏడెనిమిది సంవత్సరాలుగా అక్కడికి వెళ్లి చనిపోయిన వారి గురించి ఎంక్వయిరీ చేయించి వారికి ఎక్స్‌గ్రేషియా చెల్లించే ఏర్పాటు చేయాలని ఏన్ని సార్లు ప్రభుత్వానికి విన్నవించినా స్పందన లేదు.....

శ్రీ కె.అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం): మేడమ్ స్పీకర్, శ్రీకాకుళం జిల్లా నుండి చాలామంది మత్స్య కార్మిక సోదరులు ఇతరరాష్ట్రాలకుచేపల వేటకు వెళ్లి తుఫానుల బారిన పడి చనిపోతున్నారు. వారికి ఆర్థిక సహాయం అందాలంటే డెత్ సర్టిఫికెట్ కావలసివుంటుంది. వారు చనిపోయినట్లు నిర్ధారణ కానందువల్ల గత ఐదారు సంవత్సరాల నుండి వారికి అందవలసిన ఆర్థిక సహాయం అందడం లేదు. కాబట్టి వారికి డెత్ సర్టిఫికెట్లు అందించడంతో పాటు తగిన ఆర్థిక సహాయం కూడా అందేవిధంగా ప్రభుత్వం తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అదేవిధంగా శ్రీకాకుళం జిల్లాలో దాదాపు 200 కిలోమీటర్ల తీరప్రాంతముంది. అక్కడ తుఫానులు తదితర ప్రకృతివైపరీత్యాలు జరిగినప్పుడు తలదాచుకోడానికి వీలుగా మత్స్యకారుల కోసం బెర్తింగ్ స్టేషన్స్ కాని మినీ హార్బర్స్ కాని లేవు. దానివల్ల వాళ్లు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి వాటి విషయంలో శ్రద్ధ తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె.హరిబాబు(విశాఖపట్నం): రాష్ట్రంలోని మత్స్యకారులు మ నరాష్ట్రంలో కాని ఇతర రాష్ట్రాలలో కాని సముద్రంలో చేపల వేటకు వెళ్లినప్పుడు తుఫానులు, వరదలు లాంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు మరణించడం సంభవిస్తుంది. అలాంటి సందర్భాలలో వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరి50 శాతం చొప్పున భరించి రు.50 వేలు ఇన్సూరెన్ క్రింద చెల్లించడం జరుగుతుంది. అలా కాకుండా ఈ రోజున ఎల్.ఐ.సి. వారు కేవలం వంద రూపాయల అతి తక్కువ ప్రీమియంతో జనశ్రీ భీమా పథకాన్ని అమలు చేస్తున్నది. ఇందులో యాక్సిడెంటల్ మరణాలకు గాని, సహజమరణాలకు గాని లేదా ప్రకృతివైపరీత్యాల వల్ల మరణం సంభవించినా వ్యాధులవల్ల మరణించినా ఆర్థిక సహాయ లభిస్తుంది కాబట్టి దీనిని మన రాష్ట్రంలోని మత్స్యకారులకు అమలు చేసే విషయాన్ని ప్రభుత్వం ఆలోచిస్తుందా అని అడుగుతున్నాను.

శ్రీ ఎన్.నరసింహారావు: అధ్యక్షా, గౌ.సభ్యులు ప్రసాద రావు గారు మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో ఐదు వేల మంది, రాష్ట్రంలో మొత్తం 50 వేల మంది మత్స్యకార్మికులు గుజరాత్ రాష్ట్రంలోని సముద్ర తీర ప్రాంతాలకు చేపల వేటకు వెళ్లి మరణించారని చెప్పారు. అది కరెక్ట్ కాదు. ఇక్కడ మేము 2000 సంవత్సరలో ఇక్కడ వున్నటువంటి ఫిషింగ్‌సొసైటీల ద్వారాను, పేపర్లలో వచ్చిన వార్తల ఆధారంగాను 12.11.2000 నాడు ఒక టీమ్‌ను గుజరాత్ పంపించి ఎంక్వయిరీ చేయించడం జరిగింది. అందులో తేలిన విషయాల ప్ర కారం శ్రీకాకుళం జిల్లా నుండి మరియు మొత్తం ఆంధ్ర రాష్ట్రం నుండి చేపలవేటకు వెళ్లి అక్కడ చనిపోయినవారి వివరాలు బయటికి తీస్తే 1987లో ఒకరు చనిపోవడం జరిగింది. అదేవిధంగా 1991లో ఒకరు, 1993లో కూడా ఒకరు, 1994లో తొమ్మిది మంది, 1996లో ఐదు మంది, 1997లో ఆరుగురు, 1998లో ముగ్గురు, 2000లో ఐదుగురు, 2001లో ముగ్గురు ఈవిధంగా మొత్తం 35 మంది చనిపోవడం జరిగింది. అక్కడున్న పరిస్థితులను చూసినట్లయితే మృ తులతరఫున క్లెయిము చేయడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. ఎంతో ప్రయత్నించిన మీదట కేవలం తొమ్మిదిమంది క్లెయిమ్స్ సెటిల్‌మెంట్లకు మాత్రం ముందుకు రావడం జరిగింది. అందులో ఎచ్చర్ల మండలం నుండి ఆరు క్లెయిములు, గార మండలం నుండి మూడు క్లెయిములు వచ్చాయి. ఏడుగురికి సంబంధించి ఎమ్.ఆర్.ఓ.ల వద్ద లీగల్‌హేర్ సర్టిఫికెట్లు

అందవలసివున్నది. గుజరాత్‌లో ముగ్గురిని గుర్తించడం జరిగింది. ఇద్దరు తిరిగి వస్తూ రైలు ప్రమాదంలో మరణించడం జరిగింది.అందులో ఎఫ్.ఐ.ఆర్.పెట్టిన కేసులు నాలుగున్నాయి. మన రాష్ట్రంలోని మత్స్యకారులు ఇతర రాష్ట్రాలకు చేపలవేటకు వెళ్లకుండా ఇక్కడే ఫిషింగ్ యాక్టివిటీని పెంచడానికి చర్యలు తీసుకోవడం జరిగింది. పది కోట్ల రూపాయలతో కోస్టల్ ఏరియాలోమరైన్ ఫిషింగ్‌ను అభివృద్ధి చేయడం జరుగుతోంది. అందులో గత మూడు సంవత్సరాల నుండి రెండు కోట్ల రూపాయలతో శ్రీకాకుళం జిల్లాలో ఇన్‌పుట్స్ ఏర్పాటు చేయడం జరిగింది. గౌ.సభ్యులు అచ్చన్నాయుడు గారు చెప్పినట్లు 200 కిలోమీటర్ల తీరప్రాంతముంది కాబట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి బారువా, మంచినీళ్లపేట మరియు కళింగపట్నంలలో మూడు జెట్టీలు ఏర్పాటు చేయడానికి కేంద్రప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగింది. అదేవిధంగా సముద్రంలో వేటకు వెళ్లిన వారు ప్రమాదవశాత్తు చనిపోతే ఇన్సూరెన్స్ నార్మ్స్ ప్రకారం వెంటనే క్లెయిమ్ అప్లై చేసుకోవలసివుంటుంది. ఏడు అలా అప్లై చేయని పక్షంలో సెటిల్‌మెంట్ కొరకు ఏడుసంవత్సరముల వరకు అగవలసివస్తున్నది కాబట్టి దానిని సడలించి తొందరగా ఇవ్వడానికి వారితో సంప్రదింపులు జరపడం జరుగుతున్నది. గౌ.సభ్యులు హరిబాబు గారు చెప్పినటుమరణించిన మత్స్యకారులకు చెల్లించే ఇన్సూరెన్స్ మొత్తం రు.35 వేలు మాత్రమే వుండగా గౌ.ముఖ్యమంత్రి గారు రెండు సంవత్సరాల క్రితం కేంద్రప్రభుత్వంతో మాట్లాడి దానిని రు.50 వేలుగా మార్పించి ఆ మేరకు ప్రీమియం మొత్తాన్ని రాష్ట్రంలోని మొత్తం లక్షా 30 వేల మత్స్యకారుల కోసం కట్టడం జరిగింది. వారు చెప్పినవిధంగా జీవనశ్రీ బీమా పథకానికి సంబంధించిన ప్రీమియంను వాళ్లే సొంతంగా కట్టుకునేవిధంగానో లేకపోతే వారు పనిచేస్తున్న యజమాని ద్వారానో కట్టించేవిధంగానో వారిని మోటివేట్ చేయడానికి ప్రయత్నం చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

ఉ. 9.10

శ్రీ ధర్మాన ప్రసాదరావు: ఒక పథకం ప్రారంభించినప్పుడు గ్రౌండ్ లెవెల్‌లో ఉన్న ఆబ్జెక్టుకు వెళితే సంతోషం . పథకం బాగుంది. 1994లో 9మంది, 1995లో 6 మంది చనిపోయి, ఏడెనిమిది సంవత్సరాలైనా వారికి ఏమి అందలేదు. ఫిషరీస్ వారు ఇది కూడా చేయకుంటే ఎలా? స్పెసిఫిక్‌గా ఎప్పుడు ఇస్తారో డేట్ చెప్పండి. శాసన సభలో ఇటువంటివి రావడం చాలా అరుదు. వచ్చినప్పుడు వీటికి సరైన సమాధానం రాకపోతే వీరి గతి ఏమిటి?

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ(శ్రీకాకుళం): లోకల్‌గా చనిపోయినప్పుడు వెంటనే సెటిల్ చేస్తున్నారు. బయట జరిగినప్పుడు లీగల్ గా కొన్ని కాంప్లికేషన్స్ వస్తున్నాయి. ఒక మనిషి ఏడు సంవత్సరాలు కనపడకుండా ఉంటే చనిపోయినట్టుగా భావించడం ఉంటుంది. కాబట్టి ప్రొసిజర్‌ను లిబరలైజ్ చేసి వారికి సహాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్.నర్సింహరావు: ఇన్‌స్యూరెన్సు వారి పథకంలో ఎవిడెన్సు యాక్టు ఉంది. దాని ద్వారా బాడీ దొరకక పోతే ఏడు సంవత్సరాల కంటే ముందు క్లెయిమ్ చేసే అర్హత లేదు. దానిని మార్చమని మేము కూడా చెబుతున్నాము. రెవిన్యూ వారి ద్వారా కాని, కలెక్టరు ద్వారా గ్యారంటీ తీసుకొని ఇన్‌స్యూరెన్సు ఇవ్వడం కాని, బ్యాంకులో డిపాజిట్ చేసి ఏడు సంవత్సరాల తరువాత డబ్బు డబుల్ అయిన తరువాత ఇవ్వాలనే ప్రయత్నం చేస్తున్నాము. 35 కేసులలో పదకొండు కేసులకు సంబందించి సెటిల్ చేశాము. మిగిలిన వారు నార్మ్స్ ప్రకారం, అప్లికేషన్సు అన్నీ పూర్తి చేస్తే వెంటనే ఇప్పించడానికి మా వంతు ప్రయత్నం చేస్తామని తెలియ చేస్తున్నాను.

మేడమ్ స్పీకర్: 52(4554) ప్రశ్నను సభ్యుల కోరిక మేరకు వాయిదా వేస్తున్నాను.

## హైదరాబాద్, ఫీల్‌ఖానా, దర్గా హజరత్ ధమోల్ షాకు చెందిన ఆస్థి దురాక్రమణ

ప్రశ్న నెం . 53 (4551-పి)

శ్రీ అసదుద్దీన్ ఒవైసీ (చార్మినార్)- గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి మరియు మైనారిటీల శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియ చేస్తారా?

అ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్‌బోర్డు, హైదరాబాదులోని దర్గా, హజరత్ ధామెల్‌షా, ఫీల్‌ఖానా, బేగంబజార్‌లో ఉన్న దుకాణాలను తే.9.5.1985 న నెం .19-ఎ గెజిట్ ద్వారా కౌలుదార్లకు ఇచ్చివేసిన మాట నిజమేనా?
ఆ) శ్రీ దస్తగిరి పాషా అనే అతను కొన్ని విద్రోహ శక్తులతో కుమ్మక్కై రు.45లక్షలు విలువ గల ఈ ఆస్తిని అమ్మివేయడానికి పన్నాగం పన్నిన విషయం కూడా నిజమేనా?
ఇ) ఈ వ్యక్తి చట్ట వ్యతిరేకంగా ఆస్తిని కాజేయాలని అనుకుంటున్నాడని వక్ఫ్ బోర్డు ప్రధాన కార్యనిర్వహణ అధికారి ఎప్పటికప్పుడు ప్రకటించిన మాట కూడా నిజమేనా?
ఈ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి మరియు మైనారిటీల శాఖా మంత్రి (శ్రీ ఎస్.ఎమ్.డి.ఫరూఖ్)**

అ) లేదండీ.
ఆ) అవునండీ.
ఇ) అవునండీ.
ఈ) సివిల్ కోర్టు, వక్ఫ్ ట్రిబ్యునల్‌లోను కేసులను దాఖలు చేయడం జరిగింది. అవి విచారణలో ఉన్నాయి.

جناب سید سجاد- فیل خانہ بیگم بازار کے پاس جو درگاہ ہے اس درگاہ کی جو زمین ہے یہ زمین وقف بورڈ کی نہیں ہوتی کہہ کر وقف بورڈ نے N.O.C. جاری کیا- جو بھی Cheif Executive Officer نے N.O.C. جاری کیا ہے اس کے خلاف آپ کیا کاروائی کر رہے ہیں- وہاں کا متولی اس جائیداد کو فروخت کر رہا ہے- سٹی سیول کورٹ نے اپنے فیصلے میں واضح طور پر کہہ دیا ہے کہ یہ زمین وقف بورڈ کی ہے- میں منسٹر صاحب سے یہ پوچھنا چاہتا ہوں کہ ان 8 ملگیوں کا کرایہ کون وصول کر رہے ہیں- وقف بورڈ میں بہت دھاندلیاں ہو رہی ہیں اس تعلق سے منسٹر صاحب کیا کاروائی کر رہے ہیں-

جناب این محمد فاروق-یہ بات بلکل صحیح ہے کہ متولی کے انتقال کے بعد ان کا لڑکا اس جائیداد کی دیکھ بھال کر رہا تھا- دیکھ بھال کرتے ہوئے یہ کہہ رہا تھا کہ یہ جائیداد میرے باپ دادا کی ہے اس لئے میں اس جائیداد کو فروخت کر رہا ہوں- وقف بورڈ نے اس جائیداد کو فروخت ہونے سے روک دیا ہے- اس درگاہ کے تحت 8ملگیات ہیں-اس تعلق سے مقدمات ٹریبنل اور ہائی کورٹ میں چل رہے ہیں اور یہ جائیداد وقف بورڈ کی ہے-

## సచివాలయం ముందు గల ఫ్లై ఓవర్ బ్రిడ్జిని పూర్తి చేయుట

ప్రశ్న నెం . 54 (4913)

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డి, శ్రీ జె.సి.దివాకర్ రెడ్డి (తాడిపత్రి)– గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన శాఖామంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) ప్రభుత్వం, సచివాలయం ముందు ఫ్లై ఓవర్సు నిర్మిస్తున్న విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, లోయర్ ట్యాంక్‌బండ్ రోడ్డుపై ఫ్లై ఓవర్‌ను నిర్మించిన కారణంగా అత్యధిక జనాభాకు ప్రమాదమని సిటిజన్స్ వెల్ఫేర్ సొసైటీ (సీనియర్ సిటిజన్స్ రిజిస్టరు సంస్థ) సభ్యులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారా?
ఇ) అయితే ఈ విషయమై ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

**మున్సిపల్ పరిపాలనా శాఖా మంత్రి (శ్రీ ఎన్.ఎమ్.డి.ఫరూఖ్)**

అ)అవునండీ.
ఆ)అవునండీ.
ఇ) ఫ్లై ఓవర్‌ను నిర్మించడం వల్ల ట్యాంక్‌బండ్, రిటైనింగ్ వాల్ భద్రత విషయమై సిడిఒ, చీఫ్ ఇంజనీర్ ద్వారా హుడా పరీక్ష జరిపించింది. ఫ్లై ఓవర్లు నిర్మించడం వల్ల ట్యాంక్‌బండ్ భద్రతకు ఎలాంటి నష్టం వాటిల్లదని ఆయన అభిప్రాయపడ్డారు.

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డిః మేడమ్ స్పీకర్, మన రాష్ట్రంలో చాలా ఫ్లైఓవర్స్ నిర్మాణం చేశారు. వాటిలో సెక్రటేరియట్ ఎదురుగా ఉన్నది అతి ముఖ్యమైనది. అది రాష్ట్రాన్ని పరిపాలించే వ్యక్తుల ముందు ఉంది. దాని నిర్మాణం మధ్యలో ఎందుకు ఆపారు? దాని ఒరిజినల్ ప్లాన్ ఏమిటి? ఎందుకు డైవర్ట్ చేశారు? గతంలో ట్యాంక్‌బండ్ మీద విగ్రహాలు ఏర్పాటు చేసేటప్పుడు రిటైనింగ్ వాల్ కన్‌స్ట్రక్ట్ చేసేటప్పుడు నారం కృష్ణారావుగారు, పీపుల్ సిటిజన్స్ వెల్ఫేర్ సొసైటీ నుండి అభ్యంతరాలు లేవనెత్తితే శ్రీనివాసరావుగారు, గోపాలరావుగారితో ఒక కమిటీ వేశారు. ఆ రిపోర్టులో ఏమి ఉంది? దానిలో ట్యాంక్ తెగిపోతుందన్నప్పుడు హుడా ఛీఫ్ ఇంజనీర్, సిడిఓగారు తీసుకున్న చర్యలు ఏమిటి? సూచనలు ఏమిటి? మొన్ననే ఒక చర్చ జరుగుతున్నప్పుడు తెలుగుదేశం సభ్యుడు మాట్లాడుతూ సిఎల్‌పి లీడర్‌గారు తెలుగుతల్లి ఫ్లై ఓవర్‌ను ప్రత్యేకంగా ప్రస్తావిస్తున్నారు. ఆయన మాట్లాడుతూ అక్కడ ఎప్పుడు కూర్చుందామనే ఆలోచనతో వారు ప్రస్తావిస్తున్నారా? అని అన్నారు. అక్కడే మంత్రులు, ముఖ్యమంత్రులు కూర్చుంటున్నారు. వారెందుకు దాని గురించి నిర్ణయం తీసుకోలేదు? ప్లాన్ చేసేటప్పుడు ఈ ఇబ్బందులున్నాయని ఎందుకు నిర్ణయం తీసుకోలేదు? అది ఒక పార్కింగ్ ఫ్లై ఓవర్ అయింది. స్పీకర్‌గారి అనుమతితో విదేశి యాత్రలకు వెళ్లమంటే, ప్రజల డబ్బు దుర్వినియోగం కాకూడదని అక్కడ చాలా క్షుణ్ణంగా పరిశీలన చేశాము. బ్యాంకాక్‌లో నాలుగు అంతస్తుల ఫ్లై ఓవర్ చూశాము. పార్లమెంట్ భవనం ఎదురుగా రోడ్డు మీద ప్రయాణం చేయాలంటే నత్తనడక నడవాలి. మన దగ్గర కూడా అలాగే ఖాళీగా ఉన్నాయి. డిజైన్స్‌లో ఏమి లోపం ఉంది? ఈ ఫ్లై ఓవర్స్‌ను ఎప్పటి లోగా పూర్తి చేస్తారు?

శ్రీ ఎన్.ఎమ్.డి.ఫరూక్ః గౌరవ సభ్యులు చెప్పినట్లుగా 9 ఫ్లై ఓవర్స్ హైదరాబాదులో ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకోవడం జరిగింది. తెలుగుతల్లి విగ్రహం దగ్గర ఫ్లై ఓవర్ ఏర్పాటు చేయాలని అనుకోవడం జరిగింది. టెండర్ కమిటీ, టెక్నికల్ కమిటీ, ఆర్ఇసి – వరంగల్ వారితో సంప్రదించి కొన్ని సూచనలు తీసుకోవడం జరిగింది. టెక్నికల్ రిపోర్టు కూడా తీసుకోవడం జరిగింది. దాదాపు కిలోమీటరు పొడవు, పద్నాలుగు మీటర్ల వెడల్పుతో రు.9కోట్లతో ఏర్పాటు

చేయాలని అనుకున్నాము. అక్కడ అంబేద్కర్ విగ్రహం ఉందని, అది డిస్టర్బ్ కాకుండా చేయాలని, లోయర్‌ట్యాంక్‌బండ్‌కు తీసుకువెళ్లాలని అనుకున్నాము. ఎన్‌టిఆర్‌గారు ఉన్నప్పుడు ట్యాంక్‌బండ్‌ను వెడల్పు చేసి విగ్రహాలు పెట్టిన మాట వాస్తవమే. వారు చెప్పినట్లుగా ట్యాంక్‌బండ్ ప్రక్కనే ఉంది. ఎఫెక్ట్ అవుతుందని వారు చెప్పడం జరిగింది. సాగునీటి పారుదల, చీఫ్ ఇంజనీర్, టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్ కాని వారు చెప్పినట్లుగా వెల్ఫేర్ సొసైటీల వారు కూడా హైకోర్టుకు వెళ్లారు. అక్కడ రిట్‌పిటిషన్ కొట్టివేయడం జరిగింది. దాదాపు అది 80 శాతం పూర్తి అయింది. మిగిలిన 20 శాతం నవంబర్ లోపల పూర్తి చేస్తామని తెలియచేస్తున్నాము.

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డిః అధ్యక్షా, ఈ ఫ్లై ఓవర్ నిర్మాణం చేసే ముందు ఈ సూచనలు తీసుకోకుండా, సగం నిర్మాణం చేసి, మధ్యలో ఆపివేశారు. ముందు మీకు ఆలోచన రాలేదా? విగ్రహాలు స్థాపించేటప్పుడు ఒక అభ్యంతరం వచ్చింది. అది హైకోర్టులో కొట్టివేసినా, సుప్రీంకోర్టులో పెండింగులో ఉంది. అభ్యంతరాలు పెట్టిన వారు సామాన్యులు కారు. వారు ప్రభుత్వానికి సలహాలు ఇచ్చే వారు కదా. అటువంటి వ్యక్తులు అభ్యంతరం పెట్టినప్పుడు ఇవన్నీ క్షుణ్ణంగా పరిశీలించకుండా మొదలు పెట్టడం వల్ల ఈ సమస్య వచ్చింది. దానికి జవాబు చెప్పమని కోరుతున్నాము.

శ్రీ జె.సి.దివాకర్ రెడ్డిః అధ్యక్షా, ఇవాళ సిటీలో వెహికిల్స్ రద్దీ బాగా పెరిగిపోతుంది. ప్రతి సంవత్సరం ఒక లక్ష యాడ్ అవుతున్నాయి. కాని తగ్గడం లేదు. ఈ పరిస్థితులలో దేశం అంతా కూడా ఫోర్ లైన్ రోడ్స్ ఉండాలని ప్లాన్ చేస్తే , సిటీలో టు లైన్ ఫ్లై ఓవర్స్ కట్టడం వల్ల ఏమి ఉపయోగం? ఎప్పుడు కావాలంటే అప్పుడు వెడల్పు చేయడానికి ఏమైనా అవకాశం , యంత్రాంగం, మెషినరీ ఏమైనా ఉందా? రు.9కోట్లు అంటే చాలా తక్కువనా? ముఖ్యమంత్రిగారు ఈ డిజైన్ సరిగా లేదని చెప్పారు.
ఉ 9.20

ట్రాఫిక్ ఎక్కువ అయింది కాబట్టి మళ్లీ దాన్ని వెడల్పు చేయడానికి ఏమైనా అవకాశం వుందా? ఈ ఫ్లైఓవర్లు కట్టి రెండు మూడు సంవత్సరాలైనా ట్రాఫిక్ పెరగడంతో చాలా ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. వాహనాలు పూర్తిగా ఆ ఫ్లైఓవర్ల మీద పోవడం లేదు, క్రింద కూడా పోతున్న పరిస్థితి వుంది. హైదరాబాదు సిటీలో కట్టిన ఫ్లైఓవర్లు అన్నీ కూడా కంజెస్టెడ్‌గా మారాయి కావున వాటిని వెడల్పు చేస్తారా? ట్రాఫిక్ చాలా ఎక్కువైంది, అవసరమైతే మరింత డబ్బు ఖర్చు చేసి వాటిని వెడల్పు చేసే ప్రతిపాదన ఏమైనా వుందా? దయచేసి మంత్రిగారు తెలియజేయాలని కోరుతున్నాను.

డా.కె.లక్ష్మణ్(ముషీరాబాద్)ః అధ్యక్షా, ఒర్జినల్‌గా తెలుగుతల్లి ఫ్లైఓవర్ బషీర్‌బాగ్ వైపు వెళ్ల వలసివుంది. కాని ఏ కారణాల చేతనో దాన్ని లోయర్ ట్యాంక్ బండ్ వైపు మళ్లించారు. దానికి కారణమేమిటో మంత్రిగారు స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను. లోయర్ ట్యాంక్ బండ్ వైపు డ్రాప్ చేస్తే, అక్కడ సర్వీసు రోడ్డుకు ఎంత వదలుతున్నారు? దాని వల్ల అక్కడ ఇళ్లకు ఇబ్బంది కలుగుతోంది. వారికి ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం ఏమి పునరావాస చర్యలు తీసుకుంటోందో మంత్రిగారు స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్.ఎండి. ఫరూక్ః అధ్యక్షా, ఈ తెలుగుతల్లి ఫ్లైఓవర్‌కు సంబంధించి సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్‌ను సంప్రదించడం జరిగింది. వారు కొన్ని సలహాలు, సూచనలు చేశారు. ఆ సూచనల ప్రకారం ఈ ఫ్లైఓవర్‌కు పిల్లర్స్‌కు వేయడం జరిగింది. అయితే తర్వాత ఏమైనా సీపేజ్ వస్తుందేమోననే అనుమానాన్ని వ్యక్తం చేశారు. కాని ఎటువంటి సీపేజ్ రాలేదు. 4.6 మీటర్ల దూరంలో ఈ పిల్లర్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ట్రాఫిక్ రద్దీని దృష్టిలో వుంచుకుని ముఖ్యమంత్రిగారు ఒకేసారి హైదరాబాదు నగరంలో 9 ఫ్లై ఓవర్లను ఏర్పాటు చేయడం జరిగింది. హైదరాబాదులో ప్రతి సంవత్సరం అదనంగా ఒక లక్ష వాహనాలు వస్తున్నాయి. దీన్ని దృష్టిలో వుంచుకునే ఒకేసారి ఇన్ని ఫ్లైఓవర్లు ఏర్పాటు చేసినా ఇంకా ట్రాఫిక్ పెరుగుతున్న విషయం

మనకందరికీ తెలుసు . తెలుగుతల్లి ఫ్లైఓవర్ నిర్మాణంలో జాప్యం జరిగిన విషయం వాస్తవమే. కాదనడం లేదు. కొంత కాలయాపన జరిగింది. అంబేద్కర్ విగ్రహాన్ని దృష్టిలో వుంచుకుని ఈ ఫ్లైఓవర్‌ను లోయర్ ట్యాంక్‌బండ్ వైపు తీసుకుని పోవడం జరిగింది. దీన్ని త్వరితగతిన నవంబర్ లోపల పూర్తి చేస్తున్నాం . కొందరు సుప్రీంకోర్టుకు పోయిన మాట వాస్తవం, దాని గురించి కూడా ఆలోచించడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డిః అధ్యక్షా, దేశమంతటా ఫోర్ లైన్స్‌కు పోతుంటే, ఇక్కడ మాత్రం టూ లైన్స్‌కే డిజైన్ చేశారు, ఎందుకు ఆవిధంగా డిజైన్ చేశారు? ఆవిధంగా చేసిన వారిపైన ఏమి యాక్షన్ తీసుకున్నారు? మంత్రిగారిని దీనికి సమాధానం చెప్పమనండి.

## ఎర్ర నేలలకు అనువైన పంటలు

ప్రశ్న నెం . **55(4541-పి)**

**సర్వశ్రీ కొండబాల కోటేశ్వరరావు(మధిర), కె. విశ్వనాథం(ఉంగుటూరు), బి. సత్యానందరావు(కొత్తపేట), డి. శివరామ్(కందుకూరు), శీతంశెట్టి వెంకటేశ్వరరావు(ఎల్లవరం), శ్రీమతి శోభా హైమావతీదేవి (శృంగవరపుకోట)-**
గౌరవనీయులైన వ్యవసాయ శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?
అ) జేగురు, దుబ్బ నేలల్లో హైబ్రిడ్ ప్రత్తిని సాగుచేయడం యోగ్యంగా ఉండదన్న మాట నిజమేనా?
ఆ) అయితే అందుకు గల కారణాలేమిటి?
ఇ) ఈ భూములకు సరిపడే ప్రత్యామ్నాయ పంటలు ఏవి?

**వ్యవసాయ శాఖా మంత్రి(శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు)ః**

అ) అవునండీ
ఆ)(i) ఈనేలలు తక్కువ తేమను నిలిపి ఉంచడం వల్ల తేమ ఒత్తిడి ఉంటుంది.
(ii) పోషక పదార్థాలు ముఖ్యంగా పొటాషియం, మెగ్నీషియం, కాల్షియం సరిపడనంతగా లేకపోవడం వలన
(iii) భూములు తక్కువ సారవంతంగానూ, తక్కువ లోతుగానూ ఉండడం వలన
(iv) అతి తక్కువ దిగుబడి, రాబడి గిట్టుబాటుగా లేకపోవడం వలన
ఇ) వర్షాధార పరిస్థితులకు తగినవిః
1. కంది – పేరుశనగ/పెసలు
2. పేరుశనగ – ఉలవ
3.మొక్కజొన్న – ఉలవ
4. ఆముదం
5. జొన్న + కంది
6. నువ్వులు – ఉలవ/కాపీ
<u>సాగునీటి పరిస్థితులకు తగినః</u>
1. పెసర – ఉల్లి/మొక్కజొన్న/పేరు శనగ
2. మిరప

3. వేరుశనగ – రబి కంది/మొక్కజొన్న
4. కూరగాయలు
5. ఆముదం – కౌపి
6. సోయాబీన్ – రబి ఆముదం/రబి కంది/రబి మొక్కజొన్న , నువ్వులు
7. నువ్వులు – రబి వేరుశనగ

పై వాటికి అదనంగా పండ్ల తోటలు/ఔషధ, సుగంధ పరిమళ మొక్కలను కూడా సిఫార్సు చేయడం జరిగింది.

శ్రీ కొండబాల కోటేశ్వరరావు: అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ, ఈ నేలలకు ఏ పంటలు సూట్ అవుతాయో చెప్పారు. ఈనేలలకు సంబంధించి ప్రత్యామ్నాయ పంటల గురించి చెప్పారు గాని వాస్తవంగా వాటికి కావలసిన పరిస్థితుల గురించి చెప్పలేదు, నేను ఆ విషయాన్ని మంత్రిగారిని అడగదలుచుకున్నాను. రైతులకు కావలసిన అవగాహన లేకపోవడం వల్ల ఈ నేలల్లో హైబ్రిడ్ కాటన్‌ను వేస్తున్నారు. కావున దీనికి ప్రధానంగా రైతులకు అవగాహన కల్పించడానికి, వ్యవసాయ రంగానికి కావలసిన విస్తరణ కార్యక్రమాలు సరిగా లేవు, కావున వీటి గురించి మనం ఆలోచన చేయవలసిన అవసరం వుంది. విస్తరణా కార్యక్రమాలను పెంచడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటోంది? ప్రభుత్వం విస్తరణ కార్యక్రమాలను చేపట్టి, రైతుల్లో అవగానను కల్పించినట్లయితే ఈనేలల్లో ప్రత్యామ్నాయ పంటలు వేయడానికి రైతులు ముందుకు వచ్చే అవకాశం వుంది. కావలసిన ఎక్స్‌టెన్షన్ కార్యక్రమాలు చేపట్టే నిమిత్తమై బడ్జెటులో కేటాయింపులు పెంచడానికి అవకశాం వుందా? ఆమేరకు ఆలోచన చేస్తున్నారా? దయచేసి మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతూ రైతుల్లో అవగాహన కల్పించే విషయమై ప్రస్తావించారు. ఎర్ర, చంద, దుబ్బ నేలల్లో ప్రత్తిని సాగుచేసినపుడు ఎదురయ్యే సాధకబాధకాలను వివరిస్తూ ఆచార్య ఎన్.జి.రంగా విశ్వవిద్యాలయం ద్వారా రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ భూముల్లో సారం తక్కువగా వుంటుంది. నీటిని నిలువ చేసుకునే శక్తి కూడా తక్కువగా వుంటుంది. పోషకపదార్థాలు తక్కువగా వున్నందు వల్ల ఎక్కువ ఎరువులు వేయవలసి వుంటుంది, కాస్ట్ ఆఫ్ కల్టివేషన్ కూడా ఎక్కువ అవుతుంది. పెస్టిసైడ్స్, ఫర్టిలైజర్స్ ఎక్కువగా వాడడం వల్ల పంట చీడపురుగుల బారిన పడే అవకాశం వుంది. ఈ పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటలను వేసుకోవాలని సూచిస్తూ కరపత్రాలను పంచుతూ, క్రిందటి సంవత్సరం జన్మభూమి కార్యక్రమంలో అన్ని గ్రామాలలో గ్రామ సభలను ఏర్పాటు చేసి రైతులకు తెలియజేయడం జరిగింది. అలాగే మొన్న హోమ్ సైన్స్ కాలేజీలో నల్గొండ, రంగారెడ్డి, మెదక్ మరియు మహబూబ్‌నగర్ జిల్లాలకు సంబంధించినటువంటి పెద్ద రైతులకు ఒక అవగాహనా సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఇటీవల వరంగల్‌లో కూడా అవగాహనా సదస్సును ఏర్పాటు చేశాం . పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. రైతులకు మాగ్జిమమ్ అవగాహన కల్పిస్తున్నాం . విస్తరణను పటిష్టపరుచుకోవాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ అగ్రికల్చర్ ఆఫీసర్స్‌ను కొంతమందిని కాంట్రాక్ట్ బేసిస్ మీద, అలాగే మళ్లీ రెగ్యులర్ బేసిస్ మీద తీసుకోవడానికి కావలసిన చర్యలు తీసుకుంటోంది. ఎర్ర, చంద, దుబ్బ నేలలో హైబ్రిడ్ కాటన్ వేయడం శ్రేయస్కరం కాదు. మన రాష్ట్రంలో క్వింటాలుకు రూ. 1836 చొప్పున కాస్ట్ ఆఫ్ కల్టివేషన్ వస్తోంది. అదే మహారాష్ట్రలో అయితే రూ. 1582, గుజరాతులో రూ. 1034 మాత్రమే అవుతోంది. మనం ఈ కాస్ట్ ఆఫ్ కల్టివేషన్‌ను తగ్గించుకోవలసిన అవసరం వుంది. ప్రత్యామ్నాయ పంటలుగా ఆముదాలు, పల్స్ క్రాప్స్, ఆయిల్ సీడ్స్ క్రాప్స్ వేసుకుంటే ఈ పంటలకు సంబంధించిన విత్తనాలను 50శాతం సబ్సిడీతో ఇస్తున్నాము. పెసర, మినుము, సోయాచిక్కుడు మొదలైన వాటిని అంతర్ పంటలుగా వేసుకుంటే , 25శాతం సబ్సిడీతో వాటి విత్తనాలను సరఫరా చేస్తున్నాం . ఈవిధంగా రైతులను ఆదుకోవడానికి, డైవర్సిఫికేషన్ చేయడానికి ప్రభుత్వ పక్షంగా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతోందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియపరుస్తున్నా ను.

శ్రీ డి. శివరామ్ః అధ్యక్షా, కందుకూరు, కనిగిరి, ఉదయగిరి, కావలి మొదలైన ప్రాంతాలలో మెట్ట ప్రాంతాలున్నాయి. ఈ నేలలో తేమ నిలువ వుండే అవకాశం తక్కువగా వుంటుంది. ప్రత్యామ్నాయ పంటలు వేసుకోమని మంత్రిగారు చెబుతున్నారు. ఇక్కడ ప్రధానంగా పొగాకును పండిస్తున్నారు. ఈ పంట వాణిజ్య పంట కాబట్టి దీంట్లో కొంత సెస్ కలెక్ట్ చేయించి ఆ ప్రాంతాలలో చెక్‌డ్యాములు ఏర్పాటు చేసి, తద్వారా భూమిలో తేమను పెంచే విషయాన్ని ప్రభుత్వం పరిశీలన చేస్తుందా? దయచేసి మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నరసింహయ్యః అధ్యక్షా, ఎర్ర నేలల్లో ఏ పంటలు వేసుకోవాలో మంత్రిగారు చెప్పారు. ప్రత్యేకించి ఆచార్య ఎన్.జి. రంగా విశ్వవిద్యాలయం వారు సూచనలు ఇచ్చారని చెప్పారు. నేను చెప్పేదేమంటే, మండల స్థాయి వ్యవసాయాధికారులు సగానికి పైగా లేరు. మా నియోజకవర్గంలోనే ముగ్గురు లేరు. గ్రామ స్థాయిలో అయితే వ్యవసాయ అధికారులే లేరు. ఎప్పటి వరకు ఈ ఖాళీలను భర్తీ చేస్తారు? మీరు ఎర్రనేలల్లో క్యాస్టర్, గ్రౌండ్ నట్, సన్‌ఫ్లవర్ మొదలైనవి వేయాలని చెబుతున్నారు కదా, అసలు మీదగ్గర వున్న సీడ్ పర్సేంటేజ్ ఎంత వుందో చెప్పండి చాలు .

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు శివరామ్‌గారు మాట్లాడుతూ, టొబాకోపై సెస్‌ను కలెక్ట్ చేసి తద్వారా వచ్చే ఆదాయంతో చెక్‌డ్యాములను నిర్మాణం చేసి భూమిలో నీటిని, తేమను పెంచి ప్రత్యామ్నాయ పంటలను ఎంకరేజ్ చేస్తే బాగుంటుందని అన్నారు. ఆ ప్రాంతంలో కూడా క్రమేపీ మినుముల పంటకు మళ్లుతున్నారు. గౌరవ సభ్యులు చెప్పినటువంటి సూచనలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారిని అంగీకరింపజేయడానికి ప్రయత్నం చేస్తాం .

ఉ. 9.30

నర్సింహయ్యగారు చెప్పారు, విస్తరణ అధికారులు తగినంతగా లేరని చెప్పారు, కొరత వున్న మాట వాస్తవమే. వారి కొరతను తీర్చడానికి ఆల్‌రెడీ కాంక్రీట్‌గా చర్యలు తీసుకొన్నాం . ప్రాసెస్ ఈజ్ గోయింగ్ ఆన్. కాంట్రాక్ట్ బేసిస్‌మీద నియమించడానికి కమిషనర్‌గారు చర్యలు తీసుకొంటున్నారు. అదేవిధంగా రెగ్యులర్ బేసిస్‌మీద నియమించడానికి కూడా చర్యలు తీసుకొంటాము. ఇక వివిధ పంటలకు విత్తనాల గురించి చెప్పారు. వివిధ పంటలకు విత్తనాల వాడకాన్ని సీడ్ రిప్లేస్‌మెంట్ రేటు అంటారు. అది కొన్ని పంటలకు ఎక్కువగాను, కొన్ని పంటలకు తక్కువగాను ఉంటుంది. ముఖ్యంగా వేరుసెనగ లాంటి వాటిలో సీడ్ రిప్లేస్‌మెంట్ 9 పర్సెంట్, 10 పర్సెంట్ ఉంటుంది. అయితే హైబ్రిడ్ వచ్చేసరికి కంపల్సరీగా ప్రతి సంవత్సరం కొత్త విత్తనాలను తీసుకోవలసిన అవసరం ఉంది. ఇక పాడీకి వేరే విధంగా వుంటుంది. ఆ వివరాలను గౌరవ సభ్యుడికి విడిగా తెలియజేస్తాను.

MADAM SPEAKER :- Remaining questions are deemed to have been answered. Now Short Notice Question No. 5205-B.

శ్రీ ఎన్.ఎండి. ఫరూఖ్ ః అధ్యక్షా, (అ) కు ఉమాధానం ............

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి ః మిగతా ప్రశ్నలుతీసుకోండి, సింగిల్ సప్లిమెంటరీకి అవకాశం ఇవ్వండి....

మేడమ్ స్పీకర్ ః హాఫెన్ అవర్ పోయింది, ఈరోజు ఎజెండా ఎక్కువగా వుంది, అవన్నీ ఫినిష్ చేసుకోవాలని స్పెసిఫిక్‌గా చెప్పాను. హాఫెన్ అవర్ పోయింది , ఎవరు దీనికి రెస్పాన్సిబుల్?

డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి : ఇన్‌స్టిట్ ఆఫ్ దట్ ఇటీజ్ ఓన్లీ 9.30, బాలెన్స్ ఎన్ని వున్నా అన్నింటికి సింగిల్ సప్లిమెంటరీకి అవకాశం ఇచ్చే ఆనవాయితీ ఉంది....

మేడమ్ స్పీకర్ : కాని మీరుటైం వేస్ట్ చేస్తే ఎట్లా? ...

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : ఒక్కొక్కసారి ఇంపార్టెన్స్‌ను బట్టి అవుతుంది..... లేదంటే ఎడ్జోర్న్‌మెంట్ మోషన్ అనేది ప్రొసీజర్‌నుంచి తీసివేయండి. సింగిల్ సప్లిమెంటరీ కి ఖచ్చితంగా అవకాశం ఇవ్వవలసిన అవసరం ఉంది.....

SRI P.ASHOK GAJAPATHI RAJU: I want to make a submission.

MADAM SPEAKER: Yes, what is your submission?

SRI P.ASHOK GAJAPATHI RAJU: Page 120 of Kaul and Shakdher clearly says that a Member who protests against the Ruling of the Speaker commits the contempt of the House and the Speaker. ఈవేళ అర గంట, 45 నిమిషాలు రూల్ 38 కు విరుద్ధంగా హౌజ్ టైం వేస్ట్ చేసి, తమ రూలింగ్‌ను ప్రొటెస్ట్ చేస్తూ అప్రజాస్వామికంగా వాకౌట్ చేసిన లీడర్ ఆఫ్ అపొజిషన్ మళ్లీ వచ్చి పార్లమెంటరీ ప్రాక్టీస్ అని చెపితే Is it not hijacking the House అధ్యక్షా?

శ్రీ డి. నాగేందర్ : మీరు రెస్పాన్సిబుల్‌గా ఆన్సర్ ఇవ్వకూడదా? వాటీజ్ దిస్?

## నల్లమడ నియోజకవర్గంలో అగ్నిప్రమాద బాధితులకు ఐ.ఎ.వై. క్రింద గృహాలు

ప్రశ్న నెం . 56 (4539-కె)

శ్రీ పల్లె రఘునాథరెడ్డి (నల్లమడ): గౌరవనీయులైన గృహ నిర్మాణ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) అనంతపురం జిల్లా, నల్లమడ నియోజకవర్గంలోని ప్రజల ఇళ్లు కాలిపోయి అనేక సంవత్సరాలు గడిచిపోయినప్పటికీ అట్టి 300 మంది వ్యక్తులకు ఇందిరా ఆవాస యోజనక్రింద ఇండ్లను మంజూరు చేయని మాట వాస్తవమేనా?
ఆ) అయితే, ఆ గృహాలను ఎప్పటిలోగా మంజూరు చేస్తారు?

**గృహనిర్మాణ శాఖా మంత్రి (శ్రీ పి. రామసుబ్బారెడ్డి ) :**

అ) లేదండీ.
అయినప్పటికీ 300 ఇండ్లకుగాను , 203 ఇండ్లకు సంబంధించిన ప్రతిపాదనలు అందాయి.1999-2000, 2001-2002 ఇందిరా ఆవాస యోజన కార్యక్రమం క్రింద నల్లమడ నియోజకవర్గంలోని అగ్ని ప్రమాద బాధితులకు ఈ 203 గృహాలన్నింటినీ మంజూరు చేయడమయింది.
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పల్లె రఘునాధరెడ్డి : అధ్యక్షా, నల్లమడ నియోజకవర్గంలో అగ్నికి ఆహుతి అయిన 300 పైచిలుకు ఇళ్లలో 203 ఇళ్లను మాత్రమే ఐ.ఏ.వై. క్రింద మంజూరు చేసామన్నారు, చాలా సంతోషం . మిగిలిన ఇళ్లను ఎప్పటిలోగా మంజూరు చేస్తారు. ఇక అనంతపురం జిల్లాలో ఎక్కువ మంది పేదలు గుడిసెలలో నివసిస్తున్నారు. అవి తరచు అగ్ని ప్రమాదానికి లోనౌతున్నాయి. నాకు తెలిసిన ప్రకారం జిల్లాలో ఈ సంవత్సరం ఐ.ఎ.వై. క్రింద 1841 ఇళ్లను మాత్రమేఇచ్చారు. ఈ జిల్లాలోని ప్రత్యేకమైన పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఐ.ఎ.వై. కోటాలో కనీసం నాలుగు వేలఇళ్లకు పైగా ఇవ్వాలని కోరుతున్నాను. రెండవది ఏమిటంటే ఈ జిల్లాలో తీవ్ర దుర్భిక్షం తాండవిస్తున్నది. నాలుగు ఏళ్లుగా కరువు వస్తున్నది. అందువల్ల హౌజింగ్ బిల్స్‌లో రిలాక్సేషన్ ఇస్తారా? తాత్కాలికంగా వాయిదా వేయండి, లేదా కనీసం రీషెడ్యూల్ చేసే ఆలోచన అయినా వుందా?

శ్రీ పి. రామసుబ్బారెడ్డి : అధ్యక్షా, టోటల్‌గా 203 ఇళ్లకు ప్రపోజల్స్ రావడం జరిగింది, వాటన్నింటినీ సాంక్షన్ చేసాం . అదేవిధంగా ఐ.ఎ.వై. క్రింద డిస్ట్రిక్ట్‌వైజ్ ఎలొకేషన్‌లో గవర్నమెంట్ ఆఫ్ ఇండియానుంచి 1841 ఇళ్లు వస్తున్నాయి. అవన్నీ చేయడం జరుగుతోంది. ఇక రుణాల వసూళ్లగురించి కూడా చెపుతున్నారు, బలవంతంగా రుణాలు వసూలుచేయడం లేదు. ఎవేర్‌నెస్ ప్రోగ్రాం తీసుకువచ్చి చేస్తున్నాం తప్ప బలవంతంగా హౌజింగ్ ప్రోగ్రామ్‌లో రుణాలు వసూలు చేయడం లేదు.

## సికిందరాబాదు మోండా మార్కెట్టు తరలింపు

ప్రశ్న నెం .57 (4742)

డా. జి. చిన్నారెడ్డి మరియు శ్రీ జి. గురునాథ్‌రెడ్డి (కొడంగల్) : గౌరవనీయులైన మార్కెటింగ్, గిడ్డంగుల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) సికిందరాబాదు, బోయనపల్లి వద్ద ఒక వ్యవసాయ మార్కెట్ యార్డును హైదరాబాదు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ నిర్మిస్తున్న విషయం నిజమేనా?

ఆ) ఇందుకోసం కేటాయించిన విస్తీర్ణం ఎంత, ఖర్చు చేసిన మొత్తం ఎంత?

ఇ) మార్కెట్ యార్డ్ నిర్మాణం ఎప్పుడు పూర్తి అయింది?

ఈ) బోయినపల్లి వద్ద కొత్తగా నిర్మించిన మార్కెట్ యార్డుకు సికిందరాబాదులోని మోండా మార్కెట్‌ను మార్చుటకు ఏదైనా ప్రతిపాదన ఉన్నదా?

**మార్కెటింగ్ శాఖా మంత్రి (శ్రీ డి. ఆంజనేయులు) :**

అ) అవునండీ

ఆ) 23.05 ఎకరాల భూమిని కేటాయించడమైంది. మౌలిక సదుపాయాలతో సహా మొత్తం మొత్తం రూ. 8.20 కోట్లను ఖర్చు చేయడమైనది.

ఇ) 1998 మార్చ్‌లో పూర్తి అయింది.

ఈ) అవునండీ.

డా. జి. చిన్నారెడ్డి ః అధ్యక్షా, సికిందరాబాదులో ఉండే మోండా మార్కెట్ చాలా పురాతనమైనటువంటిది. అయితే అక్కడ జనసాంద్రత బాగా పెరగడంవల్ల మార్కెటింగ్ కమిటీవారు చాలా ఇబ్బంది పడుతున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని బోయినపల్లి ప్రాంతంలో 23 ఎకరాలలో రూ. 8 కోట్ల 25 లక్షలు ఖర్చుపెట్టి కొత్త మార్కెట్‌యార్డ్‌ను కట్టడం జరిగింది. అయినప్పటికీ మోండా మార్కెట్‌ను అక్కడికి షిఫ్ట్ చేయడం జరగలేదు. దీనికి కారణాలు ఏమిటి? ఎప్పుడు ఈ మార్కెటును కొత్తగా కట్టిన మార్కెటుకు తరలిస్తారో తెలియజేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి. ఆంజనేయులు ః అధ్యక్షా, 1998 మార్చ్‌లో పూర్తి అయింది. అయితే కొంత మంది కేసులు వేయడంవల్ల కొంత జాప్యం జరిగింది. ఆ తరువాత 3-9-2001 న కేసులన్నీ పూర్తి అయిన పిదప జి.ఓ. ఇచ్చి షాపులను వాళ్లకు ఇవ్వడానికి రెడీ చేసారు. అయితే దానిపై వారు అక్కడ బిజినెస్ తక్కువగా వుంటుందని, తక్కువ రేటుకు ఇవ్వమని - ఇలా రకరకాల కారణాలు చెప్పారు. చివరికి జూన్‌లో నోటీసు ఇవ్వడం జరిగింది. దానికి వారు ఒప్పుకొన్నారు. 115 మంది నోటీసులు తీసుకొన్నారు, ఒక్కరు రిజెక్ట్ చేసారు. వారు ఎప్పుడు వచ్చి కూర్చుని పరిష్కారం చేసుకొన్నా ఇవ్వడానికి రెడీగా ఉన్నాం .

డా. జి. చిన్నారెడ్డి ః మోండా మార్కెట్‌ను తరలించే విషయంలో ప్రభుత్వం గట్టిగా చర్యలు తీసుకోవడంలేదని అనడం లేదు, అయితే కొంత అసత్యం వుంది. మోండా మార్కెట్‌లో రైతు బజారును ఏర్పాటుచేసి మోండా మార్కెట్‌ను కొత్తగా కట్టిన మార్కెటుకు ఎంత గడువు లోపల మారుస్తారో చెప్పవలసిందిగా కోరుతున్నాను.
ఉ.9.40

శ్రీ డి . ఆంజనేయులు - ప్రభుత్వం రెడిగా వుంది . రేటు గురించి రెండు,మూడు మీటింగులు పెట్టాము . రేటు దగ్గర కొంచెం ఆలస్యం అవుతున్నది . కలక్టరు నిర్ణయించిన రేటు ప్రకారం, మరియు ఇంజనీరింగు డిపార్టుమెంటు రేటు ప్రకారం నోటీసులు ఇచ్చాము . ఎప్పుడు వచ్చి కావాలన్నా ప్రభుత్వం ఇవ్వడానికి కృతనిశ్చయంతో వుంది .

## రోడ్లను అభివృద్ధి పరచుటకు ప్రపంచ బ్యాంకు నిధులతో మెగా ప్రాజెక్టు

ప్రశ్న నెం . 58( 4948)

శ్రీ దేవినేని ఉమా మహేశ్వరరావు (నందిగామ)- గౌరవనీయులైన రోడ్లు, భవనాలశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) ప్రపంచ బ్యాంకు నుండి ఒక వెయ్యి కోట్ల రూపాయల నిధులతో రాష్ట్రంలోని రోడ్లను అభివృద్ధి చేయడానికి భారీ ప్రాజెక్టును రూపొందించిని విషయం వాస్తవమేనా?
ఆ) అ ప్రాజెక్టు ద్వారా ఇరవై వేల కిలోమీటర్ల రోడ్లను బిటిరోడ్లుగా మార్చడానికి ప్రభుత్వం చర్యలు తీసుకున్న విషయం వాస్తవమేనా?
ఇ) అయితే, రాష్ట్రంలోని అట్టి రోడ్లను బిటి . రోడ్లుగా మార్చడానికి ఎంత కాలం పడుతుంది .

**రోడ్లు, భవనాలు, ఒడరేవుల శాఖ మంత్రి - (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు )**

అ) అవునండి .

ఆ, ఇ) మొదటి దశలో ఈ రోడ్లను కనీసం ఒక స్థాయి వరకు, అంటే మట్టి రోడ్లను డబ్లుబిఎం . రోడ్లుగాను, డబ్ల్యు.బి.ఎం . రోడ్లనమ బి.టి. రోడ్లుగాను అన్ని బి.టి. రోడ్లను ప్రమాణాల మేరకు మెరుగు పరచడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది . ప్రపంచబాంకు, నాబార్డు, మార్కెటింగు శాఖల నుండి అందే నిధులతో మూడు సంవత్సరాల కాలవ్యవధిలో ఈ పనులను పూర్తి చేయడమవుతుందని ఆశించడమైంది .

శ్రీ డి . ఉమామహేశ్వరరావు – అధ్యక్షా, ప్రభుత్వం వారు జిల్లా పరిషత్తు నుంచి ఆర్ అండ్ బి . వారికి ఎన్ని వేల కిలోమీటర్లు హాండ్ ఓవర్ చేశారు . ఈ రోడ్సును డెవలప్ చేయడానికి ప్రపంచబ్యాంకు, నాబార్డు, మార్కెటు ఫండు నుంచి ఎంత డబ్బు ఇస్తున్నారు? పనికి ఆహారం పథకం కింద ఆర్ అండ్ బి ఎన్ని వేల కి .మి . చేశారు . ఆర్ అండ్ బి . డిపార్టుమెంటు వారు రాష్ట్రంలో రహదారులు నిర్వహిస్తున్నారు . అదే విధంగా, హైదరాబాదు – నందిగామ జాతీయ రహదారిని నాలుగు లైన్లు రోడ్డుగా మార్చడానికి ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా? హైదరాబాదు జాతీయ రహదారిలో, నందిగామ కోదాడ 40 కి.మి . రహదారిని నాలుగు లైన్లుగ మార్చడానికి చర్యలు తీసుకున్నారా?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు – అధ్యక్షా, జిల్లా పరిషత్తు రోడ్లు 1783 కి . మి . ఆర్ అం డ్ బికి అప్పగించడం జరిగింది . ఫుడ్‌ఫర్ వర్కు కింద 1958 కి .మి . గ్రావెల్ రోడ్లు, డబ్లుబిఎం కింద 1440 కి.మి . చేయడం జరిగింది . మొత్తం 20 వేల కి . మి . బిటి . రోడ్లుగా మార్చడానికి ప్రపంచబ్యాంకు 1601 కోట్లు, మార్కెటు ఫండు, నాబార్డు 960 కోట్లు, ఎస్ఆర్ ప్రొగ్రామ్ నుండి 79 కోట్లు మొత్తం 3 వేల కోట్లుతో మూడు సంవత్సరాలు ఈ టేకెన్ ఓవర్ రోడ్సును తారు రోడ్లుగా మార్చడానికి ప్రభుత్వం నిర్ణయించింది . గౌరవసభ్యులు అడిగిని నందిగామ – హైదరాబాదు నేషనల్ హైవేను నాలుగు లైన్లుగా మార్చడానికి కేంద్రప్రభుత్వాన్ని అడిగాము . కేవలం డబుల్ లైను షోల్డర్స్‌తో చేస్తామని రాష్ట్రప్రభుత్వానికి వర్తమానం పంపించారు . ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రిగారు కేంద్రప్రభుత్వాన్ని నాలుగు లైన్లుగా మార్చాలని మళ్లీ ఉత్తరం వ్రాశాము . ఇంకా సమాధానం రాలేదు .

## ఉస్మానియా విశ్వవిద్యాలయంలో సి.ఎ.ఎస్. క్రింద పదోన్నతులు

ప్ర శ్న నెం .59(4551)

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి – గౌరవనీయులైన ముఖ్య మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) కెరియర్ ఎడ్వాన్సుమెంటు స్కీం క్రింద వ్యక్తిగత పదోన్నతి కోసం ఉపాధాయుల అర్హత తేదీని పరిరక్షిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసిన విషయం వాస్తవమేనా?

ఆ) ఉస్మానియా విశ్వవిధ్యాలయం తప్ప రాష్ట్రంలోని అన్ని విశ్వవిధ్యాలయాలు ఈ ఉత్తర్వులను అమలు పరుస్తున్న విషయం వాస్తవమేనా?

ఇ ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

**ముఖ్యమంత్రిగారి తరఫున సాంకేతిక విద్యాశాఖామంత్రి (శ్రీ ఎం . దామోదర్ రెడ్డి ):-**

అ) లేదండీ . కెరియర్ అడ్వాన్సుమెంటు పథకం క్రింద సీనియరు, సెలక్షన్ గ్రేడు లెక్చరర్‌లుగా ఎంపికైన ప్రభుత్వ, ప్రయివేటు ఎయిడెడ్ కళాశాల లెక్చరర్‌లు, విశ్వవిద్యాలయంలోని అసిస్టెంటు ప్రొఫెసర్లు, కోసం కెరియర్ అడ్వాన్సుమెంటు పథకం

1.1.1996 తేదీ  నుండి  అమలులోకి రావాలని ది .  21..7.2001 తేదీగల ఉన్నత విద్య (యు..ఇ .2) శాఖ ఎంఎస్ . ఇనెం . 535 జీవొ లో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది .
(ఆ.ఇ)  ఉస్మానియా  విశ్వవిద్యాలయం కొన్ని వివరణలు కోరింది . వాటికి సమాధానం ఇస్తూ ది .  21..7 . 2001 తేదీగల ఉన్నత విద్య  (యు.ఇ.2) శాఖ ఎంఎస్ . ఇనెరి .   535 జీ.వొ . ను అమలు చేయవలసిందిగా  ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని కోరడం జరిగింది .

శ్రీ  ఎన్ .  ఇంద్రసేనారెడ్డి-  ఈ విషయాన్ని  లాస్టు అసెంబ్లి సమావేశంలో ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం  జరిగింది . యుజిసి నారమ్స్ ప్రకారం కేరిర్  అడ్వాన్సుమెంటు స్కీమ్ ను  ఇంప్లిమెంటు  చేయాలని చెప్పారు .  ఈ రాష్ట్రంలో వున్న మిగతా అన్ని  యూనివర్సిటీలు ఇంప్లిమెంటు  చేశాయి .  కాని ఉస్మానియా  యూనివర్సిటి అప్పుడున్న  వైస్ ఛాన్సలర్‌గారు మాత్రం దీనిని  ఇంప్లిమెంటు   చేయలేదు .  దానిని  ఇంప్లిమెంటు చేయాలని ఇక్కడ  ఒత్తిడి  తీసుకువచ్చిన  తరువాత జీవో . ఇష్యూ చేశారు .   ఆ  జీవో.ను  ఎగ్జిక్యూటివ్   కౌన్సిల్‌లో  అడాప్టు   చేయకుండా,  ఇంప్లిమెంటుచేయకుండా, ఖాతరు  చేయకుండా ముందుకు  వెళ్లారు .  తరువాత,  ఇంటర్వ్యూలను  ఆపు చేయాలని చెప్పి టెలిఫొనిక్ మెసెజ్ ఇచ్చారు .    అప్పుడు కూడా  ఆపు చేయకపోతే రిటెన్‌గా  లెటరు  ఇచ్చారు .   అయినా వైస్ ఛాన్సలర్‌గారు కండక్టుచేశారు .   దానికి  90 పర్సెంటు అక్కడ వున్న టీచర్సు ఎటెండు కాలేది .   మీరు ఇచ్చిన జీవోను  అమలు చేయలేదు .  ఇంప్లిమెంటు  చేయిస్తారా?  ఖచ్చితమైన  హామీ ఇస్తారా?   ప్రభుత్వం యొక్క లెటర్సు,  జీవోలు మాకు  అవసరం లేదని యూనివర్సిటి వారు, ఎవరికి వారు చేస్తుంటూ పోతే ఊరుకుందామా?  అది చెప్పండి?   మీరు జీవోలో  డేట్ కుడా సక్రమంగా   ఇవ్వలేది .   ఇంతకు  ముందు మీరు ఇచ్చిన జీవోలో 1998 అని  వుంది .  ఇప్పుడు  1996 అన్నారు . ఏది కరెక్టు  చెప్పండి?

శ్రీ  ఎం .  దామెదర్ రెడ్డి-  అధ్యక్షా, జూలై 2001లో  535 జీవో  ఇష్యూ  చేశాము .   సెలెక్షన్ కూడా  ప్రారంభించాలని యూనివర్సిటికి ఆదేశాలు ఇచ్చాము .   సెలెక్షన్ కమిటి ఈ  సంవత్సరం ఫిబ్రవరి 10  నుండి  20 వరకు కూర్చుంది .   సెలెక్షన్ కమిటిలో  ప్రాసెస్ స్టార్టు అవుతున్న సమయంలో ఈ  యూనివర్సిటి టీచర్సు  ఫెడరేషన్ వారు హైకోర్టును  ఆశ్రయించారు . హైకోర్టు నుంచి  ఇంటిరియం ఆర్డరును కూడా   తీసుకురావడం జరిగింది .    ఇంటర్వ్యూ కండక్టు  చేయాలని,  సెలెక్షన్ చేయకూడదని  చెప్పడం జరిగింది .   దాని ప్రకారం ఇంటర్వ్యూలను  సెలెక్టు కమిటి ఆపు చేయడం  జరిగింది .  ఫైడేపూర్తిగా జడ్జిమెంటు వచ్చిన  తరువాత ప్రభుత్వం వెంటనే ఆ పథకాన్ని అమలు చేయడం  జరుగుతుందని తెలియచేస్తున్నాను .

శ్రీ  ఎన్ . ఇంద్రసేనారెడ్డి –  గవర్నమెంటు  జీవో  ఇచ్చింది –  దానిని ఇంప్లిమెంటు చేయాలి అని గవర్నమెంటు నుంచి లెటర్సు  పోయాయి . జీవోను  ఇంప్లిమెంటు చేయాలని చెప్పడం జరిగింది .   కోర్టుకు పోయిని దానితో సంబంధం లేది .  కోర్టుకు పోయింది ఇ43 ఎ . కింద  ఎమెండుమెంటు చేసినదాని మీద పోయారు .  జీవోను  ఇంప్లిమెంటు చేయడంలో అభ్యంతరం  లేదు . ఆ  జీవోను  కోర్టులో ఛాలెంజ్ చేయలేదు .    దానికి  దీనికి సంబంధం లేదు .  535  జీవోను  ఇంన్‌టొటొగా ఎప్పటిలోగా అమలు చేస్తారు?   దీనికి  వ్యతిరేకంగా వారు కోర్టుకు పోలేదు .   ఎప్పుడు వారికి ప్రమోషన్స్  ఇస్తారు?

శ్రీ ఎం  . దామెదర్ రెడ్డి-  రెండు  ఇష్యూస్  వున్నాయి .   జీవో  ఎమెండుమెంటు  మరియు సెలెక్షన్ కమిటి గురించి కోర్టులో మెన్షన్ చేశారు .  రెండింటిపై అప్పీలు చేసుకున్నారు .    హైకోర్టు వారు  ఇంటిరియమ్  ఆర్డరు  ఇచ్చింది .   సెలక్షన్ ఆపండి, ఇంటర్వ్యూస్‌ను కండక్టు  చేయాలని ఇచ్చారు .    కాబట్టి, ఇంటర్వ్యూస్‌ను కండక్టు చేసి, సెలెక్షన్‌ను ఆపేశాము .   దీని గురించి చర్చ జరిగింది .    ఈ  వారం 10 రోజుల్లో జడ్జిమెంటు రావచ్చు .   వచ్చిన వెంటనే  ప్రభుత్వం కేరీర్ ఎడ్వాన్సుమెంటు స్కీమును అమలు చేస్తుందిని  తెలియచేస్తున్నాను .

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి – జీవోను అమలుచేయాలని చెప్పండి?

శ్రీ ఎం .దామోదర్‌రెడ్డి – ప్రభుత్వం జీవోను ఇష్యూ చేయడం జరిగింది . ఇంతకు ముందు కూడా గౌరవసభ్యులకు తెలియచేయడం జరిగింది . ఈ జీవోను వర్తింప చేశాము . సెలెక్షన్ కమిటిని కాన్‌స్టిట్యూట్ చేశాము . ప్రారంభం చేసే సమయంలో యూనివర్సిటి టీచర్సు ఫెడరేషన్ వారు హైకోర్టుకు వెళ్లారు . ఇంటిరియం ఆర్డరు ఇచ్చారు . దాని ప్రకారం చేస్తున్నాము .

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి – మిగతా యూనివర్సిటీలు రాష్ట్రంలో చేశాయి . ఇక్కడ మాత్రమే అమలు చేయలేదు..

## అరకు లోయలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో సదుపాయాలు

ప్రశ్న. నెం . 60( 4541)

శ్రీమతి శోభా హైమవతీదేవి, కుమారి అరుణతార(జుక్కల్), శ్రీ సీతంశెట్టి వెంకటేశ్వరరావు – గౌరవనీయులైన వైద్య, ఆరోగ్యశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) విశాఖపట్నం జిల్లా, అరకులోయలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలొ అన్ని సదుపాయాలు సమకూర్చిన విషయం వాస్తవమేనా?

ఆ) ఆ కేంద్రంలో కేటగిరి వారీగా వైద్యులను పోస్టు చేయని విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, ప్రభుత్వం ఎప్పటిలోగా ఆ వైద్యులను పోస్టు చేస్తుంది?

**ఆరోగ్య, వైద్య,కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి – (శ్రీ ఎస్ . జనార్దన్ రెడ్డి )**

అ) అవునండి .

ఆ) సామాజిక ఆరోగ్య కేంద్రానికి సివిల్ సర్జన్ సెపలిస్టు (జనరల్ సర్జరి) పదవి నొకదానిని, సివిల్ అసిస్టెంటు సర్జన్ పదవులు అయిదింటిని మంజూరు చేయడం జరిగింది . సివిల్ సర్జన్ స్పెషలిస్టు (జనరల్ సర్జరి) పదవి ప్రస్తుతం ఖాళీగా వుంది . సివిల్ అసెస్టెంటు సర్జన్ పదవులు అయిందింటిలో డాక్టర్లు పనిచేస్తున్నానమ .

ఇ) సివిల్ సర్జన్ స్పెషలిస్టు (జనరల్ సర్జరి) పదవి ఖాళీగా వుంది . ఈ పదవిని త్వరలో భర్తీ చేయడమవుతుంది .

ఉ.9.50

శ్రీమతి హైమవతీ దేవి, శోభ: అధ్యక్షా, గిరిజన ప్రాంతమైన అరకు వేలీలో కమ్యూనిటీ హాస్పటల్ లో అన్ని ఫెసిలిటీస్ ఉన్నప్పటికీ అక్కడ డాక్టర్స్ కొరత ఉంది. మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులను ఫిలప్ చేశామన్నారు. సివిల్ సర్జన్స్ స్పెషలిస్ట్ పదవి ఖాళీగా ఉంది. త్వరలో ఫిలప్ చేస్తామన్నారు. సరైన స్పెషలిస్ట్‌లు లేక, ఏ చిన్న సమస్య వచ్చినా కె.జి.హెచ్‌కు రెఫర్ చెయ్యడం వల్ల, సీరియెస్ కండిషన్‌లో గల పేషెంట్స్‌కు మధ్యలోనే ప్రాణాలు పోయే పరిస్థితి ఉంది. ఇంతకు ముందు సమావేశాలలోనే మంత్రిగారి దృష్టికి తేవడం జరిగింది. ప్రస్తుతం గైనకాలజీ, డెంటల్‌కు సంబంధించి ఎక్విప్‌మెంట్ ఉంది. పోస్టులు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ పోస్టులను ఎప్పుడు ఫిలప్ చేస్తారు? ఈ మధ్యన ఒక కమిటీ మీటింగ్ పెడితే, హాస్పటల్ పరిస్థితి చూస్తే, 50 బెడెడ్ హాస్పటల్ ప్రస్తుతం ఉంది. మెటర్నిటీ వార్డ్, చిన్నపిల్లల వార్డ్, మిగతా జబ్బులకు

సంబంధించి అంతా ఒకే చోట ఉండడం వల్ల సమస్యలు వస్తున్నాయి. ఉన్న పరిస్థితిని కమిటీపరంగా తీర్మానం చేసి, కమీషనర్‌కు పంపాము. 50 బెడెడ్ హాస్పటల్‌ను 100 బెడెడ్‌గా అప్‌గ్రేడ్ చెయ్యాలని కోరుతున్నాము. అప్‌గ్రేడ్ చేస్తే, గిరిజన ప్రాంత ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది. అవసరమైన పోస్టులు ఎప్పటి లోగా మంజూరు చేసి, ఫిలప్ చేస్తారు?

డా. ఎన్. జనార్ధన రెడ్డిః మేడమ్ స్పీకర్, ఒకే ఒక సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ పోస్ట్ శాంక్షన్ అయి ఉంది. జనరల్ సర్జరీకి సంబంధించినది. 5 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పదవులలో డాక్టర్స్ పని చేస్తున్నారు. ఈ మధ్యనే డిపార్ట్‌మెంట్‌లో కూర్చుని, అన్ని సామాజిక హాస్పటల్స్‌లో ఈ స్పెషలిస్ట్‌లను వేస్తే బాగుంటుందని నిర్ణయం తీసుకున్నాము. గైనకాలజీకి సంబంధించి ఎవరయినా సివిల్ అసిస్టెంట్ సర్జన్స్ నియామకం జరిగితే, వారు చెప్పిన చోట పరిశీలించి, వేయడానికి ప్రయత్నం చేస్తాము. మెటర్నిటీ, పిల్లలకు సంబంధించి, ఇతర జబ్బులకు సంబంధించి అడిగారు. ఉన్న 50 బెడ్స్‌లోనే కొన్ని వారికి ప్రత్యేకంగా కేటాయించుకునే అవకాశం ఉంది. డి.పి.సిని తొందరలోనే పెట్టి, సివిల్ సర్జన్ పోస్టులను భర్తీ చెయ్యడానికి చర్యలు తీసుకుంటాము. 50 నుండి 100 బెడెడ్ క్రింద అప్‌గ్రేడ్ చెయ్యడాన్ని పరిశీలిస్తాము.

## స్పోర్ట్స్ కిట్స్ కొనుగోలులో హైదరాబాద్ పురపాలక సంస్థచే నిధుల దురుపయోగం

స్వల్పవ్యవధి ప్రశ్న నెం .60-ఎ(5205-బి)

శ్రీ డి. నాగేందర్ - గౌరవనీయులైన మునిసిపల్ పరిపాలన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) హైదరాబాదులోని మునిసిపల్ కార్పొరేషన్ కొనుగోలు చేసిన క్రీడల కిట్స్ నాణ్యతలో నాసిరకంగా ఉన్నట్లు, లక్షలాది రూపాయలు దుర్వినియోగం జరిగిన విషయం వాస్తవమేనా?
ఆ) ఏ విధమయిన విధానాలను పాటింపకుండా, ఇష్టానుసారంగా క్రీడల కిట్స్‌ను పంపిణీ చేసిన విషయం కూడా వాస్తవమేనా?
ఇ) అయితే ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

**శ్రీ ఎస్. ఎండి. ఫరూక్ః-**

అ) లేదండీ
ఆ) లేదండీ
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ డి. నాగేందర్ః అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన సమాధానం చాలా హాస్యాస్పదంగా ఉంది. మేము ఇచ్చిన ప్రశ్న చాలా ప్రధానమయినది. 1999లో ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ శాఖకు చంద్రమోహన్ రెడ్డి గారు మంత్రిగా ఉన్నారు. అప్పట్లో కోట్లాది రూపాయలు ఖర్చు చేసి కిట్స్ కొన్నారు. గతంలో ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో యూత్ వెల్ఫేర్ అసోసియేషన్స్ ద్వారా అన్ని విధాలుగా సహాయం చెయ్యడం జరిగింది. 1999లో ఈ ప్రభుత్వంలో లక్షలాది రూపాయలు ఖర్చు చేసి, స్పోర్ట్స్ కిట్స్ కొన్నారు. హైదరాబాద్ సిటీలో పార్క్స్, ప్లేగ్రౌండ్స్ డెవలప్ చేశారు. దీనికి ఎన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేశారు? స్పోర్ట్ కిట్స్ ఇచ్చారా అంటే లేదు అని అన్నారు. నా వద్ద సమాచారం ఇచ్చినట్లుగా

ఉంది. కొన్న వాటిని విమ్స్ అండ్ ఫ్యాన్సీస్‌కు ఇచ్చారు. అధికారంలో గల వారు మిస్‌యూస్ చేశారు. దీని విషయంలో సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్.ఎండి. ఫరూక్ః 489 ప్లే గ్రౌండ్స్ ఉన్నాయి. సమ్మర్‌లో కోచింగ్ కోసం దాదాపు 150 ప్లే గ్రౌండ్స్ ప్రైవేటువి తీసుకుంటున్నాము. రెగ్యులర్‌గా ఉన్న 76 ప్లే గ్రౌండ్స్‌లో స్పోర్ట్స్ కండక్ట్ చేస్తున్నాము. నాసిరకమైనవి కొన్నారా అని అడిగిన దానికి లేదు అని చెప్పాను. స్పెసిఫిక్‌గా ఎక్కడయినా అభియోగాలు ఉంటే మా దృష్టికి తెస్తే, చర్య తీసుకుంటాము. లేని దానికి అభియోగం చెయ్యడం మంచిది కాదు.

శ్రీ డి. నాగేందర్ః మునిసిపల్ మంత్రిగారు నంద్యాలలో తప్ప హైదరాబాదులో అంతగా ఉండరు. వారికి ఎట్లా తెలుస్తుంది?

మేడమ్ స్పీకర్ః నో, నేను ఎలవ్ చెయ్యను.

శ్రీ డి. నాగేందర్ః నేను పాయింట్‌కు వస్తున్నాను. నాసిరకమైనవి కొన్నారు అని ఎందుకు అన్నానంటే దానికి కారణం ఉంది. క్రీడలను ప్రమోట్ చెయ్యాలని, రాబోయే క్రీడోత్సవాలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశపడుతోంది. నాసి రకమైనవి కొన్నారా అంటే లేదు అనడం సమంజసం కాదు. పర్చేజ్ చేసిన స్పోర్ట్స్ కిట్స్‌ను ఇవ్వవలసిన వారికి కాకుండా, అధికార పార్టీ కార్యకర్తలకు, నచ్చిన వారికి ఇచ్చారు. అందులో ఒక కిట్‌ను తెచ్చి స్పీకర్‌గారి పేషీలో పెడతాము.

(అధికార పార్టీ నుండి అంతరాయం)

చెప్పేది వినండి. ఏమంటున్నారు? స్కూల్ పిల్లలకు, కాలేజీ పిల్లలకు ఇవ్వవలసింది, కార్యకర్తలకు ఇవ్వడం ఏమిటి?

శ్రీ ఎన్.ఎండి. ఫరూక్ః కంప్లయింట్ ఇస్తే, ఎంక్వయిరీ చేస్తామని చెప్పాను.

మేడమ్ స్పీకర్ః ప్రశ్న అడగకుండా ఏమిటండీ ఇది?

శ్రీ డి. నాగేందర్ః నన్ను చెప్పనివ్వండి. మంత్రిగారిని కోరేది, నాసి రకమైన కిట్స్ సప్లయ్ చెయ్యలేదు అన్నారు, ఇప్పుడు ఒక కిట్ తెచ్చి ఇస్తాను. చూడండి. నాసిరకానిది అయితే వారు రాజీనామా చేస్తారా?

(ఇంటరప్షన్)

మంత్రులు ఇర్రెస్పాన్సిబుల్‌గా ఆన్సర్ ఇవ్వరాదు.

శ్రీ ఎన్.ఎండి. ఫరూక్ః వారు పనికిరానిదేదో తెచ్చి, వాటిలోదే అంటే ఎట్లా? ప్రూవ్ చెయ్యమనండి. ఏదయినా ఉంటే యాక్షన్ తీసుకుంటాము.

శ్రీ డి. నాగేందర్ః మీరు మా రెస్క్యూకి రావాలి మేడమ్.

మేడమ్ స్పీకర్: నో, నో. కూర్చోండి. ఎస్.ఎన్.క్యు. నెం.5205-యు, (60-బి) సభ్యుని కోరిక మేరకు వాయిదా వేస్తున్నాను. జీరో అవర్.

## జీరో అవర్

డా. జి. చిన్నారెడ్డి: అధ్యక్షా, ఇది సాంఘిక సంక్షేమ శాఖకు సంబంధించినది. రాష్ట్రప్రభుత్వం ఒకవైపున విద్యావ్యాప్తికి తోడ్పడుతున్నాము అంటూనే, 2005 నాటికి సంపూర్ణ అక్షరాస్యతను సాధించాలని మనవి చేస్తూనే, 'చదువుల పండుగ' పేరుతో కూలీనాలీ చేసుకునే పిల్లలను స్కూల్‌లో చేర్చే కార్యక్రమం చేపడుతూనే, రెండవ వైపున సాంఘిక సంక్షేమ హాస్టల్స్‌లో సీట్ల సంఖ్యను తగ్గించడం ఎంత వరకూ న్యాయం? బి.సి హాస్టల్స్‌లో ఈ సంవత్సరం 20 శాతం సీట్లకు కోత పెట్టింది. అదే విధంగా ఎస్.సి, ఎస్.టి హాస్టల్స్‌లో ఎక్కువగా ఎన్‌రోల్ చేసుకుంటూ, సీట్లను పెంచవలసింది పోయి, తగ్గించడం ప్రభుత్వ ద్వంద్వ విధానం తప్ప మరొకటి కాదు. దీని వల్ల చాలా మంది పేద విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఈ సీట్లను గత సంవత్సరం కంటే ఎక్కువ చెయ్యాలి. 20 శాతం తగ్గించడం ప్రభుత్వానికి సరైనది కాదు. సాంఘిక సంక్షేమ మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.
ఉ.10.00

శ్రీ ఎన్. నరసింహా రావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. ఆల్‌రెడీ కమ్యూనికేషన్ ఇవ్వడం జరిగింది. తగ్గింపు ఏమీ లేదు.

శ్రీ ప్రేమ్‌సింగ్ రాథోడ్(మహరాజ్‌గంజ్):- అధ్యక్షా, ఉస్మానియా హాస్పిటల్‌లో ఈ నెల 6 వ తేదీ రాత్రి 11.30 గంటలకు ఎమ్‌ఎమ్-1 వార్డులో అటెండర్‌గా ఉన్న మహిళను ముక్తార్ అనే టాక్సీ డ్రైవర్ - ఇతను ఎప్పుడూ గొడవలు చేస్తుంటాడు. హేబిట్యుయల్ అఫెండర్‌గా కూడా ఉన్నాడు. అతను సారా తాగి వచ్చి ఆమెను పట్టుకుపోయాడు. అక్కడ ఉన్న ఎమ్ఆర్ఓ కాని, సెక్యూరిటీ ఆఫీసర్ కాని ఆమెను పట్టుకుపోతుంటే ఆపే ప్రయత్నం చేయలేదు. పారిపోయాడని చెప్పారు కాని పోలీసులకు ఇన్‌ఫారమ్ చేయలేదు. రెండవ రోజు పేపర్లో వచ్చిన దానిని చూసి పోలీసు వారు కేసు నమోదు చేశారు.

రెండవ విషయం. ఈ హాస్పిటల్‌లో 108 మంది వర్కర్స్ క్లీనింగ్ కోసం ఉన్నారు. కాని వారు టాయిలెట్స్ కాని హాస్పిటల్ కాని క్లీన్ చేయక చాలా గలీజుగా పెడుతున్నారు. 108 మంది వర్కర్స్ ఉన్నారు. 1169 బెడ్స్ ఉన్నాయి. 10 బెడ్స్‌కు ఒక వర్కర్ చొప్పున ఉన్నా వారు సరిగా పని చేయడం లేదు. రోజుకు రు.22 వేలు యూజర్ ఛార్జెస్ వసూలు చేస్తున్నారు. కాని గోడల మీద ఎక్కడ చూసినా పాన్, గుట్కా తినేసి ఊసిన మరకలు ఉంటాయి. అక్కడున్న డాక్టర్లు కూడా ఏదైతే మందు రాస్తారో పేద వారికి అక్కడ ఆ మందులు దొరకవు. మూడు సంవత్సరాలయింది. ఎంతో మంది మంత్రులు మారారు. కాని హాస్పిటల్ డెవలప్‌మెంట్ కమిటీలు ఎందుకు వేయడం లేదు. ఒకసారి ఆలోచన చేయండి. కారు పార్కింగ్ షెడ్ ఉ ంది. మొత్తం ఆంధ్ర రాష్ట్రం నుంచి జనం వస్తారు.

మేడమ్ స్పీకర్:- ఒక్క విషయం చెప్పాలి కాని, 4, 5 విషయాలు చెబితే ఎలా?

శ్రీ టి. సీతారామ్:- గౌరవ సభ్యులు చెప్పిన హాస్పిటల్ విషయం నోట్ చేసుకున్నాను. తప్పని సరిగా ఈ విషయం సంబంధిత శాఖామాత్యుల వారికి తగు చర్య కోసం పంపించడం జరుగుతుంది.

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, ఇండియా సిమెంటుకి సంబంధించి కార్మికులను 29 మందిని తొలగించారు. సుమారు 11 నెలల నుంచి కార్మికులను ఇబ్బంది పెడుతున్నారు. కారణం ఏమంటే ఇండియా సిమెంట్ కంట్రాక్ట్ లేబర్ యూనియన్ పేరుతో ఒక యూనియన్ రిజిస్టర్ చేసుకున్నారు. వారు నమోదు చేసుకున్నారన్న పేరుతో మొదట 7 మందిని తీసి వేశారు. దాని తరువాత 22 మందిని తీసి వేశారు. మొత్తం 29 మందిని సస్పెండ్ చేశారు. కనీసం కంపెనీ లోపలకు రానివ్వకుండా వారిని ఇబ్బంది పెడుతున్నారు. జిల్లా కలక్టర్ వారి కార్యాలయం ముందు సుమారుగా 20 రోజులపాటు ధర్నా చేశారు. టెంట్స్ వేసుకుని ఆర్‌డిఓ కార్యాలయం ముందు ఉండిపోయారు. ఈ 11 నెలల కాలంలో సగం కాలం ఆర్‌డిఓ ఆఫీస్ ముందు, కలక్టర్ ఆఫీసు ముందు ఉంటున్నారు. కలక్టర్ గారు చెప్పారు. అయినా సరే యాజమాన్యం వినడం లేదు. ఒక విషయం తమరు చెప్పండి. రు.200 కోట్లు వారికి డిఫర్మేషన్ ఇచ్చారు. ఎందుకు ఇచ్చారు? ఇండియా సిమెంటు వారికి ఈ సభలో తమ సమక్షంలో చెప్పారు. కార్మికులను ఆదుకోవడం కోసం ఇచ్చామన్నారు. ఇప్పుడు వారిని బజారుపాలు చేసి ఇబ్బందులు పెడుతున్నారు. కనీసం ఏ రకమైన చర్యలు తీసుకోవడం లేదు. మంత్రి గారికి చెప్పాను. ప్రభుత్వానికి నోటీసు ఇచ్చాము. ఇక వారు ఆత్మహత్య చేసుకోవడమే తప్ప మరొకటి లేదు. ఈ విషయంలో ప్రభుత్వానికి తగిన శ్రద్ధ లేదు. శ్రద్ధ తీసుకోవలసిందిగా మనవి చేస్తున్నాను.

శ్రీ టి. శ్రీనివాస యాదవ్:- గౌరవ సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. తప్పకుండా తగు చర్యలు తీసుకుంటామని తమరి ద్వారా తెలియజేసుకుంటున్నాను.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, this issue pertains to the Minister for School Education. In the last Assembly Session assurance is given by the concerned Minister that 38 upper primary schools will be converted into high schools. Twice in the Assembly this assurance is given. But, unfortunately, that assurance is not kept up. New academic year has started. I would request the Minister to ensure that these 38 primary schools are upgrated. Out of these 38 schools 20 are Telugu medium and the others are Urdu medium schools. I request the Minister for School Education to convene a meeting with the concerned MLAs. Unless you upgrade the schools how you will achieve 95 per cent literacy rate by 2004? There should be seriousness about it?

శ్రీ కె. విజయరామారావు:- గౌరవ సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. తగు చర్యల కోసం సంబంధిత శాఖా మాత్యుల వారికి ఈ విషయం తెలియజేయడం జరుగుతుంది.

శ్రీ సి.సి. వెంకట్రాముడు(హిందూపూర్):- అధ్యక్షా, ఇది తాగునీటి సమస్య. పురపాలక శాఖా మాత్యులు, పంచాయతీరాజ్ శాఖా మాత్యులకు సంబంధించినది. ముఖ్యంగా అనంతపురం జిల్లాలో వర్షపాతం లేకుండా పోవడం వల్ల భూగర్భ జలాలు రోజు రోజుకు ఇంకి పోతున్నాయి. ప్రభుత్వం ఎన్ని కార్యక్రమాలు చేపట్టినప్పటికి కూడా హిందూపురం ప్రాంతంలో 550 అడుగుల లోతుకు పోయినా నీళ్లు పడడం లేదు. 50 శాతం ఫెయిల్ అవుతున్నాయి. సగం శాతం ఫెయిల్యూర్ అవుతున్నాయి కాబట్టి అన్ని గ్రామాలలో పంపంచాయతీ రాజ్ శాఖా మంత్రి గారు ఈ మంచినీటి కార్యక్రమం చేపట్టడం జరిగింది. అయినప్పటికీ భూగర్భ జలాలు శాశ్వతంగా లేకుండా నీటి సౌకర్యం లేకుండా పోతున్నది. మునిసిపాలిటీలలో, పంచాయతీలలో చాలా వరకు నీటి సమస్య ఉంది. ఏదైతే ఆర్ డబ్ల్యు ఎస్ పబ్లిక్ హెల్త్ ద్వారా తీసకుంటున్నామో దానిలో రు.260 కోట్లతో స్కీమ్ ప్రపోజ్ చేశారు. భగవాన్ సత్యసాయి బాబా జిల్లాలో మంచినీటి కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం పైన ముఖ్యమంత్రి గారు ప్రత్యేక శ్రద్ధ వహించి సత్యసాయి బాబా వారి స్కీముద్వారా ఈ కార్యక్రమం చేపట్టాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ పి. శ్రీనివాస రెడ్డి:-గౌరవ సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ బి. సత్యానంద రావు:- అధ్యక్షా, ఇది మేజర్ ఇరిగేషన్ శాఖా మంత్రి గారికి సంబంధించిన విషయం. లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముకు కరెంటు బిల్లులు చెల్లించడంలో జాప్యం జరగడం వల్ల కరెంటు కనెక్షన్లు తొలగించడం వల్ల రైతులు చాలా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నా నియోజక వర్గంలో రెండు లిఫ్ట్ ఇరిగేషన్లు ఉన్నాయి. పేర్వారం పంపింగ్ స్కీమ్ ద్వారా 5,300 ఎకరాలకు నీరు అందిస్తున్నారు. ఉచ్చిలి పంపింగ్ స్కీమ్ 3,000 ఎకరాలకు నీరు అందిస్తున్నారు. విద్యుత్ సమస్య వచ్చాక కరెంటు బిల్లులు చెల్లించకపోతే ట్రాన్స్కో వారు వెంటనే కనెక్షన్స్ తొలగిస్తున్నారు. ఇరిగేషన్ శాఖ వారు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడం వల్ల రైతుకు సరయిన అదను సమయంలో, నాట్లు వేసే సమయంలో, పంటకు వచ్చే సమయంలో కరెంటు కనెక్షన్స్ తీసి వేయడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పంపింగ్ స్కీములలో ఉన్న ఇబ్బంది నుంచి రైతులను కాపడడానికి దీని పైన ఏదైనా ఒక విధానం తీసుకోవాలి. కరెంటు బిల్లులకు సంబంధించి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములో ఇరిగేషన్ శాఖ వారు ట్రాన్స్కో వారికి వెంటనే బిల్లులు చెల్లింపులు జరిగేలా ఒక విధానం తీసుకు రావలసిందిగా మేజర్ ఇరిగేషన్ శాఖా మాత్యుల వారిని కోరుతున్నాను. రైతులకు ఇబ్బంది కలగకుండా కరెంటు బిల్లుల చెల్లింపుల కొరకు ఒక గ్రాంట్ ఏర్పాటు చేసి డిపార్ట్మెంట్ టు డిపార్ట్మెంట్ సర్దుబాటు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె.ఇ. ప్రభాకర్:- సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. సరైన విధానం తీసుకోవడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను.

శ్రీ ఆర్. పాపారావు(సిరిసిల్ల):- అధ్యక్షా, ఒక వైపు 610 జీఓ పైన చర్చ జరిగి సభా సంఘం వేసి తద్వారా తెలంగాణా యువతకు జరిగిన అన్యాయం గురించి విచారణ చేస్తున్న సందర్భంలో ఇవ్వాళ వార్తా పత్రికలో తెలంగాణా యువతకు పిడుగుపాటు అన్న వార్త వచ్చింది. ఇదివరకే ఉన్న జీఓ ప్రకారంగా 80:20 ఉద్యోగ నియామకాలు జరిగితే ముఖ్యంగా 7.3.2002 న జిఓ ఎమ్ఎస్ నెంబర్ 124 ప్రకారం మళ్లీ 70:30 రేషియో ప్రకారం ఈ జిఓ విడుదల చేయడం తెలంగాణా నిరుద్యోగ యువతకు అన్యాయం జరుగుతున్నది. ముఖ్యంగా ఓపెన్ కాంపిటిషన్లో 20 శాతం మెరిట్ అభ్యర్థులను సెలక్టు చేసుకున్న తరువాత మిగతా 80 శాతం సెలక్టు చేసుకుంటే ఈ యువతకు న్యాయం జరుగుతుంది. అలాగే నాన్ లోకల్ అన్న నిర్బంధం లేకుండా ఓసి క్యాటగిరిలోనే సెలక్షన్ తీసుకోవాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.
ఉ. 10.10

ఎందుకంటే దీని పైన ముఖ్యమంత్రిగారు ఇది వరకు వివరణ ఇచ్చారు. తెలంగాణాకు ఉద్యోగాలలోను, ఇతర విషయాలలోను అన్యాయం జరగదని మహానాడులో తీర్మానం పెట్టారు. కాబట్టి దానిపైన ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పి రేపు దానిపైన చర్చకు అనుమతి ఇవ్వాలని తమ ద్వారా ముఖ్యమంత్రిగారిని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ టి. సీతారాం:- అధ్యక్షా, గౌరవ సభ్యులు వెలిబుచ్చిన ఆందోళనను నోటు చేసుకోవడం జరిగింది. తప్పనిసరిగా ఇది గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారాన్ని కనుగొంటాము.

## అర్జీల సమర్పణ

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:- అధ్యక్షా, అనంతపురం జిల్లాలో 1989వ సంవత్సరములో డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీలో స్పెషల్ టీచర్లు 330 మంది సెలక్ట్ అయితే ఇంతవరకు వారు రెగ్యులరైజ్ కాలేదు.

(అర్జీని గౌరవ సభాపతికి సమర్పించారు)

శ్రీ ఎన్. వరదరాజులరెడ్డి:- అధ్యక్షా, కడప కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీలో 14 నెలల నుంచి జీతాలు రావడం లేదు.

(అర్జీని గౌరవ సభాపతికి సమర్పించారు )

శ్రీ ప్రేమ్‌సింగ్ రాథోడ్:- అధ్యక్షా, స్లమ్ ఏరియాలలో నివసించే వాళ్లకు ఎలక్ట్రిసిటీ ఛార్జెస్ మీద సర్‌ఛార్జ్ తీసుకోవద్దు.

(అర్జీని గౌరవ సభాపతికి సమర్పించారు)

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి(వెంకటగిరి):- అధ్యక్షా, నెల్లూరు జిల్లా సూళ్లూరు పేట నియోజక వర్గం భీమునిపాలెంలో బి.సి.లకు, ముస్లింలకు హౌస్ పట్టాలు ఇవ్వడం జరిగింది. కానీ ఇంతవరకు స్థలం చూపించలేదు.

(అర్జీని గౌరవ సభాపతికి సమర్పించారు)

శ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం):- అధ్యక్షా, రాష్ట్రంలో 20 లక్షల మంది లారీ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ కార్మికులు వున్నారు. వారికి సంక్షేమ చట్టం తేవాలని ఆందోళన చేస్తున్నారు.

(అర్జీని గౌరవ సభాపతికి సమర్పించారు)

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

MADAM SPEAKER: All papers are deemed to have been laid on the Table of the House.

1. A copy in each of the following Commission of Inquiry Reports, together with memorandum of action taken thereon, as required under Section 3(4) of thed Commissions of Inquiry Act, 1952:

i) On the alleged lock-up death of Sri Boga Laxmipathi, S/o Gangaram, R/o Kodimial village, Karimnagar district on 15.10.1998 while in police custody of Kodimial (Mallial) Police Station in Karimnagar district, and

ii) On the incident of police rampage at Karimnagar on 19.4.1998 and at Peddapalli on 20.4.1998.

2. A copy of the Notification issued in G.O.Rt.No.219, Industries and Commerce (Tex.), dated 15.3.2002, declaring the Sri Raja Rajeswari Cooperative Spinning Mills Limited, Sircilla, Karimnagar district as Relief Undertaking for one year, as required under Section 6 of A.P.Relief Undertakings (Special Provision) Act, 1971.

## ప్రభుత్వ బిల్లు

## 1) 2002, ఇండియన్ స్టాంప్ (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు

SRI P. ASHOK GAJAPATHI RAJU: Madam Speaker, with your kind permission, I beg to move:

"That leave be granted to introduce the Indian Stamp (Andhra Pradesh Amendment) Bill, 2002."

MADAM SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Indian Stamp (Andhra Pradesh Amendment) Bill, 2002."
(Pause)

The motion was adopted and the Bill was introduced.

MADAM SPEAKER: Now Tea-Break for ten minutes.

(The House then adjourned for Tea-Break at 10.13 a.m.)

(టీ విరామం అనంతరం సభ తిరిగి ఉదయం 10. 37 గంటలకు ప్రారంభమైనది)

(గౌరవ ఉపసభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు)

# జీరో అవర్

డా. యం .వి. మైసూరారెడ్డి: అధ్యక్షా, ఇటీవల పత్రికల్లో పుంఖానుపుంఖాలుగా శాసనసభ్యుల మీద టెలిఫోన్ ట్యాపింగ్ ద్వారా అయితేనేమి, గన్‌మెన్ ద్వారా అయితేనేమి గూఢచర్యం చేస్తున్నారని వార్తలు వచ్చాయి. మొదటి పేజ్‌లో బ్యానర్ ఐటమ్స్‌లో వచ్చాయి. ఇది అనైతికం, అసమంజసం, అన్‌లాఫుల్ అధ్యక్షా. శాసనసభ్యులు చట్టాలు పాస్ చేయవలసిన వారు. వారు ఎన్నో రకాలుగా సమాచారాన్ని సేకరించి, ప్రజల సంక్షేమం దృష్ట్యా పాటుపడవలసి వుంటుంది. వారు ప్రతిపక్షంలో వుండనీయండి, అధికార పక్షంలో వుండనీయండి, వారి మీద గూఢచర్యం చేయడం అనేది అనైతికం, అసమంజసం అధ్యక్షా. యిటువంటివి అసలు జరుగుతున్నాయా, లేదా, ఒకవేళ జరుగుతూ వుంటే జరగకుండా వుండే విధంగా ఎస్యూరెన్స్ యిస్తారా? సమాధానం చెప్పవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, ఈ మెన్షన్ యింకెవరన్నా చేసి వుంటే అర్థం చేసుకోగలను. హోం శాఖా మంత్రిగా చేసిన వ్యక్తి ఈ రకంగా మెన్షన్ చేయడం సమంజసం కాదు. ఆయనకు తెలుసు సెక్యూరిటీ యాస్పెక్ట్ ఏమిటనేది. గన్‌మెన్ ప్రాముఖ్యత ఏమిటో, వారు ఎంత యింపార్టెంట్ రోల్ ప్లే చేస్తారో వారికి తెలుసు. ఒక పర్సన్‌ను ప్రొటెక్ట్ చేయడానికి , గన్‌మెన్ తమ జీవితాన్ని అడ్డం పెడతారు. అటువంటి సెక్యూరిటీగా వున్నటువంటి వ్యక్తులను గూఢచర్యం కోసం వాడతారనే వార్త నిరాధారమైన వార్త. ఇది చాలా పొరబాటు. ఇది కొంత కన్‌ఫ్యూజన్ క్రియేట్ చేస్తుంది. ఒక వైపు యింపార్టెంట్ వ్యక్తులను ప్రొటెక్ట్ చేయాలి. మీకు తెలుసు రాష్ట్రంలో ఎక్స్‌ట్రీమిజం ఏవిధంగా వుందో. కొన్ని తీవ్రవాద సంస్థలు పేర్లతో సహా చెబుతున్నాయి, ఎవరెవరిని టార్గెట్ చేస్తున్నదీ. ఫలానా వారిని చంపుతామని బహిరంగంగా ప్రకటన చేస్తున్న సందర్భంలో , పబ్లిక్ రిప్రజెంటేటివ్స్‌కు ప్రొటెక్షన్ యివ్వాలనే వుద్దేశంతో గన్‌మెన్‌ను యిస్తూ వుంటాము.

ఉ.10.40

ఈ విధంగా కొంత మంది మీద నిరాధారమైన వార్త రావడం జరిగింది, దానిని ఇక్కడ ప్రస్థావించడం అంత మంచి పద్ధతి కాదని తెలియచేస్తున్నాను. నాకు కాని , ప్రభుత్వానికి కాని అటువంటి పద్ధతులకు పాల్పడవలసిన అవసరం లేదు. టెలిఫోన్ ట్యాపింగ్ ఇన్సిడెండ్స్ గురించి చెప్పారు. అటువంటిది ఏదైన చేస్తే, ఇట్ ఈజ్ ఓన్లీ ఫర్ నేషనల్ సెక్యూరిటీ. మీకు తెలుసు టెలిగ్రాఫ్ చట్టం ఎంత ఇబ్బందిగా ఉంటుందో. దాని వల్ల ప్రభుత్వాలు కూడ ఇబ్బందుల్లో పడిన సంఘటనలు మీకు తెలియంది కాదు. అయితే వీటి వల్ల అంతగా భయ పడవలసిన పని లేదని మీ ద్వారా వారికి తెలియచేస్తున్నాను. పత్రికల్లో గాని, ఇంకొక సోర్సెస్ ద్వారా కాని ఏది వచ్చినప్పటికీ, ఫైనల్‌గా ఏ ఇష్యూ మీదైన స్పందించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంటుంది. ఆ విధంగానే ప్రభుత్వం ఎప్పుడూ బాధ్యతాయుతంగా ఉంటుంది. ప్రతి ఒక్క నిరాధారమైన వార్తలను ఆధారంగా చేసుకొని పరిగెత్తే ప్రభుత్వం కాదు ఇదని మీ ద్వారా గౌ.సభ్యలకు తెలియచేస్తున్నాను. ఎటువంటి డౌట్ ఉండటానికి వీల్లేదని చెప్పి తెలియచేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య :– అధ్యక్షా, తమరి ద్వారా మెన్షన్ చేసే అంశం ఏమిటంటే, విజయవాడ నగరంలో శంకర్ అనే నేరస్థుడిని విచారిస్తున్నప్పుడు జరిగిన సంఘటన గురించి. ఆయన నోటోరియస్ క్రిమినల్ కావచ్చు. అతన్ని మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచినపుడు, '' ప్రొడ్యూస్ టుమారో '' అని వ్రాయడం జరిగింది. అంటే విచారణ అయిపోయినట్లే. మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచిన తరువాత తిరిగి నేరస్థుడిని విచారించడానికి పోలీసులకు హక్కు లేదు. మేజిస్ట్రేట్‌తో పర్మిషన్ తీసుకొనేంతవరకే. అట్లా పర్మిషన్ తీసుకోకుండా ఎట్లా ఇంటరాగేట్ చేశారు? అతన్ని ఎట్లా కాల్చి చంపారు? అంటే చట్టాన్ని మీ చేతుల్లోకి తీసుకొని పనిచేస్తున్నట్లే కదా ! ఏ రకంగా చట్టాన్ని మార్చారు మీరు? నేరారోపణతో కోర్టుముందు నిందితుడిని హాజరుపరచాలి. ఆ తరువాత కోర్టు అవునా, కాదా అని తెలియచేస్తుంది. ఇటువంటి పని చేయడం న్యాయమేనా? నేను మీ ద్వారా చెపుతున్నది

రికార్డెడ్ ఎవిడెన్స్.   మేజిస్ట్రేట్‌గారు కూడ పోలీసులకు నోటీసులు ఇచ్చినట్లుగా తెలిసింది.   కాబట్టి దీని మీద న్యాయ విచారణకు ఆదేశించవలసిందిగా మీ ద్వారా డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- సార్, ఇప్పుడు సడన్‌గా ఇష్యూ రేయిజ్ చేసి, దాని మీద చెప్పండి అంటే ఇబ్బందిగా ఉంటుంది. వారిని ఇంకొక ఫార్మ్‌లో రమ్మనండి.   నిందితుడు ఏ విధంగా చనిపోయాడని మేజిస్ట్రేట్‌గారు కూడ అడిగారు.   ఆ విచారణ జరుగుతునే ఉంది.  వారు ఎక్స్‌ప్లనేషన్ అడిగారు.  కాబట్టి ఇంకొక జ్యుడీషియల్ ఎంక్వయిరీ అవసరం లేదు.

డా. డి. శివరాం :-  స్పీకర్‌సార్, నేను మెన్షన్ చేస్తున్న అంశం హోమ్ మినిస్టర్‌కు సంబంధించినది.   ఒంగోలులోని ఆదర్శ రెసిడెన్షియల్ కాలేజీలో ఎన్. కళా చంద్ర అనే అమ్మాయి ఇంటర్మీడియేట్ చదువుతున్నది.  ఆమె నా నియోజకవర్గానికి చెందిన అమ్మాయి.  గత రెండు సంవత్సరాలుగా ఆమె ఆచూకీ తెలియడం లేదు.  ఆమె బ్రతికి ఉందా, లేక చనిపోయిందా తెలియడం లేదు.  ఏ విషయం తెలియక ఆమె తల్లిదండ్రులు రోజూ మానసికంగా  బాధ పడుతూ ఉన్నారు.   ఈ మిస్సింగ్ కేసును ఆల్‌రెడీ పోలీసులు ఎంక్వయిరీ చేసి,  ఆ అమ్మాయి ఆచూకి తెలియలేదని వారు రిపోర్టు సబ్మిట్ చేశారు.   అయితే స్థానిక ఎస్.ఐ.కొడుక్కి దీనితో సంబంధం ఉండటం వల్ల, అతన్ని రక్షించడానికి  గాను స్థానిక పోలీసులు సరిగ్గా విచారణ జరిపించలేదని తెలుస్తున్నది. అదే విధంగా మరో ప్రక్క ఆ కాలేజీ వాళ్లను ప్రొటెక్టు చేయడానికి  కేసుని సైడ్  ట్రాక్  చేస్తున్నారు.  ఈ అమ్మాయి గురించి ఇక్కడ ప్రతిపక్షం ఏమి మాట్లాడటం లేదు.   ఇదే కాదు, ఇటీవలనే  ఒంగోలులో మరో అమ్మాయి మిస్ అయినట్లు కూడ లోకల్ పేపర్లో వచ్చింది. ఇంతకు ముందు కేసులోనే పోలీసులు గట్టిగా యాక్షన్ తీసుకొని ఉండి ఉంటే, ఇటువంటివి పునరావృతం అయ్యేవి కాదు. కాబట్టి నేను చెప్పిన ఈ అమ్మాయి  కేసుకు సంబంధించి తిరిగి సిబిసిఐడి ఎంక్వయిరీ గాని మరొక ఎంక్వయిరీ గాని వేయించి, సరైన పద్ధతుల్లో ఆ విచారణ జరిగేటట్లు చేసి, తగు న్యాయం చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, జీరో అవర్ మొత్తం హోమ్ అవర్ అయిపోతున్నది మాకు.   అధ్యక్షా, గౌ.సభ్యులు తెలియచేసిన విషయం ఇంతకు ముందు కూడ  నా దృష్టికి తీసుకొని వచ్చారు.  వారికి తెలుసు ఏ విధంగా జరిగిందో.  మళ్లీ వారి యొక్క సజేషన్‌ను దృష్టిలో పెట్టుకొని చర్య తీసుకొంటాం .

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశములు

## 1) రాష్ట్రంలో  వ్యవసాయ కార్మికులకు కనీసవేతనాల చెల్లింపు గురించి

శ్రీ నోముల నర్సింహయ్య :-  అధ్యక్షా, కనీస వేతన చట్టానికి సంబంధించి ప్రభుత్వం ఇచ్చినటువంటి సమాధానాన్ని ఒకసారి పరిశీలించినట్లయితే, కనీస వేతనాన్ని అమలుచేసే దానికి తగిన విధంగా ఉండవలసిన ఏజెన్సీ  తాను పనిచేయవలసిన తీరులో పనిచేయడం లేదనే దాంట్లో వివాదం లేదు.   ఈ రాష్ట్రంలో  ఒక కోటి ముప్పై తొమ్మిది  లక్షల మంది వ్యవసాయ కార్మికులున్నారు.  దీంట్లో సుమారు 90 లక్షల మంది ఎస్.సి., ఎస్.టి, బి.సి.లకు చెందిన మహిళలుంటారు.  వ్యవసాయ క్షేత్రాల్లో పనిచేస్తుంటారు.  వారికి రోజుకు కనీసం 30, 40 రూ.ల కూలీ కూడ దొరకడం లేదు.   ఇప్పుడున్నటువంటి వర్షాభావ పరిస్థితుల్లో అయితే అది కూడ లేదు.  మరి దీని వల్ల అర్ధాకలితో  బ్రతికే పరిస్థితి ఉంది.   ఆకలిచావులకు గురవుతున్న పరిస్థితులు కనపడుతున్నాయి.  ఈ విషయంలో ప్రభుత్వం తగిన విధంగా వ్యవహరించవలసిన అవసరం ఉంది.   ఆ రకంగా వ్యవహరిచడం లేదు. మరొక విషయం, బడుగు జీవితాలకు సంబంధించినటువంటి  కనీస వేతన కార్యక్రమం వర్షా భావం ఉన్న మెట్ట జిల్లాల్లో అసలు అమలు చేయడంలేదు.   పోనీ, ధాన్యాగారమైన పశ్చిమ, తూర్పు గోదావరిజిల్లాల్లో   అయినా దానిని ఎక్కడా అమలుపరచడం లేదు.  మరీ అధ్వానపరిస్థితి అక్కడ .  అనేక మంది మేధావులు అక్కడ నుండి వచ్చారు కాని కనీస వేతనాల చట్టాన్ని అమలుచేయమని అడిగే ధైర్యం  లేకుండా చేశారు.   అంత టెర్రరైజ్ చేస్తున్నారు.   ప్రత్యేకించి, వ్యవసాయ కార్మికులకు

సంబంధించిన పనులు చూసినపుడు  చాల దయనీయమైన పరిస్థితులున్నాయి.   ఒకవైపేమో మేము పేదలందర్నీ ఆదుకొంటామని చెపుతున్నారు. ప్రత్యేకించి, నేను ఈ సభకు వచ్చిన తరువాత, మనం ఈ శాసనసభలో  అగ్రికల్చరల్ వర్కర్స్ కాంప్రహెన్సివ్ వెల్ఫేర్‌కు సంబంధించి బిల్లు నంబరు 35/2000 ను ప్రవేశపెట్టి, చర్చించడం జరిగింది. అయితే ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా, వ్యవసాయ కార్మికులను రక్షించాలి, వారిని ఆదుకోవాలనే ఉద్దేశ్యం ఉన్నా, ఆ బిల్లుకు తుదిరూపం ఇచ్చి ఉండేది . తుది రూపం ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. బిల్లు పెండింగ్‌లో ఉంది కదాని తప్పించుకోచూస్తున్నారు. మరొక వైపు నుండి కార్మికులకు సంబంధించినంతవరకు పరిశీలన చేసినట్లయితే, బాల కార్మిక వ్యవస్థ ఉత్పన్నం అవుతున్నది. అది ఎక్కడ నుండి ఉత్పన్నం అవుతున్నది?  అసలు కార్మికులకే పని లేక, కనీస వేతనాలు లేకపోవడం వల్ల వాళ్లు అర్థాకలితో ఉండలేక, వాళ్ల పిల్లలకు చదువులు చెప్పించుకోలేక, పరిజ్ఞానం సంపాదించుకొనే దిశ వైపు ఆ పిల్లలను పంపలేక పొట్ట నింపుకోవడానికి తమ పిల్లలను పనులకు పంపిస్తున్నారు.  ఈ రోజున ఎస్.సి.ఎస్.టి., బి.సి.లకు చెందిన అనేక మంది అమాయక ప్రజలు అల్లాడుతున్న పరిస్థితి ఉంది. బాల కార్మికులను పెట్టుకొంటే కేసులు పెడతామంటున్నారు ఒక వైపు. మేకపోతు గాంభీర్యం ప్రభుత్వానిది.

ఉ.10.50

ఎందుకంటే బాల కార్మికుల మీద కేసులు పెట్టి, ఉంచుకున్న యజమానుల మీద కేసులు పెడతామంటున్నారు.  ఈ ప్రభుత్వం కనీస వేతనాలు అమలు చేయకపోతే ప్రభుత్వం మీద ఎవరు కేసుల పెట్టాలి? ప్రభుత్వానికి ద్వంద్వనీతి ఉంది. వారికి ఒక రాజనీతి , మందికి ఒక నీతి . ఈ పరిస్థితులలో కాలం వెళ్లబుచ్చుతున్నారు.

అలాగే వినియోగం తగ్గిపోతోంది. వినియోగం తగ్గిపోవడానికి కారణం ఏమిటి? కొనుకోలు శక్తి లేకపోవడం. దీనికి కారణం పని దొరకకపోవడం. ఇదొక విషియస్ సర్కిల్ . ఈ చక్రాల కింద దళితులు, నిరుపేదలు నలిగిపోతున్నారు. కనీస జీవనం మెరుగైతే, కనీస బ్రతుకు అయినా మెరుగైతే ఆర్థికంగా కొనుగోలు శక్తి వస్తే అంతో ఇంతో బాగుపడతారు. మూత పడుతున్న కంపెనీలు మూతపడవు. కొనుగోలు శక్తి లేకుండా పోదు. అంతో ఇంతో ఆరోగ్యంగా ఉండటానికి వీలుంది. ప్రత్యేకించి ఒక్క మాటలో చెప్పాలంటే వ్యవసాయ కార్మికులకు పని లేకుండా పోయిన తర్వాత మొత్తం... అధ్యక్షా, హౌసు ఆర్డరులో లేదు. ఇది వ్యవసాయ కార్మికుల గోడు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- మీరు చెప్పండి. మంత్రి గారు వింటున్నారు.

శ్రీ నోముల నరసింహయ్య :- గ్రామీణ స్థాయిలో  కూలీలకు పని దొరకకపోవడం వల్ల కనీస పని దినాలు కూడా లేకపోవడం వల్ల వాళ్లు పట్టణాలకు వలస పోతున్నారు. తమరికి కూడా పూర్తిగా తెలుసు. ఏనాడూ లేనిది, ఉదయం 7-8 గంటల నుంచి 11 గంటల వరకూ పట్టణాల్లో అన్ని కూడళ్లలో  కూలీల మార్కెటుగా తయారైంది. తట్ట, పార పట్టుకుని ఎవరు పనికి పిలుస్తారా అని చూస్తూ, ఎవరూ పిలవకపోతే ఆ అడ్డా మీదనే పడి ఉంటున్నాడు. ఇంత అధ్వాన్నమైన పరిస్థితి ఏర్పడుతూ వుంటే, స్వర్ణాంధ్ర వైపు ఎట్లా పోతుంది? మన విజన్ వీటిని తగ్గించాలి. కాని ఆ దిశలో లేదు. మన విజన్ దీనిని పెంచే దిశలో ఉంది. ఈ లేబర్ మార్కెట్ ప్రతి పట్టణంలోనూ తీవ్రంగా పెరిగిపోతోంది. దీనికి కారణం వ్యవసాయ కార్మికులకు పని దినాలు లేకపోవడం. వీటిని పెంచాల్సిన అవసరం ఉంది. వేతనం సమృద్ధిగా ఇస్తే పట్టణాలకు వలస రాడు. ఆ విధంగా వలసలను నియంత్రించడానికి వీలుంటుంది. ప్రభుత్వం ఆ దిశలో ఆలోచించాలి.

ఇకపోతే, వ్యవసాయ రంగానికి సంబంధించి ఆంధ్రదేశంలో గాని, భారత దేశంలో గాని 70 శాతం మంది దీనిపై ఆధారపడి ఉన్నారు. దీనిలో సగంమంది వ్యవసాయ కార్మికులే. ఈరోజు గమనిస్తే, ఆంధ్ర దేశానికి రూరల్ డెవలప్‌మెంట్ సెస్ కింద ఎఫ్.సి.ఐ. వారు సుమారు రూ.300 కోట్లు ఇస్తున్నారు. అంటే వరి కోసిన తర్వాత, నూర్పిడి చేసి, మార్కెట్‌కు పంపేదాకా కార్మికుడు దీనిలో పని చేశాడు. అతడివల్ల ఇది వస్తోంది కదా? కాటన్ టాక్సులు చూడండి. అనేక రకాలుగా నూనెగింజల వ్యవసాయోత్పత్తుల మీద వస్తున్న కోటానుకోట్ల రూపాయలు వీడి శ్రమ కాదా? ఇంత శ్రమ చేసి చనిపోతే, కనీసం ఇన్సూరెన్సు లేదు. ఆపద్బంధు పెట్టారు, దేనికి? రెండు వేల మందికి కట్టేసి, రోడ్డు యాక్సిడెంట్సు అని, గీత కార్మికులు, నేత కార్మికులు చనిపోయినా దీనిలోనించే. పేరుకే మొక్కుబడిగా పెట్టారంతే. దీనిని చూస్తే ఎలా ఉందంటే, ఇంత ముంతలో పాయసం వండి శతకోటి లింగాలకు అర్పించినట్టుంది. ఇట్లా ఉంది వ్యవసాయ కార్మికుల పరిస్థితి.

నేనంటున్నాను, ఈరోజున్న పరిస్థితులలో వ్యవసాయ కార్మికుల సంక్షేమం కోసం ఏం చేస్తున్నారు? ముసలివాళ్లకు పెన్షను ఇచ్చేది లేదు. పడిగాపులు పడితే రూ.60 ఊరికి 20-30 మందికి కాకులకు మెతుకులు వేసినట్టు ఇస్తున్నారు. వందలాది మంది వ్యవసాయ కార్మికులు, అర్హులైన వాళ్లు, ముసలి వాళ్లు ఉన్నారు. వారికి పెన్షను లేదు. ఈ పరిస్థితి ఆలోచించండి.

మినిమం వేజెస్‌కు సంబంధించి, ఇది ఒక విష్యస్ సర్కిల్‌లా ఉంది. దీనిలో కొట్టుమిట్టాడుతున్న వ్యవసాయ కార్మికుడు అనేక ఇబ్బందులు పడుతున్నాడు. ప్రత్యేకించి చెప్పేది, తినీతినక పోవడం వల్ల టి.బి. వస్తోంది. క్షయ పెరిగిపోయింది స్వర్ణాంధ్రలో అని కాగ్ రిపోర్టు మొన్న పోయిన శాసనసభలో ఇచ్చారు. రోగాల శాతం బాగా పెరిగిపోయింది. ఎందుకు? వ్యవసాయ కార్మికులకు తగిన తిండి దొరకకపోవడం వల్ల. దీనిని ఎట్లా కర్బ్ చేస్తారు? తగిన వేతనం ఇస్తే కర్బ్ అవుతుంది. దీనికి సిద్ధంగా ఉందా ప్రభుత్వం? రోగాలు వస్తే మందులు వున్నాయా? అవి కూడా లేవు. ఈ పరిస్థితులలో వ్యవసాయ కార్మికుడికి ఇబ్బందులు ఎదురవుతున్న పరిస్థితి.

ఇదే కాకుండా వ్యవసాయ కార్మికులను గొద్దో గొప్పో మెరుగు చేయాలంటే, కనీస వేతనం కోసం ప్రభుత్వం ఒక సమగ్రమైన చట్టాన్ని, పెండింగులో ఉన్న బిల్లును పాస్ చేయాల్సిన అవసరం ఉంది. పాస్ చేయడం వల్ల ఉపయోగం ఉంది. దీని వల్ల కనీసం కొంత భద్రత ఏర్పడుతుంది. అభద్రతాభావంతో వ్యవసాయ కార్మికుడికి కనీస వేతనం రానిదే, అనేక ఇబ్బందులకు గురవుతున్నాడు.

ఇంకా విచిత్రమైన పరిస్థితి ఏమిటంటే, ప్రభుత్వం ఒకవైపు కనీస వేతనాలు అమలు కాకుండా దానిలో తనే మొదటి దోపిగా ఉంది. ఎందుకీ మాట అన్నానంటే, రూ.90 క్లెయిమ్ చేస్తున్నాడు ఫీజ్ కాంట్రాక్టరు వచ్చి. వీడు కనీస వేతనం ఇవ్వడు. దానిలో సగం టోపీ వేస్తాడు. దీనిని ప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరం లేదా? దీనికి సెపరేట్ ఏజెన్సీ ఉందా? అది ప్రభుత్వం కదా? తల్లే విషం పెడితే దానికి సాక్ష్యం ఏమిటి? వ్యవసాయ కార్మికుడు ఈ విధంగా దారుణమైన పరిస్థితులలో ఉన్నాడు. వారి బ్రతుకులు అధ్వాన్నమైన పరిస్థితులలో ఉన్నాయి. వీటిని మెరుగు చేయడానికి మినిస్టరు గారు లేరు. Vicarious liability is there on the Government. ఇలా ఎందుకన్నానంటే 6 లక్షల ఎకరాలు చూపిస్తే, నిరుపేదలకు ఎక్సెస్ ల్యాండ్ సరెండర్ చేయాల్సింది 50 వేల ఎకరాలని తేలిందని ముచ్చటగా చెప్పారు. ఆ 50 వేలు ఎప్పుడు పంచుతున్నారని అడిగితే as early as possible అన్నారు. బ్రిటిష్ వాడు 200 ఏళ్లు పరిపాలించి ఇచ్చిన చక్కని మాటలవి. As early as possible అంటే ఎప్పుడు సాధ్యపడితే అప్పుడు. ఏమిటిది? ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సాధ్యపడుతుంది. వ్యవసాయ కార్మికుడి బ్రతుకు కొద్దిగానైనా మారుతుంది. కాదట. ఇంకా ఎన్నో మార్గాలున్నాయట. చెప్పండి ఏమిటా మార్గాలు?

ఈరోజు అస్పృశ్యత కు గురవుతున్నారంటే దానికి కారణం ఎవరు? ఆర్థికంగా వెసులుబాటు లేకపోవడానికి కారణం ఎవరు? మనం కాదా? We are the cusodians of the public. ప్రాపర్టీ కొంతమంది మేస్తూవుంటే మనకు ఏమాత్రం పట్టడం లేదు. 50 వేల ఎకరాలను వ్యవసాయ కార్మికులకు పంచండి. 6 లక్షల ఎకరాలు తియ్యండి. కోర్టులకు పోయి కేసులు క్లియర్ చేసేది లేదు. ఉన్న భూమి పంచేది లేదు. వాళ్ల బ్రతుకు మారేది లేదు. ఈ పరిస్థితులలో ఇంత అధ్వాన్నమైన విధానాల వల్ల వ్యవసాయ కార్మికుడికి తగిన వేతనం రావడం లేదు. వారి జీవనం మెరుగుపడేది లేదు. ఈ పరిస్థితి ఉంటే నేను ప్రభుత్వానికి చెప్పదలచుకున్నది, అయ్యా, మీరేం చేస్తారో, ఈ వైపు నుంచి ఆలోచిస్తున్నారా? కనీస వేతనం అమలు చేయకపోవడం వల్ల మొన్న చెప్పినటువంటి కనీసావసరాల కోసం రాష్ట్రాన్ని సర్వే చేస్తే అనేక అంశాలు చూసినపుడు, ప్రణాళికా సంఘం చూసినపుడు మనది వెనకకు వచ్చింది. 10 నుంచి 9కి వచ్చింది. మనం ముందుకి పోవడం లేదు. వెనకకు పోతున్నాం. ఈ విషయాలన్నీ మనం గమనించకుండా వాళ్ల బ్రతుకులు బాగు పడటానికి ఉపయోగపడటం లేదు. పైగా కక్ష సాధింపు కూడా ఉంది. పేదవాడి బ్రతుకు విషయంలో ఒకసారి గమనిస్తే, గుర్రాలతో తొక్కించబడిన అంగన్‌వాడీ కార్యకర్తలున్నారు. ఇస్తానన్నది ఇవ్వమని అన్నారు. అదే రకంగా ఈరోజు పనిచేసేవాడు, ఎవరు పిలిచినా పోయే గ్రామ సేవకుల పరిస్థితి చూస్తే, వారికి కనీస వేతనం లేదు. మినిమం వేజ్ అమలు కావడం లేదు. ప్రభుత్వం ఒకవైపు వ్యవసాయ కార్మికులకు కనీస వేతనం ఇవ్వని పరిస్థితి. మేము చెబుతున్నాం. మండలానికి ఒక వ్యవసాయ అధికారిని దీనికి సంబంధించి పెట్టండి. ఈ బిల్లును వెంటనే సభ ముందుంచి, ఆమోదించడానికి ప్రయత్నం చేయండి. ఇప్పుడున్న పరిస్థితిలో ఎక్సెస్ ల్యాండును దున్న గలిగే వాడికి కాదు, ఇప్పుడు దున్నుతున్నాడు, ఏదీ లేక దున్నలేకపోతున్నాడు, అటువంటి వారికి పంచండి.

ఉ 11 .00

ఈ పరిస్థితులలో మాత్రమే వ్యవసాయ కార్మికులకు కనీస జీవన ప్రమాణాలలో కొద్దో, గొప్పో తేడా వస్తుందని తమద్వారా తెలియజేస్తున్నాను . ప్రత్యేకించి ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేయదలచుకున్నప్పుడు , తగినవిధంగా ఆలోచిస్తే వ్యవసాయ కార్మికుడి జీవనవిధానం మెరుగవుతుంది . ఈ రోజు ఎంత మంది చేసినా కార్పొరేట్ హాస్పిటల్స్‌లో, తారురోడ్ల మీద ఒకశాతం ఉన్నారు . ప్రత్యేకించి వీటిని బాగుచేసినప్పుడు మనం అనుకున్న స్వర్ణాంధ్ర వస్తుంది . కాకపోతే ఆంధ్ర అంతా కరువుతో అల్లాడి మంటలు మండే ఆంధ్రగా తయారవుతుంది . ఈ విషయం గమనించి కనీస వేతనాలు, వ్యవసాయ కార్మికులకు, పేదలకు అమలుచేయాలని . ఇందుకు ఉద్దేశించబడిన చట్టం అమలుచేయాలనీ, పెండింగ్‌లో వున్న బిల్ సభముందుకు తెచ్చి పాస్ చేయాలని తమద్వారా మనవిచేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ ముగిస్తున్నాను .

శ్రీ టి. శ్రీనివాస యాదవ్ : అధ్యక్షా, గౌరవసభ్యులు, పెద్దలు నర్సింహయ్యగారు కనీస వేతనాల గురించి మాట్లాడడం జరిగింది . ప్రభుత్వం వ్యవసాయ కార్మికుల గురించి, వారి సంక్షేమం కోసం ఎన్నోవిధాలుగా ఆలోచిస్తూ, ముందుకు వెళుతున్నదో అందరికీ తెలుసు . ఆంధ్ర రాష్ట్రంలో ముఖ్యంగా 1991 జనాభా లెక్కల ప్రకారం సుమారు 81 శాతం మంది వ్యవసాయరంగంలో పనిచేస్తున్న విషయం ఈ సందర్భంగా తెలియజేస్తూ, ఇందులో సుమారు 59 శాతం వ్యవసాయ కూలీలుగా వున్న విషయాని కూడా గుర్తుచేస్తున్నాను . అదేవిధంగా కనీస వేతనాలు అమలుచేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉన్న విషయం కూడా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను . దక్షిణ ప్రాంత కార్మికమంత్రుల సమావేశాలు త్రివేంద్రంలో జరిగినప్పుడు కొన్ని నిర్ణయాలు తీసుకోవడం జరిగింది . రివైవ్ చేయడం కూడా జరిగింది . దీనికి సంబంధించి కొన్ని రేట్లు ఫిక్స్ చేయడమే కాకుండా ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి సవరించాలని 14 . 10. 2000 నాడు నిర్ణయం తీసుకున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను . అక్టోబరులో కూడా మళ్లీ సవరించడం జరుగుతుందని తమద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను . ఆ విధంగా అతి త్వరలో ఒక బిల్లును ప్రవేశపెట్టాలని కూడా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది . దీనికి సంబంధించి సుమారు 278 మంది ఏవోలు, 44 మంది లేబర్ ఆఫీసర్లు,

33 మంది ఏసిఎల్‌లను 7 మంది డిసిఎల్‌లను ఫీల్డ్ లేబర్‌కు సంబంధం ఉన్న రెవిన్యూ, పంచాయతీరాజ్ అధికారులను కూడా ఇందులో వినియోగించడం జరుగుతుంది . ఆ విధంగా దీనిని పకడ్బందీగా అమలుచేయాలనే ఉద్దేశ్యంతో, ప్రతినెల గ్రామాలలో అధికారుల సమక్షంలో తనిఖీలు చేయడమే కాకుండా డి సి ఎల్‌లు 4 సార్లు, ఎసిఎల్ 6 సార్లు, లేబర్ ఆఫీసర్లు 6 సార్లు, అసిస్టెంట లేబర్ ఆఫీసర్లు తనిఖీ చేయాలని గవర్నమెంట్ నిర్ణయం తీసుకోవడమే కాకుండా ఇందుకు సంబంధించి కొన్ని ఫిగర్స్ ఇమ్మంటే ఇవ్వడానికి సిద్ధంగా వున్నాను . 1997 నుండి ఇప్పటివరకు ఎన్ని కేసులలో యాక్షన్ తీసుకున్నాము, వ్యవసాయ కార్మికులకు డబ్బు ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను . తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో కనీస వేతనాలు అమలు జరగడంలేదనే విషయం చెప్పారు . వీటి అమలులో ఎటువంటి కాంప్రమైజేషన్ లేకుండా, త్వరలో ప్రతి జిల్లాలో కూడా లేబర్ కమీషనరేట్ ద్వారా కనీస వేతనాలకు సంబంధించిన వివరాలు, కంప్లయింట్ వస్తే వెంటనే చర్యలు చేపట్టడమే కాకుండా ప్రతి 6 నెలలకు డిసిఎల్ గారి ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించండం వంటి వివరాలతో కరపత్రాలు పంపిణీ చేసేవిధంగా చర్యలు తీసుకున్నాము . పెద్దలు నర్సింహయ్యగారు ప్రభుత్వం మీద ఎన్నో నిందలు వేశారు . మీకు తెలుసు . అప్పుడు 17 మంది ఉంటే ఇప్పుడు ఇద్దరు మాత్రమే శాసనసభ్యులుగా వున్నారు . కనీస వేతనాలకు సంబంధించి ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేసేందుకు కార్యక్రమాలు చేపట్టడం జరిగింది . స్పెసిఫిక్‌గా ఏదయినా కంప్లయింట్ ఇస్తే మేము వెంటనే చర్య తీసుకోడానికి సిద్ధంగా వున్నాము . ఇప్పటివరకు కొన్ని కేసులు ఫైల్ చేసి, తద్వారా కార్మికులు లబ్ధిపొందిన విషయం కూడా మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను . కొన్ని కొన్ని ప్రాంతాలలో రేట్లు ఫిక్స్ చేసినా, వ్యవసాయ కార్మికులకు సరైన పని దొరకడంలేదని మనకు తెలుసు . దీని విషయంలో ప్రభుత్వం వీలైనంత త్వరలోనే ఒక బిల్ తేవాలనే ఉద్దేశ్యంతో ఉంది . కార్మిక సంక్షేమం కోసం తెలుగుదేశం ప్రభుత్వం కట్టుబడి ఉందనే విషయాని ఈ సందర్భంగా గుర్తుచేస్తూ, సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, సోదరుడు శ్రీనివాస యాదవ్ ఒకమాట చెప్పారు . 17 మంది ఉంటే ఇద్దరు వచ్చారు అన్నారు . ఇద్దరం ఉన్నా, 20 మంది ఉన్నా పేదల కోసమే మాట్లాడారు . ఇప్పుడు కూడా అదే చెబుతున్నాము . ఒక విషయం మనవిచేస్తాను . పెద్దలు మహానుభావుడు రామారావుగారు స్థాపించిన తెలుగుదశం పార్టీలో కూలీలకు, పేదలకు సేవ చేస్తామని అయా వచ్చారు . చేయకపోతే ఒకసారి గెలిపించారు 220 నుండి ఒక్కసారి 180కి వచ్చారు . జడ్‌పి లకు వచ్చి సగం పోయింది . మన పరిస్థితి ఎట్లా ఉందంటే రామరావుగారి వారసత్వం అంటున్నాము . ఇప్పుడు అమెరికా వారసత్వంలోకి పోతున్నాము .

శ్రీమతి సునీతా లక్ష్మారెడ్డి (సాయంపేట): అధ్యక్షా, వ్యవసాయం పైన ఆధారపడిన కార్మికుల సంఖ్య మన రాష్ట్రంలో అత్యధికంగా ఉంది . ఇపటికి 1 కోటి 40 లక్షల మంది వ్యవసాయ కార్మికులు మన రాష్ట్రంలో వున్నారు . వ్యవసాయ కూలీలకు ఉపాధి లేదు . అతివృష్టి, అనావృష్టి పరిస్థితుల వలన సంవత్సరానికి 60, 70 రోజులు మాత్రమే వారికి ఉపాధి ఉంటున్నది . వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలు సవరించాలనే ఉద్దేశ్యంతో ఒక జివోను ఇష్యూచేసి వారి కనీసవేతనం రు 52 నుండి రు 65 వరకు పెంచాలని నిర్ణయించాము . దీనిద్వారా సగటున రు 40 ఇవ్వడం జరుగుతున్నది . దీనిని ఇంప్లిమెంట్ చేయడానికి లేబర్ డిపార్ట్‌మెంట్ అధికారులను గానీ, పంచాయతీరాజ్, రెవిన్యూ అధికారులను ఇనస్పెక్టర్లుగా వేసే పద్ధతి ప్రభుత్వం చేపట్టనప్పటికీ ఎక్కడా వారికి కనీస వేతనాలు అందించే పరిస్థితి కనిపించడంలేదు . మన రాష్ట్రం ఎప్పుడూ ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటూ వుంటుంది . మంచి కార్యక్రమాలు చేసేప్పుడు పోల్చుకోవడంలో తప్పులేదు . కేరళ రాష్ట్రంలో చూస్తే రు 60 నుండి రు 140 వరకు వ్యవసాయ కూలీలకు వేతనం చెల్లించడం జరుగుతున్నది . సగటున రు 120 ఆ కార్మికులకు వస్తున్నది .

ఉ. 11.10

అదే విధంగా వెస్ట్ బెంగాల్‌లో చూసినట్లయితే రు.50 నుండి రు.75 వరకు ఇవ్వడం జరుగుతోంది. కాని మన దగ్గర మాత్రం యావరేజ్‌గా చూస్తే కేవలం రు.40 మాత్రమే ఇవ్వడం జరుగుతోంది. కాబట్టి దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం కనీస వేతనాలను పెంచే ఆలోచన చేయాలని కోరుతున్నాను. అదే విధంగా ఈ వేతనాలను డిసైడ్ చేసేటపుడు మినిమమ్ సపోర్ట్ ప్రైస్‌ను దృష్టిలో పెట్టుకుని డిసైడ్ చేయడం జరుగుతోంది. ఆ ప్రకారంగా చూస్తే, రు.65 కోస్టల్ ఆంధ్ర లోను, రు.55 ఇతర ప్రాంతాలలోను అందేటట్లుగా నిర్ణయం చేయడం జరిగింది. కాని వాస్తవంగా కేవలం రు.40 మాత్రమే అందుతోంది.

కాని కేరళ రాష్ట్రంలో చూసినట్లయితే, వ్యవసాయ కూలీల కోసం శ్రామిక బ్యాంకులు కూడా వున్నాయి. అక్కడ రైతులు కూలీలు కావాలనుకుంటే, ఆ బ్యాంకును అప్రోచ్ అవడం జరుగుతోంది. ఆ బ్యాంకు ద్వారా కూలీలు అవసరమైన రైతులకు కూలీలను సప్లయ్ చేయడం జరుగుతోంది. ఆ రైతుకు సరియైన పెట్టుబడి లేకపోతే, ఆ బ్యాంకు పెట్టుబడిని అందజేయడం కూడా జరుగుతోంది. పంటలు అమ్మిన తరువాత వచ్చిన డబ్బునుంచి పెట్టుబడి, మరియు కూలీలకు ఇవ్వవలసిన అమౌంట్‌ను మినహాయించుకుని ఇవ్వడం జరుగుతోంది. అందువల్ల పెట్టుబడి లేని రైతులకు ఆ బ్యాంకు ద్వారా సరియైన సహాయం అందడమే కాకుండా, వ్యవసాయ కూలీలకు న్యాయబద్ధంగా రావలసిన కూలీ రావడం కూడా జరుగుతోంది. మన రాష్ట్రంలో కూడా అటువంటి బ్యాంకులను ఏర్పాటు చేసినట్లయితే రైతులకు, రైతు కూలీలకు తగిన న్యాయం చేసిన వారమవుతాము. కాబట్టి ఆ విధంగా చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను.

వేజెస్ చెల్లించేటపుడు కూడా 'ఆడ', 'మగ' అని వివక్షత చూపిస్తున్నారు. చేసే పని ఒకటే కాని, కూలీ చెల్లించేటపుడు మాత్రం డిఫరెన్స్ చూపిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళాభివృద్ధికి అనేక కార్యక్రమాలను చేస్తున్నామని చెప్పడం కాదు, మహిళలకు సరియైన వేజెస్ ఇచ్చేందుకు కూడా తగిన చర్యలను తీసుకోవాలని నేను కోరుతున్నాను. అదే విధంగా అంగన్‌వాడి కార్యకర్తలను చూసినట్లయితే, వారికి కేవలం రు.650/- మాత్రమే నెలకు ఇవ్వడం జరుగుతోంది. అంటే రోజుకు సుమారు రు.20/- మాత్రమే ఇవ్వడం జరుగుతోంది. అంటే మినమమ్ వేజెస్ కంటే తక్కువగా ఇవ్వడం జరుగుతోంది. అంగన్ వాడి కార్యకర్తల నుంచి వారి శాఖకు సంబంధించిన కార్యక్రమాలకే కాకుండా ఇతర డిపార్ట్‌మెంట్స్‌కు సంబంధించి ఎటువంటి కార్యక్రమాలు వచ్చినా, వారినుంచి పని తీసుకోవడం జరుగుతోంది. అయినా వారికి మినిమమ్ వేజెస్ కంటె చాలా తక్కువగా ఇస్తున్నారు. ప్రభుత్వం మాత్రం వాటిని ఇంప్లిమెంట్ చేయడానికి తగు చర్యలు తీసుకుంటామని చెబుతున్నది కాని, వాస్తవంగా వాటిని ఇంప్లిమెంట్ చేసే పద్ధతిలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

2000 సంవత్సరంలో దీనికి సంబంధించి ఒక జి.ఒ.ను ఇవ్వడం జరిగింది. కాని ఇంతవరకు ఆ వేతనాలను పెంచడం జరగలేదు. అప్పటి నుంచి ఇప్పటి వరకూ నిత్యావసరాల ధరలు చాలా పెరిగాయి. కిరోసిన్, డీజిల్, పెట్రోల్, గ్యాస్ వంటి వాటి ధరలు పెరగాయి, విద్యుత్ ఛార్జీలు పెరిగాయి, ఆస్థి పన్ను పెరిగింది, ఇళ్ల కిరాయిలు పెరిగాయి, ఇలా అనేకం పెరిగాయి. కాని ఈ కరువు పరిస్థితులను లెక్కలోకి తీసుకున్నట్లయితే, రైతులు, రైతు కూలీలకు రావలసిన ఆదాయం చాలా తక్కువగా వుండి, వ్యయం మాత్రం చాలా ఎక్కువగా అవుతోంది కాబట్టి దీనిని ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను.

అందుచేత వారికి రావలసిన కనీస వేతనాలను కరెక్ట్‌గా అందేలా చూడవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మన రాష్ట్రంలో వ్యవసాయం పైన ఆధారపడిన వారు చాలా మంది వున్నారు, రైతు కూలీలు చాలా మంది వున్నారు కాబట్టి వ్యవసాయ రంగంపై ఎక్కువ శ్రద్ధ చూపించి, వ్యవసాయ దారులు, వ్యవసాయ కూలీలు వలసలు పోకుండా కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం పైన వున్నదని తెలియజేస్తూ, వారికి రావలసిన కనీస వేతనాలు కరెక్ట్‌గా అందేలా జి.ఒ.లను ఇచ్చి, వాటిని సక్రమంగా ఇంప్లిమెంట్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి.రామకృష్ణా రెడ్డి (పెద్దపల్లి)ః అధ్యక్షా, వ్యవసాయ కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలనే ఉద్దేశ్యంతో అనేక సందర్భాలలో, అనేకసార్లుగా ఈ రాష్ట్రంలో చర్చలు జరుగుతున్నాయి. కాని ఇప్పటి వరకు వ్యవసాయ కార్మికులకు సక్రమంగా కనీస వేతనాన్ని ఇచ్చే విధంగా ఏ పక్షాన, ఎటువంటి ప్రయత్నమూ చేయడం లేదు. కొన్ని పార్టీలయితే ఈ నినాదం మీదనే జీవనం పోసుకుంటున్నాయి.

మరి వ్యవసాయ కార్మికులకు వున్న కనీస వేతనాల చట్టం ప్రకారం వారికి కనీస వేతనాన్ని అందించే ప్రయత్నంలో ఎవరు దానిని ఉల్లంఘించినా వారిపై ప్రభుత్వం యాక్షన్ తీసుకుంటుందని మంత్రిగారు చెప్పారు. అయితే, వారికి సంబంధించిన ఫిర్యాదులను ఏ విభాగంలో చేస్తే వాటిని స్వీకరిస్తారో మంత్రిగారు ఈ సభలో స్పష్టం చేయాలని కోరుతున్నాను. ఈ మధ్య కాలంలో కొన్ని విషయాలను నేను లేబర్ ఆఫీసర్‌తో మాట్లాడాను. మా దగ్గర గ్రామీణ ప్రాంతాలలో వుండే వ్యవసాయ కార్మికులకు వ్యవసాయ రంగంలో సరియైన ఉపాధి లేదు. అక్కడ వున్న గొడౌన్స్‌లో కాని, రైస్ మిల్స్‌లో కాని, కూలీ చేసుకుని బ్రతుకుదామని వెళితే వారిని అక్కడి యాజమాన్యం వేధిస్తున్నారని నేను లేబర్ ఆఫీసర్ దృష్టికి తీసుకువెళితే, అది మాకు సంబంధించింది కాదు, వారి మీద చర్య తీసుకోవడానకి మాకు ఎటువంటి అధికారమూ లేదని స్పష్టం చేసారు.

మరి వ్యవసాయ కార్మికులు వారికున్న సమస్యలపై ఎవరికి ఫిర్యాదు చేసుకోవాలి? దాదాపు కోటిన్నర మంది వ్యవసాయ కార్మికులు ఈ రాష్ట్రంలో వున్న పరిస్థితులలో వారి బాధలను ఎవరికి చెప్పుకోవాలనేది అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఈ విషయంపై ప్రభుత్వం వెంటనే స్పందంచాలి. కనీస వేతన చట్టాలను అమలు చేయాలి. మనకున్న ప్రభుత్వ యంత్రాంగంలో ఎక్కడో ఒక చోట జవాబుదారీ తనాన్ని ఫిక్స్ చేయాలి. అది చేయకుండా ఏదో మాట్లాడుకుని, చర్చలు చేసుకుని వెళిపోతే ఉపయోగం లేదు. ఇది అసెంబ్లీ వరకే పరిమితం కాకుండా దీనిని అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలి.

సంవత్సరంలోని 365 రోజులలో కనీసం 100 రోజులు కూడా కూలీ దొరకని దుర్భరమైన పరిస్థితులలో వ్యవసాయ కార్మికులు జీవిస్తున్నారు. వారికేదైనా రోగం వచ్చి ఆసుపత్రికి వెళితే అక్కడ వారిని చూసే పరిస్థితి ఈ రాష్ట్రంలో వుందా అని అడుగుతున్నాను. ఏ దవాఖానాకు వెళ్లినా, అక్కడ డాక్టర్ వుండడు, మందులు వుండవు, చావడం తప్ప మార్గం వుండదు. అలాగని కార్పొరేట్ ఆసుపత్రులకు వెళితే లక్షలాది రూపాయలను వెచ్చించవలసిన అవసరం వుంది. వీటిని దృష్టిలో వుంచుకుని పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన వ్యవసాయ కూలీలు వ్యవసాయ రంగం మీద ఆధారపడి వున్న పరిస్థితిని దృష్టిలో వుంచుకుని, వారి సంక్షేమాన్ని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుని జిల్లాకు ఒక మంచి ఆసుపత్రిని ఏర్పాటు చేసినట్లయితే, వ్యవసాయ రంగంలోని వ్యవసాయ కార్మికులకు ఏదైనా ఇబ్బంది వచ్చినపుడు, వారి కుటుంబ సభ్యులు అనారోగ్యం పాలైనపుడు వారికి చాలా ఉపయుక్తంగా వుంటుంది. అలాగే, వారికి భూమి సౌకర్యం కల్పించడానికి ఒక చట్టాన్ని తీసుకురావలసిన అవసరం వుంది.

గత శాసన సభ సమావేశాలలో ఇదే విషయమై చర్చలు జరిగినపుడు వారికి భూమి సౌకర్యం కల్పిస్తామని అన్నారు. అసంఘటిత రంగాలలోని కార్మికులకు ఒక చట్టం తీసుకొచ్చి తప్పకుండా వారికి సౌకర్యాలను కల్పించడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆల్ పార్టీ లీడర్స్ మీటింగ్‌లో, కార్మిక మంత్రి సుద్దాల దేవయ్య గారి ఆధ్వర్యంలో ఈ అసెంబ్లీలో ఒక చట్టాన్ని తీసుకురావడానికి ప్రయత్నం చేస్తామని అన్నారు. శ్రీనివాస్ యాదవ్ గారు కూడా చట్టం తీసుకువస్తామని అన్నారు కాని ఈ అసెంబ్లీలోనే ఆ చట్టాన్ని తెచ్చి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరుతున్నాను.

కౌలుదారీ చట్టాలున్నాయి. భూస్వాముల భూములను కౌలుకు తీసుకుని పంటలు పండించుకునే వారికి కౌలుదారీ చట్టాన్ని ప్రభుత్వం అమలు చేయడం లేదు. వారికి కౌలుదారీ చట్టాన్ని అమలు చేయాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కౌలుదారీ చట్టాన్ని అమలు చేసినట్లయితే ఎక్కడైతే వ్యవసాయ కార్మికులు, కూలీలు వున్నారో, వారికి కనీసం కొంత భూమైనా

ఇప్పించే ప్రయత్నాలు జరుగుతాయి. ఈ రాష్ట్రంలో తెలంగాణా జిల్లాలలోని గ్రామీణ ప్రాంతాలలో కొంతమందికి భూమి పట్టాలు ఇచ్చాము. కొంతమందికి భూములు ఇచ్చాము. కాని ఈ కార్యక్రమం పగడ్బందీగా అమలు చేయబడలేదు. ఇంకా కార్మికులు కార్మికులుగానే వుండిపోతున్న పరిస్థితులు మనం చూస్తున్నాము. ఇచ్చిన భూములను వారు డవలప్ చేసుకోడానికి, అలాగే పట్టాలు ఇచ్చే చోట్ల సరియైన విధంగా పగడ్బందీగా పట్టాలు ఇచ్చే విధంగాను ప్రయత్నాలు చేయాలని, అన్ని విధాలుగా కార్మికులను ఆదుకోడానికి ప్రభుత్వం ప్రయత్నాలు చేయాలని, ఆ మేరకు చట్టాలు చేయాలని నేను కోరుతున్నాను.

ఈ రోజు రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితుల దృష్ట్యా వ్యవసాయ కార్మికులకు పని దొరికే అవకాశం లేదు. అయితే పనికి ఆహారం పథకం క్రింద కొంత మందికి ఉపాధి కలిగే పరిస్థితి వచ్చింది. ఈ సంవత్సరం తీవ్రమైన కరువు వచ్చి, వ్యవసాయ కార్మికులు బజారున పడే పరిస్థితి వస్తోంది. అందువల్ల వారి కోసం ప్రత్యేకమైన ప్రయత్నాలు చేసి, ప్రత్యేకమైన శ్రద్ధతో పని కల్పించడానికి చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. కనీస వేతన చట్టాన్ని అమలు చేసే విషయంలో మీరు ఎప్పటిలోగా ఈ చట్టాన్ని తీసుకువస్తారు, ఎప్పటి నుంచి ఈ చట్టాన్ని అమలు చేసే ప్రయత్నం చేస్తారు అనే విషయాన్ని స్పష్టం చేయవలసిందిగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఉ.11.20

వ్యవసాయ కార్మికులకు కనీస భీమ సౌకర్యం కల్పించే విషయం ప్రభుత్వం ఆలోచిస్తుందా, తెలియజేయాలని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ ఆర్. పాపారావు :- అధ్యక్షా, వ్యవసాయ కార్మికుల గురించి, వారి సంక్షేమం గురించి ప్రభుత్వం తీసుకువచ్చే చట్టం గురించి మంత్రి గారు ఇంతకు ముందు వివరణ ఇచ్చారు. కేవలం చట్టం చేసి చేతులు దులుపుకొంటే సరిపోదు. వరకట్నం చట్టం ఎంతవరకు అమలౌతోందో అందరికి తెలుసు. డిమాండ్ అండ్ సప్లయిని బట్టి, కార్మికులకు పని దొరకడం, వ్యవసాయోత్పత్తులు, ఆయా ప్రాంతాల్లో వ్యవసాయ భూములకు సంబంధించి నీటి సౌకర్యాల కల్పించే విధం, తదితరాలను బట్టి ఆయా ప్రాంతాల్లోని కార్మికులు కనీస వేతనం పొందే అవకాశం ఉంది.

ప్రభుత్వం రైతులకి నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసి, నీటి వసతి, గిట్టుబాటు ధరలు తదితరాలు లభింపజేసినప్పుడే రైతులపై ఆధారపడిన కార్మికులకు ఎక్కువ వేతనాలు వారు చెల్లించే అవకాశం ఉంటుంది. రామకృష్ణారెడ్డి గారు చెప్పినట్లు వ్యవసాయ కార్మికులకు, అసంఘటిత కార్మికులకు గ్రూప్ ఇన్స్యూరెన్స్ నిమిత్తం ప్రీమియం ప్రభుత్వమే చెల్లించి, వారికి గృహవసతి కల్పించినప్పుడే న్యాయం చేసినట్లు ఔతుంది. నూటికి 80శాతం పైగా ప్రజలు గ్రామీణ వ్యవసాయంపై ఆధారపడ్డారు. రైతులపై ఆధారపడిన వ్యవసాయ కార్మికులు నిస్సహాయ స్థితిలో నిరాశ నిస్పృహలతో నేడు కొట్టుమిట్టాడుతున్నారు. హైదరాబాద్ చుట్టు ప్రక్కల గ్రామాల్లో చూసినా రోజుకి రూ.25ల చొప్పున కూడా కూలీ దొరకడం లేదు. దీనికి కారణం నీటి వసతులు లేకపోవడమే అని తెలియజేస్తున్నాను. రంగారెడ్డి జిల్లాలో ని చాలా గ్రామాల్లో నీటి వసతి లేదు. రైతులు, రైతు కూలీలకు ఎక్కువగా డబ్బు చెల్లించలేని పరిస్థితిలో ఉన్నారు. ప్రభుత్వం నిటి వసతి కల్పించే విషయంలోనూ, గిట్టుబాటు ధరలు అందించే విషయంంలోనూ, ప్రత్యేక శ్రద్ధ తీసుకొంటే బాగుంటుందని తెలియజేస్తున్నాను.

శ్రీ గుమ్మడి నర్సయ్య (ఎల్లందు):- అధ్యక్షా, మన రాష్ట్రంలో కనీస వేతనాల చట్టంకి సంబంధించి ప్రతిసారి మనం ఇక్కడ చర్చిస్తున్నాము. వ్యవసాయ కార్మికులను చిన్న చూపు చూస్తున్నట్లు కనిపిస్తోంది. వీరు ఓట్లు వేయకపోతే మనం ఈ సభకి వచ్చేవారం కాదు. మనం ఇక్కడకి వచ్చి వారిని మార్చేపోతున్నామనే భావనను ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. వ్యవసాయ కార్మికులకు ఇచ్చే వేతనాలు సక్రమంగా అమలు జరుగుతున్నాయా? లేదా అని చూడడానికి లేబర్ డిపార్ట్‌మెంట్ ఉందని మంత్రి గారు చెప్పారు. ఈ శాఖకి వీలు లేని చోట రెవెన్యూ, పంచాయితీరాజ్ శాఖల వారు చూస్తారని కూడా ఆయన చెప్పారు. ఈ

మాట పూర్తిగా అవాస్తవమని తెలియజేస్తున్నాను. రైతు, రైతుకూలీల మధ్య తగాదాలు వచ్చినప్పుడు ఎమ్.ఆర్.ఓ., ఎమ్.డి.ఓ. మరియు లేబర్ డిపార్ట్‌మెంట్ వారు పట్టించుకోవడం లేదు. కేసు పోలీసు స్టేషన్‌కి వెళుతోంది. అక్కడ న్యాయం రైతు పక్షంలో ఉంటుంది. రైతు మంచి వాడని ఎక్కువ వేతనాలు ఇస్తున్నాడని చెప్పి కూలీలను పోలీసులు దబాయించే పరిస్థితి అక్కడ ఉంటుంది. జీతగాళ్లు, ట్రాక్టర్ పై పనిచేసే డ్రైవర్లు ఎప్పుడైనా పొరపాటు చేస్తే రైతులు వారిని హింసిస్తే ఆర్.డి.ఓ. ఎమ్.అర్.ఓ. లకు కంప్లయింట్ చేస్తే కనీసం వారిని పట్టించుకొనే పరిస్థితిలోకూడా వీరు ఉండరు. బాండెడ్ లేబర్ యాక్టు క్రింద రైతుపై యాక్షన్ తీసుకోవచ్చని ఉన్నా అదెన్నడూ జరగడం లేదు. కూలీల సంక్షేమ కోసం బిల్ తెస్తున్నట్లుగా చెప్పారు. సంతోషం. కానీ ఆ బిల్‌ని సక్రమంగా అమలు చేయాల్సిన వారు చేయకపోయినట్లయితే, బిల్ యొక్క ఉద్దేశ్యం దెబ్బతింటుంది. అది ఉన్న వారికే ఉపయోగపడి, అట్టడుగున జీవిస్తున్న కార్మికవర్గానికి ఉపయోగపడదని తెలియజేస్తున్నాను. ఈ బిల్ యొక్క ఉద్దేశ్యాన్ని ప్రభుత్వం వైపు నుండి విస్తృత ప్రచారం చేసి, కార్మికులందరికి తెలిసేట్లు చేయాలని కోరుతున్నాను. సమగ్ర వ్యవసాయ కార్మిక చట్టం తీసుకురావడానికి ఈ శాసనసభలో ఏక గ్రీవ తీర్మానం చేస్తే బాగుంటుంది. వ్యవసాయ కూలీలకు కూడా, ఫ్యాక్టరీల్లో కార్మికులకు వర్తింప జేయు విధంగా ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యాన్ని వర్తింప జేసేట్లు చట్టము తెస్తే బాగుంటుంది. దీని నిమిత్తం కృషి చేయాలని కోరుతున్నాను. కార్మికులకు జరుగుతున్న అన్యాయాలను అరికట్టాల్సినదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ జి.బుచ్చయ్య చౌదరి(రాజమండ్రి):- అధ్యక్షా, గ్రామీణ వ్యవసాయ కార్మికులు దుర్భర పరిస్థితుల గురించి చర్చించుకోవాల్సిన అవసరం ఉంది. నూటికి 80 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. భూమి కలిగిన వారి సంఖ్య తక్కువ. భూమి లేని వారి సంఖ్య ఎక్కువగా ఉంది. వీరికి కనీస వేతనాలు ఇచ్చే విషయంలో, వివిధ ప్రాంతాల్లో వివిధ రేట్లు ఉండడం, కొన్ని ప్రాంతాల్లో ఎక్స్‌ప్లాయిటేషన్‌కి గురై దుర్భర దారిద్ర్య పరిస్థితులకు గురౌతున్నారు. కరువు కాటకాలు సంభవించినప్పుడు వీరి పరిస్థితి గురించి చెప్పక్కరలేదు. సంవత్సరానికి నాలుగు నెలల పని కూడా దొరకని పరిస్థితులు ఉన్నాయి. ఆ కాలంలో గిట్టుబాటు ధరలు లేని పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని సమూలమైన మార్పులు తెచ్చి వారికి పని దినాలు కల్పించాల్సిన ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. యంత్రాలు వచ్చాయి. అన్ని రంగాల్లో యంత్రాలు ప్రవేశించడం జరిగింది. అభివృద్ధికి వీటి అవసరం ఉన్న మాట వాస్తవం. కానీ, అత్యధిక జనాభా కలిగిన మన దేశంలో, వ్యవసాయమే జీవనాధారంగా చేసుకొన్న మన దేశంలో వ్యవసాయ కార్మికులకు పని దినాలు కల్పించాల్సిన అవసరం మనందరిపైనా ఉంది. వేలాది కోటాది రూపాయలు ఖర్చు చేసి ఈ యంత్రాల ద్వారా అనేక పనులను చేయడం జరుగుతోంది. కానీ పని లేక దుర్భర దారిద్ర్యంలో ఉన్న వ్యవసాయ కార్మికుల పరిస్థితి గురించి కూడా ఆలోచించి, ప్రభుత్వం ముందుకు వచ్చి నిధులను వెచ్చించి ఎక్కువ పనిదినాలు కల్పించడానికి ప్రయత్నం చేయాలి.

ఉ. 11.30

కనీస వేతనాలతోబాటు ఎక్కువ పని దినాలను కల్పించవలసిన అవసరం ఉంది. ఆ విధమైన ఆలోచన చేయాలి. ఈ రోజు పనికి ఆహార పథకంలో గానీ, ఇతర కార్యక్రమాలలో ఎక్కువగా ప్రొక్లైన్స్ వంటి యంత్రాలు వాడటం వల్ల రైతులకు పనులు లేకుండా పోతున్నాయి. నిధులు ఐతే ఖర్చు అవుతున్నాయి, అభివృద్ధి కార్యక్రమాలు వస్తున్నాయి తప్ప మౌలిక లక్ష్యాలు మాత్రం నెరవేరడం లేదు. పనులు దొరకని పరిస్థితిలో రైతులు ఉన్నారు. ముఖ్యంగా వారికి ఎలాంటి రక్షణ లేకుండా పోతున్నది.

శారీరిక బలం ఉన్నంత కాలం వారు కష్టపడి పని చేస్తున్నారు. శరీర బలం ఉడిగిన తర్వాత , గ్రామ సీమలలో వారిని చూసే నాథుడు లేక, వారి పరిస్థితి అత్యంత దయనీయంగా తయారయింది. శరీర బలం ఉన్నంత కాలం అతను కష్టపడి పని చేస్తున్నాడు. అతనిలో బలం ఉడిగిన తర్వాత చింకిపాతలతో ఉంటున్నాడు. అనారోగ్యంతో ఉన్నపుడు కనీసం మందులు వాడే పరిస్థితులు కూడా అతనికి లేవు. కనీసం గంజి పోసే వారు కూడా ఎవరూ ఉండటంలేదు.

అసంఘటితమైన పరిస్థితులలో వ్యవసాయ కార్మికుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించవలసిందిగా నేను మంత్రి గారికి

ప్రభుత్వానికి మవి చేసున్నాను. వారికి ఎక్కువ సంఖ్యలో వృద్ధాప్యపు పెంక్షన్స్ ఇవ్వవలసిన అవసరం ఉందని కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. అలాగే మినిమం వేజెస్ యాక్ట్‌ను లేబర్ డిపార్ట్‌మెంట్‌కు అప్పచెప్పాము. అయితే కొందరు అధికారులు మాత్రమే చిత్త శుద్ధితో ఆయా గ్రామాలకు పోయి అక్కడి పరిస్థితులను సమీక్షించి రేట్లు యిస్తున్నారు. అనేక మంది అధికారులు వారికి ఇచ్చిన టార్గెట్ ప్రకారం గ్రామాలకు వెళ్లడం లేదు. వారికి కనీస వేతనాలు లభించే విధంగా చూడటం లేదని నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఒక వైపు లేబర్ డిపార్ట్‌మెంట్‌ను, అదే విధంగా పంచాయత్‌రాజ్ రెవెన్యూ వ్యవస్థను కూడా కొంచెం యాక్టివేట్ చేసి వారికి సరైన వేతనాలు లభించే విధంగా మనం చూడాల్సి ఉంది. రాష్ట్రంలో కొన్ని చోట్ల వెనుకబడ్డ ప్రాంతాలలో ఈ విషయమై ఎక్స్‌ప్లాయిట్ చేయడం జరుగుతోంది. అక్కడ ఉంటున్న వారికి సరైన వేతనాలు లభించేలా చూడవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. అందుకు గాను తక్షణ చర్యలు తీసుకోవాలి. చట్టంలో సమూలమైన మార్పులు తెచ్చి , అసంఘటిత వ్యవసాయ కార్మికులకు బీమా పథకం ప్రవేశపెట్టి వ్యవసాయ కార్మికులకై రక్షణ చర్యలు చేపట్టాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎమ్. మారెప్ప :- అధ్యక్షా, దేశంలో, రాష్ట్రంలో 80 శాతం ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడుతున్నారు. నేడు వ్యవసాయం అన్నది వ్యయ ప్రయాసలతో కూడుకున్నదిగా, భారంతో కూడినదిగా మారింది. అందువల్ల రైతులకు గిట్టుబాటు ధరలు లభించడం లేదు. ప్రకృతి వైపరీత్యాల మూలంగా పంటలు సరిగా పండటం లేదు. రైతులకు రావలసినంత పంట చేతికి రావడం లేదు. అందువల్ల వారు నష్టపోతున్నారు. సకాలంలో వర్షాలు పడక రైతులు పంటలు పండక అనేక ఇబ్బందులు పడుతున్నారు. అందువల్ల వ్యవసాయం చేసే రైతులు వ్యవసాయ కూలీలుగా మారుతున్నారు. వారు రోజుకు రూ. 10 లేక రూ. 20 లతో జీవించవలసి వస్తున్నది. కనుక అందరికీ ప్రభుత్వంఒకే విధమైన వేతనం ఉండేలా చట్టబద్ధతను కల్పించాలని కోరుతున్నాను. ఆ విధంగా చట్ట బద్ధతను కల్పించడం మూలంగా కనీసం రోజుకు రూ. 50 లేక రూ. 70 ఇచ్చే ఏర్పాటు చేయాలని , అప్పుడే వారికి న్యాయం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

ఇంజనీరింగ్ విభాగంలో పనిచేసే కార్మికునికి స్కిల్డ్, అన్‌స్కిల్డ్ లేబర్ యాక్ట్ ప్రకారం స్టాండర్డ్ షెడ్యూల్ ఆఫ్ రేట్ అని ప్రతి సంవత్సరం ఒక బుక్‌లెట్ ఏర్పాటు చేసి , ఇరిగేషన్, పంచాయత్‌రాజ్, ఆర్ అండ్ బి లో ఎస్టిమేట్ చేస్తున్నపుడు స్కిల్డ్ అన్‌స్కిల్డ్ లేబర్‌కు ఏ విధమైన పద్ధతిని ప్రవేశపెట్టారో అలాగే, వీరికీ ఏర్పాటు చేయాలన్న ప్రక్రియ జరుగుతున్నది. కాబట్టి వేజెస్ సిస్టంలో యూనిఫామిటీ తెచ్చేందుకు గాను ఒక సెల్ ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను.

వ్యవసాయ కార్మికుడు చనిపోతే వెంటనే వాళ్లను ఆదుకొనడానికి రూ. 10 వేలు ఇవ్వాలన్న ప్రతిపాదన చేయబడి నప్పటికీ అది రెండు సంవత్సరాలుగా అమలు చేయబడలేదు. ఒక ఉద్యోగి చనిపోతే అతని దహన క్రియలకుగాను రూ. 1000 ఇస్తున్నారు. కానీ రైతు చనిపోతే అంత్య క్రియలకు డబ్బు యివ్వడం లేదు. కనుక వ్యవసాయ కార్మికులకు రూ. 10,000 ఇవ్వాలన్న ప్రతిపాదనను వెంటనే అమలయ్యే విధంగా ప్రయత్నం చేయవలసిందిగా కోరుతున్నాను. రాయలసీమ, తెలంగాణాలలో ఎక్కువ మంది రైతులు వ్యవసాయం చేయలేక వలసలు పోతున్నారు. శాసన సభలో ఎన్ని చట్టాలు చేసినప్పటికీ భద్రత కల్పించకపోతే లాభం ఉండదు. ఎన్ని చట్టాలు చేసీ ప్రయోజనం లేదు. కాబట్టి ప్రభుత్వం ప్రత్యేకమైన కార్మిక సెల్ ఏర్పాటుచేయాలనితమద్వారా కోరుతున్నాను.

శ్రీ టి. శ్రీనివాస యాదవ్ :- అధ్యక్షా, చాలా మంది పెద్దలు చాలా విషయాలు చెప్పడం జరిగింది ముఖ్యంగా సునీతా లక్ష్మా రెడ్డిగారు, రామ కృష్ణా రెడ్డి గారు, పాపారావు గారు, గుమ్మడి నర్సయ్య గారు, బుచ్చయ్య చౌదరి గారు, మారెప్పగారు

చాలావిషయాలుచెప్పడం జరిగింది. ఈనాడు మన ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడి గారి నాయకత్వంలో ఈ రాష్ట్రం ప్రగతి బాటలో ముందుకు పోవడమే కాకుండా , కార్మిక సంక్షేమ కోసం, అదే విధంగా వ్యవసాయ కార్మికులకు సరైన రీతిలో కనీస వేతనాలు ఇచ్చేందుకు అనేక కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోంది . త్రివేంద్రంలో కార్మిక మంత్రులందరూ సమావేశమై, కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. తేదీ.14-10-2000 సంవత్సరంలో దానిని రివైవ్ చేయడం జరిగింది. అందుకు గాను కొన్ని రేట్స్ ఫిక్స్ చేయడం జరిగింది. దాని ప్రకారంగా జోన్ – 1 లో కనీసం రోజుకు రూ.55 గాను, జోన్ – 2, జోన్ – 3 లలో రోజుకు , రూ. 52 గానూ నిర్ణయించడం జరిగింది. 1948 సంవత్సరంలో కనీస వేతనాల చట్టం ప్రకారం వ్యవసాయ రంగంలో ఉపాధిని ప్రభుత్వం చేర్చడం జరిగింది. ప్రస్తుతం జి.ఓ.ఎమ్.ఎస్. నెం . 48, తేదీ.14.10.2000 సంవత్సరంలో దీనిని రివైవ్ చేసి ఎ.పి. గెజిట్‌లో ముద్రించడం జరిగిందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

కనీస వేతనాల విషయంలో పకడ్బందీగా అమలు చేయడానికి ప్రభుత్వం అనేకమైన కార్యక్రమాలను తీసుకోవడమే కాకుండా ముఖ్యంగా లేబర్ డిపార్ట్‌మెంట్ కొద్ది మంది అధికారులను ఈ విషయమై కాన్‌సెంట్రేట్ చేయాలని నియమించింది. వారు ఎప్పటికప్పుడు కనీస వేతనాలను ఎవరైతే చెల్లించరో వారిపై కేసులు ఫైల్ చేయాలని చెప్పడం జరిగింది. అదే విధంగా పంచాయత్‌రాజ్ , రెవెన్యూ శాఖ వారి సహాయం తీసుకోవాలని కూడా చెప్పడం జరిగింది.

చాలా మంది పెద్దలు మాట్లాడుతూ, ఈ విషయమై చెప్పారు. వారికి స్పెసిఫిక్‌గా ఎక్కడైనా ఫిర్యాదులు ఉన్నట్లయితే మీరు గాని , లేకపోతే అక్కడ ఉన్న కార్మికులు గానీ ఫిర్యాదు చేసినట్లయితే యాక్షన్ తీసుకునేందుకు ఎప్పుడూ సిద్ధంగాఉన్నామనిసందర్భంగా తెలియజేస్తున్నాను.

అలాగే సభ్యులు రామకృష్ణుడు గారు ఎవరికి ఫిర్యాదులు చేయాలని అడిగారు. ఎఎల్ఓ గానీ, ఎల్ఓ లకు గాని, ఎసిఎల్ గానీ లేకపోతే రెవెన్యూ పంచాయత్ రాజ్ శాఖలకు సంబంధించినవి అయితే ఆ, ఎమ్‌డిఓ లకు గానీ, ఎమ్ఆర్ఓ లకు గానీ ఫిర్యాదు చేయవచ్చునని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నను. ఈ ప్రభుత్వం కార్మికుల పట్ల ముఖ్యంగా వ్యవసాయ కార్మికుల పట్ల చిత్త శుద్ధితో ముందుకు పోతున్నది . కార్మిక సంక్షేమం కోసం, వ్యవసాయ కార్మికుల కోసం ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను.

అలాగే సభ్యులు రామకృష్ణుడు గారు ఎవరికి ఫిర్యాదులు చేయాలని అడిగారు. ఎఎల్ఓ గానీ, ఎల్ఓ లకు గాని, ఎసిఎల్ గానీ లేకపోతే రెవెన్యూ పంచాయత్ రాజ్ శాఖలకు సంబంధించినవి అయితే ఆ, ఎమ్‌డిఓ లకు గానీ, ఎమ్ఆర్ఓ లకు గానీ ఫిర్యాదు చేయవచ్చునని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నను. ఈ ప్రభుత్వం కార్మికుల పట్ల ముఖ్యంగా వ్యవసాయ కార్మికుల పట్ల చిత్త శుద్ధితో ముందుకు పోతున్నది . కార్మిక సంక్షేమం కోసం, వ్యవసాయ కార్మికుల కోసం ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను.

అదే విధంగా కేంద్ర ప్రభుత్వం కూడా 2001 సంవత్సరంలో ఒక పెంక్షన్ పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగింది . పైలెట్ బేసిస్‌లో భూమి లేని వ్యవసాయ కార్మికులకు పెంక్షన్ సదుపాయాన్ని కల్పించడానికి ఈ కార్యక్రమం తీసుకోవడం జరిగింది. అందుకు తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి , కృష్ణా, గుంటూరు జిల్లాలలో ఈ స్కీములు నడుస్తున్నాయి. వీలైనంత తొందరలో అన్ని జిల్లాలలోనూ వీటిని ఏర్పాటు చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం , కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ప్రభుత్వం అందుకోసం ఒక బిల్లు కూడా ప్రవేశపెట్టాలని ఆలోచిస్తున్నది. దానిని వీలైనంత తొందరలో ప్రవేశపెట్టి, కార్మికులకు సాంఘిక అభివృద్ధిని కల్పించే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఉ.11.40

నేను లేబర్ కమీషనర్‌గారి దృష్టికి తీసుకొనివెళ్లడం జరిగింది. వీలైనంత తొందరలో ఒక నిర్ణయం తీసుకొని రేట్సు ఫిక్సు చేసిన విషయాన్ని పాంప్‌లెట్స్ ద్వారా వ్యవసాయ కార్మికులకు తెలియచేయడం జరుగుతుంది. ఇది అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది . ఎవరైనా కంప్లైంటు ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలియచేస్తున్నాను. ప్రతి 6 నెలలకు ఒకసారి డిసిఎల్ ఆధ్వర్యంలో ఒక గ్రామ సభ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తుందని చెప్పి ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. రేట్సు విషయానికి వస్తే వివిధ ప్రాంతాలలో ఉన్నటువంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అక్కడ రేట్సు ఫిక్సు చేయడం జరిగింది. దున్నడం, తూర్పారపట్టడం, నాట్లు వేయడం, కలుపు తీయడం పంటలు కోయడం ఈ విధంగా అనేక రకాలుగా వ్యవసాయం మీద ఆధారపడే కార్మికులకు ప్రభుత్వం రేట్సు ఫిక్సు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను. ఏదైనా స్పెసిఫిక్ కంప్లైంట్ ఉంటే వెంటనే యాక్షన్ తీసుకోడానికి సిద్ధంగా ఉన్నాము. కావాలనుకొంటే మీ ప్రాంతాలకు వెళ్లినప్పుడు అక్కడ ఉన్న కార్మికులను ఏకతాటిపై తీసుకొచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మీ ద్వారా తెలియచేస్తున్నాను. ఈ విషయంలో త్వరలోనే బిల్లు రాబోతుంది ఈ బిల్లు వచ్చినప్పుడు మీరు సలహాలు ఇస్తే తీసుకోడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందని చెప్పి ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. 2000 సంవత్సరంలో రివైవ్ చేసుకోవడం జరిగింది అమలు జరగడం లేదనే విషయాన్ని సునీతగారు చెప్పడం జరిగింది. రివైవ్ చేయడమే కాకుండా పగడ్బందిగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. 2002 సంవత్సరంలో అక్టోబరులో మళ్లీ సవరించడం కూడా జరుగుతుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ సున్నం రాజయ్య:అధ్యక్షా, కార్మికశాఖ మంత్రిగారిని మీ ద్వారా అడుగుతున్నాను. మన ఆంధ్ర రాష్ట్రం ధాన్యాగారం అయినటువంటి...........................

శ్రీ పి.అశోకగజపతిరాజు: అధ్యక్షా, ఒక సబ్‌మిషన్, ఫ్లోర్ లీడర్సుతో నిర్ణయం ఏమి జరిగింది. ఎవరైతే మూవ్ చేస్తారో వారే మట్లాడతారు. మంత్రిగారి రిప్లయి వుంటుంది . పార్టీకి ఒక్కరికి క్లారిఫికేషన్ ఉంటుంది. పార్టీకి వంద శాతం క్లారిఫికేషన్ ఎక్కడ లేదు. తమరు ఫ్లోర్ లీడరు, తమరు స్పీకర్‌గారితో అంగీకరించారు. ఇక్కడ అమలు కాకపోతే మరి హౌస్ నడవదు.

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో క్లారిటిలేదు. ఎందుకంటే తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలో మొదటి జోన్ 65 రూపాయలు వుంటే 40 రూపాయలకు మించి ఎప్పుడు కూడా కూలి ఇచ్చే పరిస్థితి లేదు. మంత్రిగారి సమాధానాన్ని పూర్తిగా వ్యతిరేకస్తూ, వ్యవసాయ కార్మికుల సమగ్ర చట్టాన్ని తీసుకురావడంలో సమయం దాటవేస్తునందుకు నిరసన తెలియచేస్తున్నాను.

శ్రీ టి.శ్రీనివాస్‌యాదవ్: అధ్యక్షా, నేను క్లియర్‌గా చెప్పడం జరిగింది. రాజయ్యగారు నరసింహయ్యగారితో వెళ్లిపోతున్నారు. కనీస వేతనాలు పశ్చిమ, తూర్పు గోదావరి జిల్లాలో అమలు జరగడం లేదని నరసింహయ్యగారు చెప్పారు. అక్కడ కంప్లైంట్ రాలేదని నేను చెప్పడం జరిగింది. సెంట్రల్ గవర్నమెంటు పెన్షన్ స్కీమ్ ఇంప్లిమెంటు చేస్తుందని నేను చెప్పడం జరిగింది. క్లారిటీ లేదని రాజయ్యగారు చెబుతున్నారు స్పెసిఫిక్‌గా కంప్లైంటు చేస్తే యాక్షన్ తీసుకోడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. వ్యవసాయ కార్మికులు సంక్షేమం కోసం, పేద ప్రజల కోసం ఈ ప్రభుత్వం కట్టుబడి ఉన్న విషయం అందరికి తెలిసిన విషయమే. పగడ్బందిగా అమలు చేయడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

డెప్యూటీ స్పీకర్: రెండవ 304, బోడె జనార్ధన్

## 2) రాష్ట్రంలో వెలుగు కార్యక్రమం అమలు గురించి

శ్రీ బి.జనార్ధన్(చెన్నూరు):అధ్యక్షా, చాలా సంతోషంగా వుంది. బడుగుబలహీనవర్గాలకు సంబందించిన గ్రామీణ యువకులను ముందుకు తీసుకురావాలని వాళ్ల జీవితాల్లో వెలుగు తీసుకురావాలని మన ప్రియతమ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు ఆలోచించి ఎన్‌డిఎ ప్రభుత్వంతో మాట్లాడి ప్రపంచ బ్యాంకుతో మాట్లాడి దేశంలో మొట్టమొదటిసారిగా ఒక పైలెట్ ప్రాజెక్టుగా మన రాష్ట్రంలో అదిలాబాదు, మహబూబ్‌నగర్, అనంతపూర్, చిత్తూరు, శ్రీకాకుళం, విజయనగరం, జిల్లాలలోని 180 మండలాలలో ప్రారంబించినందుకు నేను ఒక బడుగుబలహీనవర్గాల శాసన సభ్యునిగా గ్రామాలలోని బడుగుబలహీనవర్గాల ప్రజల తరపున వారికి సభా ముఖంగా నేను కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను.
స్వాతంత్ర్యం వచ్చి 55 సంవత్సరాలు అవుతుంది అనేక రాజకీయ పార్టీలు పరిపాలించారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న బడుగుబలహీనవర్గాల కోసం అనేక వాగ్దానాలు చేస్తున్నారు. ఎన్నికలు అయిపోయిన తరువాత వాళ్ల గురించి ఆలోచించిన పాపానపోలేదు. ఈ తెలుగుదేశం ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చడానికి రాష్ట్రంలో ఉన్న మానవ వనరులను , సామాజిక వనరులను ఉపయోగించుకొనే విధంగా వాళ్లకు కావలసిన కనీస సౌకర్యాలను మెర్గుపర్చి వాళ్లలో ఉన్న నైపుణ్యాన్ని బయటకుతీసుకొచ్చి ముందుకు తీసుకొని వెళ్లడం ఈపథకంయొక్క ముఖ్య ఉద్దేశ్యం అని చెప్పి ఈ సభా ముఖంగా విజ్ఞప్తి చేస్తున్నాను. దీనిని రాజకీయాలకు అతీతంగా అందరు ఇన్‌వాల్వు అయి ఈ స్కీమ్ సక్రమంగా అమలు కావడానికి ప్రయత్నం చేస్తున్నాము. ముఖ్యమంత్రిగారు ఈ ప్రాజెక్టు ఇంటర్‌డ్యూస్ చేసిన తరువాత మంచి ఐఎఎస్ ఆఫీసరును నియమించి ప్రత్యేకంగా క్యాబినెట్‌లో ఒక మంత్రిని నియమించారు. ఈ స్కీమ్‌లో ఎక్కడ కూడా లోటుపాట్లు రాకుండా గ్రామీణ స్థాయిలో ఉన్న పేద వాళ్లకు ఫలాలు అందాలి అని బిలో పావర్టీ లైన్ నుంచి ఎబౌవ్ పావర్టీ లైన్‌కు రావాలనే ఉద్దేశ్యంతో ఈ స్కీమ్ ఇంటఓడ్యూస్ చేశారు. ఈ స్కీమ్‌ను ముందుకు తీసుకొనివెళుతున్నందుకు ప్రభుత్వాన్ని సభా ముఖంగా నేను అభినందిస్తున్నాను.

ఉ.11.50

మొదటి దశలో 6 జిల్లాల్లోని 180 మండలాల్లో దీనిని స్టార్ట్ చేయటం జరిగింది. రూ.593.12 కోట్లు నిధులు తీసుకుని ఇవన్నీ చేయటం జరుగుతోంది. ముఖ్యంగా ఇందులో గ్రామీణ పేదరిక నిర్మూలనా సంఘాలు ఏర్పాటుచేసుకునే వీలుంది. వెయ్యి కుటుంబాలను ఒక సంఘంగా ఏర్పాటుచేసుకున్నాము. దాదాపు 48,500 సంఘాలను ఏర్పాటుచేసుకుని 6,25,000 మందికి ఒక సంవత్సరం లోపల లబ్ధిచేకూర్చాలనే ఒక టార్గెట్‌ను పెట్టుకుని ముందుకుపోవటం జరుగుతోంది. దీనివల్ల గ్రామీణ పేదరిక నిర్మూలన సాధ్యపడుతుంది. ఎస్.సి., ఎస్.టి., బి.సి., ఓ.సి.లకు కూడా చేద్దాంమంటే పనిలేకుండా ఉంది. వర్షంపై ఆధారపడిన జిల్లాల్లో వర్షంలేక వ్యవసాయం కూడా చేసుకునే పరిస్థితులు లేకుండా ఉన్నాయి. రాష్ట్రంలో మిగులు భూములు ఉన్నాయి. ఈ మిగులు భూములను ఏదోఒకవిధంగా ఉపయోగించుకుని వారి అవసరాలను తీర్చటానికి ఈ స్కీమ్ ఆర్థికంగా ఉపయోగపడుతుంది. అవగాహన కల్పించేవిధంగా ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ ఏర్పాటుచేసి ముందుకుతీసుకెళ్లే అవకాశాలు దీంట్లో ఉన్నాయి. ఈనాడు చాలామంది చదువుకున్నప్పటికీ ఉద్యోగావకాశాలు లేక, కాంపిటీషన్‌లో ముందుకు వెళ్లలేక కొట్టుమిట్టాడుతున్నవారి కోసం ఈ స్కీమ్‌లో అవకాశం కల్పించారు. అటువంటివారందరికీ డెయిరి డెవలప్‌మెంట్, హార్టీకల్చర్,

వారు వ్యవసాయం కూడా చేసుకునే విధంగా కొన్ని అవకాశాలు దీంట్లో కల్పించబడ్డాయి. వారు ముందుకువెళ్లాలనుకున్నప్పుడు ఇది సహజంగానే వారికి ఉపయోగపడుతుంది. యువతీయువకులు మంచి లక్ష్యాలతో ఈ స్కీమ్‌ను ఉపయోగించుకుని లబ్ధిపొందుతారని ఆశిస్తున్నాను.

బాలకార్మికులను కూడా ఈ స్కీమ్‌ద్వారా పరిరక్షించవచ్చు. దాదాపు లక్షమంది బాలకార్మికులు ఇండ్లలో వెట్టిచాకిరీ చేయటం జరుగుతోంది. హౌస్‌హోల్డ్ సర్వే ద్వారా అవన్నీ ఐడెంటిఫై చేశాము. వారిని ఆయా పనులనుండి విముక్తులనుచేసి బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించే వారికి జీవనోపాధి కల్పించే దిశగా ప్రయత్నం చేయటం జరుగుతోంది. చాలా గ్రామాల్లో ఒకటినుండి అయిదవ తరగతివరకు మాత్రమే పాఠశాలలు ఉంటున్నాయి. అయిదవ తరగతి తరువాత బాలికలు చదువుకోవాలంటే 4, 5 కిలోమీటర్ల దూరం నడచిపోవాల్సి వస్తోంది. అందువలన వారు బడి మానివేసి డ్రాప్ అవుట్స్ క్రింద మిగిలిపోయే పరిస్థితి వస్తోంది. అటువంటి బాలికల కొరకు రెసిడెన్షియల్ స్కూల్స్ స్టార్ట్ చేసి దాదాపు 36,000 మందికి చదువు చెప్పించి జీవనోపాధి కల్పించే విధంగా ముందుకుతీసుకెళ్లటానికి ముఖ్యమంత్రిగారు ప్రయత్నం చేస్తున్నారు.

ఈనాడు ఒక్కసారి ఆలోచిస్తే సమాజంలో గ్రామీణ స్థాయిలో ఉన్నటువంటి అట్టడుగువర్గాలవారు ఆర్థికస్తోమత లేకఅనేక ఇబ్బందులుపడుతున్నారు. ముందు వారికి ఆర్థిక స్తోమత కల్పించాలి. 55 సంవత్సరాలనుండి ఆర్థిక స్తోమత లేక బాధపడుతున్న అటువంటివారికోసం ప్రపంచబ్యాంక్ నిధులతో వెలుగు ప్రాజెక్ట్ ద్వారా వారిని ఆదుకుని ముందుకు తీసుకువెళ్లాలనే ఆలోచనతో ఉన్నాము. ఈ ప్రాజెక్ట్ 5 సంవత్సరాలపాటు కొనసాగుతుంది. ఇప్పటికే హౌస్‌హోల్డ్ సర్వే జరిగింది కాబట్టి, లబ్ధిదారులను ఐడెంటిఫై చేసుకున్నాము కాబట్టి వీరికి కావలసిన నిధులు ఇస్తూ అవసరమైతే ఇంకా నిధులు పెంచాలని అభిప్రాయపడుతున్నాను. ఒక కేబినెట్ ర్యాంక్ మినిస్టర్, దీనికి కావలసిన ప్రాజెక్ట్ డైరెక్టర్స్ ఉన్నారు. జిల్లా స్థాయిలో కలెక్టర్‌గారు ఛైర్మన్‌గా ఉన్నారు. మిగిలిన కొన్ని డిపార్ట్‌మెంట్స్‌ను క్లబ్‌చేసి వెలుగు కార్యక్రమాన్ని ఇంకా ఎఫెక్టివ్‌గా చేస్తే బాగుంటుంది. పి.డి., వెలుగు; పి.డి., డి.ఆర్.డి.ఎ.; ఇ.డి., ఎస్.సి. కార్పొరేషన్; ఇ.డి., బి.సి. కార్పొరేషన్; పి.డి., ఐ.టి.డి.ఎ. మొదలైనవారందరినీ ఒక గొడుగుక్రిందకు తీసుకవచ్చి లబ్ధిదారులు డూప్లికేట్ కాకుండా, దళారీ వ్యవస్థ మధ్యలో రాకుండా చూడాలి.

దళారీ వ్యవస్థవల్ల నిజమైన లబ్ధిదారులకు లబ్ధిచేకూరకుండా చేయటానికి అవకాశమున్నది కాబట్టి మధ్య దళారీలను నివారించటానికి తగు చర్యలు తీసుకోవాలి. ఎస్.సి. కార్పొరేషన్‌లో లబ్ధిపొందిన ఒక బెనిఫిషరీ వెలుగు పథకం క్రింద కూడా లబ్ధి పొందటానికి ప్రస్తుతం అవకాశమున్నది. అదే బెనిఫిషరీ మరలా బి.సి. కార్పొరేషన్‌వద్దకు, ఎక్కడెక్కడ లబ్ధి పొందటానికి అవకాశమున్నదో అక్కడక్కడ లబ్ధిపొందటానికి ప్రస్తుతం అవకాశమున్నది. మరలా చూస్తే అతను below the poverty lineలోనే ఉంటాడు, above the poverty lineకు రాడు. దీనిని అరికట్టటానికి లబ్ధిదారులకు సక్రమంగా ఒక కోడ్ ఇచ్చి అతనికి కావలసిన నిధులు సమకూర్చినట్లయితే బాగుంటుంది.

జిల్లాస్థాయిలో కలెక్టర్‌గారే అన్నింటికీ ఛైర్మన్‌గా ఉంటున్నారు. కలెక్టర్‌కు జిల్లాలో పని ఒత్తిడి చాలా ఎక్కువగా ఉంటుంది. ఈనాడు ఈ కార్యక్రమం ఒక పైలెట్ ప్రాజెక్ట్ క్రింద రాష్ట్రానికి అయిదు సంవత్సరాల కాలవ్యవధితో వచ్చింది. ఇప్పటికే లక్షలాది కుటుంబాలలో వెలుగులు నింపాము. ఇది మరింత ఎఫెక్టివ్ ఇంప్లిమెంట్ కాబడాలంటే ఒక సీనియర్ ఐ.ఎ.ఎస్. ఆఫీసర్‌ను దీనికి మెంబర్ సెక్రటరీగా నియమిస్తే బాగుంటుంది. పి.డి., వెలుగు; పి.డి., డి.ఆర్.డి.ఎ.; ఇ.డి., ఎస్.సి. కార్పొరేషన్; ఇ.డి., బి.సి. కార్పొరేషన్; పి.డి., ఐ.టి.డి.ఎ.లలో ఎవరో ఒకరిని మెంబర్ సెక్రటరీగాపెట్టి అతనిద్వారా కోఆర్డినేట్ చేసి ఈ స్కీమ్‌ను ముందుకుతీసుకువెళితే బాగుంటుంది. మండల స్థాయిలో ఎమ్.పి.డి.ఓ. మరియు ఇతర ఆఫీసర్స్ ఉంటారు. వెయ్యిమందికి మనం ఒక వాలంటీర్‌ను నియమించటం జరుగుతోంది. మండల లెవెల్లో కోఆర్డినేటర్‌ను నియమించటం జరుగుతోంది. వారందరూ కూర్చుని ఏవిధంగా చేయాలనేది మాట్లాడుకోవటానికి ప్రొవిజన్ మనం పెట్టుకోలేదు. ఆ ప్రొవిజన్ మనం ఇప్పుడు

పెట్టుకోవాలి.  అందువలన మండల ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్‌ను పెట్టి వారు ఎమ్.పి.డి.ఓ. ఆఫీస్‌లో కూర్చునేట్లు పెడితే బాగుంటుంది. ప్రతి గ్రామంలో పనిచేస్తున్న గ్రామీణ కమ్యూనిటి కోఆర్డినేటర్స్ మండల ఎక్స్‌టెన్షన్ అధికారితో మాట్లాడుకుని కావలసిన విధంగా ఆలోచన చేసి ముందుకుపోవచ్చును.  ఒక బాడీ ఉన్నప్పుడే ఇవన్నీ జరుగుతాయి.  ప్రజాప్రతినిధులు చాలామంది ఉన్నారు. మండల లెవెల్లో ఎన్నికైన ఎమ్.పి.టి.సి. మెంబర్, జిల్లాపరిషత్ లెవెల్లో ఎన్నికైన జడ్.పి.టి.సి. మెంబర్, గ్రామ లెవెల్లో గ్రామ సర్పంచ్, జిల్లానుండి ఎన్నికైన శాసనసభ్యులు మొదలగు ప్రజాప్రతినిధులు ఉన్నారు.  వారి సేవలను ఉపయోగించుకోవాలి.  ఆదిలాబాద్ జిల్లాలో ఈ స్కీమ్ నడుస్తున్నది, అన్ని జిల్లాలో కూడా ఈ స్కీమ్ నడుస్తున్నది.   ఈ స్కీమ్‌ను ఇంకా విస్తరించి ముందుకుతీసుకువెళ్లాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రిగారు ఉన్నారు.  గ్రామాల్లో ఎటువంటి పనిలేకుండా ఉన్నవారు చాలామంది ఉన్నారు.  వారందరికీ పని చూపించాలనే లక్ష్యంతో ఉన్నారు.  జిల్లా శాసనసభ్యులను, ఎమ్.పి.టి.సి., జడ్.పి.టి.సి. మెంబర్స్‌ను కూడా దీంట్లో మెంబర్స్‌గా చేస్తే బాగుంటుందని మీద్వారా మంత్రిగారికి తెలియచేస్తున్నాను.  జన్మభూమి సమయంలో, వెలుగు కార్యక్రమ సమయంలో, డ్వాక్రా గ్రూప్స్‌తో  కలిసిన సమయంలో మా   దృష్టికి వచ్చిందేమంటే భూమిలేని పేదలకు పెద్దయెత్తున భూములను అందచేస్తే బాగుంటుందని చెప్పారు.  మనం మొన్ననే 304 క్రింద దున్నేవాడికే భూమి కావాలని చర్చించుకున్నాము. నేను సభాముఖంగా మనవిచేసేదేమంటే కేంద్రప్రభుత్వం కూడా మిగులుభూమిని కొనుగోలుచేసి పేదవారికి ఇచ్చేవిధంగా, ఎన్.ఎస్.ఎఫ్.డి.సి. స్కీమ్స్ మరియు ఇతర స్కీమ్స్ ద్వారా 80% కేంద్రనిధులు ఇచ్చి మిగులుభూమి కొనుగోలు చేసే కార్యక్రమంలో ఇన్‌వాల్వ్ చేస్తే బాగుంటుందని ఒక చిన్న సూచన చేయదలచాను.

మ.12.00

అదేవిధంగా ఈ దున్నేవానికే భూమి  అనే పథకాన్ని ప్రవేశపెట్టిన కేంద్ర మంత్రి శ్రీ విద్యాసాగర రావు గారితో కూడా ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకుని మాట్లాడి  ఈ పథకాన్ని తీసుకువస్తే బాగుంటుందని నేను సభాముఖంగా విజ్ఞప్తి చేస్తున్నాను. దాదాపు 50 సంవత్సరాల నుండి దారిద్ర్యంలో మగ్గుతున్న గ్రామీణ ప్రాంతాలలోని బడుగు జీవులు తినడానికి తిండి లేక, వుండడానికి గూడు లేక  అనేక రకాలుగాఅష్టకష్టాలు   పడుతున్నారు. గతంలో కొన్ని ప్రభుత్వాలు  గరీబీ హటావో పేరుతో దేశంలో, రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక పేదరిక నిర్మూలన కోసంఏవేవో  స్కీములను అమలు చేయడం జరిగింది. అందులో భాగంగా ఎడ్లబండ్ల స్కీము పెట్టి ఎద్దులు ఒకరికి బండ్లు ఒకరికి, అదేవిధంగా, విత్తనాలు ఒకరికి, ఎరువులు మరొకరికి, వ్యవసాయబావులు ఒకరికి, మెటారు మరొకరికి ఇవ్వడం జరిగింది. అలాంటి కార్యక్రమాల వల్ల పేదరికం మన దేశంలో ఎంతవరకు తొలగిపోయిందో మన అందరికీ తెలిసిందే. అందువల్లనే అలాంటి పథకాల అమలులో జరిగిన తప్పుల వల్ల మన దేశంలో ధనవంతులు ఎలావున్నప్పటికీ బీదవారు ఇంకా బీదవారుగా మారిపోయారు.  అలాంటి పరిస్థితులు తలెత్తకుండా ఎలాంటి తప్పులు జరగకుండా ఈ స్కీమ్‌అమలులో పకడ్బందీ చర్యలు  తీసుకోవాలని కోరుతున్నాను. ఈ పథకం అమలు తీరును  నేను ప్రత్యక్షంగా పరిశీలించడం జరిగింది. ఇది ఒక ఎన్.జి.ఓ. లాగా చక్కగా పనిచేస్తున్నది. పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు చక్కగా ట్రెయినింగ్ పొంది గ్రామాల్లోనే వుండి పనిచేస్తున్నారు. వారు గ్రామస్తులతో పాటు కలిసిపోయి వారికి ఏ సమయంలో ఎటువంటి సహాయ సహకారాలు కావాలో సకాలంలో అందిస్తూ ఎంతో పాటుపడుతున్నారు. వారు హౌస్‌హోల్డ్ సర్వేను కూడా చాల చక్కగా చేసి ఒక మంచి ప్రాజెక్ట్ రిపోర్టును  ఇవ్వాలన్న ఉద్దేశంతో కమిట్‌మెంట్‌తో పనిచేస్తున్నారు. ఈవిధంగా ఒక కమిట్‌మెంట్  వున్న యూత్ ఆధ్వర్యంలో ఈ సొసైటీ బాగా ఇంప్లిమెంట్ అవుతుందని నేను ఆశిస్తున్నాను. గతంలోని ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలవల్ల పేదరికం పేదరికంగానే వుండిపోయిందని దానిని నిర్మూలించాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రిగారు ఒక పైలట్ ప్రాజెక్ట్‌గా  తీసుకొని రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలించడానికిగాను రాష్ట్రంలోని నిరు పేదలకు సరియైన పని కల్పించి వారిని ముందుకు తీసుకువెళ్లడానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.   ఈ విధంగా కమిట్‌మెంట్ వున్నటువంటి యూత్‌ఒక కమిట్‌మెంట్‌తో కూడిన సర్వీస్‌ను అక్కడ గ్రామాల్లో అందిస్తున్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు వాళ్లకు ఎంతవరకు ఉపయోగపడతాయో, వాటిని ఏవిధంగా ఉపయోగించుకొని లబ్ది పొందాలో  పేదవారికి తెలియజేసేవిధంగా వారు  ఒక పైలట్ ప్రాజెక్ట్ క్రిందచేపట్టిన కార్యక్రమాలు

గ్రామాలలోని నిరుపేదలకు ఎంతగానో ఉపయోగపడగలవని ఆశిస్తూ దీనిని అందరూ రాజకీయాలకుఅతీతంగా భావించి అందరూ దీనిలో ఇన్వాల్వ్ అయి పేదరిక నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

SRI Y.RAMAKRISHNUDU: Sir, I would invite the attention of Sri Y.S. Raja Sekhara Reddy garu, the Opposition Leader. Yesterday, we have changed the procedure..... 304 మీద సంబంధిత పార్టీ వాళ్లు మాట్లాడిన తరువాత మినిస్టర్ గారి రిప్లై వుంటుంది. ఆ తరువాత క్లారిఫికేషన్స్ అడగవచ్చు.

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డిః సరే, అలాగే కానివ్వండి.

శ్రీ బి.గోపాలకృష్ణా రెడ్డి ః అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ ఎన్నికల వాగ్దానంలో భాగంగా పేదరిక నిర్మూలనా కార్యక్రమాన్ని చేపట్టడం కోసం కేంద్ర ప్రభుత్వాన్ని మరియు ప్రపంచబ్యాంకును కూడా ఒప్పించి ఒక మంచి పథకాన్ని తీసుకువచ్చిన ఘనత మన ముఖ్యమంత్రి గౌ.చంద్రబాబునాయుడు గారికి దక్కిందని మనవిచేస్తున్నాను. ఈ పథకం అమలు గురించి తెలుసుకోడానికి దేశంలోని మిగతా రాష్ట్రాలైన రాజస్తాన్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల ప్రతినిధులు ఇక్కడికి వచ్చి మనలను అభినందించి వాళ్ల అధికారులను ఇక్కడికి ట్రయినింగ్ కోసం పంపించడం జరిగిందన్న విషయాన్ని తెలియజేస్తూ ఆవిధంగా మనం ఇతర రాష్ట్రాలకు ఈ పథకం విషయంలో మార్గదర్శకులమైనటువంటి విషయాన్ని తెలియజేస్తున్నాను. సొసైటీ ఫార్ ఎరాడికేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ అనే ఒక సంస్థను ఏర్పాటు చేసుకొని మన రాష్ట్రంలో గ్రామీణ పేదరిక నిర్మూలనా కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. ఇంతకుముందు మాట్లాడిన గౌ.సభ్యులు శ్రీ బోడ జనార్ధన్ గారు చెప్పినట్లు దీనిని అందరూ, అన్ని పార్టీలవారూ రాజకీయాలకు అతీతంగా తీసుకుని కృషి చేయాలని కోరుతున్నాను. పేదరికానికి రాజకీయాలు లేవు. ఈ రోజుగ్రామాలలో వున్న పరిస్థితులు మనందరికీ తెలుసు. వారు నోరు లేనివారు. They are voiceless. They do not have access to health, education and marketing. ప్రభుత్వం తమ కోసం అమలు చేస్తున్న పథకాల గురించి తెలుసుకొని వాటిని పొందడం తమ హక్కు అన్న విషయాన్ని కూడా తెలుసుకోలేని దయనీయ పరిస్థితుల్లో వున్నటువంటి నిరుపేదలను ఆ పేదరికం నుండి వారిని బయటకు తీసుకురావడమనే ఒక బృహత్తర ప్రణాళికను ఈ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని మీకు తెలియజేస్తున్నాను. మొదట ఈ పథకాన్ని రాష్ట్రంలోని ఆరు జిల్లాలలోని 180 మండలాలలో రు.580 కోట్లతో మనం తీసుకున్నాము. అటు విజయనగరం, శ్రీకాకుళం, ఇటు మహబూబ్‌నగర్, ఆదిలాబాద్, చిత్తూరు మరియు అనంతపురం జిల్లాలలో వర్షాధారంతో పంటలు పండక, పనులు చేద్దామన్నా పనులు దొరకక నిరుపేదలుగా బ్రతుకులు వెళ్లదీస్తూ పొట్టకూటికోసం వలసలు పోతూ పూటగడుపుకుంటున్న నిరుపేదలను గుర్తించి ఒక ఎక్స్‌పరిమెంటల్ బేసిస్‌గా వారికి చేయూతనివ్వడం కోసం ఒక సొసైటీని క్రియేట్ చేయడం జరిగింది. ఒక ఇన్నోవేటివ్ థింకింగ్‌తో పనిచేస్తున్నటువంటి ఈ సంస్థ రైస్ ప్రక్రియతో ముడిపడి పనిచేస్తున్నటువంటిది. ఈ సంస్థ పేదవారికి అప్పు ఇచ్చి వారు ఆ అప్పును కరెక్ట్‌గా రీపే చేసేవిధంగా వారిని తయారు చేస్తుంది. ఈనాడు మన దగ్గరున్న డ్వాక్రా గ్రూపుల ద్వారా 98 శాతం రికవరీ జరుగుతున్నది. గతంలో బ్యాంకులు పేదవారికి అప్పులు ఇస్తే తిరిగిరావనే విధానం నుండి నేడు అదేబ్యాంకులు వాళ్లకు అప్పులివ్వడానికి సంతోషంగా ముందుకొస్తున్నారు. ఈ సొసైటీ ఫార్ ఎరాడికేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ గర్వకారణమైన సేవ చేశారు. వారు గ్రామాలలోకి వెళ్లి నిరుపేదలతో పాటు కలిసిపోయి వారితో మమేకమై వారి సాధకబాదకాలు తెలుసుకొని వారు విద్యాపరంగా, సాంఘికంగా, ఆర్థికంగా ముందుకు రావడానికి వారికి కావలసిన పనులను చేయడం జరిగింది. ఈనాడు ఈ నిరుపేదలు కొండల నుండి కోనల నుండి తాము సేకరించి తెచ్చుకున్న తేనె, ఉసిరికాయలు, చింతపండు లాంటి వాటిని అమ్ముకోవడంలో దోపిడీకి గురై నష్టపోతున్న సందర్భాలలో ఈ సొసైటీ వారు మార్కెటింగ్ ఇంటర్‌వెన్షన్ ద్వారా వారికి జరుగుతున్న అన్యాయాలను అరికడుతున్నారు. గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు తమ పిల్లలను చదివించుకోలేక గొర్రెలు, ఆవులు మేపడానికి పంపుతుంటే అలాంటి వాటిని అరికట్టడానికి మన ముఖ్యమంత్రి గారు జన్మభూమి కార్యక్రమాల సందర్భంలో అలాంటి పిల్లలతోనూ, వాళ్ల తలిదండ్రులతోనూ మాట్లాడి వాళ్లను స్కూళ్లకు పంపించవలసిన ఆవశ్యకత గురించి విడమరచి చెప్పడం ఈ విధంగా ఆయన ప్రతీది వాళ్లకు చెప్పి ఒప్పించడం జరిగింది. అదేవిధంగా ఈనాడు గర్ల్‌చైల్డ్‌స్కీమ్‌క్రిందరెహాబిలిటేషన్ ప్రోగ్రామ్‌ను తీసుకొని ఈ

ఆరు జిల్లాలలో 24 స్కూళ్లను ఏర్పాటు చేయడం లాంటి కార్యక్రమాలను పెద్దయెత్తున తీసుకోవడం జరిగింది. మనం తీసుకున్నటువంటి కార్యక్రమాలను వాటి అమలు తీరును పరిశీలించిన వరల్డ్ బ్యాంక్‌వారు సంతృప్తిని వ్యక్తం చేసి సందున రాబోయేకాలంలో సెకండ్ ఫేజ్ క్రింద మిగతా 16 జిల్లాలలో రూరల్ పావర్టీ రిడక్షన్ ప్రోగ్రామ్‌ను రు.2450 కోట్ల ఖర్చుతో అమలు చేయడానికి ఒక ప్రాజెక్ట్ రిపోర్టును తయారు చేసి వారికి పంపడం జరిగింది. దీనిని కూడా సక్రమంగా అమలు చేయడానికి లక్ష్యాలను పెట్టుకుని క్రమబద్ధంగా కృషి చేయడం ద్వారా మంచి ఫలితాలను తీసుకురావడం జరుగుతుంది. ఈనాడు woman forms nucleus of the family.అందుకే మనం వుమెన్ గ్రూప్స్‌ను డ్వాక్రా గ్రూప్స్ క్రింద ఏర్పాటు చేయడం జరిగింది. మన రాష్ట్రంలో ఈ డ్వాక్రా గ్రూప్స్ గత ఐదు సంవత్సరాల కాలంలో నాలుగున్నర లక్షల వరకు ఏర్పాటు చేయడం జరిగింది. అంతే కాకుండా ఈ గ్రూపుల ద్వారా మహిళల్లో ఒక అవేర్‌నెస్‌తీసుకురావడం జరిగింది. ఈ నాడు పేదరిక నిర్మూలన కోసం అమలు చేస్తున్న పథకాలలో భాగంగా ఏర్పాటవుతున్న గ్రూపులను కొత్తగా ఏర్పాటు చేయకుండా ఉన్న గ్రూపులలోనే ఏదో ఒక గ్రూపు క్రింద వారికి సహాయాన్ని అందించడం జరుగుతున్నది. ఈనాడు వీటి కోసం విలేజ్ ఆర్గనైజేషన్స్ మరియు మండల సమాఖ్యలను ఏర్పాటు చేయడం ద్వారా బ్యాంకుల నుండిడైరెక్ట్‌గా ఆర్థిక సహాయం అదించడమే కాకుండా కమ్యూనిటీ ఇన్‌వెస్ట్‌మెంట్ ఫండ్ ద్వారా కూడా ఆర్థిక సహాయమందించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. ఈ మధ్య ముఖ్యమంత్రి గారు మహబూబ్‌నగర్ జిల్లాలో పర్యటించినప్పుడు అక్కడి వారికి ఎంత తీసుకున్నారని ప్రశ్నించగా వాళ్లు రు.67 లక్షలు తీసుకున్నట్లు చెప్పడం జరిగింది.

మ 12.10

వాళ్లు ఆవిధంగా పండించిన ఉత్పత్తులకు వీళ్లు డబ్బులిచ్చి తీసుకుని వాటిని మార్కెట్‌లో అమ్మి మళ్లీ తిరిగి ఆ మొత్తాన్ని బ్యాంకులో పెట్టే విధంగా చేస్తున్నాం . ఈరోజు ఆశ్చర్యం కలిగించే విధంగా డ్వాక్రా గ్రూపులు, స్వయం సహాక బృందాలు, అదే విధంగా వెలుగు కార్యక్రమానికి సంబంధించిన అధికారులు, మేము ఒక డెడికేటెడ్ అప్రోచ్‌తో పని చేసి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశాం కాబట్టి ఈ ''వెలుగు'' ను 16 జిల్లాలో అమలు చేయడానికి రూ. 2450కోట్లు ఇచ్చి పెద్ద ఎత్తున సహాయం చేయడానికి ప్రపంచబ్యాంకు ముందుకు వచ్చిందని గౌరవ సభ్యులు జనార్ధన్‌గారికి తెలియపరుచుకుంటున్నాను. రాజకీయాలకు అతీతంగా ఈ వెలుగు కార్యక్రమాన్ని చేపట్టాలని వారు కోరారు. కాంగ్రెస్ వారిని కూడా అభ్యర్థించారు. ఇందులో రాజకీయాలు లేవు, పేదరికానికి రాజకీయాలు లేవు. ఈయన ఆ పార్టీ వాడు, ఆయన ఈ పార్టీ వాడు, వాళ్లకు మాత్రమే చేయాలని, వీళ్లకు చేయకూడదనే తారతమ్యం లేదు. మల్టీపర్పస్ హౌస్‌హోల్డ్ సర్వే చేశాం, ఆ లిస్టులో పేర్లన్నీ వున్నాయి, వాటిని జన్మభూమిలో డిస్కస్ చేశారు. నిరుపేదలను గుర్తించడం జరిగింది. పూర్ అని కాకుండా పూరెస్ట్ ఆఫ్ ది పూర్‌ను ముందు అడ్రస్ చేసే విధంగా చేశాం . ఎస్.సి, ఎస్.టి., బి.సి.లలో వీరు ఎక్కువగా వున్నారు. మిగతా నిరుపేదలకు కూడా ఈ కార్యక్రమాన్ని వర్తింపజేస్తాము. గ్రామాలలో పేద వాళ్లు ఎక్కువ వుండవచ్చు, దళిత వాడల్లో నూరు శాతం పేదవాళ్లు వుండవచ్చు. వీళ్లందరికీ సంబంధించి ఒక ఇంటర్‌వెన్షన్‌తో ఏవిధంగా చేయాలో, ఇది ఒక మంచి కార్యక్రమం కాబట్టి ఈ శాసనసభలో వుండే గౌరవ సభ్యులందరూ కూడా సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరుతున్నాను. జనార్ధన్‌గారు మాట్లాడుతూ, ఇదివరకు బండి ఒకరికి ఎద్దు ఒకరికి, బావి ఒకరికి మోటారు ఒకరికి, అదే విధంగా ఆవు ఒకరికి గడ్డి ఒకరికి ఇవ్వడం వల్ల పథకాల యొక్క లక్ష్యం నెరవేరకుండా పోయిందని చెప్పారు. అది వాస్తవమే . ఈవిధంగా జరగకుండా వుండేందుకే convergence of all programmes కు సంబంధించి ఒక జీ.ఓ.ను జారీ చేశాం . ఎస్.సి. ప్రోగ్రామ్స్, ఎస్.టి. ప్రోగ్రామ్స్, అదే విధంగా డ్వాక్రా, సిఎంఇవై, పిఎంఆర్‌వై ఈవిధంగా రకరకాల ప్రోగ్రాములతో రకరకాల వాళ్లు జీపులు తీసుకుని పోవడం, వాళ్లకు కావలసిన వాళ్లను ఐడెంటిఫై చేయడం, బ్యాంకర్స్ దగ్గరకు తీసుకొని పోవడం, తర్వాత బ్యాంకుల చుట్టూ, మండలాఫీసుల చుట్టూ, మన చుట్టూ తిరగడం చూస్తున్నాం . ఇవన్నీ లేకుండా జన్మభూమి కార్యక్రమంలో ఒక ట్రాన్స్‌పరెంట్ వే లో చేసిన మల్టీపర్పస్ హౌస్‌హోల్డ్ సర్వేలో ఎవరినైతే poorest of the poor గా గుర్తించారో, వాళ్లను బేస్ చేసుకుని , మండలానికి ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్‌ను పెట్టి, గ్రామ సభలలో గ్రామ సర్పంచ్, కార్యదర్శుల ద్వారా ఎంపిడిఓ, ఎంపిపి, జటిపిటిసి, ఎంఎల్ఏ, పార్లమెంటు సభ్యులను అందరినీ ఇన్వాల్వ్

చేసి, ఈ పథకం నిరుపేదలకు వర్తింపజేసేలా, convergence of programmes తీసుకుని , overlap, duplication లేకుండా, మధ్య దళారీలు లేకుండా ఈ వెలుగు పథకాన్ని అమలు చేస్తున్నాం . అందరితో కలసి పని చేయాలనే ఉద్దేశ్యంతో జీ.ఓ.ను జారీ చేశాము. కలెక్టర్‌గారికి ఎక్కువ ప్రెజర్ వుంటుంది కాబట్టి వీటిని కోఆర్డినేట్ చేసే వ్యవధి వుంటుందో లేదో డిపిఎపి లేద డిఆర్‌డిఏ ప్రాజెక్టులకు చెందిన సీనియర్ ఆఫీసర్లను కన్వీనర్‌గా పెట్టి ఈ పథకాన్ని అమలు చేస్తే బాగుంటుందని జనార్ధన్‌గారు సూచించారు. తప్పకుండా వారి సలహాను పరిశీలిస్తాం . జిల్లాలో ఎంప్లాయిమెంట్ జనరేషన్, పావర్టీ ఎరాడికేషన్ మిషన్ ఈ రెండు కూడా పని చేస్తున్నాయి. వీటికి జిల్లాకు సంబంధించిన మంత్రిని ఛైర్మన్‌గా, వర్కింగ్ ఛైర్మన్‌గా కలెక్టర్‌ను పెట్టాలని ఆలోచిస్తున్నాం , దీన్ని కంప్లీట్‌గా అడ్రస్ చేయాలనే ఉద్దేశ్యంతో ముందుకు వెళుతున్నాం . గర్ల్ ఛైల్డ్ లేబర్ రిహాబిలిటేషన్‌కు 24 స్కూల్స్‌ను ఆరు జిల్లాల్లో పెట్టాము. అదే విధంగా 64 స్కూల్స్‌ను 16 జిల్లాలలో మనం ఆల్‌రెడీ శాంక్షన్ చేశాం . ఈ గర్ల్ ఛైల్డ్ రిహాబిలిటేషన్‌కు సంబంధించి ఒక concerted effort తో ముందుకెళుతున్నాం . ఐదు సంవత్సరాలలో ఈ పేదరికం పోదు, ఈ పథకాన్ని కంటిన్యూ చేయాలని చెప్పారు. మనం విజన్-2020 డాక్యుమెంటును తీసుకున్నాం, వాషింగ్టన్‌లో కూడా నేను వరల్డ్ బ్యాంకువాళ్లతో మాట్లాడాను. ఇక్కడికి వచ్చినపుడు కూడా వాళ్లతో మాట్లాడాము. వాళ్లు కూడా ఏమన్నారంటే this is only a beginning, this is not end of the programme అని అన్నారు. అయిదు సంవత్సరాల తర్వాత కూడా దీన్ని కంటిన్యూ చేయడానికి ప్రపంచ బ్యాంకు వాళ్లు ఒప్పుకున్నారు.

ల్యాండ్ పర్చేజింగ్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం 80శాతం, రాష్ట్రప్రభుత్వం 20 శాతం పెట్టుకుని ఒక పథకాన్ని తయారు చేయాలని గౌరవ సభ్యులు సూచించారు. గ్రామాలలో వుండే భూమి ప్రభుత్వ భూమి కావచ్చు, ఫారెస్టుకు సంబంధించినది కావచ్చు. విఎస్ఎస్‌లను ఏర్పాటు చేయడం, లైన్ డిపార్టుమెంట్సుకు యాక్టివిటీస్‌ను అప్పజెప్పడం, ఎక్కడైతే గ్యాప్స్ వున్నాయో వాటిని ఫిలప్ చేయడం, అభివృద్ధిలోకి తీసుకరావడం మొదలైనవి చేయడానికి ఈ వెలుగు పథకం ద్వారా అవకాశం వుంది. ఈ ప్రోగ్రాము వల్ల వలసలు పోకుండా, వాళ్ల గ్రామాలల్లోనే పనులు చేసుకుని ఒక సుఖవంతమైన జీవనాన్ని గడిపే పరిస్థితి ఏర్పడుతుంది. భోజనానికి, వసతి ఏర్పాట్లకు సంబంధించి ఒక నమ్మకం ఏర్పడుతుంది. ఎవరైనా అకస్మాత్తుగా ప్రాణాపాయానికి గురైతే వారికి ఇన్సూరెన్స్ వచ్చేలా ఈ ప్రోగ్రాములో పెట్టాం . Bread earning member of the family పోయినపుడు ఆయన మీద ఆధారపడి వున్న భార్య లేకపోతే పిల్లలు అనాధలు అయ్యే ప్రమాదం వుంది కాబట్టి వారిని ఆదుకునేందుకు ఇన్సూరెన్స్ సదుపాయాన్ని పెట్టాం . disabled persons కు కూడా సపోర్టు చేస్తున్నాం . పేదరికంలో మ్రగ్గుతున్న వాళ్లకు సంబంధించి ఒక ఇంటర్‌వెన్షన్‌తో ఒక పథకం తయారు చేస్తే దానికి ప్రపంచబ్యాంకు వాళ్లు ఆమోదం తెలిపారు. జన్మభూమిలో వెలుగు పథకం సెకండు ఫేజును వెనకబడిన ప్రాంతమైన పొదిలి, ఒంగోలులో గౌరవ ముఖ్యమంత్రిగారు ఇనాగురేట్ చేశారు. గౌరవ సభ్యులు సూచనలు ఇస్తే వాటిని పరిశీలించి అమలు చేస్తాం, ఇందులో ఎటువంటి controversy లేదు. వేరే ఆలోచన లేదు. దీన్ని అం దరూ సమర్థించి అమలుకు సహకరించాలని కోరుతున్నాను. శాసనసభ్యులందరూ కూడా ప్రజలతో మమేకమై తిరుగుతుంటారు కాబట్టి వారి సాధకబాధకాలు తెలిసి వుంటాయి. పేద ప్రజల్లో అవేర్‌నెస్‌ను బిల్డ్ అప్ చేయాలి. మహబూబ్‌నగర్ జిల్లాలో కొంతమంది దొంగ కల్లు, దొంగ సారా అమ్ముతుంటే, వుమెన్ ఎంపవర్‌మెంట్ వచ్చింది కాబట్టి అక్కడి మహిళలు వెళ్లి వాళ్లను నిలదీస్తే, మాకు లైసెన్సు వుందని బుకాయిస్తే, మీకు లైసెన్స్ వున్నది కల్లు అమ్మడానికే కాని దొంగ కల్లు,సారా అమ్మడానికి కాదని నిలదీయడం జరిగింది. శ్యాంపిల్స్ తీయండని చెప్పి అక్కడ దొంగ కల్లు, సారా అమ్మకుండా చేశారు. ఒక ప్రక్క మనం సహాయం చేస్తున్నప్పటికీ, ప్రజలు ఆవిధంగా దొంగ కల్లు, సారా త్రాగడం వల్ల వారి ఆరోగ్యం పాడయ్యే పరిస్థితి వుంది. కాబట్టి ఈ వెలుగు పథకాన్ని విజయవంతంగా అమలు జేయడానికి గౌరవ సభ్యులందరూ కూడా తమ వంతు సహకారాన్ని అందించాలని అభ్యర్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ(పెదకూరపాడు)ః అధ్యక్షా, చాలా సంతోషం . ప్రపంచ బ్యాంకు నుంచి అప్పు తీసుకుని వచ్చి గ్రామీణ పేదరిక నిర్మూలన కోసం ఒక బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టినందుకు అభినందిస్తున్నాను. మంత్రిగారు, అదే విధంగా

మిత్రులు జనార్థన్‌గారు మాట్లాడుతూ, రాజకీయాలకు అతీతంగా వ్యవహరించి, గ్రామీణ ప్రాంతాలలో వున్న పేదరికాన్ని గుర్తించి దాని నిర్మూలన కోసం కృషి చేయాలని చెప్పారు, చాలా సంతోషం . 25 సంవత్సరాల క్రితమే అమ్మ ఇందిరాగాంధీ గారు ''గరీబీ హటావో'' అనే స్లోగన్‌ను తీసుకుని..................

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

అధ్యక్షా, తతిమ్మ సభ్యులకు ఇది తెలియపోవచ్చు గాని మన ముఖ్యమంత్రిగారికి బాగా తెలుసు . ఎందుకంటేం 20 సూత్రాల ఆర్థిక పథకం చేపట్టిన రోజున దాన్ని మీద వేసుకుని ప్రచారం చేసిన వారిలో ముఖ్యమంత్రిగారు కూడా వున్నారు. ఆరోజున పేదరిక నిర్మూలన కోసం భారతదేశంలోనే విప్లవాత్మకమైన మార్పులు తీసుకరావడం జరిగింది. కమ్యూనిస్ట్ పార్టీల ఉనికికే ప్రమాదం ఏర్పడే పరిస్థితి ఏర్పడింది.

(ఈ సందర్భంగా అధికార పార్టీ సభ్యులు ఆహా, ఓహో అని అన్నారు.)

మీరు పదమూడు సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని పరిపాలించారు. ఏమి చేశారో చెప్పండి. ఆహా, ఓహో అనడం కాదు. We are also supporting this programme, we are not opposing this programme. అటువంటపుడు ఆహా, ఓహో అనడం దేనికి. పేదరిక నిర్మూల కార్యక్రమం చేపట్టినా, మరే ఇతర మంచి పథకాలనైనా కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ వ్యతిరేకించలేదు. కాని పథకాల అమలు తీరుపైనే కొన్ని అనుమానాలు వున్నాయి మాకు. పదవ శాసనసభలో ముఖ్యమంత్రిగారు ఎన్నో రకాలైన కార్యక్రమాల గురించి చెప్పారు. ఆదరణ, రోష్నీ, ముందడుగు, చేయూత, జన్మభూమి ఈవిధంగా ఎన్నో రకాలైన ప్రోగ్రాములకు సంబంధించి ఎన్నో రకాలైన స్టేట్‌మెంట్లు ఇక్కడ ఇచ్చారు ముఖ్యమంత్రిగారు.

మ.12.20

ఆచరణకు వచ్చేసరికి ఆరు నెలలకు వసూలయ్యాయని ఒప్పుకున్న సంధర్భం ఆ రాష్ట్ర అసెంబ్లీలో ఉంది. ఈ ప్రోగ్రామ్‌లో ప్రపంచబ్యాంకు నుండి తెచ్చిన అప్పు అందరం కట్టవలసిన అవసరం ఉంది. పేదరిక నిర్మూలన కొరకు ప్రోగ్రామ్ చేపడితే మంచిది. మొట్టమొదటే రాజకీయం చేయవద్దని అంటే ప్రోగ్రామ్ రాజకీయాలతో మొదలైన పరిస్థితి ఉంది. ఇది మధ్యప్రదేశ్‌లో, రాజస్థాన్‌లో గవర్నమెంట్ మెషినరితో నడుపుతున్న ప్రోగ్రామ్. ఇక్కడ సొసైటీస్ ఫార్మ్ చేసి సొసైటీస్ ఆఫ్ రూరల్ ఎరాడికేషన్ ఆఫ్ పావర్టీ పెట్టి దానికి ముఖ్యమంత్రిగారు ఛైర్మన్‌గా ఉండి, ఢిల్లీలో ఉన్న యుగంధర్‌గారు కన్వీనర్‌గా ఉండి నడిపే దానికి ఎంత చిత్తశుద్ధి ఉందనేది కనపడుతుంది. గవర్నమెంట్ మెషినరీతో చేస్తే తప్పు చేసిన వారి మీద యాక్షన్ తీసుకుంటామనే భయం డిస్ట్రిక్ట్ లెవెల్‌లో ఉంటుంది. It is a Government machinery. Part and parcel of Government. అలా కాకుండా ఒక కోఆర్డినేటర్‌ను పెట్టి ఎగ్జామినేషన్సు కండక్ట్ చేసి కో ఆర్డినేటర్‌ను సెలక్ట్ చేసి గ్రూప్ లీడర్సును సెలెక్ట్ చేసి వారికి రు.6000 జీతం ఇచ్చి, ప్రయివేటు మెంబర్సు చేత ఈ ప్రోగ్రామ్ నడిపించాలంటే ఎలా? వారు , బెనిఫిషియర్స్ కుమ్మక్కై ఈ డబ్బు మొత్తం మిస్‌యూజ్ చేస్తే, వారి మీద ఏమి చెక్ పెట్టారు? సెలక్షన్ ఆఫ్ ది గ్రూప్స్ , గ్రామాలలో పేదరిక నిర్మూలన కొరకు చేసే వాటిని వారి చేతులలో పెట్టామన్నారు. గ్రూప్స్ సెలెక్ట్ చేశామన్నారు. గవర్నమెంట్ దానిని బాధ్యత లేని వారి చేతిలో పెట్టి, మిస్‌యూజ్ జరిగితే , వారి మీద కంట్రోల్ ఎవరుంటారు? జిల్లా కలెక్టరుకు తీరిక లేదు కాబట్టే ఒక ఎంప్లాయ్‌ని, కోఆర్డినేటర్‌నో తీసుకొని ఆన్ డెపుటేషన్ ప్రోగ్రామ్ మీద చేస్తున్నాము అని అన్నారు. ముఖ్యమంత్రి గారు ఛైర్మన్‌గా ఉండి కో ఆర్డినేట్ చేసే ఇటువంటి వాటిలో మిస్‌యూజెస్‌కు ఎవరు బాధ్యత వహిస్తారు? పేదరిక నిర్మూలన కోసం మనం తెచ్చిన గ్రాంటులో 25 నుండి 30 శాతం ప్రచారానికి, ఎస్టాబ్లిష్‌మెంట్‌కు సరిపోతుంది. అదే గవర్నమెంట్ మెషినరీతో నడిపితే 25 శాతం ప్రచారానికి, ఎస్టాబ్లిష్‌మెంట్ కోసం పెట్టే ఖర్చు, ఇంకొంతమంది పేదవారికి సహాయం చేయడానికి అవకాశం ఉంటుంది. ( పేపర్ క్లిప్పింగ్

చూపిస్తూ.....) రాజకీయం లేదు అంటూనే ఎన్ని రకాల ప్రచార పాంప్లెట్స్ చూడండి. తెలుగునాట, వెలుగు బాట , ముఖ్యమంత్రిగారి ఫోటో. ఇలా మొదటి నుంచి చెబుతూ ప్రచారానికి వాడుకుంటున్నారు.

మీరు ప్రపంచ బ్యాంకు నుండి అప్పు తెచ్చి ప్రజల సొమ్ముతో , మా అందరి తలకాయల మీద తెచ్చిన అప్పును ముఖ్యమంత్రిగారు ఫోటోలు వేయించుకొని ఆర్భాటం చేస్తున్నారు. చిత్తశుద్ధి ఉంటే కనపడుతుంది. జిల్లాలో డిఆర్‌డిఏ ఉంది. ప్రభుత్వ మెషినరీ మీద నమ్మకం లేదు. మీ ప్రభుత్వం మెషినరీ మీద నమ్మకం లేక సొసైటీ ఫార్మ్ చేశారా? మీ క్రింద ఉన్న మెషినరీ మీద నమ్మకం లేకుండా పోయిందా? దానికి కూడా ప్రజలకు జవాబు చెప్పాలి. దీనిలో ప్రజాప్రతినిధుల ఇన్ వాల్వ్‌మెంట్ ఎక్కడా కనిపించుట లేదు. కాంగ్రెసు పార్టీ తరపున ప్రజాప్రతినిధుల మీద, లోకల్ బాడీస్ మీద, ఎవరి మీద నమ్మకం లేదు. లోకల్‌బాడీస్, నోడల్ అధికారుల సూపర్‌వైజర్లను పెట్టారు. ఎలక్టెడ్ డిఆర్‌డిఏకి అప్పచెబుతూ జిల్లాపరిషత్ కంట్రోల్ పెట్టారు. డిఆర్‌డిఏ మీద జిల్లా పరిషత్ కంట్రోల్ పెట్టారు. డిఆర్‌డిఏకి అప్పచెబితే జిల్లా పరిషత్‌కు సూపర్‌విజన్ ఉంటుంది. జనార్ధన్‌గారు కలెక్టరును పెట్టవచ్చునని అన్నారు. ఒక ప్రయివేటు సంస్థ ద్వారా ప్రపంచ బ్యాంకు నుండి తెచ్చిన అప్పు డిస్ట్రిబ్యూట్ చేసి పూర్తిగా 2004లో జరిగే ఎన్నికలకు రాజకీయ లాభం పొందడం కోసం, ఈ కార్యక్రమం ఈ విధంగా చేస్తున్నారని అపోహ ప్రజలలో ఉంది. దీనికి సొసైటీ ఫార్మ్ చేయవలసిన అవసరం లేదు. మధ్యప్రదేశ్, రాజస్థాన్ గవర్నమెంట్ మెషినరీ ద్వారా నడిపిస్తుంది. ఇక్కడ ఒక పొలిటికల్ ఆర్గనైజేషన్న్ సొసైటీని ఫార్మ్ చేసి, పేదరికానికి రాజకీయం అంటకట్టవద్దని, కో ఆర్డినేటర్సుకు బదులు ఈ రకమైన ఆర్గనైజేషన్‌లో కోఆర్డినేటర్సు ఎవరు వస్తారో తెలియంది కాదు. ఈ రకంగా చెప్పడాకి జిఒలు బాగానే ఉంటాయి. ఇంప్లిమెంటేషన్‌లో గత ఎనిమిది సంవత్సరాలుగా ఇంప్లిమెంటేషన్ ఎలా జరుగుతుందో చూస్తున్నాము. ఇది పూర్తిగా ప్రపంచ బ్యాంకు నుండి తెచ్చిన అప్పు.

(అంతరాయం)

శ్రీ బి.గోపాల కృష్ణా రెడ్డిః ప్రభుత్వ యంత్రాంగంతో జరిపిస్తే అర్థం అవుతుంది. మీరు అనవచ్చు. నాన్ గవర్నమెంటల్ ఆర్గనైజేషన్ ఒక అటానమస్ బాడీని క్రియేట్ చేస్తే దాని గురించి కూడా పదే పదే మాట్లాడకండి. హి కెన్ రియాక్ట్. వారు కూడా అపార్థం చేసుకుంటున్నారు. లక్ష్మీనారాయణగారు మీరు వినండి. ప్రభుత్వపరంగా ఉన్న యంత్రాంగంతో చేస్తే, మీ ఇష్టం వచ్చినట్లు చేయడానికి అవకాశం ఉంది, ఆఫీసర్స్ చేసే అవకాశం ఉంది. అని అనడానికి ఉంది. అటానమస్ బాడీ క్రియేట్ చేయడానికి, రాజకీయాలకు అతీతంగా ఉండాలని, స్వచ్ఛందంగా పెట్టిన దానిని తప్పు పట్టే విధంగా మాట్లాడడం బాగలేదు. మధ్యప్రదేశ్, రాజస్థాన్ నుండి ఇక్కడ పనిచేసే విధానం బాగుందని, సంపూర్ణంగా అప్రిషియేట్ చేశారు. గుంటూరులో లేదు. మిగతా జిల్లాలలో చూసివచ్చి మాట్లాడితే బాగుంటుంది. రాజకీయాలకు అతీతంగా లేదని అంటే రాజకీయాలకు దూరంగా ఉండాలని సొసైటీ ఫార్మ్ చేయడం జరిగింది. రాజుగారు, విజయ కుమార్‌గారు, రాజశేఖర్, శ్రీధర్ అందరూ బెస్ట్ ఆఫీసర్సును తీసుకున్నారు. దయచేసి అర్థం చేసుకోండి. తరువాత మాట్లాడండి. ఎస్టాబ్లిష్‌మెంట్ ఛార్జెస్ ఐదు శాతం కంటే చాలా తక్కువగా ఉంది. అది ఇంకా రెస్ట్రిక్ట్ అవుతుంది. మండలంలో ప్రెసిడెంట్‌ను, గ్రామంలో ఉండే సెక్రటరీని వారు ఐడెంటిఫై చేయరు. గ్రామంలో పూరెస్ట్ ఆఫ్‌ది పూర్‌ను , వృద్ధాప్య పెన్షన్ గ్రామాలలో వెళితే, ఎమ్ఎల్ఏ, ఎమ్‌పిడిఒ ఆఫీసర్స్ చెప్పిన వారికి రాదు. గ్రామంలో ఎవరు చెబుతారో వారికి ఇస్తారు..

మ.12.30

మీకు తెలుసు, ఆ గ్రామంలో రెండు, మూడు అప్లికేషన్స్ వచ్చాయి అంటే వారు ఎవరికి చెపితే వారికి ఇస్తున్నారు. అక్కడ వుండే నిరు పేదలే మాకంటె పేదవారు ఉన్నారు, వారికి ఇవ్వండి అని చెపుతున్నారు. వారిలో ఒక క్లారిటీ ఉంది, ఒక ఆలోచన వుంది. ఈరోజు ఎలాంటి జోక్యం లేకుండా చేయాలనే ఉద్దేశంతో ఆవిధంగా చేస్తున్నాము. మీకు తెలుసు, గతంలో టీచర్స్

ట్రాన్స్‌ఫర్ కావాలంటే వేలకు వేలు ఖర్చుపెట్టే పరిస్థితి ఉండేది, కాని ఈనాడు కౌన్సిలింగ్ పెట్టాం . కాబట్టి నిష్పక్షపాతంగా ప్రజలు ఏది నిర్ణయిస్తే అది సబబు, ప్రభుత్వం నుంచి ఎలాంటి జోక్యం వుండకూడదన్న అభిప్రాయంతో ఉన్నాం . సొసైటీలు ఈరోజుబాగా పనిచేస్తున్నాయన్న విషయం మీరు తెలుసుకోకుండా బాగా చేసే వారిని కూడా బాగా చేయడంలేదు అని అనడం పొరపాటు. ఈరోజు రాజకీయాలకు అతీతంగా ఎటానమస్ బాడీస్‌ను క్రియేట్ చేసాము. అవి జిల్లా కలక్టర్ అధ్వర్యంలో ఉంటాయి, మిమ్ములను సభ్యులుగా పెట్టడం జరిగింది కాబట్టి ఏవిధంగా పర్యవేక్షిస్తారో పర్యవేక్షించండి అని మేము అభ్యర్థించాము. ఎవరినీ వదిలివేసి పోయే ప్రోగ్రాం కాదిది. దయచేసి తాము అర్థం చేసుకొమ్మని కోరుతున్నాను.

డా. ఎం .వి. మైసూరారెడ్డి : సర్, పాయింట్ ఆఫ్ ఆర్డర్. మంత్రిగారు మాట్లాడుతున్న సందర్భంలో మధ్యప్రదేశ్‌నుంచి, రాజస్థాన్ నుంచి అధికారులు వచ్చారనే విషయం ప్రస్తావనకు వచ్చింది. నేను స్వయంగా మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగారితో డి.ఎఫ్.ఐ.డి. ప్రోగ్రాం గురించి మాట్లాడిన సందర్భంలో తమ రాష్ట్రంలో పంచాయతీ రాజ్ శాఖ ద్వారా అంటే జిల్లా పరిషత్ అధికారుల ద్వారా ఈ ప్రోగ్రాంను అమలు చేస్తున్నాము, ఇక్కడ ఎందుకు సొసైటీల ద్వారా చేస్తున్నారని కూడా వారు అడిగారు. సొసైటీలను ఎందుకు ఫామ్ చేస్తున్నారంటే మేము చెప్పలేకపోయాము కాని అక్కడ మాత్రం పంచాయతీరాజ్ సంస్థలద్వారానే అమలు జరుగుతున్నది అనేది వాస్తవం . ఇక్కడ మాత్రం సొసైటీలను ఏర్పాటుచేసి చైర్మన్‌గా ముఖ్యమంత్రిని పెట్టడం ద్వారా రాజకీయం చేయవద్దు అంటూనే రాజకీయం చేసారు. ముఖ్యమంత్రిగారు చైర్మన్ అయినప్పుడు ఏమి జవాబుదారీ వస్తుంది? ఎవరు వాటిని స్క్రూటినైజ్ చేస్తారు? కనీసం లోకల్ బాడీస్‌కు అయనా ఇవ్వవచ్చు కదా?

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి : డైరెక్టుగా మధ్యప్రదేశ్, రాజస్థాన్ వారితో మాట్లాడాను, ప్రపంచ బ్యాంకు వారు, వారు హెచ్.ఆర్.డి. ఆఫీసులో మార్నింగ్ టు ఈవినింగ్ ఒక సెషన్ పెట్టుకున్నారు. ఈ ప్రోగ్రాం క్రింద ఇండివిడ్యువల్స్‌కు సహాయం చేయవచ్చు, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్‌కు సహాయం చేయవచ్చు, లేకుంటే కమ్యూనిటీకి సబంధించిన వర్క్స్‌కు కూడా సహాయం చేయవచ్చు. అయితే ఆ రాష్ట్రాలలో ఇండివిడ్యువల్స్‌కుగాని, గ్రూప్స్‌కు గాని సహాయం చేయకుండా కమ్యూనిటీ బేస్డ్ వర్క్స్ అంటే రోడ్స్ వేయడం నీళ్లు ఇవ్వడం వంటి పనులను దీనిలో టేకప్ చేసారు. ఇండివిడ్యువల్స్‌కు, సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు, నిరు పేదలకు సహాయం చేయకుండా ప్రభుత్వం విధిగా ఏ కమ్యూనిటీ ప్రోగ్రామ్స్‌ను చేయాలో వాటినికూడా దీనిలో వేసుకొంటామంటే అక్కడ చేసే విధానం బాగా లేదని ప్రపంచ బ్యాంకువారు కూడా కామెంట్ చేసారు. కాబట్టి ఇక్కడే చాలా బాగా జరుగుతోందని చెప్పారు. ఇది మీరు తెలసుకోకుండా చెపితే ఎట్లా? ఇది మంచి విధానం, మీరు తెలుసుకొని చెప్పండి. ఇక ముఖ్యమంత్రిగారి ఫోటో వేయకూడదు అంటే అది గౌరవప్రదమైన మాట కాదు. మేము ప్రజలకు కమిట్‌మెంట్ చేసాము, పేదరికాన్ని నిర్మూల చేస్తామని చెప్పాము. అందువల్ల మేము చేయవలసింది చేస్తుంటే అది చేయనివ్వకుండా ఏవిధంగా లబ్ది పొందాలి, దీనిని ఏవిధంగా రాజకీయం చేయాలని మాత్రం చూడకండి. ఇంకెవరి ఫోటోలైనా అయితే వేయవద్దని అన్నా అర్థం ఉంది కాని ముఖ్యమంత్రిగారి ఫోటో ఎట్లా వేస్తారని అడగడం, ముఖ్యమంత్రిగారు ఎట్లా చైర్మన్‌గా ఉంటారని అడగడం ఇది దౌర్భాగ్యం అధ్యక్షా.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : బాగా నేర్చుకున్నారు మంత్రులు, మేము అడ్డుతగులుతున్నామంటున్నారు. మేము చాలా కేటగారికల్‌గా చెప్పాము, ఈనాడు కాదు, 25 సంవత్సరాల క్రితం శ్రీమతి ఇందిరాగాంధీగారు గరీబీ హఠావ్ పేరిట ఎన్నో కార్యక్రమాలుచేపట్టారు. కాని ప్రజలకోసం తెచ్చిన అప్పులు ఇప్పటి మాదిరిగా ప్రచారానికి కాంగ్రెస్ పార్టీ వాడుకోలేదు. ప్రచారానికి వాడుకొందామనుకొన్నట్లయితే ఈ రకమైన పరిస్థితి రాదు. కాని మధ్యప్రదేశ్‌లోగాని, రాజస్థాన్‌లోగాని అప్పు తీసుకువచ్చి పర్మినెంట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేసారు. అది బాగా లేదని వరల్డ్ బ్యాంక్ తప్పు పట్టిందని మంత్రిగారు చెప్పడంలో వారి చిత్తశుద్ధి కూడా బయట పడింది. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ ఉన్నాయి, మేము కాదనడం లేదు. కాని రాష్ట్ర అసెంబ్లీలో ఎన్నో

సందర్భాలలో మీరు ఒప్పుకొన్నారు, ఆదరణ ప్రోగ్రాం మీ నాయకత్వం క్రింద టోటల్‌గా మిస్‌యూజ్ అయింది. అదేగాక మీరు ఎంతో గొప్పగా చెపుతున్న జన్మభూమి మూడు నెలలకు ఒకసారి బదులు ఆరు నెలలకు ఒకసారి పెడుతున్నారు. ఇక ముందు సంవత్సరానికి ఒకసారి పెడతారో లేదో తెలియని పరిస్థితి ఉంది. ఎక్సయిజ్ పాలసీ విషయానికివస్తే రామారావుగారు కొంతమందికైనా పర్మిట్స్ ఇచ్చారు, మేము పర్మిట్స్ కూడా ఎవరికీ ఇవ్వడం లేదు అని మీరు చెప్పిన సందర్భాలు ఉన్నాయి......

(అంతరాయం)

మీ ప్రభుత్వం గత చరిత్రను బట్టి మేము అనేది మీరు రాజకీయాలకు అతీతంగా గ్రూప్సను ఐడెంటిఫై చేయడానికి ఏరకమైన గైడ్‌లైన్స్ పెట్టారు? దీనిని డి.ఆర్.డి. ఏ. ద్వారా చేస్తారా? చాలా క్లియర్‌గా అడుగుతున్నాను.

(శ్రీ గద్దె బాబూరావు తదితరులనుంచి అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : లక్ష్మీనారాయణగారూ, మీరు సబ్జక్ట్‌కు కన్‌ఫైన్ అయితే బాగుంటుంది.....

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : మంత్రిగారు సబ్జక్ట్‌కు కన్‌ఫైన్ అయివుంటె, జనార్ధన్‌గారు సబ్జక్ట్‌కు కన్‌ఫైన్ అయివుంటే – 20 సూత్రాల ఆర్థిక పథ కాన్ని తీసుకురాకుండా వుంటే మేము కూడా ఇది తీసుకువచ్చే వాళ్లం కాదు. 20 సూత్రాల ఆర్థిక పథకాన్ని గూర్చి వారు క్రిటిసైజ్ చేసారు, ఎద్దు ఒకరికి, బండి ఒకరికి ఇచ్చారనే మాట వారు మాట్లాడకుండా వున్నట్లయితే నేను కూడా మాట్లాడకుండా వుండేవాడిని. కాని వారు మాట్లాడినప్పుడు మేము చెప్పాలి కదా? ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పథకాన్ని ప్రవేశపెట్టి , దానికి తగ్గట్టు చట్టాలు తెచ్చి అమలుచేసింది అనడంతో తేడా ఏం లేదు. ఖచ్చితంగా అమలు చేసింది. ఇక మా పార్టీ తరఫున మేము ఇప్పుడు అడిగేది ఏమిటంటే ఈ కార్యక్రమాన్ని సొసైటీ పరంగా కాకుండా గవర్నమెంట్ మిషనరీ ద్వారా చేస్తారా?

(అంతరాయం)

You are in Government, we are not in Government. ప్రజలమీద, మా అందరిమీద అప్పులు తీసుకవచ్చి , మా అందరి తలకాయలు తాకట్టుపెట్టి మీరు అప్పులు తీసుకవచ్చి సొసైటీ ఫామ్ చేసుకొని దానిద్వారా నడపకండి, మీరు ప్రభుత్వంలో వున్నారని మరిచిపోతున్నారు, ప్రభుత్వపరంగా ఈ కార్యక్రమాన్ని చేయండి. గ్రామ స్థాయిలో సెలక్షన్లు జరిగేటప్పుడు రాజకీయాలకు అతీతంగా నిజమైన లబ్దిదారులను గుర్తించడానికి మీరు సెలక్షన్ గ్రూప్స్‌కు మీరు ఏరకమైన గైడ్‌లైన్స్ ఇచ్చారని నేను మంత్రిగారిని అడుగుతున్నాను.

డా. ఎం .ఎస్. పార్థసారధి (కదిరి): అధ్యక్షా, ఈ వెలుగు కార్యక్రమం ద్వారా పెద్ద మొత్తంలో పేద ప్రజానీకానికి సేవలు అందుతాయనే ఉద్దేశం ప్రజలకు ఏర్పడింది. గత ప్రభుత్వంలో ఇలాంటి స్కీముల ఇంప్లిమెంటేషన్‌లో వుండిన ఆశ్రితపక్షపాతం, అవినీతి వల్ల కలిగిన దుష్పలితాలు ఈ కార్యక్రమం అమలులో రాకుండా వున్నప్పుడు మాత్రమే దీనివల్ల ప్రయోజనం కలుగుతుంది. వీలైనంతవరకు పారదర్శకత వుండాలి, సెలక్షన్స్ జరిగేటప్పుడు ఖచ్చితమైన ఇన్‌ఫర్మేషన్ వుండి రికార్డ్స్ మెయింటెనెన్స్ సక్రమంగా జరిగినప్పుడు అవినీతికి గురయ్యే అవకాశం తగ్గుతుంది. నాకు తెలిసినంతవరకు గతంలో ఎంఎన్‌డిపి ప్రోగ్రాం క్రింద గార్లపెంట మండలంలో కేవలం 1 సంవత్సరం 3 నెలల లోపల అక్కడ వున్న 105 డ్వాక్రా సంఘాలన్నీ కలిపి రెండు కోట్ల రూపాయల మేరకు టర్నోవర్‌ను సాధించడమే కాకుండా వ్యక్తిగతంగా ఒక్కొక్క మహిళకు 4 వేల రూపాయల చొప్పున

ఆదాయం రావడమే కాకుండా ప్రభుత్వం ప్రమేయం లేకుండా, ఎవరినుంచి డొనేషన్ లేకుండా వారు సంపాదించిన డబ్బుతో 7 లక్షల రూపాయల విలువచేసే 'స్రవంతి' అనే ఆఫీసు బిల్డింగ్‌ను కట్టుకొని మెయింటెయిన్ చేస్తున్నారు.
మ .12.40

వ్యక్తిగతంగా ఒక డ్వాక్రా మహిళకు దాదాపుగా నాలుగువేల రూపాయలురావడమే కాకుండా ప్రభుత్వంయొక్క, ప్రైవేటు వ్యక్తుల ప్రమేయం లేకుండా, ఎటువంటి డొనేషన్ లేకుండా తాము సంపాదించిన డబ్బుతో దాదాపు 7 లక్షలు విలువ చేసే భవనాలు, ఆఫీసులు కట్టుకుని చక్కగా మెయిన్‌టెయిన్ చేస్తున్నారు . గవర్నమెంటు మాగ్జిమమ్ ఇచ్చిన సహాయం ఏమిటంటె, కేవలం ఒక్క రూపాయి వడ్డీకి మండళ్లకు అప్పు ఇవ్వడం . ప్రభుత్వం సమాఖ్యకు ఇవ్వడం, సమాఖ్య డ్వాక్రా సంఘాలకు ఇవ్వడం ఎంతో చక్కగా జరిగింది .ఆ కార్యక్రమానికి గవర్నమెంటు ఇచ్చిన డబ్బులు నూటికి నూరు శాతం వారు వాపసు కట్టారు . అదే విధంగా పేద రైతాంగానికి వారు డబ్బులు ఇచ్చారు . 98.9 శాతం రికవరి కూడా అయింది . ఏ బ్యాంకులుగాని, ప్రభుత్వ ఆర్గనైజేషన్స్ గాని ఇంత పెద్ద ఎత్తున రికవరి కాలేదు . 100 పర్సెంటు వారు కట్టడం జరిగింది . వారికి ఎక్కువ బాధ్యత ఇచ్చారు . ఒక చిన్న ఉదాహరణ చెప్పుతాను . ఒక గ్రామంలో అక్కడ వుండె ఒక సభ్యుడు నాకు రు . 10 వేలు రూపాయలు కావాలని గ్రామ సమాఖ్య కు అప్లయి చేశాడు . ఎద్దులు కొనడానికి అప్లయి చేస్తే రు . 10 వేలు శాంక్షన్ చేశారు . ఎద్దులు కొనడానికి రు . 16 వేలు అయింది . ఇంకా 6 వేల రూపాయలు 5 రూపాయల వడ్డీతో తెచ్చి ఆ పశువులను కొన్నాడు . అప్పుడు గ్రామ సమాఖ్య వారు నేరుగా ఆయన ఇంటికి వెళ్లి అవసరం అయితే 6 వేలు రూపాయలు అదనంగా ఇచ్చేవారమని అన్నారు . కేవలం 2 రూపాయల వడ్డీకె ఇస్తామని , 6 వేల రూపాయలు వడ్డీకి ఇచ్చారు . ఇలా సభ్యుడిని ఆదుకున్న పరిస్థితి వుంది . వారిలో చైతన్యం వచ్చింది . ఆ మీటింగుకు వెళ్లి చూసినప్పుడునాకు ఆశ్చర్యం వేసింది . 5వ తరగతి చదువుకున్నవారు కూడా వారు చక్కగా డెవలప్ చేసుకుంటున్నారు . ఎనిమిది ఎకౌంట్సు చూపించారు . కాబట్టి ఇది చక్కటి కార్యక్రమం దీనిలో అందరిని భాగస్వాములుగా చేయాల్సిన అవసరం వుంది . ప్రతి ఒక్కరికి కూడా అప్పటికప్పుడు ఇన్‌ఫర్‌మేషన్ ఇవ్వాలి . లేకపోతే, ఎవరు అయినా ప్రైవేటు సంస్థలుగాని, ప్రభుత్వ సంస్థలు గాని తప్పు చేసిన తరువాత ఏదో సంవత్సరం తరువాత తెలుసుకోవడం జరుగుతున్నది . తరువాత డబ్బు రికవరి చేసే పరిస్థితి లేదు . ఈ ప్రాజెక్టు యొక్క లక్ష్యం కూడా నెరవేరదు . ఎప్పటికప్పుడు శాంక్షన్ చేస్తున్నారు . కార్యక్రమాలు ఎలా జరుగుతున్నాయి అనే విషయాన్ని కనీసం 15 రోజులకు ఒకసారి అక్కడ వున్న ప్రజాప్రతినిధులందరికి కూడా ఇన్‌ఫర్‌మేషన్ ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను . వెరిఫికేషన్ జరుగుతుంది . అవినీతి జరిగితే వెంటనే ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి అవకాశం వుంటుంది . వ్యక్తిగతంగా డెవలప్ అయినా, వారికి మార్కెటింగు సదుపాయం లేదు . మొన్న థాయిలాండు వెళ్లాము . అక్కడ ఒక ప్రాంతంలో ఒక ఐటెమ్‌ను 12 రూపాయలు పెట్టి తీసుకున్నాము . తీరా చూస్తే మన ఇంట్లో మన పూర్వీకులు, మన బామ్మగారు తయారు చేస్తే చింతపండు, ఉప్పు, బెల్లం మూడు మిక్సు చేసినదాన్ని చక్కగా , నీట్‌గా ప్యాక్‌చేసి మార్కెట్‌లో సప్లయి చేస్తున్నారు . ఆ వస్తువుకు చాలా సేల్సు వుంది . ఆ వస్తువుకు మాగ్జిమం కాస్టు చింతపండుకు 50 పైసలు మాత్రమే . దానిని చక్కగా తయారు చేసి మార్కెట్‌లో రు . 12 లకు అమ్మడం జరుగుతున్నది అంటె, దాంట్లో వచ్చే ప్రాఫిట్‌ను ఆ పేద ప్రజానీకానికి అందేవిధంగా చక్కటి ఆర్గనైజేషన్‌తో తయారు చేసుకుంటున్నారు . ఎందుకు ఈ విషయం చెప్పుతున్నాను అంటె, ముఖ్యంగా ఈరోజు పేద ప్రజానీకం తయారు చేసే వస్తువులకు మార్కెటింగు సౌకర్యం సరిగా లేదు . తయారు చేయడం నష్టం పొందడం జరుగుతున్నది . ఈ వెలుగు కార్యక్రమంలో మార్కెటింగు సదుపాయాలు ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేయాలి . వీలైనంత ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం వుంది . మొన్న వుమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ కమిటి తరపున కర్ణాటకకు వెళ్లాము . అకడ స్త్రీ శక్తి అనే సమాఖ్య చక్కటి కార్యక్రమాలు చేస్తున్నది . వారు చేసేది అంతా మామూలుగా వేరుశనగ విత్తనాలు, ఒక కొబ్బరి పాలతో ఒక రకమైన కోటింగు తయారు చేసి బస్‌స్టాండులలో పది రూపాయలకు ఒక ప్యాకెట్ కింద అమ్ముతున్నారు . ఎట్లా తయారు చేశారు అంటె, దాదాపు రెండు లక్షల రూపాయలు ఖర్చు అయ్యే ఇక్విప్‌మెంటు వుందన్నారు . సభ్యులందరూ వచ్చిదాంట్లో ఆ పదార్థాన్ని తయారు చేసుకుని మార్కెటింగు

చేసుకునే అవకాశం కల్పించారు . ఒక స్త్రీ మూడు సంవత్సరాల క్రితం ఆ చిన్న ప్రాజెక్టును తయారు చేసి, తన దగ్గర పెట్టుబడి లేదు . కేవలం 500 రూపాయలు వేరుశనగ విత్తానాలు తీసుకువచ్చి తయారు చేయడం జరిగింది . అలాంటిది ఈరోజు దాదాపు 25 లక్షలు విలువ చేసే టర్నొవర్ ప్రతి నెలా చేస్తుంది . మన దగ్గర పెట్టుబడి పెట్టే శక్తి లేకున్నా, మన గవర్నమెంటు ఉచితంగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కల్పిస్తున్నది . ఆ ఇన్‌ఫ్రాస్ట్రక్చరు కారణంగా ఒక ఇండస్ట్రియలిస్టుగా తయారు అయింది . అటువంటి కార్యక్రమన్ని ఈ వెలుగు కార్యక్రమంలో తీసుకుని రావలసిన అవసరం వుంది . ముఖ్యంగా, మార్కెటింగు సదుపాయం వీలైనంత ఎక్కువగా ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేయాలి . పంచాయతి లెవెల్‌లో, నియోజకవర్గంలో ప్రజలు తయారు చేసే విస్తువులనము ఫ్రీగా మార్కెట్ చేసుకుని డైరెక్టుగా లబ్ది పొందెవిధంగా చేయాలి . ప్రజాప్రతినిధులకు మొత్తం ప్రొగ్రామ్‌ను 15 రోజులకు ఒకసారి తెలియచేయాలి . వెలుగు కార్యక్రమం ద్వారా మంచి అభివృ ద్ధిలోకి రావచ్చుని చెప్పుతూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ నోముల నర్సింహయ్య – అధ్యక్షా, శ్రీ కన్నా లక్ష్మీనారాయణగారు మాట్లాడినప్పుడు అటువైపు నమంచి అరుపులు వినిపించాయి . వెలుగుకు సంబంధించి ఆరు జిల్లాలలో 500 కోట్లు ఖర్చు చేశారు . అది నడుస్తున్నది . మీ ప్రొగ్రెసుకు సంబంధించి, ఇంతవరకు ఎంతమందికి లాభం కలిగింది . ఏ రకంగా ఆ కార్యక్రమాలు చెపట్టారు – ఎంత లబ్ది జరిగింది వివరాలు చెప్పండి? రెండవది – నాన్ గవర్నమెంటు ఆర్గనైజేషన్స్‌తో చేయడం వల్ల జవాబుదారీతనం లేదు . ఎవరికి వారు ఇష్టం వచ్చినట్లు బుక్కేస్తున్నారు . ఒక వాటర్‌షెడ్డు చూపిస్తాను . గవర్నమెంటు ఆర్గనైజేషన్‌తో డిపార్టుమెంటు ద్వారా పావర్టి ఎరాడికేషన్ చేయడానికి ఉద్దేశించింది . వారే మంత్రి, వారే సర్కారు – ఏక్షన్ ప్లాను తయారు చేసి గ్రామాలకు వెళ్లాము . ఇచ్చింది చూస్తే – ఊరికి 4 – 5 గురికి వచ్చింది . 100 – 200 మంది సెలెక్టు అయ్యారు . డిఆర్‌డిఏ దగ్గర లిస్టు వుంది . ప్రతి ఒక్కరు చేయడం ద్వారా ఉపయోగంగా వుంటుంది . పారదర్శకత, జవాబుదారీతనం వున్న డిడిఆర్‌డి వారు ఉద్యోగులు కారా? గ్రౌండు చేయడానికి వారిని పెట్టడం నష్టం ఏమిటి? మీరు మరోరకంగా పెట్టడం వల్ల ఎన్‌జిఓ ఎక్కడో యాల్డు అవుతాయి, దుర్వినియోగం అవుతున్నది . ఈ విషయం గమనించాలి . ముఖ్యమంత్రిగారు కూడా సభలో వున్నారు వారిని కోరుతున్నాను . శ్రీ పార్థసారథిగారు చెప్పారు – ఈ విషయంలో మీరు తప్పనిసరిగా, డిడిఆర్‌సి అంటున్నరు – అది పెట్టకపోయినా, మీరు ఇచ్చే మంజూరికి సంబంధించిన ఎంఎల్‌ఏలను ఇన్‌వాల్వు చేయండి? కలక్టరును ఛైర్మన్‌గా పెట్టండి? ఏమి ఇస్తున్నారని రెవ్యూ తరువాత పెట్టకుండా ముందు చెప్పడం వల్ల ఉపయోగం వుంటుంది . అందుకని మీరు కలక్టర్లను పెట్టండి? ఇంకెవరినైనా పెట్టండి? మీరు ఛైర్మన్‌గా వుండండి? నాకు ఎందుకు వచ్చింది?

మ. 12.50

కానీ మీరు కలెక్టర్ ఛైర్మన్ అంటే నిన్ననే అనుకున్నాము, 134 కార్యక్రమాలకు కలెక్టర్ ఛైర్మన్, ఇది 135వది అవుతుంది. అదెక్కడ సాధ్యం అవుతుంది చెప్పండి. మనం అలాట్ చేసే రు. 2000 కోట్లకు సంబంధించి, ఇవ్వబోయే కార్యక్రమాలకు సంబంధించి తగిన విధంగా అధికార యంత్రాంగం ఉండవలసిన అవసరం ఉంది. ప్రత్యేకంగా ప్రజాప్రతినిధులు, ఎం.ఎల్.ఎలు భాగస్వాములు అయితే నష్టం ఉండదు. పారదర్శకత అంటున్నాము. ప్రజాస్వామ్యం మీద గౌరవం ఉందంటున్నాము. కనుక నెగ్లెక్ట్ చెయ్యకండి. ఇప్పుడు గల ఎన్.జి.ఓ లు వాటర్ షెడ్ కార్యక్రమం విషయంలో చాలా అవకతవకలు చేశాయి. ఉదాహరణకు మా వద్ద టేకు చెట్లకు డబ్బు తీసుకున్నారు. వారూ లేరూ, చెట్లూ లేవు. వెంట పడగా, పడగా వచ్చాయి. అదే అధికారులయితే సస్పెండ్ చెయ్యవచ్చును. ఎం.ఎల్.ఎలను భాగస్వాములుగా చేస్తే, పారదర్శకత ఉంటుంది. ప్రయోజనకరంగా సూచనలు ఇచ్చే వీలు ఉంటుంది. మా కలెక్టర్ గారి నుంచి కొన్ని విషయాలు తెలుసుకున్నాము. ఇప్పుడు మంత్రిగారు అదే విషయం చెప్పారు. వారు చెబుతూ కొన్ని వర్గాలకు సంబంధించి, వృత్తి సంఘాలకు చెందిన మహిళలు పని చేసుకునేటప్పుడు, వారు చేసిన ఉత్పత్తులకు సంబంధించి ట్రాన్స్‌పోర్టేషన్ కానీ వారు చేసే ఉత్పత్తులు – కూరగాయలు పండించడం కానీ మరొకటి కానీ ప్రొడక్షన్ చేసినప్పుడు ఖచ్చితంగా వాహన సౌకర్యం, మార్కెటింగ్ కావాలనేది ఉంది. ఒక విషయం అర్థం చేసుకోవాలి. బహుళ జాతి కంపెనీలు మన

దాంట్లో జొరబడడం వచ్చిన తరువాత దేశంలోకానీ, రాష్ట్రంలో కానీ మనమే తట్టుకోలేము. ఇంక డ్వాక్రా మహిళలు ఎక్కడ తట్టుకుంటారు? ఉన్నది ఉన్నట్లు చెప్పుకుంటే మాకూ, మీకూ ఇబ్బందే. గ్రామాలలో సెలెక్ట్ చేసే యూనిట్స్‌లో డైరీ ఉంది, దాని వల్ల అంతో ఇంతో ప్రయోజనం ఉంటుంది. వెజిటబుల్స్ ఉన్నాయి. ఈ రోజు చాలా రకాలవి క్రొత్త క్రొత్తగా మార్కెట్‌కు వస్తున్నాయి. పూలు, పళ్లు డెవలప్ చెయ్యడానికి, ఐడింటిఫై చేసి, ఎంకరేజ్ చెయ్యడం వల్ల ఉపయోగం ఉంటుంది. ముఖ్యంగా నేను చెప్పేది, 1 కోటి 30 లక్షల మంది నిరుపేదలలో ఎస్.సి, ఎస్.టి, ఇతర బలహీన వర్గాలకు సంబంధించిన వ్యవసాయ కూలీలు ఉంటే వారిలో 90 లక్షల మందికి పైగా స్త్రీలు ఉన్నారు. వారి డెవలప్‌మెంట్ కోసం ఏం చెయ్యగలమో చూడాలి. ప్రచారం చెయ్యడం లేదని మీరన్నా, అవునని మేము అన్నా, ఉన్నది కనిపిస్తోంది. దాని కోసం కాదు కానీ రు. 2 వేల కోట్లు ఉంది. ఏ రూపంగా అయినా అనేక భారాలు మోయడం వల్ల, ప్రపంచ బ్యాంకు షరతుల వల్ల అసంతృప్తి పెరుగుతోంది. అది సబ్సైడ్ చెయ్యడానికి ఈ రకంగా చెయ్యడం తప్పు లేదు. తగిన విధంగా ఐడింటిఫై చేసి, పై నుంచి క్రింద వరకూ ప్రజాప్రతినిధులను ఇన్‌వాల్వ్ చెయ్యాలి. వారు రికమెండ్ చేసినవి చెయ్యకండి. కమిటీలో వారిని పిలిచి, చేసే మంజూర్లలో వారి సలహాలు తీసుకుంటే ఉపయోగంగా ఉంటుంది. బ్యూరోక్రాట్స్‌కు ఇస్తే, మొత్తం వారి ఇష్టం వచ్చినట్లు చేస్తారు. ఆ పని చెయ్యవద్దు. నేను అంటే బాధపడతారు. ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నారు కనుక చెబుతున్నాను. ''వెలుగు చీకట్లు పట్టించుకోని బ్యూరోక్రాట్స్'' ఈనాడు పత్రికలో వచ్చింది. అనేక రకాలు జరుగుతున్నాయి. ఆలోచించి, తగిన విధంగా పద్ధతులు మార్చాలి. పద్ధతులు మారకపోతే, మళ్లీ వారికే ఇస్తే జరగదు. క్లారిఫై చెయ్యాలని కోరుతున్నాను. నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర రావు(సిద్ధిపేట): అధ్యక్షా, రాష్ట్రప్రభుత్వం పేదల అభ్యున్నతి కోసం చేపట్టిన 'వెలుగు' కార్యక్రమం చాలా మంచి కార్యక్రమం. ప్రోగ్రామ్ స్పిరిట్ చాలా మంచిది. ఇటువంటి కార్యక్రమాన్ని తప్పనిసరిగా చక్కగా అమలు చేసే బాధ్యత ప్రభుత్వానికి ఉంది. ఈ స్పిరిట్‌ను నేను అభినందిస్తున్నాను. అయితే ఇక్కడ రెండు, మూడు విషయాలున్నాయి. వాటిని పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఎప్పుడయినా సామాజికాభివృద్ధి క్రమంలో డెఫినిట్‌గా నెగిటివ్ ఫోర్సెస్, పాజిటివ్ ఫోర్సెస్ రెండూ పని చేస్తాయి. ప్రతికూల, అనుకూల శక్తుల సంఘర్షణ నిరంతరాయంగా సాగే ప్రతిక్రియ అది ఆగేది కాదు. అయితే ఒక బ్రహ్మాండమైన కార్యక్రమ చేపట్టినప్పుడు, చాలా చక్కగా దానిని నిజమైన స్ఫూర్తితో ముందుకు తీసుకుపోవలసిన అవసరం ఉంటుంది. కొద్ది పాటి విమర్శ రాగానే ఇబ్బంది పెట్టుకునే అవసరం లేదు. 100 శాతం పాజిటివ్ డైరెక్షన్‌లో గవర్నమెంట్ దానిని తీసుకోవలసిన అవసరం ఉంది. గతంలో లక్ష్మీనారాయణగారు చెప్పినట్లు 20 సూత్రాల పథకంలో కానీ మరొక దాని విషయంలో కానీ ఎవరినీ నిందించే పని లేదు. పూరెస్ట్ ఆఫ్ ది పూర్ పరిస్థితి చూస్తే, వల్‌నరబుల్‌గా ఉంది. లైఫ్ గ్యారంటీ లేదు. పేద వర్గాల వారిని పైకి తీసుకురావలసిన అవసరం ఉంది. ఇది నిర్వివాదాంశము. ముఖ్యమంత్రిగారు ఉన్నారు. వారికి మనవి చేస్తున్నాను. మనకు ఇక్కడ రెండు, మూడు సమస్యలున్నాయి. జనరల్‌గా మన వద్ద బ్యూరోక్రాటిక్ అప్రోచ్‌లో బాగా ఇంపోజ్ చేసే అలవాటు మనకు ఉంది. హైదరాబాదులో ఒక ప్రోగ్రామ్ తయారు చెయ్యడం లేదా కలెక్టర్ వద్ద తయారు చెయ్యడం, దానిని ఇంపోజ్ చెయ్యడం జరుగుతూ ఉంటుంది. అటువంటి స్టాటిక్ అప్రోచ్ కాకుండా డైనమిక్ అప్రోచ్ ఉండాలి. డైనమిక్‌గా ఉంటే సత్ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుంది. నర్సింహయ్యగారు చెప్పారు. కొన్ని కొన్ని సందర్భాలలో ఆధునిక ప్రపంచంలో చలనశీల సమాజంలో, ఆధునిక పరిస్థితులలో అనేక మార్పులకు గురి అవుతున్న సమయంలో, కొన్ని సందర్భాలలో తీవ్రమైన పెను మార్పులు వస్తున్నాయి. కొన్ని ఎక్స్‌పెక్టెడ్ గానూ, కొన్ని అన్‌ఎక్స్‌పెక్టెడ్‌గానూ సమాజంలో మార్పులు వస్తున్నాయి. అటువంటి పరిస్థితులలో స్టాటిక్ అప్రోచ్‌కి పోతే ఇబ్బందికరమైన పరిస్థితులు ల్యాండ్ అయ్యే పరిస్థితి ఉంటోంది. ప్రోగ్రాం డైనమిక్‌గా, చలనశీలంగా ఉంటే, ఎప్పటికప్పుడు మార్పులు చేసుకునే విధంగా ఉంటే, తప్పకుండా మంచి జరుగుతుంది. ఆ వైపుగా ఆలోచించాలని కోరుతున్నాను. దానికి గాను ఏం చేస్తున్నారు? ప్రభుత్వం ఇంప్లిమెంట్ చేసే కార్యక్రమాలలో ప్రభుత్వం ఎదుర్కొనే అతి పెద్ద హర్డిల్ ఒకటి ఉంది. నేను 20 సంవత్సరాలుగా మెంబర్‌గా ఉన్నాను. ప్రజా జీవితంలో అనుభవం అయ్యే వాటిలో absence of proper statistics. సరైన స్టాటిస్టిక్స్ లేకపోవడం వల్ల, ఈ రకమైన న్యూసెన్స్ ఎదురవుతోంది. ఆశించిన ఫలితాలు రావడం లేదు. మంత్రిగారు చెప్పారు. మల్టీపర్పస్ హౌస్‌హోల్డ్ సర్వే బేస్‌గా తీసుకుంటామన్నారు. నేను ఒక విషయం మనవి చేస్తాను. మనం ఒక మేజర్

ప్రోగ్రామ్‌ను లాంచ్ చేసేటప్పుడు ఒకటి చూడాలి. భూమి ప్రస్తావనగురించి మిత్రులు చెప్పారు. ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. మనం నిరుపేదలకు భూములు పంపిణీ చేశాము. చెయ్యలేదని కాదు. కొందరు మిత్రులు ఒప్పుకోకపోవచ్చు. చెయ్యలేదని, విఫలం అయిందని లేదా కొందరు సఫలం అయిందని అనవచ్చు. నిరుపేదలకు అసైన్డ్ ల్యాండ్ కానీ, ల్యాండ్ పర్చేజ్ చేసి కానీ ఏ పార్టీ అధికారంలో ఉన్నా కానీ కొంతవరకూ భూమిని పంపిణీ చేశారు. పంపిణీ చెయ్యడం వెనుక గల ఆబ్జెక్టివ్ ఏమంటే, ఆ కుటుంబాల వారు బాగు పడాలని. పావర్టీ లైన్ దుంచి బయట పడాలని అనేది ఉంది. ఈ రోజున అసైన్డ్ ల్యాండ్‌లో ఎంత భూమి సేద్యంలో ఉంది? ''వెలుగు'' కార్యక్రమం తీసుకునే ముందు దానిని సమీక్ష చేశారా? ఏ రకంగా ప్రొడక్టివిటీ వచ్చింది? ఎన్ని కుటుంబాలు బాగు పడ్డాయి? ఒక వేళ బాగుపడకపోతే ఎందుకు బాగుపడలేదు? దీనిని సమగ్రంగా సమీక్ష జరపాలి. ఎంత అన్‌సైంటిఫిక్ అసైన్‌మెంట్ అంటే, అనేక సందర్భాలలో ఈ విషయం చర్చకు వచ్చింది? ఒక గ్రామంలో 90 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంటే, 115 మందికి తలా 10 సెంట్లో, 20 కుంటలో, అర ఎకరమో ఇష్టం వచ్చినట్లు అసైన్ చేశారు. ముఖ్యంగా దళిత వర్గాల ప్రజలు ఉన్నారు. ఒక గ్రామంలో ఒక ఆసామికి భూమి ఉంటుంది. రికార్డ్‌లో రెండు ఎకరాలని ఉంటుంది. కానీ మూడు వైపులా ముక్కలుగా ఉంటుంది. కమతాలను ఏకీకరణ చేసి, అటువైపున ఆలోచన చేసే విధంగా చేసి, వారి ఆర్థికాభివృద్ధికి దోహదపడే విధంగా చేసే కార్యక్రమం చెయ్యకపోతే, ఆశించిన ఫలితం రాదు. అసైన్డ్ ల్యాండ్ విషయంలో ఆశించిన ఫలితాలు చూస్తే, ఇప్పటి వరకూ జరిగిన అసైన్‌మెంట్స్‌లో చాలా వరకూ అన్‌సైంటిఫిక్‌గా చేశారు. వారికిచ్చిన వ్యవసాయ కమతాలకు పోవడానికి దారి కూడా చూపడం లేదు. తలా ఒక ముక్క ఇయర్‌మార్క్ చేసి, రెవెన్యూ అధికారులలో దిగువ స్థాయి వారు వారి ఇష్టం వచ్చిన పద్ధతులలో చేశారు.

మ 1.00

అసైన్‌మెంట్ అంతా కూడా బలహీన వర్గాల వారికి ఇచ్చారు కాబట్టి ఈ రకమైన పరిస్థితులు కూడా ఉన్నాయి. దానిని కూడా సమగ్రంగా ఈ సందర్భంలో ఎందుకంటే పేదరికం నుంచి ప్రజలను పైకి తీసుకు రావాలని ఈ పథకం యొక్క స్పిరిట్ చెప్పారు కాబట్టి ఈ సూచన చేస్తున్నాను. అదే విధంగా ఆపర్చ్యునిటీస్‌కు సంబంధించి, మన దేశంలో ఇప్పటివరకు అవలంభిస్తున్నటువంటి మిశ్రమ ఆర్థిక విధానం వల్ల, ఈ చట్టాల వల్ల, ఇప్పటివరకు అవలంభించిన విధానాల వల్ల పథకాల వల్ల కొన్ని ఎనామలీస్ ఉన్నాయి. కొద్దిపాటి ఆర్థిక ప్రేరణ ఉండేవారు వారే ఫేజ్ చేసే అవకాశం ఉంది. People definetly live in so many branches. ముఖ్యంగా మెయిన్ బ్రాంచ్ వచ్చి అగ్రికల్చర్. దీనిలో చాలా మంది నివసిస్తున్నారు. కొంతమంది అదృష్టవంతులైన వారికి గవర్నమెంట్ ఎంప్లాయ్‌మెంట్, కొద్దిమందికి ఇండస్ట్రియల్ ఎంప్లాయ్‌మెంట్ పొందవచ్చు. మిగతా వారు ఎక్కువగా అగ్రికల్చర్ ఎంప్లాయ్‌మెంట్‌లో కూలీలుగా బ్రతుకుతున్నారు. కొద్దిమంది వ్యాపారులుగా సెటిల్ అయి బ్రతికే వారు ఉన్నారు. కొంతమంది పనులు చేసుకుని బ్రతికేవారు ఉన్నారు. పీపుల్ ఎన్ని బ్రాంచెస్‌లో నివసిస్తున్నారో ఏ బ్రాంచ్‌లో ఉన్న వారు ఆ బ్రాంచ్‌లో వారే బాగా ఉన్నారు. ఏ బ్రాంచ్‌లో చెడుగా ఉన్నారు, ఏ బ్రాంచ్‌లో మంచిగా ఉన్నారు, ఎక్కడ వల్నరబుల్‌గా ఉన్నారో సమీక్ష చేసి చెప్పవలసి ఉంది. ఎవరైతే ఆర్థికంగా గట్టిగా ఉంటారో ఆ కుటుంబం మొత్తం ముందుకు పోయే పరిస్థితులు మన సమాజంలో ఉన్నాయి. వారికే వ్యవసాయ భూమి ఉంటుంది. వారికే గవర్నమెంట్ జాబ్ వస్తుంది. ఊరిలో చిన్న రైస్ హల్లర్ కావాలంటే వారికే లైసెన్సు వస్తుంది. రేషన్‌షాపు డీలర్‌షిప్ కూడా వారే కొట్టేసే పరిస్థితి ఉంటుంది. ఇవన్ని కూడా ఈ విధంగా అన్ని పెట్టుబడులు కూడా సేమ్ వారే పెడితే ఆ ఫ్యామిలీలో వారే పెడితే, ఆ యూనిట్ వారే పెడితే వేరే వారికి అవకాశం రాకుండా చేసే పరిస్థితి ఉంది. దీనిలో కనుక ప్రభుత్వం కొద్దిగా రెవ్యూ చేసి ఆపర్చ్యునిటీస్ అందరికీ వచ్చేలా చేసి అందరికీ ఏదో ఒక రకంగా అవకాశం వచ్చే విధంగా విభజన చేసే కార్యక్రమానికి ప్రభుత్వం స్వీకారం చుట్టినట్లయితే డెఫినెట్‌గా కొంత రిజల్ట్ వచ్చే ఆస్కారం ఉంటుంది. సపోజ్ కొన్ని ఉన్నాయి. గవర్నమెంట్ సీరియస్‌గా అనుకుంటే విలేజెస్‌లో హ ల్లర్స్ ఉన్నాయి. కారంపొడి గిర్నీలు ఉన్నాయి. అలాంటి వాటికి ల్యాండ్‌లార్డ్స్‌కు ఇవ్వము, గవర్నమెంట్ ఎంప్లాయ్‌మెంట్ ఉన్న వారికి ఇవ్వము అని ఒక నిర్ణయం చేయవచ్చు. తద్వారా ఏమీ లేని వారికి, బ్రతుకును ఎక్కడ మొదలు పెట్టుకుని ఎక్కడకు చేరుకోవాలో అర్థం కాకుండా కన్‌ఫ్యూజన్‌లో ఉన్న కుటుంబాలకు కొంతలో కొంత ప్రభుత్వం అండగా నిలిచే అవకాశం ఉంటుంది. కాబట్టి వెలుగు కార్యక్రమం

తీసుకున్న సందర్భంలో దీనిని కూడా ఆలోచిస్తే బాగుంటుంది అని మనవి చేస్తున్నాను. ఇంకొకటి కూడా ఇక్కడ చర్చ జరుగుతున్నది. ఈ నాడు ఎన్‌జిఓలు చేయాలా, గవర్నమెంట్ చేయాలా, ఎవరు చేయాలి అన్నది జరుగుతున్నది. గవర్నమెంట్ వాస్తవానికి అంతా మేమే చేస్తాము మేమే కర్తలం, మేమే కర్మలం అని ఒకటే పనికిమాలిన ఫిలాసఫీ ఈ దేశంలో అమలు చేయడం వలన ప్రజలను బలవంతులను చేయకపోవడం వలన, ప్రజా సంఘాలను ప్రోత్సహించకపోవడం వలన ఈ దేశం ఈరోజు ఈ దుస్థితి ఎదుర్కొంటున్నది. అయితే ఖచ్చితంగా self help groups ను బాగా ప్రమోట్ చేయవలసిన అవసరం ఉంది. కాబట్టి నర్సింహయ్య గారు చెప్పినట్లు వారికి జవాబుదారీతనాన్ని సీరియస్‌గా ఫిక్స్ చేయవలసిన అవసరం ఉంది. వారు ఒకవేళ ప్రజోపయోగ కార్యక్రమాలను దుర్వినియోజనం చేస్తే వచ్చిన నిధులను తప్పుగా వాడుకుంటే వారికి కూడా తగిన రీతిలో పూర్తి స్థాయిలో శిక్ష పడే విధంగా ముందుకు పోవలసిన అవసరం ఉంది. మిత్రులు ఎన్‌జిఓల మీద అనుమానాలు వ్యక్తం చేశారు. నేమ్‌సేక్ ఎన్‌జీఓలు చాలామంది వచ్చారు. నాకు ఉన్న అవగాహన మేరకు దాని మీద సీరియస్‌గా రెవ్యూ చేసి ప్రభుత్వం కొంతమందిని బ్లాక్‌లిస్ట్‌లో పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. నిజంగా ఎవరైతే నిధులు కొట్టేయడానికి మాత్రం ఎన్‌జీఓలుగా అవతారం ఎత్తిన వారున్నారో వారిని కఠినంగా శిక్షించాలి. ఇటువంటి వెలుగు పథకం, ఇటువంటి మంచి కార్యక్రమం లో మీబోటి దుర్మార్గులకు స్థానం ఉండదని ప్రభుత్వం కొన్ని చర్యల వల్ల మెసేజ్‌ను నిశితంగా ఇచ్చినట్లయితే అటువంటి కొట్టేసే వారు పక్కకు పోయే అవకాశం ఉంటుంది. ఈ ప్రోగ్రామ్ చాలా సక్సెస్ అయ్యే అవకాశం ఉంటుంది. ప్రతిపక్షం చెప్పింది కేవలం విమర్శక్రింద కాకుండా దానిని ఒక మంచి సలహాగా తీసుకుని గవర్నమెంట్ ఎంతవరకు ఇన్వాల్వ్ కావాలో అంతవరకే ఉండాలి. ఇంకో మాట మనవి చేస్తాను. వాదప్రతివాదనల కోసం చెప్పడం లేదు. Until and unless the cutting edges are created and the situation is sensitized, we cannot achieve anything. పెద్దలు చెప్పారు. మధ్యప్రదేశ్‌లో కాని మరొకచోట కాని గ్రామపంచాయతీల ద్వారా చేస్తున్నారని చెప్పారు. మనకు ఏమి వచ్చి పడిందంటే గ్రామ పంచాయతీల నుంచి మొదలు పెట్టుకుని అత్యున్నత స్థానం వరకు కూడా అతి ఎక్కువగా రాజకీయ ప్రాధాన్యం ఇచ్చి రాజకీయ కోప ప్రకోపాలకు తావు పెడుతున్నాము కాబట్టి అనుమానాలు వచ్చి రాజకీయ భయంతో మనం ఒక రకంగా పోతున్నాము. కాని over a period of time ఏక మొత్తంగా ఒకేసారి కాకపోయినా వారి కెపాసిటీ బిల్డప్ చేస్తూ స్థానిక సంస్థలను కూడా ఇందులో భాగస్వాములను చేసే ప్రక్రియ గురించి ఆలోచన చేయాలి. దానిని ఐసోలేట్ చేసి దూరంగా పెట్టడం కరక్టు కాదు. ఎక్కడా కూడా అందరూ మంచి వారు ఉండరు. అందరూ చెడ్డ వారు ఉండరు. సర్పంచులలో చాలా మంది మంచి వారు ఉంటారు. చాలామంది మంచి శాసన సభ్యులు ఉంటారు. మంచి పనులు చేయాలనే వారు ఉన్నారు. పాజిటివ్ దృక్పథంతో ఉండేవారు ఉంటారు. కాబట్టి వారిని పూర్తిగా ప్రేక్షక పాత్రలో పెట్టకుండా వారికి బిగినింగ్ ఓరియెంటేషన్ ఇచ్చే విధంగా వారికి ఈ కార్యక్రమం పట్ల స్పృహ ఉండే విధంగా ఆసక్తి ఉన్న వారిని అందరినీ కూడా దీనిలో ఇన్వాల్వ్ అయ్యే విధంగా చేసి ఆ విధంగా వారికి ప్రోత్సాహకాలు ఇచ్చి కొంత మేరకు ఒక కార్యక్రమం ప్రకారం చేసుకుంటూ పోతే మంచిది. ఏక మొత్తంగా గవర్నమెంట్ చేయాలని కాకుండా ఎన్‌జీఓలను, self help groups ను ప్రజా సంఘాలను శక్తివంతం చేసే దిశగా ఇలాంటి కార్యక్రమాల్లో అడుగులు వేస్తే మంచిదని నేను సూచన ఇస్తూ సెలవు తీసుకుంటున్నాను. మీకు నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా,

ఒక ప్రతిపక్ష సభ్యుడుః మంత్రి గారు చెప్పరా?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- మీరు దాని కన్నా ఎక్కువ చెప్పలేరు. ఎప్పుడూ కాంగ్రెస్ పార్టీ నెగటివ్‌గా ఆలోచిస్తారు తప్ప పాజిటివ్‌గా ఆలోచించేది చేత కాదు. నేను చెప్పక్కర్లేదు. ఇక్కడ మాట్లాడిన సభ్యులను చూస్తే కాంగ్రెస్ వారు ఎలా మాట్లాడారు, మిగిలిన సభ్యులు ఎలా మాట్లాడారు that itself is an indication. కాంగ్రెస్ ఎప్పుడూ నెగటివ్‌గా ఉంటారు. మంచి కార్యక్రమానికి సహకరించే మనస్తత్వం లేదు.

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుంచి చప్పట్లు)

ప్రతిపక్ష సభ్యులుః ఇంకా గట్టిగా చప్పట్లు కొట్టండి.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– ఎవరు కొట్టినా కొట్టకపోయినా టివిలో లైవ్ అవుతోంది. టివిలో స్పష్టంగా మీరు ఏమి మాట్లాడారు, మిగిలిన పార్టీలు ఏమి మాట్లాడారు అన్నది ప్రజలు చాలా స్పష్టంగా అర్థం చేసుకుంటారు. దానిని కూడా మీరు గుర్తు పెట్టుకోవాలి.

శ్రీ జక్కంపూడి రామ్మోహన్ రావు(కడియం):– తేజాలో రావడం లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– రావడం లేదా? రామ్మోహన్ రావు గారు అందరూ కలసి వారిని భయపెట్టి ఉంటారు. మేము ఇక్కడ దౌర్జన్యం చేస్తాము. అది లైవ్ పోతే చాలా సమస్యలు వస్తాయి అని దానిని లైవ్ టెలికాస్ట్ చేయకుండా దానికి కూడా అడ్డం పడినట్లు ఉన్నారు.

శ్రీ జక్కంపూడి రామ్మోహన్ రావు:– తేజా తాళం మీ దగ్గరే ఉంటుంది కదా. మా దగ్గర లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– అందుకే మొదటి సారిగా భారత దేశంలో మేమే లైవ్ టెలికాస్ట్ పెట్టాము. మీరు ట్రాన్స్పరన్సీ గురించి మాకు చెబుతున్నారు. మీ 15 రాష్ట్రాలలో ఎక్కడైనా సరే లైవ్ టెలికాస్ట్ ఇచ్చి ఉంటే చెప్పండి. ఈ రోజు రాష్ట్రంలో మేము పెట్టాము. రామకృష్ణుడు గారు అప్పుడు స్పీకర్‌గా ఉన్నారు. వారు అసెంబ్లీ ప్రొసీడింగ్స్ లైవ్ ఇచ్చి మొత్తం ట్రాన్స్పరన్సీగా చేసిన ఘనత ఒక్క తెలుగుదేశ ప్రభుత్వానికే దక్కింది. ఆ విధంగా ముందుకు పోయాము. గౌరవ సభ్యులు ట్రాన్స్పరన్సీ గురించి మాట్లాడారు కాబట్టి అవన్నీ చెప్ప వలసి వస్తున్నది.

(అంతరాయం)

ఇస్యూ చాలా సీరియస్. నేను దానిని డీవియేట్ చేయదలచుకోలేదు. నేను ఇక్కడ ఇస్యూని డైవర్ట్ చేయదలచుకోలేదు. నన్ను సబ్జెక్టు చెప్పనివ్వండి. ఏదన్నా ఉంటే మళ్లీ మాట్లాడదాము.

అధ్యక్షా, తెలుగు దేశం పార్టీ ఎన్నికలలో వాగ్దానం ఇచ్చాము. ఎన్నికలలో చెప్పాము. రాబోయే 5 సంవత్సరాలలో తదుపరి ఎలక్షన్స్‌లో పోయేవరకు 40 లక్షల పేద కుటుంబాలు ఎవరైతే ఉన్నారో వారిని పేదరికం నుంచి పైకి తేవాలని ఆరోజు హామీ ఇవ్వడం జరిగింది. దానికి అనుగుణంగా ఈ రోజు కొన్ని కార్యక్రమాలు రూపొందించడం జరిగింది. ఈరోజు మనం అందరం కూడా ఒకసారి చూస్తే ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ, వుమన్ ఫైనాన్స్ కార్పొరేషన్ మిగిలిన గవర్నమెంట్ ఏజెన్సీలు కాని, డిఆర్‌డిఏ ద్వారా వచ్చిన డబ్బులు ఇవన్నీ ఖర్చు పెట్టుకుని ఇంకా పెద్ద ఎత్తున ఈ పేదరిక నిర్మూలన తొలిగిస్తే మనం అనుకున్న ప్రగతి సాధించగలుగుతాము. ఈ రోజు వెలుగు ప్రాజెక్టు తెచ్చాము. ఒక పక్క వెలుగు ప్రాజెక్టు ను రు.590 కోట్లతో 6 జిల్లాల్లో దానిని ప్రారంభించడం జరిగింది. అదే మాదిరిగా రు.2416 కోట్లతో మిగిలిన జిల్లాల్లో అంటే సుమారు 500 మండలాల్లో ఈ కార్యక్రమం ప్రారంభిస్తున్నాము. ఇంకో పక్క రు.750 కోట్లు ఖర్చు పెట్టి డిఎఫ్ఐడి ద్వారా క్లాస్–1 మునిసిపాలిటీస్ ఏవైతే ఉన్నాయో వాటిని అన్నిటినీ కూడా 32 మునిసిపాలిటీలలో డిఎఫ్ఐడి ప్రాజెక్ట్స్ ప్రారంభించాము. దాని వల్ల కూడా పట్టణ ప్రాంతాలలో పేదరిక నిర్మూలన కోసం ముందుకు పోతున్నాము. ఇక్కడ ఈ కార్యక్రమంలో ఒకసారి చూసినప్పుడు దీనిలో 1999–2000 లో రూరల్

పావర్టీ రేషియో స్టాటిస్టిక్స్ మనకు రావడం జరిగింది. ఇది నేషనల్ హ్యూమన్ డెవలప్‌మెంట్ వారు 2001 లో సర్వే చేశారు. ఆ విధంగా సర్వే చేసిన రిపోర్టులో చూస్తే ఈ రోజు మొత్తం భారత దేశంలో ఆంధ్ర ప్రదేశ్‌లో 11.05 శాతం బిపిఎల్ ఫ్యామిలీస్ ఉన్నాయి.

మ. 1.10

అదే మాదిరిగా తమిళనాడు చూస్తే 20.55 శాతం , కర్నాటక 17.38 శాతం , గుజరాత్ 13.17 శాతం , బీహార్ 44.3 శాతం , మరియు ఒరిస్సా 48.01 శాతం . ఆ విధంగా చాలా రాష్ట్రాల కంటే కూడా గ్రామీణ పేదరికంలో మనం తక్కువ శాతంలో వున్నామని ఈ సర్వే ఇండికేట్ చేస్తున్నదని తెలియజేసుకుంటున్నాను. వేరియస్ టైమ్స్‌లో ఈ సర్వే చూసినప్పుడు 1993-94 సంవత్సరములో ఆల్ ఇండియా లెవల్‌లో 37.27శాతం వుంటే 1999-2000 సంవత్సరంలో 27.09 శాతం అయింది. ఆంధ్రప్రదేశ్‌లో 16 శాతం నుంచి 11 శాతానికి తగ్గింది. ఆ విధంగా రూరల్ పావర్టీ తక్కువగా వున్నదని నేను తెలియజేసుకుంటున్నాను. ఈ రూరల్ పావర్టీ తగ్గడమే గాకుండా ఈ సమాజంలో పేదరికం పార్తిగా పోవాలంటే మానవ వనరులు బాగా అభివృద్ధి చేసుకోవలసిన అవసరం వున్నది. ఆ విధంగా ఈ రోజు రాష్ట్రంలో 500 సోషల్‌వెల్‌ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ వున్నాయి. ఆ స్కూల్స్‌లో బ్రహ్మాండమైన రిజల్ట్స్ వస్తున్నాయి. 1997-98వ సంవత్సరములో 59 శాతం రిజల్ట్ వుంటే ఈ రోజు 89.69 శాతం వరకు రిజల్ట్స్ పెరిగింది. ఆ విధంగా ఒక ప్రక్క పేదరిక నిర్మూలన చేస్తున్నాము. ఇంతకు ముందే లక్ష్మీనారాయణగారు చెప్పినట్లు వారికి ఏదో గొర్రెలు, బర్రెలు పంచి ఇ్వడమే గాకుండా వారి జీవన ప్రమాణాలు పెరగాలంటె పూర్తిగా పరిస్థితులను మెరుగుపరచాలంటే మానవ వనరులను అభివృద్ధి చేయాలి. వారి పిల్లలకు బాగా చదువు చెప్పిస్తే తప్ప నెక్స్ట్ జనరేషన్ ముందుకు రాదనే ఉద్దేశ్యంతోటి 500 రెసిడెన్షియల్ స్కూల్స్ పెట్టాము. వెలుగు ప్రాజెక్టు క్రింద 64 రెసిడెన్షియల్ స్కూల్స్ క్రొత్తగా ఇచ్చాము. ఆ విధంగా మనం ముందుకు వెళ్లాము. భారత దేశంలో పేద మరియు బడుగు వర్గాల పిల్లల కోసం ఎన్ని రెసిడెన్షియల్ స్కూల్స్ వున్నాయో అందులో సగానికి పైన 75 శాతం ఒక్క ఆంధ్ర రాష్ట్రంలోనే వున్నాయని తెలియజేసుకుంటున్నాను. ఇది గర్వకారణం. ఈ రోజు ఎస్.సి, ఎస్.టి., మరియు వెనుకబడిన వర్గాలకు చెందిన పిల్లలకు బాగా చదువు చెప్పిస్తూ సమాన అవకాశాలు ఇస్తూ వుంటే బ్రహ్మాండంగా చదువుకోగలరనే దానికి ఇది ఒక నిదర్శనం మాత్రమే అని తెలియజేసుకుంటున్నాను. ఈ సంవత్సరం 89 శాతం నుంచి 95 శాతం వరకు రిజల్ట్స్ వస్తాయని ఆశిస్తున్నాము. రాబోయే రోజులలో ఆ విధంగా ఇంప్రూవ్ చేస్తామని తెలియజేసుకుంటున్నాను.

ఒక ప్రక్క ఇల్లిటరసీ తగ్గిపోయిందనుకుంటున్నాము కానీ పేద పిల్లలు చదువుకోవడం లేదు. గిరిజన ప్రాంతాలలోని పిల్లలు, ఎస్.సి. పిల్లలు, మరియు మహిళలు చదువుకోవడం లేదు. అయితే ఇటీవలి కాలంలో దాని పైన కూడా శ్రద్ధ చూపించాము. ఆ విధంగా భారత దేశం మొత్తం మీద 1991-2001 సంవత్సరానికి 12.99 శాతం లిటరసీ రేటు పెరిగింది. కేరళలో హై లిటరసీ రేటు వున్నది. 1.11 శాతం పెంచారు. తమిళనాడులో 10.51 శాతానికి పెంచారు. కర్నాటకలో 11 శాతానికి పెంచారు. ఆంధ్ర ప్రదేశ్‌లో ఐదు సంవత్సరాలు మేము కష్ట పడ్డాము. గత రెండు సంవత్సరాలు సరిగ్గా చేయలేకపోయాము. కాంగ్రెస్ హాయాంలో ఒక్క టీచర్‌ను కూడా రిక్రూట్ చేయలేకపోయారు. తెలుగుదేశ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రెండు లక్షల మంది టీచర్లను నియామకం చేసి స్కూల్ బిల్డింగ్స్ కట్టి అన్ని విధాల ముందుకు వెళ్లామని తెలియజేసుకుంటున్నాను. ఈ రోజు 17.20 శాతం లిటరసీరేటు పెరిగిందంటే అది తెలుగుదేశ ప్రభు్వ ఘనతే అని గర్వంగా చెప్పగలుగుతున్నాము. 10 సంవత్సరాలు గనుక చేసి వుంటే ఇంకా ఏ విధంగా వుండే వాళ్లమో దీనిని బట్టి స్పష్ట మవుతున్నదని తెలియజేసుకుంటున్నాను.

ఇంకో ప్రక్కన జనాభా నియంత్రణ చేయాలని వున్నాము. 1981-1991 సంవత్సరాలలో 84.3 శాతం గ్రోత్ రేటు

ఆంధ్ర ప్రదేశ్‌లో వుంటే అదే ఆల్ ఇండియా లెవల్‌లో 23.9 శాతం గ్రోత్ రేటు వున్నది. 1991–2001 సంవత్సరములో 13.9 శాతం గ్రోత్ రేటు వుంటే ఆల్ ఇండియా లెవల్‌లో 21.4 శాతం వున్నది. అంటే ఆ డికేడ్ గ్రోత్ రేటులో 2.5 శాతం ఆల్ ఇండియా లెవల్‌లో తగ్గితే ఒక్క ఆంధ్ర రాష్ట్రంలో 10.5 శాతం తగ్గించింది తెలుగుదేశ ప్రభుత్వమని తెలియజేసుకుంటున్నాను. ఈ విధంగా అనేకమైన అప్రోచ్‌లు తీసుకున్నాము. జనాభా నియంత్రణ చేయాలని, అందరికి చదువు చెప్పించాలని, పేదరిక నిర్మూలన చేయాలని కార్యక్రమాలు తీసుకున్నందు వలన ఈ రోజు మంచి ఫలితాలు వచ్చాయని తెలియజేసుకుంటున్నాను. వెలుగు ఫేజ్ వన్ మరియు ఫేజ్ టు ప్రాజెక్టును కన్సీవ్ చేసుకున్నాము. ఇంతకు ముందు మిత్రులు చాలా విషయాలు చెప్పారు. వెలుగు ప్రాజెక్టు ఫేజ్ వన్‌లో 180 మండలాలు కవర్ అవుతున్నాయి. 180 మండలాల్లో 593.12 కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నాము. అయితే ఈ 180 మండలాల్లో ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, అనంతపురం, చిత్తూరు, విజయనగరం, మరియు శ్రీకాకుళం ఈ ఆరు జిల్లాలు బాక్‌వర్డ్ ఏరియాస్‌గా వున్నాయి. ఆ రోజు మాత్రం 180 మండలాలను తీసుకున్నాము. ఇవి గాక ఇంకా 500 మండలాలను కూడా ఒక పథకం ప్రకారం తీసుకున్నాము. ఆ విధంగా పేదరికం వున్న 15, 16 జిల్లాలను కూడా వెలుగు ప్రోగ్రాం క్రింద తీసుకున్నాము. ఫస్ట్ ప్రాజెక్ట్ కాబట్టి కొంత వరకు తీసుకోలేకపోయాము. ప్రపంచ బ్యాంక్‌ను రిక్వస్ట్ చేశాము. ఫేజ్ వన్ మరియు ఫేజ్ టు రెండు కలిపి ఈ ఆరు జిల్లాలు బాక్‌వర్డ్ ఏరియాసే గాకుండా పూర్తిగా అన్ని మండల్స్‌ను కవర్ చేయాలని చెప్పడం జరిగింది. ఆ విధంగా అన్ని మండలాలు కవర్ చేస్తారని తెలియజేసుకుంటున్నాను. ఇందులో డబ్బులు ఏ విధంగా ఖర్చు పెట్టవలయుననేది చాలా స్పష్టంగా తీసుకున్నాము. ఇంతకు ముందు చంద్రశేఖర్‌గారు, ఇంకా కొంత మంది మిత్రులు చెప్పారు. ఈ రోజు మనం గుడ్డిగా డబ్బులు ఖర్చు పెట్టడం కాదని, కరెక్ట్‌గా ఖర్చు పెట్టాలని నోముల నర్సింహయ్యగారు చెప్పారు. మనకు కొన్ని సమస్యలున్నాయి. మన రాష్ట్రంలో ఒక వినూత్నమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టాము. ఆ కార్యక్రమానికి భారత దేశంలో ఎక్కడా లేని విధంగా మహిళలను ఆర్గనైజ్ చేశాము. ఆ విధంగా 4,23,366 సెల్ప్ హెల్ప్ గ్రూపులు వున్నాయి. ఇందులో ఎస్.ఇ.జి. 2,37,016 . డ్వాక్రా 1,86,350. ఇందులో 56,45,000 మంది మహిళలు సభ్యులుగా వున్నారు. అంతేగాకుండా ఇది ఒక వినూత్నమైన ఎక్స్‌పరమెంట్. మే నెల వరకు రూ. 1200 కోట్లు రివాల్వింగ్ ఫండ్ వచ్చింది. ఇప్పుడు రూ. 100 కోట్లు పెరిగింది. రూ. 1300 కోట్లు వారి దగ్గర రివాల్వింగ్ ఫండ్ వున్నది. భారత దేశంలో అన్ని రాష్ట్రాలలో ఎంత మంది సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు వున్నాయో దానికి డబుల్‌గా ఆంధ్ర రాష్ట్రంలో డ్వాక్రా సంఘాలున్నాయని తెలియజేసుకుంటున్నాను. చంద్రశేఖర్‌గారు చాలా సజషన్స్ ఇచ్చారు. సంతోషం. పార్థసారథిగారు, చంద్రశేఖర్‌గారు సబ్జక్ట్ మీద చాలా బాగా చెప్పారు. పార్థసారథిగారు కొన్ని డిమాన్‌స్ట్రేషన్స్ చెప్పారు. ఆయన అనుభవంలో డ్వాక్రా సంఘాలు ఏ విధంగా పని చేస్తున్నాయో చాలా క్లియర్‌గా ఎగ్జాంపుల్స్ ఇవ్వడం జరిగింది.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:– డ్వాక్రా ఎవరు పెట్టారో చెప్పండి. మేము పెట్టిందే గదా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మీరు పెట్టినవేలే. ఏ మంచి పని జరిగినా ఆ పని మేమే చేశాము, మేమే ప్రారంభించామని అంటారు. ఆంధ్ర రాష్ట్రంలోనే డ్వాక్రా సంఘాలు బ్రహ్మాండంగా వున్నాయి. కాంగ్రెస్ పరిపాలించే రాష్ట్రాలలో కూడా డ్వాక్రా సంఘాలు ఎఫెక్టివ్‌గా లేవు. ఎవరు ప్రారంభించినా ఈ రోజు ఆ సంఘాలు బాగా అభివృద్ధి అయ్యాయంటే ఒక్క తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం తప్ప ఇంకొకటి కాదని తెలియజేస్తున్నాను. డ్వాక్రా సంఘాల గురించి మనం నేర్చుకోవలసిన లెసన్స్ వున్నాయి. ఇదంతా ఆరు సంవత్సరాలలో అభివృద్ధి అయింది. గ్రామీణ ప్రాంతాల కోసం సహకార రంగంలో మనం ఆప్‌కాబ్ ఇవన్నీ డెవలప్ చేశాము. ఆ విధంగా డెవలప్ చేసి చేసి ఈ రోజు రాష్ట్రం మొత్తం కలిపితే రూ. 3,646 కోట్లు షార్ట్ టర్మ్ లోన్స్ కాని, లాంగ్ టర్మ్ లోన్స్ కానీ ఇస్తున్నాము. ఇవన్నీ నాబార్డ్ ద్వారా బ్యాంకుల నుంచి తీసుకున్న డబ్బులు. ఇందులో రూ. 312 కోట్లు మాత్రమే రైతుల షేర్ క్యాపిటల్ వున్నది. లేకపోతే లబ్దిదారుల షేర్ క్యాపిటల్ వున్నది. డ్వాక్రాకు సంబంధించి ఆరు సంవత్సరాలలో రూ. 136 కోట్ల మేరకు అభివృద్ధి అయింది. ఈ సంవత్సరం ఇంకా రూ. 300 కోట్లకు

పెరిగింది. అంటే సుమారు రూ. 1600 కోట్ల మేరకు డ్వాక్రా సంఘాలకు సంబంధించిన రివాల్వింగ్ ఫండ్, కార్పస్ ఫండ్ వున్నది. ఇందులో సుమారు రూ. 700 కోట్లు దిన దినం ఒక రూపాయి చొప్పున వారు పొదుపు చేస్తున్నారు.

మ. 1.20

ఈనాడు రోజుకు ఒక్కొక్కరు ఒక్కొక్క రూపాయి చొప్పున పొదుపు చేసి, 56 లక్షలమంది రు. 56 లక్షలు ప్రతి రోజు పొదుపు చేసి డబ్బు పెంచుకుంటున్నారు. వారు తమ డబ్బును తమలో తాము రొటేషన్ చేసుకుంటూ మైక్రో క్రెడిట్ యివ్వబోతున్నారు. బ్యాంక్స్ రన్ చేస్తున్నారు. బ్రహ్మాండమైన స్ఫూర్తితో ముందుకు పోతూ మంచి ఆర్గనైజేషన్‌గా తయారైనారు. నాకు ఏమాత్రం అనుమానంలేదు. ''వెలుగు'' పూర్తయ్యే లోపు డ్వాక్రా సంఘాల దగ్గర కార్పస్ ఫండ్ రు.5000 కోట్లు అయినా ఆశ్చర్యపడవలసిన అవసరం లేదు. వారు ఆ స్ఫూర్తితో నడుపుతున్నారు. మొత్తం 4 లక్షల 23 వేల సంఘాలలో 'ఏ' కేటగిరీ సంఘాలు ఒక లక్షా 33 వేలు వున్నాయి. 'బి' కేటగిరీ సంఘాలు ఒక లక్షా 66 వేలు వున్నాయి. ఈ రెండూ కలిపి 71 శాతం వున్నాయి. 'సి' కేటగిరీ సంఘాలు ఒక లక్షా 24 వేలు, అంటే 29 శాతం వున్నాయి. 'సి' కేటగిరీ సంఘాలను కూడా స్ట్రీమ్‌లైన్ చేస్తున్నాము. ఎట్టి పరిస్థితుల్లో అయినా ఈ సంఘాలను అభివృద్ధి చేయాలి. ఎవరయినా సరిగా రాకపోతే ఆ సంఘాలను రద్దుచేసి కొత్త సంఘాలను ఏర్పాటు చేస్తాము. ఎవరూ మిస్‌యూజ్ చేయకుండా అన్ని చర్యలను తీసుకుంటున్నామని మీకు తెలియజేసుకుంటున్నాను. ఇటీవలి కాలంలో నేను బ్యాంకర్స్ అందరిని పిలిపించాను. వెలుగు ప్రాజెక్ట్ క్రింద ఏవిధంగా టై అప్ చేయాలనే అంశానికి సంబంధించి ఐదారు మీటింగ్స్ పెట్టాము. ఆవిధంగా మీటింగ్స్ పెట్టి రాష్ట్రంలో ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ కోసం, స్వయం ఉపాధి కోసం యస్‌జియస్‌వై, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్, డ్వాక్రా, యస్‌సి ఫైనాన్స్ కార్పొరేషన్, బిసి ఫైనాన్స్ కార్పొరేషన్, మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, కెవిఐబి, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్‌లో డ్వాక్వా సంఘాలు, సియంయివై,డిజేబుల్డ్ వెల్ఫేర్, యిండస్ట్రీస్‌కు సంబంధించి పియంఆర్‌వై, యివన్నీ కలుపుకొని నాలుగు లక్షల యూనిట్స్ లాంచ్ చేయాలని రు.1800 కోట్లు ఖర్చు చేయాలని, ఆవిధంగా ఈ డబ్బుతో ఈ రాష్ట్రంలో 10 లక్షలమందికి స్వయం ఉపాధి కల్పించాలని ఒక కార్యక్రమం ఏర్పాటు చేశాము. ఆవిధంగా ఈ సంవత్సరం పది లక్షలమంది పేదవారు, నిరుపేదలకు ఉపాధి కల్పించడం కోసం ఈ కార్యక్రమాలను పెద్ద ఎత్తున అమలుచేయాలని నిర్ణయించడం జరిగింది. వెలుగు ప్రాజెక్టుకు సంబంధించి కొన్ని సూచనలు వచ్చాయి. ఇంతకుమునుపు మిత్రులు చాలామంది మాట్లాడారు. వెలుగు ఏవిధంగా యింటిగ్రేట్ చేయాలనేది చెప్పారు. ఇందులో కొన్ని కాంపొనెంట్స్ పెట్టుకున్నాము. రాష్ట్ర స్థాయిలో ఒక సొసైటీ పెట్టాము. ఇంతకుముందు మిత్రులు చంద్రశేఖరరావు, పార్థసారధి గారు మరికొందరు మాట్లాడారు. సంఘాలు పెట్టడం తప్పు అని మనం అనుకోలేము. యన్‌జీవో ఆర్గనైజేషన్స్ అన్నీ తప్పుడువి అని కూడా అనలేము. సమాజంలో మంచి, చెడు రెండూ వుంటాయి. ఆవిధంగా మంచి, చెడు రెండూ వున్నప్పుడు మంచి యన్‌జీవోస్‌ను ఉపయోగించుకోవడం, మంచి సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్‌ను ప్రమోట్ చేయడం , వీటిని కంటిన్యుయస్‌గా చేయవలసిన అవసరం వుంది. ఇంతకుమునుపే మిత్రులు లక్ష్మీనారాయణ గారు మాట్లాడుతూ ఇందిరాగాంధీ గారు బ్యాంకులను నేషనలైజ్ చేశారని, 20 పాయింట్ ఫార్ములా పెట్టారని చెప్పారు. అన్నీ కరెక్టే. కానీ అవి ఆచరణలోకి రాలేదు. అవి ఆచరణలోకి వచ్చి వుంటే ఈ రాష్ట్రంలో, ఈ దేశంలో పేదరికం వుండేది కాదు. మన దేశం విదేశాల మాదిరిగా అభివృద్ధి చెందిన దేశాల జాబితాలోకి చేరిపోయేది.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: ఆ పీరియడ్‌లో మీరు మంత్రిగా వున్నారు.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: ఎవరు వున్నా, ఏమున్నా పరిస్థితులు ఎప్పటికప్పుడు మారుతున్నాయి. ఈ డైనమిక్ సిట్యుయేషన్‌లో అందరం మారకపోతే మనం ఇక్కడే వుంటాము. గతంలో ఏమి చేశామనేది చెప్పడం కాదు. గతంలో చైనాలో మావో నెలకొల్పిన కమ్యూనిజం వచ్చింది. తరువాత చైనాలో అది పోయింది. బహుశా నోముల నర్సింహయ్యగారు కొన్ని విషయాలు

ఒప్పుకోకపోవచ్చు. ఇండియాలో మాత్రం గట్టిగా కమ్యూనిజాన్ని పట్టుకొని కూర్చొన్నారు. హోం శాఖ మంత్రిగారు చైనాకు పోతే వారు ఒకటే చెప్పారు. '' మా వారు యిక్కడికి వచ్చి ఏమి మాట్లాడతారు'' అని హోం మినిష్టర్ గారు అడిగితే '' మా దేశంలో మావో కమ్యూనిజం ప్రవేశపెట్టారు. మేము పేదరికాన్ని నిర్మూలిస్తున్నాము. మాకు కమ్యూనిజం అవసరం లేదు అని నిరూపిస్తున్నాము'' అని చైనాలో చెప్పే పరిస్థితి వుంది. నర్సింహయ్యగారూ, మీరు ఆలోచించవలసిన అవసరం వుంది. మావో పుట్టిన దగ్గర, మావో ప్రవేశపెట్టిన దగ్గర కమ్యూనిజం పరిస్థితి ఏమిటో ఆలోచించవలసిన అవసరం వుంది. చైనాలో డెంగ్‌జియావో పెంగ్ చాలా స్పష్టంగా చెప్పారు . '' పిల్లి నల్లదైనా, తెల్లదైనా ఫరవాలేదు. ఆ పిల్లి సమర్థవంతంగా ఎలుకలను పట్టగలుగుతే చాలు'' అని ఆయన చెప్పారు. చైనాకు మీరందరూ పోయివచ్చారు. మీరంతా మారతారని అనుకున్నాను. కొంచెం మార్పుకు దగ్గరలో వున్నారు. ఇంకా మారవలసిన అవసరం వుందని తెలియజేసుకుంటున్నాను. ఈ రకంగా మనం ఆలోచించినప్పుడు కొన్ని మార్పులు చేర్పులు చేస్తున్నాము. గవర్నమెంట్ బాధ్యతల నుండి తప్పించుకోవడం కోసం సొసైటీ పెట్టడం లేదు. ఇంకా సమర్థవంతంగా పనిచేస్తుందని, అటానమస్ యిన్‌స్టిట్యూషన్‌గా సొసైటీని ఏర్పాటు చేశాము. దీన్ని వేరే రాష్ట్రాలు ఎప్రిషియేట్ చేసే పరిస్థితి వుంది. దీనికి జిల్లా లెవెల్ మంత్రి చైర్మన్. వర్కింగ్ చైర్మన్‌గా జిల్లా కలెక్టర్‌ను పెట్టాము. డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ కన్వీనర్. జిల్లా స్థాయిలో కన్వర్‌జెన్స్ తేవాలని అనుకున్నాము. జిల్లా స్థాయిలో కన్వర్‌జెన్స్ తెచ్చి డూప్లికేషన్ లేకుండా చేయాలని అనుకుంటున్నాము. ఇచ్చినవారికే మరలా యివ్వడం లాంటి డూప్లికేషన్ లేకుండా ఏవిధంగా చేయాలనేది ఆలోచిస్తున్నాము. ఏ ప్రాంతంలో ఏయే వనరులు వున్నాయనేది చూడాలి. జిల్లాకు, జిల్లాకు తారతమ్యం వుంది. రామానంద తీర్థ యిన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో 700 వెరైటీస్ ఆఫ్ టెక్నాలజీస్ డెవలప్ చేశారు. గ్రామీణ ప్రాంతాలలోని వనరులను ఉపయోగించుకొని ఆర్థికాభివృద్ధిని సాధించడం కోసం వీటిని తయారు చేశారు. నేను బ్యాంకర్స్‌తో మాట్లాడినప్పుడు ఒకటే చెప్పాను. చాలావరకు ట్రైనింగ్ యివ్వకుండానే స్కీమ్స్ గ్రౌండ్ చేస్తున్నాము. అందువల్ల తయారుచేసిన వాటికి సరియగు క్వాలిటీ లేకుండా, మార్కెట్ లేకుండా చాలావరకు నష్టపోతున్నారు. అందువల్ల బ్యాంకర్స్‌తో మాట్లాడిన తరువాత, ట్రైనింగ్ ప్రోగ్రామ్స్‌కు 3 శాతం గవర్నమెంట్ యిస్తే, రెండు శాతం బ్యాంకర్స్ ట్రైనింగ్ కోసం యివ్వడానికి ముందుకు వచ్చారు. అంటే వంద రూపాయలు మొత్తం ఖర్చు చేయాలనుకుంటే అందులో ఐదు రూపాయలు ట్రైనింగ్ కోసం ఖర్చు చేయవలసి వుంటుంది. అన్ని కార్యక్రమాలకు సంబంధించి ఈ రకంగా ట్రైనింగ్ యివ్వాలని, గవర్నమెంట్ ఆర్గనైజేషన్స్ మరియు బ్యాంక్స్ కలిసి ఈ ట్రైనింగ్ యివ్వాలని అనుకొని ముందుకు పోతున్నాము.

అదే మాదిరిగా లక్ష్మీనారాయణ గారు మాట్లాడుతూ 2004 ఎలక్షన్స్ కొరకు ప్రిపేర్ అవుతున్నామని అన్నారు. ఆ రకంగా ప్రిపేర్ కావలసిన పని మాకు లేదు. మంచి పనులు చేస్తే ప్రజలే వోట్లు వేస్తారు. ఎలక్షన్స్ వస్తే ప్రచారం చేయడం, ఎలక్షన్స్ అయిన తరువాత గమ్మున వుండడం కాకుండా మేము నిరంతరం ప్రజలకు దగ్గరగా వుండడం నేర్చుకున్నాము. మంచి పనులు చేసినంతవరకు ప్రజలు మాతో వుంటారనే విశ్వాసంతో ముందుకు పోతున్నాము. ఆవిధంగా అన్ని కార్యక్రమాలు చేస్తున్నాము. ఈ కార్యక్రమం కూడా మీరు చెప్పినట్లు రాజకీయ లబ్ది కోసమే కావచ్చు. రాజకీయ లబ్ది కోసం చేసినా, మంచి పనులు చేస్తే ప్రజలు మరలా వోట్లు వేస్తారు. మీరు ,మేము ఏదయినా తప్పు చేస్తే ఎక్స్‌పోజ్ చేసి రాజకీయ లబ్ది పొందాలని అనుకుంటారు. ఎక్కడా తప్పు చేయకుండా ప్రజల మన్ననలను పొందడానికి మేము రోజుకు 24 గంటలు ఆలోచిస్తాము. ఇందులో తప్పు లేదు. సియం ఫోటో వేస్తున్నారని మీరు అంటున్నారు. మీరు ఒక విషయం అర్థం చేసుకోవకాలి. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రజలు ఎన్నుకున్నారు కాబట్టి, ప్రజలకు ఎప్పటికప్పుడు ఏమి చేస్తున్నామో చెప్పవలసిన బాధ్యత మాకు వుంటుంది. నేను పబ్లిసిటీ గురించి ఆలోచించడం లేదు. ప్రజలకోసం మంచి పనులు చేస్తాము తప్ప, ఫోటోలు వేసుకోవలసిన అవసరం మాకు లేదు. ప్రతి రోజు మంచి పనులు చేస్తూ వుంటే మా ఫోటోస్, మీ ఫోటోస్ కూడా పేపర్లలో వస్తూ వుంటాయి. మంచి పనులు చేస్తే మంచిగా వ్రాస్తారు, ఫోటోస్ వేస్తారు.

నేను యింతకుమునుపే చెప్పాను. ''ఆదరణ స్కీమ్'' మాడిఫై చేశాము. ''ముందడుడు'' ''ఆదరణ'' ''చైతన్యం'' ''రోష్ని'' , ఏ కార్యక్రమం కూడా రద్దు చేసే పరిస్థితి లేదు. అవన్నీ యింటిగ్రేట్ చేసుకుంటున్నాము. ''సియంఇఫై'' ''డ్వాక్రా'' '' డ్వాక్వా'', వీటన్నింటికి ఆయా డిపార్ట్‌మెంట్స్ ద్వారా వచ్చే డబ్బు కాకుండా వెలుగు ద్వారా ఎక్కువ డబ్బు పెట్టాలని అనుకుంటున్నాము. వెలుగు ప్రాజెక్ట్ వుద్దేశం ముఖ్యంగా సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్‌ను యింటిగ్రేట్ చేయాలనేది. వారు పకడ్బందీగా చేస్తారనే వుద్దేశంతో యింటిగ్రేట్ చేయండని అంటున్నాము. లైవ్ డిపార్ట్‌మెంట్స్ తీసివేయడం లేదు. పర్‌ఫెక్ట్‌గా యింటిగ్రేషన్ రావాలంటే ఎక్కడికక్కడ అనుసంధానం చేయడం కోసం వెలుగు ప్రాజెక్ట్ పనికివస్తుంది. రెగ్యులర్ ప్రాజెక్ట్స్ అన్నీ ముందుకు పోతున్నాయి.

మ.1.30

అయితే ఆ రెగ్యులర్ ప్రాజెక్ట్సును సప్లిమెంట్ చేయడానికి ఈ వెలుగు ప్రాజెక్టు ఉపయోగపడుతుంది. అక్కడ పెట్టే డబ్బులే కాకుండా, అదనంగా ఈ డబ్బులు ఖర్చు పెట్టి, ఏ విధంగా ముందుకు పోవాలో ఆ విధంగా ముందుకు పోతున్నాం . సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు, ఇండివిడ్యుయల్ బెనిఫిట్స్ రెండూ కూడ ఉంటాయి. పార్థసారథిగారు మంచి సజెషన్ ఇచ్చారు. టోటల్‌గా ట్రాన్సపరెన్సీ రావాలి, ఏ కార్యక్రమం జరగాలన్నా ట్రాన్స్‌పరెన్సీ అవసరం, సమాచారం అందరికీ ఇవ్వాలన్నారు. దాని గురించి కూడ ఆలోచిస్తున్నాం . అదే మాదిరిగా నెలకు, పదిహేను రోజులకొకసారి అందరికీ ఇన్‌ఫర్మేషన్ ఇవ్వగల్గితే చాల ఈజీగా ఉంటుందని చెప్పారు. అది కూడ ఆలోచిస్తున్నాం . ఈ రోజున డ్వాక్రా సంఘాలు బ్రహ్మాండంగా ఉన్నాయంటే, వాటిలో రాజకీయ నాయకుల ఇంటర్‌ఫియరెన్స్ తక్కువుగా ఉండటమే. అందులో కూడ మనం రాజకీయం జొప్పిస్తే అవి కూడ ఎప్పుడో మునిగిపోయి ఉండేవి. ఈ రోజు రూలింగ్ పార్టీ కూడ వాటిలో ఎక్కువుగా ఇంటర్‌ఫియర్ కాలేదు. అందుకనే సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు బాగా పనిచేస్తున్నాయి. ఈ ప్రోగ్రామ్‌లో కూడ మీ ఫీడ్ బ్యాక్ కావాలి, మీ భాగస్వామ్యం కావాలి. మంచి ఆలోచనలు రావాలి. అయితే ఈ ప్రోగ్రామ్‌లో కూడ పూర్తిగా రాజకీయం చేస్తే మాత్రం మనకు వంచి రిజల్ట్సు రావు. దానిని మనం గుర్తు పెట్టుకోవలసిన అవసరం ఉంది. మంచీ ఉంది, చెడూ ఉంది. ఈ రెండింటిని ఏ విధంగా ఇంటిగ్రేట్ చేసుకోవాలో చేసుకొంటూ ఉన్నాం . వారు ఒక ఎంగ్జాంపుల్ చెప్పారు. ఒక మహిళ 25 లక్షల రూ.ల టర్నోవర్ చేస్తున్నదని. ఇటువంటి ఇన్‌స్పైరింగ్ ఎంగ్జాంపుల్స్ చాలా ఉన్నాయి. ఈ రోజున పెద్ద పెద్ద వాళ్లు, ఇండస్ట్రలిస్ట్స్ బ్యాంకుల నుండి ఒకసారి డబ్బు తీసుకొంటే, మళ్లీ కట్టని పరిస్థితి ఉంది. కాని ఈ డ్వాక్రా సంఘాలు 100 కి 98 శాతం డబ్బును తిరిగి కట్టి, మళ్లీ రెగ్యులర్‌గా లోన్స్ తీసుకొంటున్నారు. డ్వాక్రా సంఘాలకు ఎంత డబ్బు అయినా ఇస్తాము, మీరు ప్రోగ్రామ్స్ పెట్టుకోండని బ్యాంకులు ముందుకు వచ్చే పరిస్థితి వచ్చింది. దానికి కారణం ఈ సంఘాలన్నీ ఒక పద్ధతిలో చాల చక్కగా పనిచేస్తూ ముందుకు పోవడమే. ఈ రోజున రాష్ట్రంలో రెగ్యులర్ బడ్జెటే కాకుండా వెలుగు పథకం ద్వారా కూడ కొంత డబ్బు వచ్చింది. అదే విధంగా గ్రాస్ రూట్స్‌ల్లో సెల్ఫ్ హెల్ప్ గ్రూపులున్నాయి. బాగా వృత్తి పనులు చేసే వారు కొందరు ఉన్నారు. ఇండివిడ్యుయల్స్‌కు కొంత ఇచ్చినా, సంఘాలకు ఎక్కువ ఇవ్వగల్గితే చాల వరకు గ్రాస్‌రూట్స్‌లో డబ్బు సద్వినియోగం అయే పరిస్థితి వస్తుంది. అక్కడ దుర్వినియోగం అయ్యే పరిస్థితి లేదు. ఇక్కడ మీరు ఒక విషయం గుర్తుపెట్టుకోవలసిన విషయం ఉంది. ఎక్కడయితే ఉచితంగా డబ్బులు ఇస్తున్నాం అంటామో, అక్కడే మిస్‌యూజ్ అంతా తయారవుతుంది. ఆ విధంగా కాకుండా, ఒక పద్ధతి ప్రకారం, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం, వారికి ఉపాధి కల్పన కోసం మనం సహాయం చేస్తే , వారు తప్పకుండా అభివృద్ధి అయ్యే అవకాశం వస్తుంది. ఆ విధంగా చేయడంలో ఈ డ్వాక్రా గ్రూప్స్ మేజర్ రోల్ ప్లే చేస్తున్నాయి.

ఈనాడు గ్రామీణ ప్రాంతాల్లో మంచి వనరులున్నాయి . మనం ఆర్థిక సహాయం చేయగల్గుతాం . ట్రైనింగ్ ఇవ్వడం పెద్ద సమస్య కాదు. చిన్న , చిన్న టెక్నాలజీస్ అన్నింటిని కలెక్టు చేశాం . డాక్యుమెంటేషన్ చేశాం . ట్రైనింగ్ మాడ్యూల్స్ తయారుచేశాం . అయితే అవన్నీ ఇంప్లిమెట్ చేసినప్పటికీ, మార్కెటింగ్ వ్యవస్థ పటిష్టంగా చేయకపోతే, కొన్ని సమస్యలు వస్తాయి. ఆ వ్యవహారమే ఆలోచిస్తున్నాం . ఏ ప్రాంతంలో ఎలాంటి వనరులున్నాయి, ఏ ప్రాంతంలో ఎలాంటి మానవ వనరులున్నాయి, ఎలాంటి వస్తువులు ఉత్పత్తి చేస్తున్నారు, వారు ఉత్పత్తి చేసిన వస్తువులను ఎవరు తీసుకొంటున్నారు, మార్కెటింగ్ నెట్‌వర్క్‌ను

ఎట్లా స్ట్రెంథన్ చేయాలి, జిల్లాలో కాని, రాష్ట్రంలో కాని, దేశంలో కాని, విదేశాల్లో కాని ఏ విధంగా వాటిని పంపించాలో ఆలోచన చేస్తున్నాం . హిందుస్థాన్ లివర్, ఫుడ్ వరల్డ్ వంటి మల్టీనేషనల్ కంపెనీలు ముందుకు వచ్చాయి. వారు ఒక ప్రాంతాన్ని తీసుకొని, ఆ ప్రాంతంలో ఏ వస్తువును ఎవరి దగ్గర తయారుచేయించాలి అనేది విచారించి, తయారయిన వస్తువుల్ని ఇక్కడ మన భారతదేశంలోనే తమ అవుట్‌లెట్స్ ద్వారా అమ్ముకుంటామని ముందుకు వచ్చే పరిస్థితి వచ్చింది. ఇది ఒక మంచి అనుభవం . ఆ విధంగా ఆలోచించుకొని, ఎక్కడికక్కడ ఎలా ఇంటిగ్రేట్ చేయాలో ప్రభుత్వం ఆలోచిస్తున్నది. అవసరమయితే ప్రతి జిల్లాలో ఉన్న జిల్లా కమిటీకి స్వేచ్ఛ ఇస్తాం . వాళ్లు ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. ఏ జిల్లాలో ఎలాంటి స్వయం ఉపాధి ఇవ్వాలి, ఎటువంటి వస్తువులు తయారుచేయించాలి, ఏ జిల్లాలో ఏ వస్తువుకు మార్కెటింగ్ ఉందో వారు తెలుసుకొంటారు. వస్తువులంటే, ఒక్క ప్రొడక్ట్సే కాదు, ఎవరయినాసరే, ఎంతయినా సరే సర్వీసెస్ కాని, అగ్రికల్చర్‌లో కాని, లేకపోతే సెల్ఫ్ ఎంప్లాయిమెంట్‌లో కాని తయారయ్యే ప్రొడక్ట్స్ కాని, వాటిని ఇంకొకరు కంజ్యూమ్ చేసే పరిస్థితి ఉండాలి. ఆ విధంగా జిల్లాల్లో ఒక్కొక్క మార్కెటింగ్ కన్సల్టెంట్‌ను పెట్లాం . ఆ జిల్లాలో ఉండే ఒక యూనివర్సిటీని తీసుకోమన్నాం . రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో ఏ విధంగా చేయాలో వర్కవుట్ చేస్తున్నాం . మనం గృహమిత్ర కూడ ఏర్పాటు చేసుకున్నాం . వీలయితే అన్ని ఫేయిర్ ప్రైజ్ షాపుల్లో కూడ డ్వాక్రా సంఘాలు తయారుచేసిన వస్తువుల్ని అమ్మించాలనుకొంటున్నాం . ఆ విధంగా అమ్మగల్గితే, చాల కాస్ట్ ఎఫెక్టివ్‌గా ఉంటుంది. ఆ విధంగా ముందుకు పోవాలనుకొంటున్నాం . అదే విధంగా సూపర్‌బజార్ల ద్వారా అమ్మించాలని ఆలోచన చేస్తున్నాం .

ఈనాడు గ్రామీణ ప్రాంతాల్లో మంచి వనరులున్నాయి . మనం ఆర్థిక సహాయం చేయగల్గుతాం . ట్రైనింగ్ ఇవ్వడం పెద్ద సమస్య కాదు. చిన్న , చిన్న టెక్నాలజీస్ అన్నింటిని కలెక్టు చేశాం . డాక్యుమెంటేషన్ చేశాం . ట్రైనింగ్ మాడ్యూల్స్ తయారుచేశాం . అయితే అవన్నీ ఇంప్లిమెట్ చేసినప్పటికీ, మార్కెటింగ్ వ్యవస్థ పటిష్టంగా చేయకపోతే, కొన్ని సమస్యలు వస్తాయి. ఆ వ్యవహారమే ఆలోచిస్తున్నాం . ఏ ప్రాంతంలో ఎలాంటి వనరులున్నాయి, ఏ ప్రాంతంలో ఎలాంటి మానవ వనరులున్నాయి, ఎలాంటి వస్తువులు ఉత్పత్తి చేస్తున్నారు, వారు ఉత్పత్తి చేసిన వస్తువులను ఎవరు తీసుకొంటున్నారు, మార్కెటింగ్ నెట్‌వర్క్‌ను ఎట్లా స్ట్రెంథన్ చేయాలి, జిల్లాలో కాని, రాష్ట్రంలో కాని, దేశంలో కాని, విదేశాల్లో కాని ఏ విధంగా వాటిని పంపించాలో ఆలోచన చేస్తున్నాం . హిందుస్థాన్ లివర్, ఫుడ్ వరల్డ్ వంటి మల్టీనేషనల్ కంపెనీలు ముందుకు వచ్చాయి. వారు ఒక ప్రాంతాన్ని తీసుకొని, ఆ ప్రాంతంలో ఏ వస్తువును ఎవరి దగ్గర తయారుచేయించాలి అనేది విచారించి, తయారయిన వస్తువుల్ని ఇక్కడ మన భారతదేశంలోనే తమ అవుట్‌లెట్స్ ద్వారా అమ్ముకుంటామని ముందుకు వచ్చే పరిస్థితి వచ్చింది. ఇది ఒక మంచి అనుభవం . ఆ విధంగా ఆలోచించుకొని, ఎక్కడికక్కడ ఎలా ఇంటిగ్రేట్ చేయాలో ప్రభుత్వం ఆలోచిస్తున్నది. అవసరమయితే ప్రతి జిల్లాలో ఉన్న జిల్లా కమిటీకి స్వేచ్ఛ ఇస్తాం . వాళ్లు ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. ఏ జిల్లాలో ఎలాంటి స్వయం ఉపాధి ఇవ్వాలి, ఎటువంటి వస్తువులు తయారుచేయించాలి, ఏ జిల్లాలో ఏ వస్తువుకు మార్కెటింగ్ ఉందో వారు తెలుసుకొంటారు. వస్తువులంటే, ఒక్క ప్రొడక్ట్సే కాదు, ఎవరయినాసరే, ఎంతయినా సరే సర్వీసెస్ కాని, అగ్రికల్చర్‌లో కాని, లేకపోతే సెల్ఫ్ ఎంప్లాయిమెంట్‌లో కాని తయారయ్యే ప్రొడక్ట్స్ కాని, వాటిని ఇంకొకరు కంజ్యూమ్ చేసే పరిస్థితి ఉండాలి. ఆ విధంగా జిల్లాల్లో ఒక్కొక్క మార్కెటింగ్ కన్సల్టెంట్‌ను పెట్లాం . ఆ జిల్లాలో ఉండే ఒక యూనివర్సిటీని తీసుకోమన్నాం . రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో ఏ విధంగా చేయాలో వర్కవుట్ చేస్తున్నాం . మనం గృహమిత్ర కూడ ఏర్పాటు చేసుకున్నాం . వీలయితే అన్ని ఫేయిర్ ప్రైజ్ షాపుల్లో కూడ డ్వాక్రా సంఘాలు తయారుచేసిన వస్తువుల్ని అమ్మించాలనుకొంటున్నాం . ఆ విధంగా అమ్మగల్గితే, చాల కాస్ట్ ఎఫెక్టివ్‌గా ఉంటుంది. ఆ విధంగా ముందుకు పోవాలనుకొంటున్నాం . అదే విధంగా సూపర్‌బజార్ల ద్వారా అమ్మించాలని ఆలోచన చేస్తున్నాం .

అదే మాదిరిగా ఇంకా కొన్ని పాయింట్స్ చూస్తే, ప్రోగ్రామ్స్ ఎప్పుడూ కూడ పై నుండి ఇంపోజ్ చేయడం కరెక్టు కాదు. ఇక్కడ నుండి మనం గైడెన్స్ ఇచ్చి , టెక్నాలజీ మనం ప్రొవైడ్ చేసి, వారికి ఫ్రీడమ్ ఇచ్చి, ఎలాంటివి తయారుచేయగల్గుతారో ఆ

డైరక్షన్‌లో వారు ముందుకు పోయే విధంగా ఫ్రీడమ్ ఇవ్వవలసిన అవసరం ఉంది. వాళ్ల గ్రూపులోనే అయిదు, పది మంది కూర్చొని, వారేమి చేయగల్గుతారో వారే నిర్ణయించుకొని, నేరుగా నిర్ణయం తీసుకొంటున్నారు. అందుకే అది సక్సెస్ అయింది. అంతేకాకుండా, ఈ రోజు మనం ఒకసారి ఆలోచిస్తే, ఎప్పుడూ కూడ స్టాటిక్‌గా కాకుండా, డైనమిక్‌గా ముందుకు పోవలసిన అవసరం ఉంది. నెగిటివ్, పాజిటివ్ ఫోర్సెస్ ఎప్పుడూ ఉంటాయి. చంద్రశేఖర్‌గారు చాల స్పష్టంగా చెప్పారు. మేము మంచి చేయాలని అనుకొంటూంటే, అప్పుడే రాజశేఖర్‌రెడ్డిగారు ఆలోచిస్తున్నారు ఏ విధంగా దానిని నెగిటివ్‌గా డిబేట్ చేయాలని. ఇటువంటి ఫోర్సెస్ ఎప్పుడూ ఉంటాయి. గ్రామీణ ప్రాంతాల్లో కూడ ఎవరికైనా మంచి ఋణాలు వస్తున్నాయంటే, వాటిని ఏ విధంగా రానీయకుండా చేద్దామా, వాటిని ఏ విధంగా స్విండిల్ చేద్దామా అని నెగిటివ్ ఫోర్సెస్ ఆలోచిస్తుంటాయి. రాజకీయం రాజకీయంలోనూ, అడ్మినిస్ట్రేషన్‌లోనూ, చివరకి జనాల్లోనూ ఉంటుంది. కాబట్టి, పాజిటివ్, నెగిటివ్‌లను ఓవరాల్‌గా బ్యాలన్స్ చేసుకొంటూ ముందుకు ఎట్లా పోవాలో ఆలోచించుకోవలసిన అవసరం ఉంది.

అదే మాదిరిగా ప్రాపర్ స్టాటిస్టిక్స్ కావాలి. అవసరం కూడా. ఈ రోజున ప్రాపర్ స్టాటిస్టిక్స్ లేనందువల్ల చాల ఇబ్బందులపాలవుతున్నాం . అందుకే, గవర్నమెంట్ స్టాటిస్టిక్స్ మొత్తం బిల్డప్ చేస్తున్నాం . డైనమిక్ సిట్యుయేషన్‌లో ఎప్పటికప్పుడు ఇన్‌ఫర్మేషన్ బిల్డప్ చేసుకొని ఆ విధంగా ముందుకు పోవాలని ఆలోచిస్తున్నాం . అదే విధంగా అసైండ్ లాండ్స్ . వాటిని ఏ విధంగా ఉపయోగిస్తున్నామనే విషయాలు వారు చెప్పారు. దానిని కూడ ఎక్సర్‌సైజ్ చేస్తున్నాం . ల్యాండ్ బేస్డ్ యాక్టివిటీస్ ఏమి చేయగల్గుతాం, ఎంత ల్యాండ్ పేద వాళ్ల చేతుల్లో ఉంది, దానిని ఏ విధంగా అభివృద్ధి చేయగల్గుతాం అనే విషయాలను కూడ ఆలోచించాలి. అదే మాదిరిగా కొన్ని కొన్ని గ్రామాల్లో పేద వాళ్లకు ల్యాండ్ ఇస్తే తప్ప అభివృద్ధి అయ్యే అవకాశం లేదు. అవసరమయితే ఈ స్కీమ్‌లో ల్యాండ్ పర్చేజ్ స్కీమ్ పెట్టి, వారికి అందుబాటులో పెట్టబోతున్నాం . ఆ విధంగా ల్యాండ్ కొనడానికి ఇందులో డబ్బులు పెడుతున్నాం .

అదే విధంగా ఇంకొక విషయం గురించి చాల స్పష్టంగా చెప్పారు. మల్టీ పర్పస్ కార్డ్సు డేటా, ఇంకా మిగిలిన డేటా ఆధారంగా గ్రామాల్లో ఎవరు ది పూరెస్టు ఆఫ్ పూర్ ఉన్నారో అనలైజ్ చేస్తున్నాం . గవర్నమెంట్ అవకాశాలను ఎవరు ఇప్పటివరకు ఉపయోగించుకున్నారు, ఎవరు ఉపయోగించుకోలేకపోయారు వాటిన్నింటిని ఎవాల్యుయేట్ చేస్తున్నాం . ఒకవేళ ఎవరైనా డ్వాక్రా గ్రూపుల్లో కాని సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల్లో కాని మెంబర్ కాకపోతే, కొత్తగా ఒక గ్రూప్‌ను క్రియేట్ చేస్తున్నాం . ఇండివిడ్యుయల్ ఓరియంటెడ్ లోన్స్ ఇప్పిస్తున్నాం . ఆ విధంగా పేదల్లో అతిపేదలు, నిరుపేదల మీద కాన్‌సన్‌ట్రేషన్ చేస్తున్నాం .

ఇంకొక సజేషన్ కూడ చేశారు. కొన్ని యాక్టివిటీస్‌ను ఇలాంటి పేద వారికి రిజర్వు చేస్తే బాగుంటుందన్నారు. డబ్బులు పెట్టడమే కాకుండా, వారికి కొన్ని స్కీమ్సు రిజర్వు చేయవచ్చునని మీకు తెలియచేసుకొంటున్నాను.

అదే విధంగా లోకల్ బాడీస్‌ను స్ట్రెంథన్ చేయవలసిన అవసరం ఉంది. ఎక్కడికక్కడ లోకల్ బాడీస్‌ను స్ట్రెంథన్ చేసి, గ్రామీణ ప్రాంతాల్లో పంచాయితీ లెవల్‌లో స్థానికంగా ఉండే సర్పంచుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలన్నీ చేయాలనుకొంటున్నాం . అదే మాదిరిగా ఐడింటిఫికేషన్ ఆఫ్ బెనిఫిషరీస్ ఏ విధంగా చేయాలో వర్కవుట్ చేస్తున్నాం . అన్నింటి కంటె ముఖ్యంగా ఈ కార్యక్రమాల్లో పెద్దఎత్తున ఆలోచించవలసింది కెపాసిటీ బిల్డింగ్. ట్రైనింగ్ కార్యక్రమాలు. ప్రతి రోజూ కూడ చేయాలి. ఈ రోజున వెలుగు మండలాలు కొన్ని ఉన్నాయి, కొన్ని నాన్--వెలుగు మండలాలు కొన్ని ఉన్నాయి. ఈ అన్ని మండలాల్లో సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ కోసం ఈ కార్యక్రమాలన్నింటికి ట్రైనింగ్ ఇవ్వాలని, దానిని ఈ వెలుగు పథకం ద్వారా చేయాలనుకొంటున్నాం . ఇది నిరంతరం కొనసాగుతుంది.

ఇంకా నేను డిటేల్స్‌లోకి పోదలచుకోలేదు. చాల వరకు డిటేల్స్ ఇచ్చాం . రాబోయే రోజుల్లో దేనికి ఎంత ఖర్చు పెట్టబోతున్నామో రఫ్‌గా అనుకున్నాం . ఈ వెలుగు ప్రాజెక్టు ఫేజ్ --2ను వచ్చే ఆరు సంవత్సరాల్లో మనం పూర్తి చేసుకొంటాం .

రూ.2416 కోట్లు ఖర్చు పెట్టబోతున్నాం . స్ట్రెంథనింగ్ ఆఫ్ సోషల్ అండ్ హ్యూమన్ రిసోర్సెస్‌కు రూ. 360 కోట్లు, అంటే 15 శాతం, కమ్యూనిటీ ఇన్‌వెస్ట్‌మెంట్ ఫండ్ కోసం రూ. 1320 కోట్లు అంటే 55 శాతం, సపోర్టు పైలెట్ ప్రోగ్రామ్స్‌కు రూ. 72 కోట్లు అంటే 3 శాతం, సపోర్ట్ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ ఛైల్డ్ లేబర్‌కు రూ. 449 కోట్లు, అంటే 19 శాతం, సపోర్టు ఫర్ పర్సన్స్ విత్ డిజెబిలిటీస్‌కు 73 కోట్ల రూ.లు, అంటే 3 శాతం, ప్రాజెక్టు మేనేజ్‌మెంట్, మానిటరింగ్ ఎవాల్యూయేషన్‌కు అండ్ స్పెషల్ స్టడీస్ కోసం 142 కోట్ల రూ.లు అంటే 5 శాతం.

మ. 1.40

ఈ విధంగా రఫ్‌గా అనుకున్నాం. దానికి కావాలంటే మార్పులూ చేర్పులూ చేసుకోవడం పెద్ద సమస్య కాదు. డి.పి.ఐ.పి.లో డబ్బు ఖర్చు చేసేటప్పుడు కొత్తగా ఆలోచిస్తున్నాం. ఉచితంగా ఈ డబ్బును ఇవ్వడం కంటే సాఫ్ట్ లోన్‌గా ఇవ్వాలని. ఆ విధంగా నామినల్ ఇంట్రెస్టుకి ఇస్తే డబ్బు ఖర్చు చేసుకుని, వాళ్ల డబ్బు సంపాదించుకుని తిరిగి పే చేస్తారు. ఈ డబ్బు సొసైటీ కిందనే ఉంటుంది. ఎక్కడైనా యూనిట్ సిక్ అయితే దానిని ఏ విధంగా రివైవ్ చేయాలో ఆ విధంగా చేయడం. పేదవాళ్లంటే వాళ్లపై కాన్‌సెంట్రేట్ చేసి, పేదరిక నిర్మూలన కోసం ఈ ఫండును ఉపయోగించబోతున్నాం. ఈ విధంగా అనేక ఇన్నోవేటివ్ మెథడ్స్‌తో ముందుకు పోతున్నాం. ఈ రాష్ట్రంలో పూర్తిగా పేదరిక నిర్మూలన కోసం ఎక్కడైతే నిరుపేద లున్నారో, గ్రామీణ ప్రాంతాలలో ఎక్కడైతే ఉన్నారో అలాంటి వ్యక్తులను ఐడెంటిఫై చేసుకోవాలి. సర్వే 11 శాతం అని ఇచ్చారు. ఇంకా ఎక్కువ ఉన్నా వారందరినీ ఐడెంటిఫై చేసుకుని, వారి జీవితాలలో వెలుగు ఇవ్వాలని, పూర్తిగా పేదరికం నిర్మూలన చేయాలని ఈ రోజు ఈ ప్రాజెక్టు రావడం జరిగింది. ఈ ప్రాజెక్టు కంప్లీట్ చేసే స్థితిలో ఫేజ్ వన్ గాని, ఫేజ్ టు గానీ శ్రద్ధ తీసుకుంటే ఈ రాష్ట్రంలో పేదరికం దాదాపుగా మనం నిర్మూలించే శక్తి వస్తుంది. ఆ విధంగా చేయడంలో మీరందరూ పూర్తిగా సహకరించాలని కోరుకుంటూ మీ వద్ద సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య :- అధ్యక్షా, ముఖ్యమంత్రి గారిని నేను సవినయంగా ఒక విషయం తెలియజేయమని కోరేది, గతంలో మేము చైనా గురించి మాట్లాడితే, మమ్మల్ని జైలులో పెట్టారు, మరొకరకంగా మాట్లాడేరు. ఆ అభివృద్ధి వారు కింద నుంచి పైకి వెళ్లారు. అందువల్ల నిలబడ్డది. అంటే వినలేదు. ఈరోజు చైనా గురించి మాట్లాడుతున్నారు. అప్పుడు మేము మాట్లాడింది కరెక్టా? వాళ్లిప్పుడు మాట్లాడింది కరెక్టా? వారే ఇపుడు కమ్యూనిస్టులుగా మారిపోతున్నారా?

ఇంకో విషయం, చైనా గురించి మాట్లాడుతున్నారు మా సోదరుడు బీజేపీ నాయకులు ఇంద్రసేనారెడ్డి గారు సహా. నేను కాదనడం లేదు. కాని అక్కడున్న పరిస్థితి గురించి చెబుతున్నారు. మరి రష్యా ఎందుకు కూలిపోయిందో చెప్పాలి. ఎందుకు ఖరాబయ్యిందో చెప్పాలి. కమ్యూనిస్టు, సోషలిస్టు వ్యవస్థ లేకుండా పోయాక ఎందుకు దివాళా తీసిందో చెప్పాలి. అందుకని సోషలిజమే శరణ్యం. సోషలిస్టు విధానాలు మాత్రమే కరెక్టు. కష్టించి పని చేసే విధానమే శరణ్యం. అదే చెప్పలేకపోతున్నారు. నా బాధ అది.

ముఖ్యమంత్రి గారు ఒక విజన్ చేయడాన్ని నేను హర్షిస్తున్నాను. అయితే అది గ్రౌండ్ లెవెల్ నుంచి పునాది వేసి పైకి రావాలి గానీ పైనుంచి క్రిందికి తెస్తే అది నిలవదు. రాష్ట్ర ప్రణాళికా సంఘం వారు చెప్పారు మీరు 10 నుంచి 9 వ స్థానానికి వచ్చారని. దానిని మరిచిపోవద్దు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి ః– అధ్యక్షా, సోషలిస్టు కంట్రీ రష్యా పడిపోతుందని ముందే చెప్పాము. అది పోయాక చైనా జాగ్రత్తపడి ముందుకు వెడుతున్నారు. వాళ్లు ఎప్పుడు సపోర్టు చేశారో అది చెబితే అది కాంట్రవర్సీ అవుతుంది. వాళ్లకు తెలుసు ఎప్పుడు సపోర్టు చేశారో. నర్సింహయ్య గారు వాళ్ల సిపిఎం పార్టీ వాళ్లు చైనా అంటే, చూడటానికి ఎందుకు భయపడుతున్నారో చెప్పాలి . మిగతా దేశాలు చూస్తే మరిచిపోతారు గానీ, కనీసం చైనా ని చూడటానికి మాత్రం భయపడుతున్నారు. అంటే చెప్పేదానికి చేసే దానికి వ్యత్యాసం ఉంటుంది. ఇట్లాసే ఉంచి, బ్రతకాలనుకునే పద్ధతితో కమ్యూనిస్టులున్నారు. నరసింహయ్య గారు ఆలోచించుకోవాలి వారి పార్టీ విధానం. పార్టీ పోవచ్చట, కాని ఎమ్మెల్యేలు పోకూడదట. దీనికి ఏం సమాధానం చెబుతారు?

డా.వై. ఎస్. రాజశేఖరరెడ్డి ః– అధ్యక్షా, ముఖ్యమంత్రి గారికి ఒక విషయం మనవి చేయాలి. వీలున్నపుడల్లా ప్రతీ ఒక్కరినీ రిడిక్యూల్ చేసే కార్యక్రమం మానుకుంటే మంచిది. కారణం, మేము ప్రతిపక్ష పార్టీగా మా డ్యూటీ మేము చేయాలి. ఎప్పుడు లేచినా, కూర్చున్నా రాజశేఖరరెడ్డి గారు ఆలోచన చేస్తున్నారు నెగెటివ్‌గా, ఆ విధంగా మాట్లాడాలని చూస్తున్నారు అని. మేము చాలా పద్ధతిగా ముందుకు పోతున్నాం. మేము కష్టపడుతున్నాం , వారు ఆ విధంగా నెగెటివ్‌గా చూస్తున్నారు అంటూ ఆ విధమైన ఆలోచన అవసరం లేదు. మీ అభినయాలు అవసరం లేదు. You do your duty as a Government Party or a Party in Ruling. మేము చేయాల్సిన పనులు మేము చేస్తాం. మా రెస్పాన్సిబిలిటీ మేము చేస్తాం. ప్రజలు చూస్తున్నారు, గమనిస్తున్నారు. మీరేం మేరకు పనులు చేస్తున్నారో, ఏ మేరకు ప్రయోజనాలు వస్తున్నాయో ప్రజలు చూస్తున్నారు. డ్వాక్రా గ్రూప్పుకు సంబంధించి ఇంట్రడ్యూస్ చేసింది కాంగ్రెసు పార్టీ కాదని, ఆ పద్ధతిలో మాట్లాడుతున్నారు. చెప్పండి, డ్వాక్రాను ఇంట్రడ్యూస్ చేసింది కాంగ్రెసు పార్టీ కాదా? డ్వాక్రా కింద గ్రూప్పు ఎక్కువ పెట్టారు ఈ రాష్ట్రంలో. మిగిలిన రాష్ట్రాల కంటే ఎక్కువ ఆంధ్రలో ఉన్నాయి. ఫైన్. మీరు ఎక్కువ పెట్టారని మేము అందుకు భజన చేయం. ఎక్కడ తక్కువ చేశారో, ఎక్కడ ఫెయిల్ అయ్యాయో , ఆ ఫెయిల్ అయిన కార్యక్రమాలను అసెంబ్లీలో గాని, బయట గాని మాటాడతాము. That is our responsibility. మరొకటి కాదు.

ఈ రాష్ట్రానికి సంబంధించి మూత పడినన్ని పరిశ్రమలు ఏ రాష్ట్రంలోనూ మూతపడటం లేదు. ఈ రాష్ట్రంలో జరిగిన రైతుల ఆత్మహత్యలు ఏ రాష్ట్రంలోనూ జరగలేదు. ఈ రాష్ట్రంలో చెలామణీ అవుతున్న దొంగనోట్లు ఏ రాష్ట్రంలోనూ చెలామణీ కావడం లేదు. రోజూ 'ఈనాడు'లో పుంఖానుపుంఖాలుగా కథనాలు వస్తున్నాయి, చూడండి. ఈ రాష్ట్రంలో ఉన్నంత ఎయిడ్స్ వ్యాప్తి ఏ రాష్ట్రంలోనూ లేదు. ఈ రాష్ట్రంలో ఉన్నన్ని కల్తీ విత్తనాలు, కల్తీ ఎరువుల ఫ్యాక్టరీలు ఏ రాష్ట్రంలోనూ లేవు. ఈ రాష్ట్రంలో పెరిగినంత నిరుద్యోగ సమస్య ఏ రాష్ట్రంలోనూ పెరగలేదు. ఈ రాష్ట్రంలో ఉన్నంత చైల్డ్ లేబరు ఏ రాష్ట్రంలోనూ లేదు. ఈ రాష్ట్రంలో ఉన్నంత స్కూల్ చిల్డ్రన్ డ్రాపవుట్స్ ఏ రాష్ట్రంలోనూ లేవు. ఎన్నికల ముందు కిలో రెండురూపాయల బియ్యం, సంపూర్ణ మద్య నిషేధం, రూ.50 కే కరెంటు, పుట్టిన ప్రతి ఆడపిల్లకు ఆరువేల రూపాయలు -- ఈ విధంగా ఇన్ని మోసాలు ఏ రాష్ట్రంలోనూ చేయలేదు. మరి దీనిని బృహత్తర కార్యక్రమం అంటున్నారు. పేదరిక నిర్మూలన చేసే కార్యక్రమం మొదలు పెడుతున్నామన్నారు. మొదలు పెట్టండి. నో ప్రాబ్లెం. ఇంతవరకూ ఎవరూ చేయలేదని అన్నారు. అసలు ఇందిరాగాంధీ గారు ఇండియాలో పుట్టిందో లేదో కూడా మీకు తెలియనట్లు మాట్లాడుతున్నారు. ఫైన్. మేమేం అనడం లేదు. మీరే మొదలు పెట్టండి. కాని అధ్యక్షా, మేమంటున్నది, ఎగ్జిస్టింగ్ అఫీషియల్ మెషినరీని, ఎలక్టెడ్ లోకల్‌బాడీస్‌ను టోటల్‌గా ఎందుకు ఇగ్నోర్ చేస్తున్నారు? మీరిచ్చిన నోట్ ప్రకారం వెలుగు ప్రోగ్రాం ఫేజ్ వన్‌లో, పేజి నెం . 2లో ఇనిస్టిట్యూషనల్ అండ్ హ్యూమన్ కెపాసిటీ బిల్డింగ్ రూ.89.5 కోట్లు. ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ మానిటరింగ్ ఎవల్యూషన్ అండ్ అదర్స్ స్పెషల్ స్టడీస్‌కి రూ.33.45కోట్లు. అంటే మొత్తం రూ.600 కోట్లు. దీనిలో రూ.125 కోట్లు అనగా దాదాపు 22 శాతం కేవలం మళ్లీ హ్యూమన్ కెపాసిటీ బిల్డింగ్ అని, లేక ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ మానిటరింగ్ అనో ఖర్చు చేస్తున్నారు. ఈ ఖర్చు దీనిపైన పెట్టకుండా ఉన్న మెషినరీని సక్రమంగా వాడుకుంటే, ఇంకొంతమందికి అడిషనల్ బెనిఫిట్ ఈ డబ్బుతో చేయవచ్చు. ఎందుకు ఈ కార్యక్రమాలు చేపట్టడం లేదు? 22% is being spent on--- ఒక విధంగా మీ పబ్లిసిటీకి, పోస్టర్సుకు వాడుకోవడం న్యాయమా? Are we in a position to spend so much of money on these things? It is not our own money. It is a borrowed money. Every rupee our future generation

will have to re-pay. ఇటువంటి డబ్బును ఇంత అన్యాయంగా మీ పబ్లిసిటీకి వాడుకోవడం తప్పు కాదా? మీకు సంబంధించి కోఆర్డినేటర్సు అపాయింట్‌మెంట్‌కి, ఉన్న మెషినరీని ఎందుకు వాడుకోవడం లేదు? ఉన్న ఎలెక్టెడ్ రిప్రజెంటేటివ్సును ఎందుకు ఉపయోగించుకోవడం లేదు? ఏ విధంగా జన్మభూమి కార్యక్రమాలలో పూర్తిగా స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసేటట్లు నోడల్ వ్యవస్థను తెచ్చారో ఆ విధంగా ఈ కార్యక్రమాలు పూర్తిగా స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసి, పై నుంచి కింది వరకూ ఈ సొసైటీని అంటున్నారు. ఈ సొసైటీకి ముఖ్యమంత్రి అధ్యక్షులు అంటున్నారు.

మ . 1 . 50

ముఖ్యమంత్రిగారు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రే . రాష్ట్రానికి సంబంధించిన అన్ని రకాల కార్యక్రమాలలోనూ ఆయన పర్యవేక్షణ ఉంటుంది . ఆయనతో పాటు మిగిలిన ఎలక్టెడ్ రిప్రజెంటేటివ్స్‌ను ఎందుకు ఇగ్నోర్ చేస్తున్నారు ? ఈ హౌస్ 294 మందిని మాత్రమే రిప్రజెంట్ చేస్తుంది . Are there no other elected representatives in the local bodies? వారిని ఈ విధంగా ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు ? నిర్వీర్యం చేస్తున్నారు . సైడ్‌లైన్ చేస్తున్నారు . ఇది కానిస్టిట్యూషనల్ వయొలేషన్ . కానిస్టిట్యూషన్‌కు సంబంధించి 73, 74 రాజ్యాంగ సవరణ మేరకు 29 డిపార్ట్‌మెంట్సుకు సంబంధించిన పనులు పూర్తిగా వాళ్లు చేయాలి కదా వారి పర్యవేక్షణలో జరగాలి . దానికి కావలసిన అధికార సిబ్బంది ఉంది . మరి ఈ కార్యక్రమం ఎందుకు జరగడంలేదు ? వారి తరపున జరగవలసిన కార్యక్రమాని కానిస్టిట్యూషనల్ వయొలేషన్ చేస్తూ, పొలిటిసైజ్ చేస్తున్నారు . ఈ పద్ధతికి మేము పూర్తిగా వ్యతిరేకం . పూర్తిగా మా నిరసన తెలియజేస్తున్నాను . ఇటువంటి కార్యక్రమం కాకుండా ఇప్పుడైనా మార్చుకుని, మంచి కార్యక్రమం చేయండి . ఈ పెట్టే ఖర్చు స్థానిక సంస్థల ద్వారా, ఉన్న అఫీషియల్ మిషనరీ ద్వారా పూరెస్ట్ ఆఫ్ ద పూర్ కు వినియోగపడే విధంగా పొలిటిసైజ్ కాకుండా దీనిని వాడుకునే పద్ధతి ఈ ప్రభుత్వం చేయడంలేదు . ఇప్పుడయినా మార్చుకోండి . ప్రస్తుతం జరుగుతున్న ముఖ్య విధానాలకు, ఫేజు – I జరుగుతున్న పనులకు నిరసనగా కాంగ్రెస్‌పార్టీ ప్రొటెస్ట్ చేస్తున్నాము .

శ్రీ ఎస్ చంద్రమోహన్ రెడ్డి : అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ఏదయితే విజయాలు సాధించామో, అవన్నీ గౌరవనీయులైన రాజశేఖర రెడ్డిగారి కండ్లకు కనపడవు .

( కాంగ్రెస్‌పార్టీకి చెందిన గౌరవసభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వచ్చి తమ నిరసన తెలుపసాగారు )

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ఎందుకు గొడవ ? కూర్చోండి . ఆయనను చెప్పనివ్వండి . చెప్పనివ్వండి .

( ఇంటరప్షన్స్ )

శ్రీ ఎస్ చంద్రమోహన్ రెడ్డి : ఎందుకు అంత ఆవేదన ? దయచేసి వినే ఓపిక ఉండాలండీ ? అధ్యక్షా, ఈ రాష్ట్రంలో దేశంలో ఎక్కడ లేనివిధంగా జన్మభూమి పథకం తెచ్చింది తెలుగుదేశం ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు . రాష్ట్రంలో మాండలిక వ్యవస్థ తెచ్చాము . 35 వేల స్కూలు బిల్డింగులు కట్టించాము . 2 లక్షల టీచర్ల పోస్టులు భర్తీచేశాము . మునుపెన్నడూ లేనివిధంగా వేల కోట్లు ఖర్చుచేసి రోడ్లు వేయించాము . రాష్ట్రంలో సమూలమైన మార్పులు తెచ్చాము . హాస్పిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో ప్రైమరీ హెల్త్ సెంటర్ల దగ్గర నుండి ఏరియా హాస్పిటల్స్, 30 బెడెడ్ హాస్పిటల్, 100 బెడెడ్ హాస్పిటల్స్ కట్టించాము . దేశంలో ఎక్కడా లేనివిధంగా ఒక లక్ష పక్కా ఇండ్ల నిర్మాణ కార్యక్రమం చేశాము . పారా మెడికల్ సిబ్బందిని రిక్రూట్ చేశాము . వేల మంది డాక్టర్లను నియమించాము . రాష్ట్రంలో కరంటుకు సబ్‌స్టేషన్లు నిర్మించి వేలాది ట్రాన్స్‌ఫారమ్స్ వేశాము . 30 లక్షల 50 వేల మెట్రిక్‌టన్నుల బియ్యం తెప్పించాము . రాష్ట్రంలో అనేక కార్యక్రమాలు మ్యాగ్జిమిం దేశంలో ఏక్కడ లేనివిధంగా చేశాము . కాంగ్రెస్‌పాలిత రాష్ట్రాలలో మీకు కెపాసిటి ఉంటే ఆంధ్రరాష్ట్రంతో పోటిపడి చేసిన

కార్యక్రమాలు చెప్పుకోవాలి గానీ రాష్ట్రంలో అది చేయలేదు, ఇది చేయలేదు అని ఇప్పుడు నిద్దుర లేచి వ్యతిరేకంగా మాట్లాడడం, మంచిని గుర్తించలేని మీరు కండ్లు తెరుచుకోవాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను .

MR. DEPUTY SPEAKER: The House is Adjourned to meet again at 4.30 PM Today.

( Then the House Adjourned at 1.55 PM to meet again at 4.30 PM on the same day)

**( తిరిగి సభ సాయంత్రం గం . 4.31 ని.లకు సమావేశమైనది)**

( శ్రీ ఎం.వి.కృష్ణారావు అధ్యక్ష స్థానంలో వున్నారు )

## ప్రభుత్వ బిల్లు

## 2) 2002, ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త, ఉపలోకాయుక్త (రెండవ సవరణ) బిల్లు

(ఎల్.ఎ.బిల్లు 12/2002)

SRI P. ASHOK GAJAPATHI RAJU (Deputising the Chief Minister): Sir, I beg to move

"That the Andhra Pradesh Lokayukta and Upa-Lokayukta (Second Amendment) Bill, 2002 be taken into consideration."

CHAIRMAN: Motion moved. Discussion on consideration of the Bill. మినిస్టర్ గారూ, సాలియంట్ ఫీచర్స్ చెబుతారా ?

SRI P. ASHOK GAJAPATHI RAJU: If they want me to mention I will mention.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి : చెప్పమనండి సార్, ఆయన నోటితో చెబితే బాగుంటుంది.

SRI P. ASHOK GAJAPATHI RAJU: In 1994 the Government of the day then decided to bring a new Panchayathi Raj Act. The earlier Act which was rescinded at that time intended to bring the offices held under the 1994 act into the purview of this act viz., the Chair-Person and Vice Chair-Person of the Zilla Parishad and the President of the Mandal Parishad. This is the object of this piece of legislation.

SRI K.R. SURESH REDDY: Sir, I do not know whether it is a matter of co-incidence or not. Whenever any bills regarding Lokayukta or amendments to it or any matters concerning it comes up in this House they rock the country. Last time when the Hon'ble Minister brought the Lokayukta amendment bill giving powers to Upa Lokayukta and while discussion on Lokayukta was continuing here the tapes of Tehelka were shown out. Today, again the Lokayukta bill comes and today's newspapers are filled up with stories of corruption. The Congress Party respects the institution of Lokayukta. In fact, any instituion which deals to curb corruption we welcome. The Hon'ble Minister has stated that this is a very small amendment bill of bringing the offices of the Chair-Person or Vice Chair-Person of Zilla Parishad and President of Mandal Parishad. The Congress Party has no objection to it. When the last bill was introduced he did make some promises to this august House. Then we told him and now we tell him again that the institution of Lokayukta is toothless. We stand by it. The reason is that when Mr. P. Ashok Gajapathi Raju leaves the Assembly and drives a little rash the policeman can challan him. Whereas, if Mr. Raju's Attender is caught in some act of bribery the Lokayukta needs the permission of competent authority to prosecute him and it is the fate of Lokayukta and how it is functioning. There have been a lot of representations at all levels and in fact they wanted to implement the administrative reforms commission's report which deals with these matters and indeed you are calling shots in delay. You are talking of transparency. We would appreciate if this aspect is looked into. We were told that last year there were 2790 complaints or cases lying with the Lokayukta. Out of which 1758 were disposed off. Why is the delay? Is it because the concerned departments are not co-operating with Lokayukta or is it that the Lokayukta has no staff to take up the cases of such magnitude? In fact, we are told that four Ministers and two MLAs are being probed by the Lokayukta. This is the information that we received last time. I was wondering what happened to all that. Has any action been taken? So far, we have seen all the complaints. It is always the big fish get away and only regularly, the attenders and small level officers are being prosecuted. Today, in the morning the Chief Minister was telling us about Velugu programme and the magnitude of funds that were coming in. When we look into the financial accounts - The Finance Minister was talking of the debt burden going upto Rs. 50,000 crores. He borrowed Rs. 40,000 crores during the last five years. All these things

indicate the quantum of money that has been borrowed and how well the money has been spent and who are the authorities that are monitoring. If any cases of corruption charges or excess are there they have to be looked into. As far as Velugu programme is concerned you said that Chief Minister is the Chairman of the Committee. I would like to bring to the notice of the Hon'ble Revenue Minister about Lok Pal. The Prime Minister comes under the purview of Lok Pal. The Prime Minister, while delivering his speech on the occasion of the 50th Anniversary of Quit India Movement, gave a call: 'Quit India from corruption'. But, that has not percolated down to the State level. While the Prime Minister falls under Lok Pal why does not the Chief Minister fall under Lokayukta? The Government promised us that definitely they would consider it. It is almost a year. It cannot be treated as casual as the other promises of the Chief Minister. This has to be treated most seriously. In fact, we would have been very happy and we would have appreciated if the Chief Minister, himself, had volunteered to say: 'I will be under the purview of Lokayukta'. This is called setting standards. It is not that you say one thing for yourself and something for others. The Hon'ble Minister is talking about bringing the Chair-Person of ZPs and all those people under the purview of Lokayukta we welcome. At the same time, we demand because last time when we asked why does not the Chief Minister come under the purview of Lokayukta they have agreed and made a promise that they would definitely consider it. Now, we would like to know the Government's stand on it. Will the Chief Minister come under the purview of the Lokayukta? The second thing is in order to make this institution as a Constitutional institution in order to give some kind of sanctity what steps the Government is taking? There is need to create some sense of fear among the people about this institution. To do all these things will the Government take up the issue of empowering the Lokayukta further and if they plan to do so what are the steps the Government is contemplating?

డా. కె.హరిబాబు : అధ్యక్షా, ఈ రోజున మన ప్రజా జీవనంలో స్వచ్ఛతను తీసుకురావడం కోసం, అవినీతిని తగ్గించడం కోసం, విచారణ జరిపే నిమిత్తం 'లోకాయుక్త', 'ఉపలోకాయుక్త' విధానాన్ని మనం ప్రవేశపెట్టాము. దాని పరిధిలోకి అనేక మందిని తీసుకురావడం జరిగింది. ఇప్పుడు మరి కొంతమందిని కూడా తీసుకువస్తే బాగుంటుందని ఈ చట్టాన్ని సవరించడం కోసం ఈ రోజున ప్రతిపాదించడం జరిగింది.

ఎన్ని చట్టాలు తీసుకువచ్చినప్పటికీ, మార్పులు తీసుకొచ్చినప్పటికీ, ఈవాళ ఆ విధానం యొక్క పని తీరును పరిశీలించవలసిన అవసరం వుంది. ఈ రోజు న్యాయస్థానాలలో వివిధ స్థాయిలలో హైకోర్టులలో కాని, జిల్లా కోర్టులలో కాని, మరొక కోర్టులో కాని, న్యాయం కోసం వెళ్లిన పౌరులకు న్యాయం ఏ విధంగా అందుతోంది, ఎంత త్వరగా అందుతోంది, ఎంత జాప్యం అవుతోంది, ఎన్ని కేసులు పెండింగ్‌లో వున్నాయనేవి అన్నీ మనం చూస్తున్నాము.
సా. 4.40

ఈ లోకాయుక్త, ఉపలోకాయుక్త పరిధిలో అనేక సంవత్సరాలుగా పరిష్కారం కాకుండా ఆలస్యమౌతుంటే, మనం ఏ లక్ష్యమైతే ఆశిస్తున్నామో, ప్రజా జీవితంలో స్వచ్ఛతని సాధించడం, అది సాధ్యం కాకపోయే ప్రమాదం ఉంది. కాబట్టి, కోర్టులో జరుగుతున్న జాప్యంమాదిరిగానే, లోకాయుక్త, ఉపలోకాయుక్తలో ఉన్న కేసుల్లో జాప్యం జరిగితే న్యాయం త్వరితగతిన అందుబాటులోకి రాదు. మన లక్ష్యం, ప్రయోజనం అనుకొన్న స్థాయిలో అందుబాటులో ఉండదన్నది సత్యం. ఎన్నికైన జల్లా పరిషత్ ఛైర్మన్‌లు, వైస్ ఛైర్మన్‌లు, మండల పరిషత్ ఛైర్మన్‌లు ఈ చట్ట పరిధిలోకి తీసుకువచ్చి విచారించే అధికారం లోకాయుక్త, ఉప లోకాయుక్త కి ఇచ్చినట్లయితే ఎటువంటి అభ్యంతరం లేదు. ఈ చట్టం అమలు ఆలస్యం కాకుండా, జాప్యాన్ని నివారించి, త్వరితగతిన కేసులు పరిష్కరించి, స్వచ్ఛతను తీసుకురావడానికి ఈ చట్టం ఉపయోగించబడితే బాగుంటుంది. మనందరం సంతోషిస్తాము. ఈ దిశలో ఈ చట్టం పనిచేయాలని తెలియజేస్తున్నాను.

శ్రీ నోముల నర్శింహయ్య :-అధ్యక్షా, ఎన్నికైన జల్లా పరిషత్ ఛైర్మన్‌లు, వైస్ ఛైర్మన్‌లు, మండల పరిషత్ ఛైర్మన్‌లు ఈ చట్ట పరిధిలోకి తీసుకువచ్చి విచారించే అధికారం లోకాయుక్త, ఉప లోకాయుక్త కి ఇచ్చినట్లయితే ఎటువంటి అభ్యంతరం లేదు.

అభినందిస్తాము. లోకాయుక్త, ఉపలోకాయుక్త స్పెసిఫిక్‌గా ఫలానా డిపార్ట్‌మెంట్ లో ఫలానా వారి వల్ల తప్పు జరిగిందని, మీరు సరి చేసుకోండని చెప్పినా, అదేమి చిత్రమోకానీ, ఆఫైలు సెక్రటేరియట్ చేరదు. కావాలంటే రెండు మూడు గ్లేరింగ్ ఎగ్జాంపుల్స్ మీకు పంపిస్తాను. ఈ బిల్‌ని తీసుకురావడంలో తప్పు లేదు, కానీ, దీని యింప్లిమెంటేషన్ తగిన విధంగా ఉండాలి. దుర్గాబాయిదేష్‌ముఖ్ పాలిటెక్నిక్ కాలేజీ ప్రిన్సిపాల్ అనేక అవకతవకలకు పాల్పడ్డాడని ఒకతను అనేక ఆధారాలతో, పేపర్ క్లిప్పింగ్స్‌తో ఉపలోకాయుక్త దగ్గరకు వెళ్లినా ప్రిన్సిపాల్‌పై ఏ యక్షన్ తీసుకోలేదు. ఆ ప్రిన్సిపాల్ తనంత మంచివాడు వేరే ఎవరూ లేరని హై కోర్టుకి వెళ్లి స్టే తెచ్చుకొన్నాడు. కోర్టుకి కళ్లు లేవు కదా. కోర్టులో ఫైల్స్ సబ్మిట్ చేస్తే తప్పు తెలియదు కదా. మన డిపార్ట్‌మెంట్ వారు కోర్టుకి ఫైల్స్ సబ్మిట్ చేయరు. ప్రత్యేకించి ఇటువంటి వాటిని అమలు చేసే దీంట్లో నిర్లక్ష్యం అధికారులు ప్రదర్శిస్తున్నారు. నేరం చేసిన వాడే నేరస్థుడు అవుతాడా, నేరం చేస్తుంటే, చూస్తూ ఉన్న వాడూ నేరస్థుడౌతాడు. మొత్తం ఫైల్స్‌ని దాచి పెట్టారు. అటువంటివి కాకుండా చూస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ జి.జయపాల్ యాదవ్ (కల్వకుర్తి):- అధ్యక్షా, ఈ అవినీతి, అక్రమాలను అరికట్టడానికి రకరకాల న్యాయస్థానాలు ఉన్నప్పటికి 1983వ సంవత్సరంలో లోకాయుక్త, ఉప లోకాయుక్తని ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజా ప్రతినిధులు దీని పరిధిలోకి రావడం జరిగింది. ముఖ్యంగా పంచాయితీ రాజ్ యాక్ట్ ప్రకారం 1959వ సంవత్సరంలో జిల్లాపరిషత్‌లు, అప్పుడున్న సమితులు, జిల్లాపరిషత్ ఛైర్మన్‌లు, సమితి అధ్యక్షులను ఇందులో చేర్చడం జరిగింది. తరువాత వచ్చిన మార్పులలో భాగంగా మండలాలు ఏర్పాటు కావడం జరిగింది. 1994వ సంవత్సరంలో ఈ చట్టాన్ని సవరించి, 1959లో ఉన్న చట్టాన్ని 1994లో మార్పులు తీసుకురావాలన్న ఉద్ధేశ్యముతో జిల్లా పరిషత్ ఛైర్మన్‌ను, వైస్ ఛైర్మన్‌ను, మండల అధ్యక్షుని ఈ చట్ట పరిధిలోకి తీసుకురావడం జరిగింది. అయితే, 1983వ సంవత్సరంలో ఏర్పడిన లోకాయుక్త, ఉప లోకాయుక్త చట్టంలో మార్పులు చేసి 2002వ సంవత్సరంలో వీరందర్ని అందులో చేర్చి, వారిపైన కూడా న్యాయ విచారణ చేయడానికి అవకాశం కల్పించాలన్న ఉద్ధేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈనాడు ఈ చట్టంలో మార్పు చేయాలని ఈ బిల్‌ని తీసుకురావడం జరిగింది. ఈ బిల్లుని సంపుర్ణంగా నేను సమర్థిస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యములు తెలియజేస్తున్నాను.

శ్రీ టి.జీవన్‌రెడ్డి (జగిత్యాల):- అధ్యక్షా, సమాజంలో ఉన్నత స్థాయిలో ఉన్న వారు, అధికారులు, ప్రజా ప్రతినిధులు అవినీతికి, అక్రమాలకు పాల్పడకుండా ఉండడానికి విచారణ జరిపించాలన్న ఉద్ధేశ్యంతో ఈ లోకాయుక్త చట్టాన్ని రూపొందించడం జరిగింది. వాస్తవంగా, క్రింది స్థాయి అధికారులైతేనేమి, చిన్న స్థాయి ప్రజా ప్రతినిధులపై విచారణ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వ ఆధీనములో చట్టాలు ఉన్నాయి. జిల్లా కలక్టర్‌కి కూడా అధికారాలు ఉన్నాయి. ముఖ్యంగా లోకాయుక్త, ప్రధాన ఉద్ధేశ్యం ప్రభుత్వ ఆధినాయకులు, ముఖ్యమైనవారు, ఎవరైతే చట్టానికి ప్రభుత్వ చట్టానికి అతీతముగా ఉన్నారో వారు పొరపాట్లు చేస్తే, వారిపైన ఆరోపణలు వస్తే, విచారణ చేయడానికి అవకాశం కల్పించాలన్న ప్రధాన ఉద్ధేశ్యముతో ఈ చట్టాన్ని రూపొందించడం జరిగింది. దానిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర మంత్రి వర్గ సభ్యులైతేనేమి, శాసనసభ్యులైతేనేమి, జిల్లా పరిషత్ ఛైర్మన్ అయితేనేమి అటువంటి వారిని చట్ట పరిధిలోకి తీసుకురావడం జరిగింది. ఐ.ఏ.ఎస్. ఐ.పి.ఎస్. ఆఫీసర్ కేంద్ర ప్రభుత్వం ఆధీనములో సర్వీసు ఉన్న వారు రాష్ట్ర ప్రభుత్వం విచారణ చేసే అవకాశం అరుదు కాబట్టి వారిని లోకాయుక్త పరిధిలోకి తీసుకురావడం జరిగింది. సమాజంలో కలుషితమౌతున్న వాతావరణ లోపాలు, పారదర్శకతను నిలబెట్టడానికి ఎంతటి ఉన్నత స్థాయి హోదా కలిగిన వారు చట్టానికి అతీతం కాదనే భావన కల్పించడానికి, ఈ చట్టం పరిధిలోకి రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని చెప్పక తప్పదు. స్వయంగా భారత ప్రధాన మంత్రి పదవి కలిగిన వారు కూడా ఆరోపణలు వచ్చినప్పుడు విచారణ చేయించుకొనే విధంగా **లోక్‌పాల్** చట్టాన్ని చేయడం జరిగింది. అదే విధంగా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి ప్రధాన నిర్ణయాలు తీసుకొనే హోదా కలిగిన వ్యక్తి, తన తప్పుడు నిర్ణయాలతో తనపైన ఆరోపణలు వచ్చినప్పుడు వాటిపైన విచారణ చేయడానికి అవకాశం లేకపోవడమన్నది దురదృష్టకరం. దురదృష్టకరమే కాదు, ప్రజలు వేలెత్తి చూపే అవకాశాన్ని మనం కల్పిస్తున్నాము. దయచేసి, ఈ రోజు ఆంధ్ర రాష్ట్ర ప్రతిష్ట ఇనుమడింపి జేయాలంటే, ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం నీతికి నిజాయితీకి కట్టుబడి పనిచేస్తున్నదని,

పారదర్శకతతో పనిచేస్తున్నదని చెప్పడానికి ఉదాహరణగా పేర్కొనడానికి స్వయంగా ముఖ్యమంత్రి పదవిని లోకాయుక్త పరిధిలోకి తీసుకురావాల్సిన ఆవశ్యకత ఉందని చెప్పక తప్పదు. సురేష్‌రెడ్డి గారు చెప్పినట్లు లోకాయుక్త, ఉపలోకాయుక్త అమెండ్‌మెంట్ బిల్‌ని ఆనాడు అశోకగజపతి రాజు గారు ప్రవేశపెట్టినప్పుడు, ముఖ్యమంత్రి పదవిని కుడా ఈ చట్ట పరిధిలోకి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తామని అన్నారు. ఆనాడు సమితి అధ్యక్ష పదవి ఎమ్.ఎల్.ఏ. స్థాయితో సమానంగా ఉన్న పదవి. ఈ రోజు మండలపరిషత్ అధ్యక్షుడు పొరపాటు చేస్తే జిల్లా కలక్టర్ చర్యలు తీసుకొనే అవకాశం ఉంది. అయినప్పటికీ ఈ చట్ట పరిధిలోకి తీసుకువస్తామని అంటున్నారు. గ్రామ పంచాయితీ సర్పంచ్ తప్పు చేస్తే జిల్లా కలక్టర్ విచారణ చేసి చర్యలు తీసుకొనే అవకాశం ఉంది. డి.పి.ఓలు కూడా చర్యలు తీసుకొనే అవకాశం ఉంది. అటువంటి వారిని లోకాయుక్త పరిధిలోకి తీసుకు వస్తామని అంటున్నారు. రాష్ట్రములో అత్యున్నతమైన హోదా కలిగిన వారు పొరపాటు చేస్తే వారిని విచారించడానికి ఏ విధమైన అవకాశం లేదు.

సా.4.50

దయచేసి ఈ చట్టానికి నిండుతనం రావాలంటే ముఖ్యమంత్రి గారి యొక్క పదవిని ఈ చట్ట పరిధిలోకి తీసుకు రావాలి. అలా తెచ్చినట్లయితే చట్టానికి నిండుదనం వస్తుంది. మన రాష్ట్ర ప్రజానీకానికి ఒక విశ్వాసం కలిగించినట్లవుతుంది. ఈ ప్రభుత్వం నీతి నిజాయతీలతో పని చేస్తుందని తెలుస్తుంది. అది వెలుగు కార్యక్రమం గానీ, మరోటి గానీ అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం హోదాలో మీరు అమలు చేసే అవకాశం మీకు ఉంది. ఒక ప్రభుత్వ అధినేతగా మీకు వెలుగు కార్యక్రమాన్ని అమలు చేసే అవకాశం ఉన్నా మీ ప్రభుత్వం పట్ల మీకు విశ్వాసం లేక దీనిని అమలు చేసినట్లయితే సత్ఫలితాలు ఇవ్వలేమేమో అన్న అనుమానంతో మీరు ఒక సొసైటీని ఏర్పాటు చేసి , ఆ సొసైటీకి ముఖ్యమంత్రి గారిని అధ్యక్షునిగా పెట్టి మేము అమలు చేస్తామని అంటే ప్రభుత్వం యొక్క పని తీరు , ప్రభుత్వం యొక్క విశ్వసనీయత దానిలో తెలుస్తుంది. దయచేసి రెవిన్యూ శాఖ మంత్రి గారికి నిజంగా ముఖ్యమంత్రి గారి పట్ల ఏ మాత్రం విశ్వాసం ఉన్నా ముఖ్యమంత్రి గారి పదవిని లోకాయుక్త పరిధిలోకి తీసుకు రావడానికి తగు మార్పులు చేయాలి. అన్ని రాజకీయ పార్టీలు మిత్రులు బిజెపి పార్టీల వారు కూడా మద్దతు ఇస్తారు. What is the sanctity of this Lokayukta Act? It has to be recommendatory body. ఈ లోకాయుక్త అంటే, హైకోర్ట్ జడ్జి స్థాయిలో ఉన్న న్యాయమూర్తి విచారణ చేసి , ఇతను అవినీతి పాల్పడ్డారు అని చెబితే ప్రభుత్వం వారిపై చర్య తీసుకున్న అన్న దాఖలాలు లేవు. కనీసం మీరు చెప్పినట్లు, ఎక్కడైతే అవినీతి పరుడని లోకాయుక్త ఫైండింగ్ ఇచ్చిందో , తీర్పు ఇచ్చిందో , దానిని అమలు చేసే విధంగా ఖచ్చితంగా ఈ చట్టంలో మార్పు తేవాలి. అప్పుడు గానీ ఈ చట్టంపై విశ్వసనీయత రాదు. అతడు మీకు అనుకూలంగా వుంటే ఆ ఫైలును మీరు త్రొక్కి పెట్టడం చేస్తున్నారు. లేదు విక్టిమైజ్ చేయాలి అనుకుంటే చర్య తీసుకోవాలన్న భావన సరైనది కాదు.

ప్రతి రోజూ మనం వార్తా పత్రికలను చూస్తున్నాము. ఈ రోజు వార్తా పత్రికను చూసినట్లైతే 27 మంది ఐఏఎస్ అధికారులపై అవినీతి ఆరోపణలు రావడమే కాకుండా ఆధారాలతో కూడిన నివేదిక కూడా వచ్చింది. అలా రావడానికి కారణం ఏమిటని అడుగుతున్నాము? ఇది ఎంత వరకు సముచితం? ప్రజాస్వామ్యానికి విశ్వసనీయత కలిగించడానికి లోకాయుక్త ఏ నిర్ణయం, ఏ తీర్పు ప్రకటిస్తుందో దానిని తు.చ. తప్పకుండా ప్రభుత్వం అమలు చేసే విధంగా చట్టంలో మార్పు తీసుకు రావడం తోబాటు ఈ రాష్ట్ర ప్రతిష్టను ఇనుమడింప జేయడానికి ముఖ్యమంత్రి గారి ప్రతిష్టను పెంచడానికి , ఆయన నీతి నిజాయితీలను చాటి చెప్పడానికి ముఖ్యమంత్రిని లోకాయుక్త పరిధిలోకి తీసుకు వస్తే అందరూ హర్షిస్తారని తెలియజేస్తున్నాను.

శ్రీ పి. కిష్టా రెడ్డి (నారాయణ్‌ఖేడ్):- అధ్యక్షా, లోకాయుక్తకు సంబంధించిన సవరణ బిల్లును తీసుకు రావడం హర్షించ తగిన విషయం . గతంలో కూడా జిల్లా పరిషత్ ఛైర్మన్, పంచాయతీ సమితి అధ్యక్షులకు ఈ సవరణ ఉంది. కానీ ప్రస్తుతం వైస్ ఛైర్మన్‌ను దీనిలో పెట్టారు. అలా పెట్టడం తప్పు కాదు. కానీ జిల్లాపరిషత్ యాక్ట్‌లో ఈ రోజు ఛైర్మన్‌కు ఎటువంటి పవర్స్

లేవు. మరి ఇప్పుడు ఈ వైస్ ఛైర్మన్‌ను పెట్టడం అన్నది ఎందుకు? అలా పెట్టి సభా సమయం వృధా చేయడం తప్ప ఇంకేమీ లేదు. మా మిత్రులు చెప్పినట్లు ముఖ్యమంత్రి గారిని ఈ పరిధిలోకి తేవడం మూలంగా ఈ రోజు ఉన్న ఈ ముఖ్యమంత్రి గారే కాదు, రేపు రాబోయే ముఖ్యమంత్రులకు కూడా వర్తించే విధంగా ఈ చట్టం పరిధిలోకి ముఖ్యమంత్రిని తేవాలి. ఈ రోజు ప్రజలలో పారదర్శకత కావాలంటే To create confidence among the people it is most essential to include the Chief Minister within the purview of this Act.

అదే విధంగా రెవిన్యూ మంత్రి గారికి మరో విషయం చెబుతున్నాను. మా మిత్రులు చెప్పినట్లు డిపిఓ, డిఎస్‌పిలు కూడా సర్పంచ్‌ల మీద యాక్షన్ తీసుకుంటున్నారు. ఈ రోజు సెంట్రల్ గవర్నమెంట్ గానీ, స్టేట్ గవర్నమెంట్ గానీ డైరెక్ట్‌గా గ్రామ పంచాయితీలకు ఫండ్స్ ఇస్తున్నది. అయితే వారి మీద ప్రాపర్ చెక్ లేదు. అధికారులు, సర్పంచ్‌లతో కొల్యూడ్ అవుతున్నారు. గ్రామాలలో ప్రభుత్వం ఇస్తున్న డబ్బును సరిగా ఖర్చు పెట్టినట్లయితే మన గ్రామాలెంతో అభివృద్ధిని సాధించేవి. కానీ అధికారులు, ఆడిటర్స్, పంచాయితీ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ అందరూ సర్పంచ్‌లతో కొల్యూడ్ అయి పనులు జరుగకుండా డబ్బును మాత్రం స్వాహా చేస్తున్నారు. కాబట్టి మండల పరిషత్ అధ్యక్షులను ఈ పరిధిలోకి తేవాలి అనుకుంటున్నారు.

పెద్ద పెద్ద గ్రామ పంచాయిత్‌లకు సంవత్సరానికి లక్షలాది రూపాయలు ఫండ్స్ వస్తున్నాయి. వాటికి లెక్కలు లేవు. కోటి రూపాయలు ఆదాయం ఉన్న గ్రామ పంచాయితీలు కూడా ఉన్నాయి. అయితే దానిపై అక్కడ ప్రాపర్ చెక్ లేదు. సూపర్‌విజన్ లేదు. ఆ విధంగా జరగడం లేదు అంటే To create confidence even among the rural people it is also adivisable to the Government to include the Sarpanches within the purview of this act అని నేను సూచిస్తున్నాను. ఎందుకంటే చాలా డబ్బు ప్రభుత్వం ఇచ్చేది, కేంద్ర ప్రభుత్వం వారి సొంత వనరులు , స్టేట్ గవర్నమెంట్ ఇచ్చే డబ్బు కలుపుకుంటే ఈ రాష్ట్ర బడ్జెట్ కన్నా ఎన్నో రెట్లు రూరల్ ఏరియాలకు పోతున్నది. అటువంటి దాని మీద ప్రాపర్ చెక్ లేదు. అందువల్ల ఆడిటర్స్, పంచాయత్ ఆఫీసర్స్ అందరూ కలసి కుమ్మక్కై డబ్బులు తింటున్నారు. అక్కడ అభివృద్ధి మాత్రం జరగడం లేదు.

కనుక వారికి భయం ఉండాలంటే కనీసం ప్రజా స్వామ్యంలో అవినీతిని కర్బ్ చేయాలన్న ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉంది కాబట్టి, ప్రజాస్వామ్యంలో ప్రజలచేత ఎన్నుకొనబడిన గ్రామ సర్పంచ్‌లు అయినప్పటికీ , వారిపై అభియోగం వస్తే, వారు డబ్బు కాజేసినట్లుగానీ, దుర్వినియోగం చేసినట్లుగానీ తెలిస్తే, ఈ పరిధిలోకి వారిని తీసుకు రావలసి ఉందని తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

శ్రీ పి. అశోక గజపతి రాజు :- అధ్యక్షా, ఈ చర్చలో పాల్గొన్న అందరు గౌరవ సభ్యులకు, ఈ సవరణను ఆమోదించి నందుకుగాను మొదటగా నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కొన్ని విషయాలను వారు ప్రశ్నల రూపంలోనూ, సలహాల రూపంలోనూ సభా దృష్టికి తీసుకు రావడం జరిగింది. రాజ్యాంగంలో ఇది ఒక భాగంగా ఉంటే బాగుంటుందని ఒక సలహా ఇవ్వడం కూడా జరిగింది. At present, it does not have constitutional status and it has got only statutory status. అని ఒకటి సభా దృష్టికి తీసుకు వచ్చారు. This House does not have any power to amend the Constitution and it is in the realm of another House.

SRI K.R. SURESH REDDY: Can we pass a resolution on this?

SRI P. ASHOK GAJAPATHI RAJU: We have not applied our mind to it. When we apply our mind we have to think whether we will pass a resolution or not. He is not disputing what I am saying.

That is one angle of it. Toothless observaton, I do not think it will come into it. In 1993 this act came into existence. All of you know who were Ministers and how much respect they have given to the Chief Minister. I think we should not comment on it. Jeevan Reddy garu is giving a lively face.
సా.5.00

SRI T. JEEVAN REDDY: In 1983 Sri N. T. Rama Rao became Chief Minister. Now, Sri Chandrababu Naidu became Chief Minister. We know how Sri Chandrababu Naidu became Chief Minister.

శ్రీ పి.అశోకగజపతిరాజు: అధ్యక్షా, I am not putting words in anybody's mouth. అయితే సలహా మళ్లీ వచ్చింది. అప్పుడు లోకాయుక్త గురించి చర్చ ఇక్కడ జరిగేటప్పుడు ఈ రాష్ట్రంలో ముఖ్య మంత్రిగారిని దాని పరిధిలోకి తీసుకురావాలని సలహా వచ్చింది. అయితే చాలా రాష్ట్రాలలో లోకాయుక్త వుంది There are political differences about it. To the best of my knowledge none of them has done it.అయితే ఎందుకు ఆ నాడు ముఖ్యమంత్రిగారిని బయట ఉంచారో అది స్టడీ చేయవలసి వుంటుంది. అది విచారించి The Government of the day has to decide the policy and decide whether they should bring the Chief Minister under this act or not. The effort should be that we should stamp out dishonesty and this Government is one with this House. When every one says that dishonesty has to be stamped out there are no two things about it. అయితే ఫాలోఅప్ యాక్షన్ ఒకటి డిస్‌హానెస్టు కేసు వచ్చి దానిని స్టడీ చేస్తే దాని మోడ్ఆఫ్ అప్పర్ హ్యాండ్ గ్రహిస్తూ developing systems did not lend into this type of follow-up action. మన దేశంలో లోపించిన విషయం అందరికి కనిపిస్తావుంది. We will overcome it and if we do it dishonesty will disappear. అయితే మిగతా నైస్ కామెంట్సు అన్నీ ఉన్నాయి I do not comment on them. I thank and I request this House to pass this Bill.

SRI K.R. SURESH REDDY: One mention is that a number of cases are pending before Lokayukta. Last year the cases are how many? We want to strengthen the institution. How well the institution is functioning and how to develop the institution. We should ensure that Lokayukta is equipped with sufficient staf and if the departments are not co-operating what steps have to be taken. The sanctity of the Lokayukta has to be kept up.

SRI P. ASHOK GAJAPATHI RAJU: అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగారు The number of complaints pending with the Lokayukta as on 31.6.2002 are 710.

SRI K.R. SURESH REDDY: 700 is sizeable number. The Lokayukta is having certain problems to dispose off the cases. For speedy disposal of these cases steps need to be taken and some kind of co-operation from the Government has to be given. A year ago when the amendment bill came the Hon'ble Revenue Minister assured us that they would definitely examine to bring the Office of the Chief Minister under the purview of Lokayukta. During the last one year did they do any exercise to bring the Chief Minister under Lokayukta? Can you take up that exercise? To make it constitutionaln we are not competent. Can we pass a resolution? Let us see that the Andhra Pradesh Legislative Assembly is serious about curbing corruption. Passing resolution is nothing new in this House.

శ్రీ టి.జీవన్‌రెడ్డి: అధ్యక్షా, 1983లో ఈ చట్టాన్ని రూపొందించినప్పుడు ముఖ్యమంత్రిగారిని చట్ట పరిధిలోకి తీసుకోలేని మాట వాస్తవం . కాని మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మనం చట్టానికి ఎన్నో మార్పులు తీసుకొని వచ్చాము. కేంద్రంలో లోక్‌పాల్ చట్టాన్ని రూపొందించుకొని స్వయంగా ప్రధానమంత్రి పదవిని ఈ చట్ట పరిధిలోకి తీసుకోవడం జరిగింది. ముఖ్యమంత్రి పదవి ప్రధానమంత్రి పదవి కంటే మించిన పదవి కాదు. ప్రతి నిత్యం పత్రికల్లో ఆరోపణలు చూస్తావున్నాము. ఏలేరు స్కామ్, కాకినాడపోర్టు స్కామ్, పవర్ స్కామ్ ఇలా పత్రిక తీస్తే రోజు స్కామ్ తప్ప ఇంకొకటి కనపడదు. ఇవి అన్నీ వెలుగులోకి రావాలంటే ముఖ్యమంత్రిగారి పదవిని ఈ లోకాయుక్త విచారణ పరిధిలోకి తీసుకొస్తే ఈ ఆరోపణలు వెలుగులోకి

వచ్చే అవకాశం వుంది కదా? ఆంధ్రప్రదేశ్‌యొక్క ప్రతిష్టను ఇనుమడింపచేయడానికి ముఖ్యమంత్రిగారి పదవిని ఈ చట్ట పరిధిలోకి తీసుకురావలని కోరుతున్నాము. ఇది మంచి సూచనచేస్తే అశోకగజపతిరాజుగారు ఆషామాషిగా తీసివేస్తే వారికి ముఖ్యమంత్రిగారి పట్ల ఎందుకు కోపమో నాకు తెలియదు. Do you not want the Chief Minister to come under the purview of Lokayukta? Sri P. Ashok Gajapathi Raju comes under the purview of Lokayukta. ఏమైనా ఆరోపణవచ్చినట్లయితే ఆరోపణలు వాస్తవమా కాదా రుజువు చేసుకోడానికి వారికి అవకాశం వుంది. కాని ముఖ్యమంత్రిగారి పైన ఆరోపణలు వచ్చినట్లయితే వాస్తవమా? కాదా? అని రుజువు చేసుకోడానికి అవకాశం పోతుంది. మీకు ఎందుకండీ ఈ పక్షపాతం అని చెబుతున్నాను. ముఖ్యమంత్రి పదవిని ఈ చట్ట పరిధిలోకి తీసుకొచ్చి వారియొక్క నిజాయితీని నిరూపించుకోడానికి అవకాశాన్ని కల్పించాలని చెబుతూ This act has become recommendatory one.ఇప్పుడు లోకాయుక్త ఒక నిర్ణయానికి వచ్చి తీర్పు చెప్పిన తరువాత ఆ తీర్పును తూచ తప్పకుండా అమలు చేయాలని ఆంక్షలు ఈచట్టానికి లేదు Again, it is the discretion of the Government whether to implement the orders of the Lokayukta or not. ఆ విధంగా కాకుండా లోకాయుక్త తీర్పు ఇస్తే ఆ తీర్పును తూచ తప్పకుండా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయించే విధంగా చట్టం లోపల మార్పు తీసుకొనివస్తే ఈ చట్టానికి విలువవుంటుంది. Let him answer. These are valid suggestions.

CHAIRMAN: That is not the subject here. It is a separate subject. It has to be discussed separately. You bring either a resolution or motion and discuss.

SRI P. ASHOK GAJAPATHI RAJU: What the Hon'ble Members have suggested is a little beyond the scope of this debate. ఏవో కారణాలు వుంటాయి I do not know why the Office of the Chief Minister is not brought in. ఆంధ్రప్రదేశ్‌లో చట్టాన్ని తీసుకొనివచ్చిన తరువాత మనకు చాలా మంది ముఖ్యమంత్రులు మారారు. దాంట్లో ఇద్దరు తెలుగుదేశం పార్టీకి సంబంధించిన ముఖ్యమంత్రులు ఉన్నారు. Why is it that most States including the 14 States which are ruled by the Congress Party have not brought their Chief Ministers under the purview of Lokayukta? I do not know. So, what is the difference? We have to know.
సా.5.10

మెజారిటి అంతా కాంగ్రెస్ ముఖ్యమంత్రులే. వారు ఎందుకు తీసుకురాలేదు? Why so, what is it? Suresh Reddy garu talked about passing a resolution. Now what are we passing, why are we passing అనే విషయంలో మనకు స్పష్టీకరణ లేకపోతే మాటలు ఇలాగే ఉంటాయి. Here and now or yes or no అని వెంటనే క్వశ్చన్‌కు ఆన్సర్ చేయలేము. Dishonesty is not that simple. While everybody agree that dishonesty has to be stamped out, we have to develop systems in that line. It is not a simple problem. I don't at least believe that it is a simple problem. Anyway, since the House is in totality supportive of this Bill, while thanking the House, I request that the Bill may be passed.

శ్రీ టి. జీవన్‌రెడ్డి: అధ్యక్షా, ఇంప్లిమెంటేషన్ పార్ట్.

ఛైర్మన్: లోకాయుక్త జడ్జిమెంట్ ఏదైనా పాస్ చేస్తే అది ఇంప్లిమెంట్ చేయాలి. అది సపరేట్ సబ్జక్ట్. Minister garu, do you want to add anything to it?

SRI P. ASHOK GAJAPATHI RAJU: Sir, if there are any suggestions, we have taken them very seriously.

CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Lokayukta and Upalokayukta (Second Amendment) Bill, 2002 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

**Clauses**

CHAIRMAN: I shall now put the Clauses to vote. There are no amendments to clauses 2 and 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clauses 2 and 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 and 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Sir, I beg to move:

"That the Andhra Pradesh Lokayukta and Upalokayukta (Second Amendment) Bill, 2002 be passed."

CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Lokayukta and Upalokayukta (Second Amendment) Bill, 2002 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

## చట్టబద్ద తీర్మానము

## 1) ఆంధ్రప్రదేశ్ గ్రామీణ విద్యుచ్ఛక్తి సహకార సంఘాల (తాత్కాలిక నబంధనల)(సవరణ) బిల్లు (ఎ.పి.ఆర్డినెన్సు నెం .3/2002)ను నిరాకరిస్తూ

SRI N.RAGHUVEERA REDDY: Sir, I beg to move:

"That this House disapproves the Andhra Pradesh Rural Electric Cooperative Societies (Temporary Provisions) (Amendment) Ordinance, 2002 (A.P.Ordinance No.3 of 2002) promulgated by the Governor on 22nd May, 2002."

CHAIRMAN: Statutory resolution moved. The Minister for Cooperation will now move a motion for taking into consideration the A.P. Rural Electric Cooperative Societies (Temporary Provisions) (Amendment) Bill, 2002.

## ప్రభుత్వ బిల్లు

## 2) 2002, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ విద్యుచ్ఛక్తి సహకార సంఘాల (తాత్కాలిక నిబంధనలు) (సవరణ)బిల్లు (ఎల్.ఎ.బిల్లు 13/2002)

SRI CHIKKALA RAMACHANDRA RAO, : Sir, with your permission, I beg to move:

"That the Andhra Pradesh Rural Electric Cooperative Societies (Temporary Provisions) (Amendment) Bill, 2002 be taken into consideration."

CHAIRMAN: Motion moved. Discussion on consideration of the Bill.

శ్రీ చిక్కాల రామచంద్రరావు: అధ్యక్షా, రాష్ట్రంలో 9 ఆంధ్రప్రదేశ్ గ్రామీణ విద్యుచ్ఛక్తి సహకార సంఘములు పనిచేస్తున్నాయి. ఎ.పి. ట్రాన్స్‌కోనుండి విద్యుత్ కొనుగోలు చేసి గ్రామీణ ప్రాంతాల్లో సరఫరాచేయటానికి ఈ సంస్థలు ఏర్పడ్డాయి. ఈ సంస్థలు 1976 నుండి ఇవి కమిటీల ఆధ్వర్యంలో నడుపబడుతున్నాయి. ప్రభుత్వం విద్యుచ్ఛక్తి రంగంలో పునర్వ్యవస్థీకరణను చేపట్టి ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి సంస్కరణల చట్టము 1998లో అమలులోనికి తెచ్చింది. విద్యుచ్ఛక్తి సంస్కరణల ప్రక్రియ జరుగుతున్నది. 1964 కోఆపరేటివ్ యాక్ట్ ప్రకారం వీటి కాలపరిమితి 3 సంవత్సరాలు మాత్రమే ఉన్నది. ఈ మూడు సంవత్సరాల కాలపరిమితిని పొడిగించటానికి 1998వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ విద్యుచ్ఛక్తి సహకార సంఘాల చట్టం చేయటం జరిగింది. మార్చి 2002 సంవత్సరంవరకు ఇది పొడిగించటం జరిగింది. విద్యుచ్ఛక్తి రంగంలో ఇంకా సంస్కరణలు పూర్తికానందున, ఇంకా కొంత సమయం కావలసి ఉన్నందున సంస్కరణలు పూర్తి అయిన తరువాతనే ఎన్నికలు నిర్వహించటం వాంఛనీయమని భావించాము. అందుకొరకై ఆ సమయంలో శాసనసభ సమావేశంలో లేనందున ఆర్డినెన్స్‌ను తీసుకువచ్చాము. మార్చి 31, 2004 తేదీవరకు కాలవ్యవధిని పొడిగించటానికి వీలుగా జారీ అయిన ఆర్డినెన్స్ స్థానంలో ఈ బిల్లును ప్రవేశపెట్టాము. గౌరవసభ్యులందరూ ఈ బిల్లును ఏకగ్రీవంగా పాస్‌చేయాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్(ఇందుర్తి): ఇది కన్పించినంత సింపుల్ ఎక్స్‌టెన్షన్ కాదనిపిస్తోంది. These cooperative societies are governed by Cooperative laws and not by the Indian Electricity Act. బిల్లు salient featuresలో దీనికి ఎలక్ట్రిసిటి రిఫామ్స్‌తో సంబంధం కలిపారు. దీనికి మరియు ఇండియన్ ఎలక్ట్రిసిటి యాక్ట్‌కుగాని, ఎ.పి. ఎలక్ట్రిసిటి యాక్ట్‌కుగాని సంబంధం ఉండకూడదు. రూరల్ ఎలక్ట్రిసిటి సప్లై కొరకు ఎలక్ట్రిసిటి బోర్డునుండి విద్యుత్ కొనుగోలు చేసి అక్కడ ఉన్న రైతులకు వారి జ్యూరిస్‌డిక్షన్ ప్రకారం అమ్ముకోవటం చేస్తున్నారు. విద్యుత్‌రంగంలో సంస్కరణలు జరుగుతున్నాయి కాబట్టి ఎక్స్‌టెన్షన్ తీసుకోవాలనుకోవటం సబబు కాదు. 1976 నుండి ఈ సొసైటీలకు ఎలక్షన్స్ జరగటంలేదు. The very concept of the Cooperative Societies, "Each for all, all for each", is defeated. Mostly, funding also comes from the Rural Electrification Corporation (REC), Government of India. అమెరికన్ సొసైటి ఫండింగ్ కూడా ఉంది. ఫండింగ్ ప్రాబ్లమ్ లేదు, ముఖ్యంగా ప్రభుత్వానికి కమిట్‌మెంట్ లేదు. మంత్రివర్యులు చెప్పిందేమంటే పేరా.2లో it shall be deemed to have come into force with effect from the 1st November, 1976. 1976 నుండి ఈ రోజువరకు 6 ప్రభుత్వాలు మారాయి, ఇక్కడ రాజకీయ ప్రభుత్వాలు మారాయి. అటువంటి 6 ప్రభుత్వాలు చేసిన కార్యక్రమాలు డీమ్డ్ ప్రొవిజన్‌లో తీసుకునే

అధికారం వీరికి ఉందా? ఇండియన్ లిమిటేషన్ యాక్ట్ ప్రకారం వెనుక, ముందు చేయటానికి వీలులేదు. 1976నుండి చేయటానికి ఏమి అవసరం వచ్చింది? ఇదేమైనా క్లరికల్ మిస్టేకా? 1976 నవంబర్ 1 నుండి తీసుకోమని ఉన్న విషయాన్ని మంత్రిగారు చూడలేదా? పవర్ సెక్టార్ రిఫామ్స్‌గురించి చెబుతున్నారు. We never supported the power sector reforms. రిఫామ్స్ అంటే టారిఫ్ పెంచటం కాదు, ధరలు పెంచటం కాదు, రైతుల మీద బరువు మోపటం కాదు. అటువంటి రిఫామ్స్ సరైనవి కావు. ఎ.పి. ట్రాన్స్‌కో, జెన్‌కో, డిస్ట్రిబ్యూషన్ కంపెనీస్ వచ్చాయి. రేపటి కాలంలో దీనిని కాంట్రాక్టర్స్‌కు ఇచ్చే అవకాశం ఉన్నదేమో? ఎలక్ట్రిసిటి ఎరియర్స్ వసూలు కావటం లేదు. ఇవేవి కోఆపరేటివ్ మంత్రిగారి పర్వ్యూలో లేవు. వీరి పర్వ్యూలో లేనిదానికి దీనితో ముడిపెట్టటం సబబు కాదు. ఎలక్ట్రిసిటి రిఫామ్స్ వరస్ట్‌గా తయారై ఇబ్బడిముబ్బడిగా భారం మోపుతున్నారు. ఎక్స్‌టెన్షన్‌కు, దీనికి సంబంధం లేదు. మావద్ద ముల్కనూరు సొసైటి బాగా పనిచేస్తున్నది. కొన్ని సొసైటీలు విత్తనాలు, కొన్ని సొసైటీలు ఫెర్టిలైజర్స్, మరికొన్ని సొసైటీలు రైతులకు కావలసిన పరికరాలు సరఫరా చేస్తూంటారు. ఎ.పి. ట్రాన్స్‌కో, జెన్‌కో, పాత ఎ.పి.ఎస్.ఇ.బి., భవిష్యత్తులో మరెవరైనా ప్రైవేటు కాంట్రాక్టర్‌కు దీనిని ఇచ్చినా ఆ రిఫామ్స్‌కు, దీనికి ఏవిధంగా సంబంధం వస్తుందో నాకు అర్థంకావటంలేదు. You should have your own reasons for the extension. మీరు పర్సన్-ఇన్‌ఛార్జ్‌లను అపాయింట్ చేస్తామన్నారు. వందలు, వేలాదిమంది సభ్యులు ఉన్నచోట నాన్-అఫిషియల్‌ను పర్సన్-ఇన్‌ఛార్జ్‌గా అపాయింట్ చేయటంలేదు. శ్రీకాకుళంవాడిని తెలంగాణాలో, తెలం గాణావాడిని కోస్టల్ ఆంధ్రలో పెట్టినట్లయితే ఆ పర్సన్-ఇన్‌ఛార్జ్ ఏవిధంగా శ్రద్ధ వహించగలడు? ఎట్లా పనిచేయగలడు? కోఆపరేటివ్ సిస్టమ్‌యొక్క మోటివ్ each for all, all for each అనేది దెబ్బతింటుందనుకుంటున్నాను. 1976నుండి రిట్రాస్పెక్టివ్‌గా ఎట్లా వస్తుందో క్లియర్‌గా చెప్పాలి. Government does not want to have elected body. You are going to incur lot of expenditure by holding the elections. To avoid that expenditure you don't want to face the elections now and the results also may be adverse to you. That is why you want to avoid the elections. We can understand it. You are taking shelter under the Electricity Reforms Act or Power Tariff Reforms Act. That is not correct. The retrospective effect is also not correct. Please clarify these two points.
సా.5.20

డా.ఎమ్.ఎస్.పార్థసారధిః అధ్యక్షా, పర్సన్ ఇన్‌ఛార్జీల నియామకాన్ని ర్యాటిఫై చేయడానికి ఈ చట్టం తీసుకురావడం అవసరమని చెప్పారు. రిఫార్మ్స్ తీసుకువచ్చిన తరువాత వాటికి ఎలక్షన్స్ జరుపుతామని చెప్పారు. బ హుశా ఇది అంత త్వరగా జరిగేది కాదు. ఎందుకంటే రిఫార్మ్స్ అనేవి ఒకనాటితోనో, ఒక ప్రభుత్వంతోనో అయిపోయేది కాదు. అది కంటిన్యువస్ ప్రాసెస్.ఈ పర్సన్ ఇన్‌చార్జీలుగా అధికారులను నియమించడం వల్ల అనీతి ఎక్కువగా జరుగుతుంది. అందుకు ప్రత్యక్ష ఉదాహరణ మా కదిరి ఈస్ట్ అండ్ వెస్ట్ రెస్కోలేనని చెప్పవచ్చు. అక్కడ జరుగుతున్న అవినీతి గురించి చెప్పాలంటే చాలా వుంది. కేవలం రెండు పైసల చొప్పున విద్యుత్తును వారు కొనుగోలు చేసి జీతాలు చెల్లించి డెవలప్ చేయండని వాళ్లకు అప్పగిస్తే ఆ రెండు పైసల చొప్పున కూడా చెల్లించకపోవడం వల్ల ఈనాడు కోట్లాది రూపాయల బకాయిలు పేరుకుపోయినా ఎవరూ చేయగలిగింది ఏమీ లేదు. లోవోల్టేజి వల్ల మెటార్లు కాలిపోతున్నాయి, అడిషనల్ ట్రాన్స్‌ఫార్మర్లను మార్చమని రైతాంగం విజ్ఞప్తి చేస్తున్నా మీరే మార్చుకోండని చెప్పి ఏమాత్రం పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండడం వల్లరైతాంగం ఎన్నో ఇబ్బందులనెదుర్కొంటున్నారు. రిటైర్‌మెంటుకు చేరువలోనున్న అధికారులు ఈ రెస్కోలలో పనిచేయడానికి ముందుకొస్తున్నారంటే కారణం అక్కడ తమ ఇష్టమొచ్చినవిధంగా అవినీతి కార్యక్రమాలు చేయవచ్చునని. తీరా అవి బయటికి వచ్చేనాటికి తాము రిటైర్ అవుతాము కాబట్టి రిటైరయిన తరువాత తమను ఏమీ చేయలేరన్నధీమాతో మాగ్జిమమ్ అవినీతి చేస్తున్నారు. లక్ష రూపాయలు ఖర్చు పెట్టాలంటే రూల్స్ వర్తించడం లేనందున కేవలం 30 వేలకంటే ఎక్కువ ఖర్చు చేయడానికి వీలు లేదు కాబట్టి దానిని నాలుగు భాగాలుగా చేసి ఖర్చు పెడుతున్నారు. అదేవిధంగా పది రూపాయలు ఖర్చయ్యే పనికి రెండు వందల రూపాయలు ఖర్చు పెట్టినా అడిగేనాథుడు లేరన్న ధీమాతో వాళ్లిష్టమొచ్చిన విధంగా అవినీతి , అక్రమాలు చేస్తూన్నారు. అదే ఎన్నికైన వాళ్లుంటే కనీసం వాళ్లకు ఓటు వేసిన వారు అడుగుతారన్న భయంతోనైనా తమ విధులు సక్రమంగా నిర్వర్తించడానికి అవకాశముంటుంది. ఎన్నికైన వాళ్ల అవినీతి కేవలం

పది పైసలుంటే అధికారుల అవినీతి 90 పైసలుంటుంది.ఒకప్పుడుసహకార రంగంలో మా కదిరిరెస్కోలు రావడం అదృష్టంగా భావించడం జరిగింది. వాటిని బాగా డెవలప్ చేయవచ్చునని అనుకున్న వారు ఇప్పుడు వాటిని ట్రాన్స్కో వారికే అప్పగించడానికి సిద్ధమయ్యారంటే ఈ పర్సన్ ఇన్‌చార్జ్‌ల వల్ల జరుగుతున్న అవినీతి ఏమాత్రం వుందో అర్థం చేసుకోవచ్చు.ఈ విద్యుత్ సహకార సంఘాలు రావడం అదృష్టంగా భావించిన ప్రజానీకం ఇప్పుడు వాటిని ట్రాన్స్కోకు అప్పగించడానికి సిద్ధమయ్యారంటే దానికి కారణం 1976 నుండి వాటికి ఎన్నికలు జరపకుండా పర్సన్ ఇన్‌చార్జ్‌ల పాలనలో కొనసాగించడమేనని చెప్పవచ్చు. ఇన్నేళ్లుగా రెస్కోలలో జరుగుతున్న అవినీతి గురించి ఎన్నోసార్లు ఇదే సభలో ఫిర్యాదు చేసినా వాటిని బుట్టదాఖలు చేశారు తప్పితే యాక్షన్ తీసుకున్న పాపాన పోలేదు. ఇన్నేళ్లుగా వాటికి ఎన్నికలు జరపకుండా వుండడమంటే సహకార వ్యవస్థ మూలతత్వాన్ని, మూల సిద్ధాంతాన్ని మనం నిర్లక్ష్యం చేయడమే అవుతుంది. కాబట్టి ఇప్పటికైనా ఈ పర్సన్ ఇన్‌చార్జ్‌లవ్యవస్థనురద్దు చేసి వెంటనే వాటికి ఎన్నికలను జరిపించవలసిన అవసరముంది. ఈనాడు ప్రభుత్వం వెలుగు లాంటి కొన్ని ముఖ్యమైన కార్యక్రమాలను ప్రభుత్వ అధికారుల ద్వారా నిర్వహించకుండా ఏన్జీవోల ద్వారా నిర్వహించడానికిసిద్ధమైందంటే దాని అర్థం ఏమిటి? ఇలాంటి కార్యక్రమాలను ప్రభుత్వ అధికారుల ద్వారా అమలు జరిపితే వాటిలో అవినీతి చోటు చేసుకుంటుందన్న భయంతోటే.కాబట్టి ఈ పర్సన్ ఇన్‌చార్జ్‌ల వ్యవస్థకు ఇకనైనా ఫుల్‌స్టాప్ పెట్టి వెంటనే ఎన్నికలు జరపాలని, ఈ అమెండ్‌మెంట్‌ను ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, ఈ అమెండ్‌మెంటుకు సంబంధించినంత వరకు విద్యుత్ రంగంలో సంస్కరణలు ప్రవేశపెడుతున్నాము కాబట్టి అవి పూర్తయ్యేంతవరకు విద్యుత్ సహకార సంఘాలకు ఎన్నికలు జరపకుండా పర్సన్ ఇన్‌చార్జ్‌ల వ్యవస్థ కొనసాగింపు కోసం ఈ అమెండ్‌మెంట్ తెస్తున్నామంటున్నారు. సంస్కరణలకు దీనికి ఏమిటి సంబంధం? బయటి వారు ఎవరైనా చెప్పగలరు దానికీ దీనికీ సంబంధం లేదని. మేము చెబితే రాజకీయాలు అంటారు. గ్రామీణ విద్యుత్ సహకార సంఘాలు అని కాకుండా పర్సన్ ఇన్‌చార్జ్‌ల సహకార సంఘాలు అని పెట్టండి. ఎందుకంటే వాళ్లకు రెహాబిలిటేషన్ కల్పించడం కోసం ఇది తీసుకొస్తున్నారు. మేము కాదన్నా మీరు ఆగుతారా? ఈనాడు మనకు వున్నవి రెండే రంగాలు. అయితే ప్రభుత్వ రంగం లేకపోతే ప్రయివేట్ రంగం. ఇవి రెండూ కాకుండా పరస్పరసహకారం కోసం ఉండేదే కోఆపరేటివ్ సెక్టార్. ఆ ఆకోఆపరేటివ్ పర్పస్‌నే మింగేసేవిధంగా ఈనాడు ప్రభుత్వం వ్యవహరిస్తున్నది. ఇది కూడా దాని స్ఫూర్తిని, ఉనికిని దెబ్బతీయడమే తప్ప మరొకటి కాదు. అన్నింటినీపర్సన్ ఇన్‌చార్జ్‌లకు ఇవ్వాలనుకుంటున్నారు. ఆ వ్యవస్థను లీగలైజ్ చేయడం కోసం, ఒక లీగాలిటీ కోసం మాత్రమే ఇది వుంది. గతంలో స్థానిక సంస్థల అధికారాలనన్నింటినీ గుంజుకున్నారు. అక్కర లేని నీళ్ల సంఘాలకు, గుడి సంఘాలకు, బడి సంఘాలకు ఎన్నికలు జరుపుతున్నారు తప్ప ఇలాంటి ముఖ్యమైన వాటిని ఎన్నికలు జరపకుండా అధికారులతో నెట్టుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. ఇది మంచిది కాదు. ఈవిధంగా చేయడం వల్ల **entire purpose of the particular Society's Act will be defeated.** కాబట్టి దీనిని ఉపసంహరించుకోండి.

శ్రీ ఆర్.పాపారావు: అధ్యక్షా, సిరిసిల్ల కోఆపరేటివ్ ఎలక్ట్రికల్ సప్లై సొసైటీ 1969లో అమెరికన్ ఎయిడ్‌తో ప్రారంభించడం జరిగింది. 1970 నుండి 1981 వరకు 11 సంవత్సరాల పాటు దానికి జిల్లా కలెక్టర్ చైర్‌పర్సన్‌గా వున్నారు. తరువాత 1978 నుండి 1985 వరకు మధ్యలో ఆరు నెలల పాటు పర్సన్ ఇన్‌చార్జ్‌లను నియమించడం జరిగింది. 1985లో మరియు 1988లో ఎన్నికలు జరిగాయి. 1990 నుండి 2001 వరకు గల మధ్య కాలంలో మళ్లీ జిల్లా కలెక్టర్ చైర్‌పర్సన్‌గా వున్నారు. ఈసొసైటీ స్థాపించిన 33 సంవత్సరాల కాలంలో దాదాపు21 సంవత్సరాలు కలెక్టర్‌ను చైర్‌పర్సన్‌గా వేయడం జరిగింది. ఆ కాలంలో ఎమ్.డీ.లుగా అధికారులను నియమించడం జరిగింది. వారి ఈ అధికారుల హయాములో ఎంతో అవినీతి జరుగుతూ వచ్చింది.
సా 5.30

దాని గురించి ఎంక్వైరీ వేయమని ముఖ్యమంత్రిగారిని, మంత్రిగారిని కోరడం జరిగింది. భారతదేశంలోనే, కోఆపరేటివ్ సెక్టారులోనే ఈసొసైటీ మంచి సొసైటీ. ఉన్నతమైన సొసైటీగా, పేరు ప్రఖ్యాతులతో లాభసాటిగా నడుస్తోంది ఈ సొసైటీ. గతంలో

రెండు సార్లు బిల్స్ మూవస్ చేసినపుడు ట్రాన్స్‌కో లో విలీనం చేయకుండా ఈ సొసైటీ ఉనికిని కాపాడాలని కోరడం జరిగింది. ఎందుకంటే ఈసొసైటీలో 1.5 లక్షల కనెక్షన్స్ గల రైతులున్నారు. దరఖాస్తు చేసుకున్న వారం రోజుల లోపల కనెక్షన్స్ పొందే అవకాశం వుంది. అటువంటి దాన్ని ఈరోజు ట్రాన్స్‌కో లో విలీనం చేస్తే అనేక ఇబ్బందులకు గురి కావలసి వుంటుందని చెబితే, దీనిపై హైకోర్టు జోక్యం చేసుకుని త్వరగా ఈ సొసైటీకి ఎన్నికలు జరపాలని డైరెక్షన్స్ ఇవ్వడం జరిగింది. ప్రజాస్వామ్యంలో నమ్మకం వున్న ఈ ప్రభుత్వం సొసైటీలకు ఎన్నికలు జరపకుండా పర్సన్ ఇన్‌ఛార్జ్‌ల సమయాన్ని 2004 వరకు పొడిగించడం ఎంతవరకు సమంజసమని అడుగుతున్నాను. ఇంతకుముందు పార్థసారథిగారు, నోముల నరసింహయ్యగారు ఏదైతే మాట్లాడారో అది వాస్తవం . స్కూల్ కమిటీలకు, విఎస్ఎస్‌లకు మొదలైన వాటికి మీరు ఎన్నికలు జరుపుతున్నారు గాని ఎంతో ప్రధానమైన, పేరు ప్రఖ్యాతులతో లాభసాటిగా నడిచే సొసైటీలకు అఫీషియల్స్‌ను పెట్టి వాటిని ఎందుకు కొరగాకుండా చేయడం జరుగుతోంది. ఇప్పటికైనా సరే, ఎన్నికలు పెట్టి పారదర్శకంగా వ్యవహరించే వ్యవస్థను ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కరీంనగర్ జిల్లాలో దాదాపు లక్ష పై చిలుకు సభ్యులుంటే సిరిసిల్ల సొసైటీకి వెంటనే ఎన్నికలు జరిపితే అది ఇంకా మంచిగా నడుస్తుంది. 2004 వరకు ఈ పర్సన్ ఇన్‌ఛార్జ్‌ల కాలాన్ని పొడిగించకుండా, హైకోర్టు ఆదేశాల మేరకు వెంటనే ఈ సిరిసిల్ల సొసైటీతోబాటు ఇతర సొసైటీలకు ఎన్నికలు జరపడానికి చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ గద్దె బాబూరావు(చీపురుపల్లి)ః అధ్యక్షా, రాష్ట్రంలో ఈ గ్రామీణ విద్యుత్ సహకార సంఘాలు 9 వున్నాయి. ఇవి చీపురుపల్లి, కసింకోట, ఆత్మకూరు, రాయచోటి, కదిరి ఈస్ట్ అండ్ వెస్ట్, సిరిసిల్ల, కుప్పం మరియు జోగిపేటలలో వున్నాయి. వెనుకబడిన ప్రాంతాలు ఎక్కడైతే వున్నాయో వాటిని అభివృద్ధి చేయడానికే వీటిని ఏర్పాటు చేయడంలో ముఖ్యోద్దేశ్యం . ఎక్కడైతే ఈ రెస్కోలున్నాయో ఆ పరిధిలో ఒక హెచ్.పి నుంచి 75 హెచ్‌పి వరకు ఎవరు ఏ రకమైన కనెక్షన్ అడిగినా, 24 గంటలు తిరగకుండా ఫీజిబిలిటీ ఇచ్చి, వారం రోజుల లోపల కనెక్షన్ ఇవ్వాలి. దీనికి రీస్ట్రిక్షన్స్ లేవు. వ్యవసాయం, ఇళ్లు, షాప్స్, పరిశ్రమ దేనికైనా సరే రీస్ట్రిక్షన్ లేకుండా ఆ ప్రాంతంలో కనెక్షన్ ఇవ్వాలి. అభివృద్ధి కొరకు ఒక ముఖ్యమైన ఉద్దేశ్యం ఇది. ఇంకొకటి ఏమంటే ఈ రెస్కోల పరిధిలో ఎన్ని మండలాలు అయితే వున్నాయో అన్ని మండలాలలో అయిదు సంవత్సరాల కాల పరిమితిలో నూటికి నూరు శాతం గ్రామాలు, హ్యామ్లెట్స్‌ను కలుపుకుని, కొండలపైన, హిల్ ఏరియాలలో ఎలక్ట్రిఫికేషన్ చేయాలన్నది మరొక ఉద్దేశ్యం . గౌరవ సభ్యులు చెప్పినట్లుగా, ఈ సొసైటీ ఎలక్ట్రిసిటీ బోర్డు నుంచి ఒకటి, రెండు పైసలకు కరెంటును కొనుగోలు చేసి, బోర్డు ఏప్రకారమైనతే బిల్లింగ్ చేస్తుందో అదే ప్రకారం బిల్లింగ్ చేస్తూ, వచ్చే లాభాలతో సొసైటీ ఉద్యోగుల జీతభత్యాలు చెల్లిస్తూ, జీపులు ఇతర పరికరాలు కొనుక్కుంటూ సొసైటీని అభివృద్ధి చేయాలి. అలా చేస్తూ లాభాలలో నడుస్తున్న సొసైటీలు మొదటి నుంచీ కూడా వున్నాయి, అదే విధంగా నష్టాలలో నడుస్తున్నవి కూడా వున్నాయి. కుప్పం, కసింకోట, చీపురుపల్లి సొసైటీలను తీసుకుంటే ఈరోజు రాష్ట్రంలో చాలా లాభాలతో అవి నడుస్తున్నాయి. మరొక విషయం ఏమంటే కుటీర జ్యోతి క్రింద అయిదు రూపాయలకే ఎలక్ట్రిసిటీ వైరింగ్‌ను వాళ్లే వచ్చి ఫిక్స్ చేసి, ఒక బల్బును కూడా ఫ్రీ గా ఇస్తూ కనెక్షన్ ఇస్తారు. ఇదే విధంగా గ్రామీణ వెలుగు, ఇంటింటా దీపం మొదలైనవి డెవలప్‌మెంటులో ముందున్నాయి.

ఇకో ఎన్నికల విషయానికి వస్తే, కొన్ని సొసైటీలకు ఎన్నికలు జరిగాయి. ఎన్నికలు జరగనపుడు ప్రభుత్వం పర్సన్ ఇన్‌ఛార్జ్‌ను నామినేట్ చేయనపుడు దీనికి కలెక్టర్ ఛైర్ పర్సన్‌గా వుంటారు, మరొకరిని వేయడానికి వీలు లేదు. విద్యుత్ రంగంలో సంస్కరణలు వచ్చాయి. అసలు విషయమేమంటే, ఈ సంస్కరణలలో గ్రామీణ విద్యుత్ సహకార సంఘాలను విలీనం చేస్తారా? లేక ఇలాగే కొనసాగిస్తారా? అన్నది ఇదమిద్ధంగా తేలలేదు. గ్రామీణ విద్యుత్ సహకార సంఘాలను కంటిన్యూ చేస్తామంటే ఎన్నికలు పెట్టవచ్చు. సంస్కరణలలో ఈవిషయం ఇంకా తేలలేదు కాబట్టి ఇప్పుడు వాటికి ఎన్నికలు పెడితే ఇబ్బందులు ఎదురవుతాయి. ఏరకమైన మీటరైనా కానివ్వండి, షాప్, ఇళ్లు, అగ్రికల్చర్,పరిశ్రమ మొదలైన వాటికి సంబంధించిన మీటర్లయినా, మీటరు వున్న వాళ్లందరూ కూడా సంబంధిత సొసైటీలో ఓటర్లుగా వుంటారు. వాళ్లందరూ ఓట్లు వేసి అధ్యక్షుణ్ణి, డైరెక్టర్లను ఎన్నుకోవాలి. ఎన్నికల్లో గెలిచిన వాళ్లు – మేము ప్రజాస్వామ్యబద్దంగా ఎన్నికయ్యాం, మాకు ఇంకా ఐదేళ్ల కాల పరిమితి

వుంది, ఇప్పుడు మీరు విలీనం చేస్తామంటే కుదరని చెప్పి కోర్టుకు వెళతారనే ఉద్దేశ్యంతో ఈరోజు ఈ చట్టాన్ని తీసుకరావడం జరిగింది. అంతే తప్ప దీంట్లో ఎటువంటి దురుద్దేశ్యం లేదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

నరసింహయ్యగారూ, చెప్పేది వినండి. నేను కూడా రెండు సార్లు ఎన్నికై రెస్కోకు ఛైర్మన్‌గా చేశాను. అందులో వుండే సాధకబాధకాలు నాకు బాగా తెలుసు. చీపురుపల్లి సొసైటి ప్రతి నెలా రూ. 18 లక్షల లాభాలతో నడుస్తోంది. రూ. 5కోట్ల ఫిక్స్‌డ్ డిపాజిట్లున్నాయి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః అధ్యక్షా, బాబూరావుగారు చీపురుపల్లి సొసైటీకి ఛైర్మన్‌గా వుండి లాభాలలో నడిపించామని చెబుతున్నారు, అందుకు ప్రజల తరపున, ఎలక్ట్రిసిటీ బోర్డు తరపున నేను వారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఎలక్ట్రిసిటీ బోర్డు వాళ్లు రెస్కోలను తీసుకుంటామని ఎక్కడైనా చెప్పారా? ఎవరు చెప్పలేదు కదా. ఎక్కడైనా కాగితం వ్రాసుకున్నారా? ఎక్కడైనా చర్చలు జరిగాయా? నేను ఎలక్ట్రిసిటీ కమిటీలో వున్నపుడు దాన్ని తీసుకోమంటే తీసుకోలేదు. ఐదు పైసలకు వీళ్లు అమ్ముతుంటారు, వాళ్లేమో మూడు రూపాయలకు అమ్ముతుంటారు. వచ్చే లాభం ఎక్కడికి పోతోందో తెలియదు. తీసుకోమంటే మాకొద్దు, మాకొద్దని ఎలక్ట్రిసిటీ బోర్డు వాళ్లు అన్నారు. ఎందుకంటే వాళ్లు వున్నది గింత, అంతకంటె ఎక్కువ మంది ఉద్యోగులు అక్కడ వున్నారు. నష్టం అంతా అక్కడే వస్తోంది. ఎలక్షన్స్ పెట్టకపోవడానికి కారణం ఏమిటి? వాళ్ల సంస్థ బాగా నడుస్తోంది కాబట్టి వీళ్లను అందులో జమ చేయాలని చూస్తున్నారు. వాళ్లకేమీ ఈ రెస్కోలను తీసుకోవడానికి ఇష్టం లేదు. వీటిని తీసుకుంటామని ఎలక్ట్రిసిటీ బోర్డు వాళ్లు ఎస్యూరెన్స్‌ను ఇవ్వమనండి. అప్పుడు మేము యునానిమస్‌గా యాక్సెప్ట్ చేస్తాం, ఒప్పుకుంటాం . మీరు(బాబూరావు) ఛైర్మన్‌గా వున్నారు, వాటి సాధకబాధకాలు బాగా తెలుసు. లాభాలు ఎలా వస్తాయో మీకు తెలుసు . కాని మిగతా ప్రాంతాలలో ఆవిధంగా లేదు. మీరు ఎలక్టెడ్ రెప్రజెంటేటివ్‌గా వున్నారు కాబట్టి సొసైటీని లాభాలలో నడిపించారు. నామినేట్ చేయబడిన పర్సన్ ఇన్‌ఛార్జ్‌లు వున్న చోట అలా లేదు.

శ్రీ గద్దె బాబూరావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు ఇంద్రసేనారెడ్డిగారు చెప్పిన దాంట్లో కొంత వాస్తవం వుంది. ఎందుకంటే సొసైటీలలో ఉద్యోగులను ఛైర్మన్లు నియమించుకుంటారు. అయితే దీనికి సంబంధించి కొన్ని నార్మ్స్ వున్నాయి. ఇన్ని కనెక్షన్స్ వుంటేనే ఒక లైన్‌మెన్‌ను వేసుకోవాలి, ఇన్ని కనెక్షన్స్ వుంటేనే ఒక అసిస్టెంట్ లైన్‌మేన్‌ను వేసుకోవాలి, ఇన్ని కనెక్షన్స్ వుంటేనే ఒక ఎ.ఇ.ను, ఒక ఎడిఇ ను వేసుకోవాలని కొన్ని నార్మ్స్ వున్నాయి . కాని వాటిని ప్రక్కన పెట్టి ఎవరు ఛైర్మన్ అయితే వాళ్లు ఎక్కువ మందిని ఉద్యోగులుగా తీసుకోవడం వల్ల, అక్రమ కనెక్షన్స్ వుండడం వల్ల, కట్టిన బిల్లులు రాకపోవడం వల్ల నష్టాలు వస్తున్నాయి.
సా.5.40

అధ్యక్షా, ఇది ఉపయోగించుకుంటే చాలా మంచిది. డబ్బులు కావాలంటే సొసైటి బాగుంటే ఆర్ఇసి, న్యూఢిల్లీ వారికి ఒక ప్రతిపాదన చేసి పంపితే ఆరు శాతం ఇంట్రస్టుకు ఎన్ని కోట్లు కావాలంటే అంత ఇవ్వడానికి రెడీగా ఉన్నారు. యాజమాన్యానికి ఇంట్రస్టు ఉండి చేసుకుంటె ఎంతైనా దానిలో లాభం ఉంది. సొసైటీలు ఉంటాయా, లేదా అనేది తేలలేదు. కాబట్టి ఎన్నికలు జరిగితే వారికి కూడా రైట్ ఉంటుంది. లేదంటే కోర్టుకు వెళతారు. కాబట్టి అప్పటి వరకు పొడిగించడానికి ఈ బిల్ ఉద్దేశ్యమని తెలియచేస్తున్నాను. ఈ బిల్‌ను పూర్తిగా సమర్థిస్తున్నాను.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డిః అధ్యక్షా, వెనుకబడిన ప్రాంతాలకు సత్వరంగా విద్యుత్‌ను అందించాలని తొమ్మిది రెస్కోలను పెట్టారు. వాటిలో తొమ్మిది రెస్కోలు లాభాల బాటలో, మూడు రెస్కోలు నష్టాల బాటలో ఉన్నాయి. నష్టాల బాటలో ఉన్న వాటిని లాభాల బాటలో పెట్టడానికి ఏమి ప్రయత్నం చేస్తుంది? ఆ పర్సనల్ ఇన్‌ఛార్జ్‌లు తగిన చర్యలు తీసుకుంటే బాగుంటుందని కోరుతున్నాను. కదిరి ఈస్ట్, వెస్ట్ రెస్కోలలో రు.13కోట్ల 26లక్షల 780 రెస్కో, ఆర్ఇసి, ఢిల్లీకి ట్రాన్స్‌పోర్ట్‌కు కట్టవలసిన బకాయిలున్నాయి. దీనికి రు.13కోట్ల 17లక్షల బకాయిలున్నాయి. గతంలో ఏ మాత్రం కరెంటు అందించే పరిస్థితి లేదు. ఇప్పటికైనా ఈ రెస్కోలను ప్రభుత్వంలో కలిపే ఆలోచన ఉందా? లాభాలు వచ్చే పరిస్థితి లేదు. ఎంప్లాయిస్‌కు విఆర్ఎస్ ఇచ్చే ప్రతిపాదన ఏమైనా ఉందా? ట్రాన్స్‌ఫార్మర్ రిపెయిర్స్ 1999-2000 సంవత్సరంలో రు.95 లక్షల 41 వేలు, 2000-01 సంవత్సరంలో రు. 92.85 లక్షలు మరియు 2001-02 సంవత్సరంలో 80లక్షలు ఖర్చు పెట్టారు. ట్రాన్స్‌ఫార్మర్ రిపెయిర్స్‌కు ఎందుకు అంత ఖర్చు పెట్టవలసి వచ్చింది? మెయింటెనెన్సు లేక నైపుణ్యం లేని అవగాహన లేని ఆఫీసర్ల వల్ల తీవ్రమైన నష్టం వస్తుంది. టెక్నికల్ ఆఫీసర్సును రీప్లేస్ చేసే అవకాశం ఉందా? కలెక్టరుకు ఇన్‌ఛార్జ్ ఇచ్చారు. అతనికి 64 డిపార్ట్‌మెంట్సు ఉన్నాయి. అతనికి చాలా బర్డెన్ ఉంది. కాబట్టి దానికి ఛైర్మన్‌ను నామినేట్ చేసి రెస్కోను కాపాడే అవకాశం ఉందా? ఇంతకు ముందు 2/3 సప్లై ఉండేది. దానిని 2/2 సప్లై చేస్తున్నారు. అది లోడ్ ఎక్కువవుతుంది. అందువల్ల 10లేక 15 ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోతున్నాయి. కాబట్టి 2/3 సప్లై చేసే అవకాశం ఉందా? అధికమైన కరువు వుంది. వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్స్, పోల్స్ మొదలైనవి లేవు. ఢిల్లీ వారుకాని, స్టేట్ గవర్నమెంట్ కాని ఒప్పుకోలేదు. వారికి ట్రాన్స్‌ఫార్మర్స్ ఇచ్చి ఆ సిస్టమ్‌ను ఆదుకునే ప్రయత్నం చేస్తుందా?

శ్రీ బి.కృష్ణయ్య(ఆత్మకూర్)ః అధ్యక్షా, తొమ్మిది రెస్కోలకు గాను మా నియోజకవర్గంలో ఒక రెస్కో ఉంది. కొంతమంది గౌరవసభ్యులు బాగా పని చేస్తుందని చెప్పారు. మా నియోజక వర్గంలో పర్సన్ ఇన్‌ఛార్జ్‌లు, అందరూ కలిసి మొత్తం సొసైటీని తినివేస్తున్నారు. ఒక టిబి పేషెంటుకు రెండు సంవత్సరాల తరువాత ట్రీట్‌మెంట్ చేస్తామంటే ఎలా? ఎక్స్‌టెన్షన్ రెండు సంవత్సరాలు చేస్తే ఎలా? అక్కడ దారుణమైన పరిస్థితి ఉంది. 24 గంటలలో కనెక్షన్ ఇవ్వాలని రూలు ఉంది. ఒక సంవత్సరమైనా దళితులకు ట్రాన్స్‌ఫార్మర్ పెట్టే పరిస్థితి లేదు. ఇదే గౌరవ సభలో నేను సంవత్సరం క్రిందట చెప్పడం జరిగింది. తరువాత కూడా వీలు కాలేదు. దుర్గాపూర్‌కు ఒక ట్రాన్స్‌ఫార్మర్ తీసుకువెళ్లి ఎలక్షన్ ముందు పెడితే , అతను ఓటు వేయలేదని అది ఫిక్స్ చేయకుండా అక్కడే ఉంచారు. అంత దారుణంగా ఉన్న పరిస్థితులలో మా దగ్గర ఎక్స్ ఎం.ఎల్.ఎ. రెస్కో పరిధిలో లేనివాడు, దానిని తీసుకువెళ్లి, వేరే లైన్ వేసుకొని సంవత్సరం కరెంటు వాడితే కూడా దానిని పట్టించుకోలేదు. తరువాత కొంతమంది సభ్యులు తీసుకువస్తే కేసు పెట్టడం జరిగింది. విజిలెన్సు ఎంక్వైరీ కూడా అయింది. రు.1కోటి 40లక్షలు ఎలక్టెడ్ సొసైటీలు తిన్నాయని రుజువైంది. ఇంత అన్యాయంగా ఉంటే ఈ రెస్కోలు మనకు దేనికి? ఆ సహకార సభ్యులు ఏదైతే కావాలని అనుకుంటున్నారో ఆ పర్పస్ ఈ శాసనసభలో డీవియేట్ అయిపోయింది. ఇటువంటి పరిస్థితులలో దీనిని ఎక్స్‌టెండ్ చేయటం బాగాలేదు. లేదా వాటికి ఎలక్షన్స్ అయినా పెట్టండి. ట్రాన్స్‌కోలో అయినా కలపండి. సొసైటీలు ఉండవు. ఇటువంటి పరిస్థితులలో మంత్రిగారిని ఒక విషయం అడుగుతున్నాను. కేసు పెట్టినప్పుడు ట్రాన్స్‌ఫార్మర్ వైర్స్ అన్నీ పోయాయి. ట్రాన్స్‌ఫార్మర్ వచ్చింది, పోల్సు, వైర్ అయినా ఇప్పటి వరకు రాలేదు. పోలీసు కేసు పెట్టినా పట్టించుకోవడం లేదు.

సా.5.50

ఆవిధమైన పరిస్థితుల్లో వైర్లు, పోల్స్ మాకు మరలా తెప్పిస్తారా? నాలుగు నెలలయింది యిది స్టార్ట్ అయి. ఇప్పటివరకు పట్టించుకోవడం లేదు. క్రిమినల్స్‌కు సంబంధించి కేసు మాఫీ చేయాలనే వుద్దేశం వుంది. దీన్ని సిబిసిఐడితో యిన్వెస్టిగేట్ చేయిస్తారా? పబ్లిక్ మనీ దుర్వినియోగం అయింది. ఆ సొసైటీ సభ్యులు చెప్పుకోలేని యిబ్బందులుపడుతున్నారు. దోషులను నిర్ధారించుకోవడం కోసం స్పెషల్ ఎంక్వయిరీ వేయిస్తారా?

శ్రీ చిక్కాల రామచంద్రరావు: అధ్యక్షా, గౌరవసభ్యులు బొమ్మా వెంకటేశ్వర్, పార్థసారధి గారు, నర్సింహయ్యగారు, పాపారావుగారు, గద్దె బాబూరావు గారు, పల్లె రఘునాధ రెడ్డిగారు, కృష్ణయ్య గారు మాట్లాడారు. వారంతా చాలా విషయాలు చెప్పారు. ఎలక్షన్స్‌కు సంబంధించిన అంశాలు అందరు చెప్పారు. వెంకటేశ్వర్ గారు యాక్ట్‌లో It shall be deemed to have come into force with effect from first November, 1976 అని యిచ్చారని, ఇది క్లరికల్ మిస్టేకా అని వారు అడిగారు. 76 నుండి పిఏసిలు అన్నీ వస్తాయని 1998 యాక్ట్‌లో పెట్టడం జరిగిందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. ఎన్నికలు పెట్టడానికి మాకు అభ్యంతరం లేదు. 1976 నుండి ఎన్నోసార్లు ఎలక్షన్స్ జరిగాయి. జిల్లా కలెక్టర్స్ పిఏసిలకు చైర్మెన్‌గా వ్యవహరిస్తారు. అన్నీ వారు చూస్తున్నారు. కృష్ణయ్య గారు మాట్లాడుతూ ఎలక్షన్స్ వల్ల యిబ్బంది ఏర్పడిందని అన్నారు. పాపారావు గారు మాట్లాడుతూ పిఏసిలకు నామినేట్ చేయవలసిందిగా చెప్పారు. సభ్యులు మాట్లాడుతూ ఎలక్షన్స్ పెట్టండని, పిఏసిలు వేయండని, అఫిషియల్ పిఏసి కంటే నాన్‌అఫిషియల్ పిఏసి వేయండని చెబుతున్నారు. సంస్కరణలకు, ఎలక్షన్స్‌కు సంబంధం ఏమిటనేది ప్రధానమైన ప్రశ్న. ట్యారిఫ్‌ను రెగ్యులేటరీ కమిషన్ వారు నిర్ణయిస్తారు. గ్రామీణ ప్రాంతాలన్నింటికి విద్యుత్తును అందించాలని, గ్రామీణ కుటీర పరిశ్రమలను డెవలప్ చేయాలని, ముఖ్యంగా వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలని రెస్కో పెట్టడం జరిగింది. వ్యవసాయ కనెక్షన్స్‌లో నూటికి 70 నుండి 80 శాతం వరకు రెస్కో ద్వారా యిచ్చి వ్యవసాయాన్ని బాగా అభివృద్ధి చేస్తున్నాము. వ్యవసాయం బాగా డెవలప్ అవుతోంది. మొత్తం 1165 గ్రామాలు వున్నాయి. రెస్కో వల్ల 56 మండలాలకు లాభం చేకూరుతోంది. 1969లో మొట్టమొదటి రెస్కో సంఘాన్ని సిరిసిల్లలో స్థాపించడం జరిగింది. అప్పటి నుండి 1982 వరకు 9 సంఘాలు రావడం జరిగింది. టారిఫ్ 25 పైసల నుండి 85 పైసలు చేశారు. రెస్కోలో మెంబర్స్ 5 లక్షల 87 వేలమంది వున్నారు. అందువల్లనే వ్యవసాయ కనెక్షన్స్ కూడా ఎక్కువగా వున్నాయి. ఒక లక్షా, 23 వేల 634 వ్యవసాయ కనెక్షన్స్ వున్నాయి. అవి కాకుండా డొమెస్టిక్ కనెక్షన్స్, కమర్షియల్ కనెక్షన్స్ కలిపి 4 లక్షల 63 వేల 328 వున్నాయి. మొత్తం కనెక్షన్స్ 5 లక్షల 86 వేల 962 కనెక్షన్స్ వున్నాయి. వ్యవసాయానికి ఎప్పుడు అడిగితే అప్పుడు కనెక్షన్ యిస్తారు. గతంలో లాగా ప్రయారిటీ ప్రకారం కాకుండా టాప్ ప్రయారిటీ యిచ్చి యిచ్చిన సందర్భాలు వున్నాయి. రెస్కో వల్ల గ్రామీణ ప్రజానీకానికి బాగా ఉపయోగం చేకూరింది. ఇందువల్ల కొన్ని లాభాలు, కొన్ని నష్టాలు వున్నాయి. ఆరు రెస్కోలు లాభాల్లో, మూడు రెస్కోలు నష్టాల్లో వున్నాయి. కదిరి ఈస్ట్, వెస్ట్, ఆత్మకూరులోని రెస్కోలు నష్టాల్లో వుండగా, కుప్పం, రాయచోటి, సిరిసిల్ల, అనకాపల్లి, చీపురుపల్లి, జోగిపేటలోని రెస్కోలు లాభాల్లో వున్నాయనే విషయం తెలియజేస్తున్నాను. మనకు మెంబర్స్ నుండి యిప్పటివరకు రు. 62 కోట్ల 36 లక్షలు డ్యూస్ వున్నాయి. రెస్కోవారు ట్రాన్స్‌కోకు పే చేసింది రు. 38 కోట్ల 61 లక్షలు . చాలా లావాదేవీలు వున్నాయి. ఇవన్నీ మెర్జ్ చేయాలా, లేకపోతే ఏమి చేయాలనేది చూడాలి. ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ వారు యిచ్చిన టారిఫ్ ట్రాన్స్‌కో వారి చేతిలోకి పోయింది. గతంలో గవర్నమెంట్ చేతిలో వుండేది. ఇది ఏమి చేయాలనే దానికి సంబంధించి, అందరికీ కలపడమా, లేదా సపరేట్‌గా వుంచాలా, కోఆపరేటివ్ బాడీలో వుంచాలా ఏమి చేయాలనేది నిర్ణయం తీసుకోవలసి వున్నది. దీనికి సంబంధించి ఒక కమిటీ వేశారు. ట్రాన్స్‌కో, కోఆపరేటివ్ డిపార్ట్‌మెంట్స్‌తో ఒక కమిటీ వేశారు. దీని మీద ఒక నిర్ణయం తీసుకొని యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది. అప్పుడు తప్పకుండా ఎలక్షన్స్ పెట్టే అవకాశం వుందని తెలియజేస్తున్నాను. ట్రాన్స్‌కో ప్లస్ కోఆపరేటివ్ డిపార్ట్‌మెంట్స్ కలయిక . దీనికి సంబంధించి రెండు డిపార్ట్‌మెంట్స్ కూర్చొని సాధ్యాసాధ్యాలను గురించి చర్చించి , ఏమి చేయాలో నిర్ణయించిన తరువాత తప్పకుండా ఎలక్షన్స్‌కు పోతాము. ఈలోపుగా మనం జిల్లా కలెక్టర్‌ను వేస్తున్నాము. పర్సన్ యిన్‌ఛార్జ్‌గా నాన్‌అఫిషియల్‌ను వేయడానికి కూడా సిద్ధంగా వున్నాము.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ అథారిటీ ఏమి నిర్ణయం చేస్తుందో చెప్పలేమని అన్నారు. ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ అథారిటీకి మీరు దేనికి సంబంధించిన ప్రపోజల్ పెట్టారు? ఎలక్ట్రిసిటీ బోర్డ్ వారు, వీరు కూర్చోని లావాదేవీలు, ఏమి యివ్వడమో, ఏమి పుచ్చుకోవడమో నిర్ణయిస్తారని వారు చెప్పారు. ఆరకంగా ఎప్పుడైనా కూర్చున్నారా? ఎలక్ట్రిసిటీ బోర్డు వారు తాము తీసుకుంటామని మీకు చెప్పారా? అవన్నీ ఏమీ లేకుండా, ఎలక్షన్స్ పెడతామంటే ఎలా? మీరు ఎలక్షన్స్ పెట్టండి. ఇవి మెర్జ్ అయ్యేంతవరకే అనేది చట్టంలో పెట్టండి. 5 సంవత్సరాలు గాని, అంతకు తక్కువ గాని, మెర్జ్

అయ్యేంతవరకు అని చెప్పి ఎలక్షన్స్ పెట్టండి. అందులో పొరబాటు లేదు. ఆ రకంగా కాకుండా ఈరోజు యివ్వడం వల్ల దానికి నాథుడే లేకుండా పోయాడు. ఎవరికి యిష్టం వచ్చినట్లు వారు చేస్తున్నారు. దీని ప్రభావం రాష్ట్రంలోని మిగతా ఎలక్ట్రిసిటీ కంజూమర్స్ మీద పడుతోంది. ట్రాన్స్‌కో నుండి అతి చౌకగా వారు తీసుకుంటారు. అక్కడ మిస్‌యూజ్ కావడం వల్ల దాని ప్రభావం మిగతా వారి మీద వుంటుంది. ట్రాన్స్‌కో మిగతా చోట్ల ఎగ్రికల్చరల్ కనెక్షన్స్ యివ్వమంటే యివ్వడం లేదు. వీరికి రిస్ట్రిక్షన్ లేదు కనుక యిస్తున్నారు. ఇవన్నీ సమస్యలు వున్నాయి. మీరు ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ అథారిటీ ముందు ప్రపోజల్ పెట్టారా? ఎలక్ట్రిసిటీ బోర్డుకు మీకు లావాదేవీలు జరిగాయా? ఆ రకమైన యాక్సెప్టెన్స్ వచ్చిందా? లేకపోతే మీరు చెప్పండి." ఎస్యూరెన్స్ యిస్తున్నాము. దీన్ని టేకప్ చేస్తున్నాము. దీనిలో ఎంప్లాయిస్‌కు గ్యారంటీ యిస్తున్నాము. లేదా తీసివేస్తున్నాము" అని చెప్పండి. ఆ రకంగా అవుతే మాకు విశ్వాసం వుంటుంది.

శ్రీ చిక్కాల రామచంద్రరావు: అధ్యక్షా, కోఆపరేటివ్ డిపార్ట్‌మెంట్, ట్రాన్స్‌కో రెండు కూర్చొని, దీన్ని అధ్యయనం చేసి, దీనిలోని సాధ్యాసాధ్యాలను చూసుకొని అప్పుడు నిర్ణయం తీసుకోవలసిన అవసరం వుంది. ఆతరువాత ఎలక్షన్స్ పెడతామని చెప్పాము. ఇవన్నీ కంటిన్యూ అవుతే తప్పకుండా ఎలక్షన్స్ పెట్టి తీరతాము. కమిటీ వేస్తాము.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: కమిటీ ఎప్పుడు వేస్తారు? చట్టం తెచ్చే ముందు యివన్నీ అడుగుతామని తెలియదా?

శ్రీ చిక్కాల రామచంద్రరావు: రెండు డిపార్ట్‌మెంట్స్ కలయిక అని ముందే తెలియజేశాను. రెండు డిపార్ట్‌మెంట్స్ కూర్చున్న తరువాత తప్పకుండా ఒక నిర్ణయం తీసుకొని ఎలక్షన్స్‌కు పోతామని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: ఇది వన్ వే లవ్. టు వే లాగా కనబడడం లేదు. మీకు రెస్పాన్సిబిలిటీ లేదు.

శ్రీ చిక్కాల రామచంద్రరావు: కమిటీ కూర్చున్న తరువాత నిర్ణయం తీసుకొని తప్పకుండా ఎలక్షన్స్‌కు పోతాము. రెండు మెర్జ్ చేయడానికి లీగల్‌గా కొన్ని సమస్యలు వున్నాయి. ఒక రకంగా కోఆపరేటివ్ సంస్థగా రిజిస్టర్ కాబడింది. ట్రాన్స్‌కో కంపెనీస్ యాక్ట్ క్రిందకు వస్తుంది. వీటన్నింటికి సంబంధించి లీగల్ ఒపీనియన్ తీసుకున్న తరువాత ఏమి చేయాలనేది నిర్ణయించడం జరుగుతుంది. గ్రామీణ ప్రాంతాలలోని రైతాంగానికి, ప్రజానీకానికి , కంజూమర్స్‌కు న్యాయం చేయాలనే భావంతో రెస్కో విషయంలో నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. ఆ రకంగా నిర్ణయం తీసుకోవలసిందిగా ముఖ్యమంత్రిగారు కూడా చెబుతున్నారు. ఆ రకంగా నిర్ణయం తీసుకొని ఎలక్షన్స్‌కు పోతామని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. సభ్యుల సూచనలను దృష్టిలో వుంచుకుంటాము. అన్నిటి విషయంలో యాక్షన్ తీసుకుంటున్నాము. పాపారావు గారు పిటిషన్ కూడా యిచ్చారు. ఎంక్వయిరీ పెట్టాము. రిపోర్టు వచ్చిన తరువాత వారికి తెలియజేస్తాము. కృష్ణయ్య గారు చెప్పిన అంశానికి సంబంధించి ఎంక్వయిరీ వేయడం జరిగింది. కేసు పెట్టడం జరిగింది. క్రిమినల్ యాక్షన్స్ జరుగుతున్నాయి. ట్రాన్స్‌ఫార్మర్ తెచ్చుకోవడం జరిగింది. స్తంభాలు రికవరీ చేయడానికి చర్యలు తీసుకుంటున్నాము. కండక్టర్స్ కూడా తెచ్చుకోబోతున్నాము.
సా .6.00

కేసులు నమోదు అయ్యాయి . పోలీసువారు, ట్రాన్సుకోవారు, విజిలెన్సుశాఖవారు రేడ్ చేసి పట్టుకున్నారు . ఏక్షన్ తీసుకుంటున్నాము అని శ్రీ కృష్ణయ్యగారికి తెలియచేస్తున్నాను .

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి (రాపూర్)- అధ్యక్షా, ఈ రాష్ట్రంలో వున్నటువంటి 9 రెస్కోలలో నెల్లూరు జిల్లాలో వున్న ఆత్మకూరు కూడా ఒకటి . ఈ రెస్కోలు 1976 లో చట్టం తెచ్చి సహకార రంగంలో 9 రెస్కోలను పెట్టడం జరిగింది . శ్రీ

గద్దెబాబురావుగారు బాగా చెప్పారు . ఈ రెస్కోలు పెట్టిన తరువాత వాటి ఉద్దేశ్యాలు, లక్ష్యాలు తరువాత తరువాత వచ్చిన మేనేజ్‌మెంటుగాని, పర్సన్ ఇన్‌ఛార్జిలుగాని వయలేట్ చేశారని చెప్పడంలో అనుమానం లేదు . దానివల్ల రెస్కోలో చాలావరకు కోట్లాదిరూపాయలతో నష్టాల్లోకి వెళ్లాయి . తరువాత 1998లో తెచ్చిన ప్పుడు ఎలక్ట్రిసిటి సంస్కరణల చట్టం తెచ్చినప్పుడు ఈ రెస్కోల యొక్క బాధ్యతలను ఏమి చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి ఎందుకు కలుగలేదని సరైన సమాధానం మంత్రిగారు చెప్పాలి . 1998లో విద్యుచ్ఛక్తి సంస్కరణలు తెచ్చినప్పటికీ అందులో భాగం అయిన సహకార రంగంలో వున్న రెస్కోల యొక్క పరిస్థితి ఏమిటి? వీటిని కలుపాలా లేక ప్రత్యామ్నాయంగా ఎన్నికలు జరిపి చట్టపరంగా సహకార రంగంలో ముందుకు తీసుకెళ్లాలా అనే ఆలోచన 1998లో చేయలేదు . దాదాపు 5 సంవత్సరాలు పూర్తి కావస్తున్న సమయంలో మేము ఆలోచన చే యలేదు, ఆలోచన చేసే ప్రయత్నం ఇప్పుడు చేస్తున్నామని అంటె చాలా హాస్యాస్పదంగా వుంది . దీనికి సహకార మంత్రిగారు వివరణ ఇవ్వాల్సిన అవసరం వుంది . ఆత్మకూరు రెస్కో గురించి వారు చెప్పారు . మీకు కంప్లయింట్సు వచ్చాయి . వాటన్నిటిని కూడా ఎంక్వయిరి చేస్తున్నాము, క్రిమినల్ కేసులు పెట్టాము, ఆ కేసుల ద్వారా చట్టప్రకారం గా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు . ఆత్మకూరు రెస్కోలో దాదాపుగా 140 లక్షలు దుర్వినియోగం జరిగింది . ఆనాడు వున్న పర్సన్ ఇన్‌ఛార్జి గాని, ఎలక్టెడ్ రిప్రజెంటెటివ్ ద్వారా గాని జరిగిందని చెప్పి పత్రికల్లో అంతా వచ్చినప్పటికి రాష్ట్రప్రభుత్వం కనీసం దానిమీద ఎంక్వయిరి కూడా చేయాలని ఆలోచన కూడా చేయలేదు . శాసనసభ్యుడిగా , కృష్ణయ్యగారు కంప్లయింటు ఇచ్చిన తరువాత కూడా పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని చెప్పడానికి నేను వెనుకాడడం లేదు . తరువాత ఆ సంస్థలోని ఒక డైరెక్టరు హైకోర్టుకు వెళ్లి డబ్లుపి ఫైలు చేయడం జరిగింది . నెంబరు కావాలంటె ఇస్తాను . నెం . 22174/ 2001 ఎం . వివేకానంద రెడ్డి అనేటటువంటి రెస్కో డైరెక్టరు డబ్లుపి ఫైలు చేసి హైకోర్టు డైరెక్షన్ ఇచ్చిన తరువాత ఎంక్వయిరికి ఆర్డరు చేశారు . విజిలెన్సు ఎన్‌ఫోర్సుమెంటు డిపార్టుమెంటువారు ఎంక్వయి చేశారు . దాదాపు కోటిన్నర రూపాయలు విలువగల మెటిరియల్ దారి మళ్లింది . దీనికి బాధ్యత వహించవలసిన అవసరం వుంది . విజిలెన్సు అధికారులు వారి రిపోర్టులో ఇచ్చారు . 100 కెవి . సాకర్స్, ట్రాన్సుఫార్మర్లు , 21 పోల్సు దానికి సంబంధించిన కండక్టర్లు, మెటిరియల్ అంతా కూడా అక్కడ వున్న ఒక మాజీ శాసన సభ్యుడు, శ్రీ కొమ్మి లక్ష్మయ్య నాయుడు అనే ఆయన, ఆనాడు ఎలక్రిసిటి మెంబరుగా వున్నప్పుడు పి . సుబ్బారెడ్డి అనే వ్యక్తి ద్వారా ఇవన్ని కూడా తీసుకెళ్లడం జరిగింది అని విజిలెన్సు అండ్ ఎన్‌ఫోర్సుమెంటు అధికారులు రిపోర్టు ఇచ్చిన తరువాత చర్యలు తీసుకోవడానికి ముందుకు రాలేదు . శాసనసభ్యుడు మరియు అక్కడ వున్న రైతులందరు కూడా ఉద్యమానికి నోటీసు ఇస్తే అప్పుడు వున్న కలక్టరుగారు, ఆనాడు వున్న ఎస్‌పి . శ్రీనివాసు రెడ్డిగారి ద్వారా చర్యలు తీసుకోవాలి అంటె క్రిమినల్ కేసు లాడ్జి చేయడం జరిగింది . కేసు నెం . 15/2002, 21/2002 .

(ఇంటరప్షన్స్)

ఈ విధంగా దోపిడి జరిగింది . మంత్రిగారు 51 ఎంక్వయిరి వేశారని సమాధానం చెప్పారు . మంత్రిగారు నెల్లూరు జిల్లాకు వచ్చినప్పుడు కంప్లయింటు చేస్తే – ఏప్రిల్ 23 తారీఖున,2001లో రికార్డు అయింది . పూర్తి స్థాయి విచారణ రెస్కోకు చిక్కాల అని ఆయన స్టేటుమెంటు ఇచ్చారు . ఈరోజు వరకు కూడా ఆ ఎంక్వయిరిని చేయించి చట్టప్రకారంగా చర్యలు తీసుకోలేదు . పైగా ఆ వ్యక్తి ఈ ప్రభుత్వంలో కెబినె ట్ మంత్రి అయ్యాడు అంటె దోపిడికి సహకరించిన పరిస్థితి వున్నప్పుడు ఏ విధంగా ఈ రెస్కోలు బాగుపడుతాయి . కాబట్టి నేను ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను . వెంటనే మీరు ఈ రెస్కోలకు ఎన్నికలు ప్రజాస్వామ్యయుతంగా జరుపడానికి చర్యలు తీసుకోండి? అటువంటి పరిస్థితిలో లేనప్పుడు మీరు ట్రాన్సుకోలో కలుపడానికి ఒక నిర్ణయం చేయాల్సి వుంది . విలీనం చేయడానికి ఇప్పటికే చాలా ఆలస్యం అయింది . వెంటనే నిర్ణియం తీసుకోండి . దీనికి 2004 మార్చి 2 వరకు కూడా దీనిని పొడిగించి, మరి చట్టబద్దంగా బిల్లు పాసు చేయాలని ఆలోచన విరమించుకోవాలి . దీనిమీ ద వెంటనే చర్య తీసుకోవాలని కోరుతున్నానమ .

శ్రీ పి . కిష్టారెడ్డి– ఆధ్యక్షా, మా మెదక్‌లో జోగిపేట సంజయ్ రూరల్ కోపరేటివ్ ఎలక్ట్రిసిటి సొసైటీ కలదు . గతంలో ఎన్నికలు జరిగినప్పుడు లాభాలలో వుండేది . ఇప్పుడు మంత్రిగారు చెప్పారు కూడా లాభాలలో వుందని చెప్పారు . అధికారులు అధికారం చెలాయించాలని ఉద్దేశ్యంతో చేస్తున్నారు . దీని వల్ల రైతులకు చాలా నష్టం వుంది . టైమ్ ఎక్స్‌టెండు చేయకుండా ఎన్నికలు ఏప్పుడు పెడతారో ఖచ్చితంగా జవాబు చెప్పండి? 2004 వరకు ఎన్నికలు రావు . జనరల్ ఎలక్షన్స్ వచ్చిన తరువాత ఆలోచన చేస్తారు . ఇది మంచి పద్ధతి కాదు . శ్రీ గద్దె బాబురావుగారు చెప్పారు . ఎక్కడ అయితే నాన్ ఆఫిషియల్స్ ఛైర్మన్‌గా వున్నారో అక్కడ సక్రమంగా జరుగుతున్నది. రిజిష్ట్రారు, కోపరేటివ్ సొసైటీస్‌కు సంబంధించి గార్గ్ గారు కలక్టరుగా వున్నప్పుడు అంతవరకు సొసైటీ బాగా నడిచింది . ఇప్పుడు నాలుగు సంవత్సరాలలో అధికారులు దోపిడికి పాల్పడుతున్నారు . లైన్‌మెన్, లైన్ ఇన్‌స్పెక్టరు, ఎఇ . ఎండిలు కూడా దోపిడి చేస్తున్నారు .
సా. 6.10

కనుక నేను రిక్వెస్ట్ చేస్తున్నాను. ఎక్స్‌టెన్షన్ కోసం అడగకుండా, గవర్నమెంట్ ఎలక్షన్స్ కండక్ట్ చేస్తుందా, లేదా?

శ్రీ ఆర్. పాపారావుః అధ్యక్షా, గద్దె బాబూరావుగారు చెప్పారు. 9 సొసైటీల గురించి చెప్పినప్పుడు, లాభాలు వచ్చే సొసైటీల గురించి చెప్పకపోవడం దురదృష్టం.

(ఇంటరప్షన్)

సిరిసిల్ల సొసైటీ పరిధిలోకి మాజీ లేబర్ మినిస్టర్‌గారయిన సుద్దాల దేవయ్య గారి నియోజకవర్గం, నా నియోజకవర్గం రెండూ వస్తాయి. సొసైటీలు నష్టాలలో ఉన్నాయని అనడం 'ఎలుకలున్నాయని ఇల్లు తగలపెట్టుకోవడం' గా ఉంటుంది. నష్టాలలో ఉన్న వాటిని తీసివేయండి కానీ, బాగా నడిచే వాటిని తీసివేయవద్దు. మా సొసైటీ ఒక పైలెట్ ప్రాజెక్ట్‌గా ఇండియాలోనే మంచి పేరు తెచ్చుకున్నది. దీనిని ట్రాన్స్‌కోలో కలపడం కానీ, పర్సన్–ఇన్‌ఛార్జిని పెట్టడం కానీ చెయ్యకుండా, ఎలక్షన్స్ పెడితే న్యాయం చేసినట్లు అవుతుంది. రెండు నియోజక వర్గాలకు సంబంధించి 50 వేల కనెక్షన్స్ ఉండి, ఈ సొసైటీ వల్ల లాభం పొందుతున్నారు. వెంటనే ఎన్నికలు జరిపితే బాగుంటుంది. రెండు తాలూకాలలో నీటి వసతి లేదని, లిఫ్ట్ ఇరిగేషన్ కావాలని సభలో కోరడం జరిగింది. వెంటనే ఎన్నికలు జరిగితే అవినీతి ఆగి, సొసైటీ బాగా నడిచే అవకాశం ఉంటుంది. అక్కడ ఎం.డిగా రిటైర్డ్ ఎస్.ఇని వేశారు. ఆయన గెస్ట్ హౌస్‌లో ఉండి, హెచ్.ఆర్.ఎను తీసుకుంటూ, రు. 12 వేల పెన్షను, రు. 25 వేల జీతము తీసుకుంటూ, ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నాడు. రిటైర్ అయిన వారిని నియామకం చెయ్యరాదని ఉన్నా, ముఖ్యమంత్రిగారి పర్మిషన్ తీసుకోకుండానే వేశారు. దీనిని ప్రభుత్వ దృష్టికి తెచ్చాము. బాగా నడిచే సొసైటీ. ఆర్.ఇ.సి నుంచి ప్రతి సంవత్సరం రు. 10 కోట్లు ఫండ్స్ వస్తున్నాయి. దీనిని ట్రాన్స్‌కోలో విలీనం చెయ్యకుండా, వెంటనే ఎన్నికలు జరపాలని కోరుతున్నాను.

డా. ఎం.ఎస్. పార్థసారథిః అధ్యక్షా,సిరిసిల్లా కానీ మిగతా రెస్కోలు కానీ ఏవి లాభాలలొ ఉన్నాయంటే, అక్కడ కమర్షియల్ ప్రాఫిట్స్ ఉన్నాయి. టౌన్స్‌లో కమర్షియల్‌గా ఆదాయం ఉంది. కదిరి, నలవాడ కి అటువంటి సౌకర్యం లేదు. కంటిన్యూ చెయ్యాలనుకుంటే కదిరి టౌన్‌ని కూడా రెస్కో పరిధిలోకి తెస్తే లాభాలు తప్పకుండా వస్తాయి. అట్లా కాకపోతే ఖచ్చితంగా – మిగతా వాటిని కావాలంటే ఉంచండి కానీ కదిరి ఈస్ట్ అండ్ వెస్ట్ రెస్కోలను వీలయినంత త్వరగా విలీనం చెయ్యండి. ఎప్పటిలోగా చేస్తారో ఖచ్చితంగా చెప్పాలి. ఎప్పుడు మీటింగ్ పెడతారు? స్పెసిఫిక్‌గా టైం చెప్పండి.

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్ః అధ్యక్షా, కోఆపరేటివ్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన సవరణ ఇది. ఈ సవరణ 98 చట్టానికి ఇప్పుడు వచ్చింది. నేను ఇన్‌సిస్ట్ చేస్తున్నాను. మంత్రిగారు చెప్పలేకపోతున్నారో లేక చెప్పదలుచుకోలేదో. 1998లో 76 కి అమెండ్‌మెంట్ అది. ఇప్పుడు చేసింది 98 చట్టానికి. ఇది 1976 నుంచీ ఏ రకంగా ఎఫెక్ట్ అవుతుంది. ఇది చట్టబద్ధంగా ఇల్లీగల్

అవుతుంది. దీని గురించి చెప్పాలి. చట్ట సవరణ వల్ల పర్సన్-ఇన్‌ఛార్జిని పెడితే, సొసైటీ సభ్యుల కంటే ఎక్కువగా పర్సన్-ఇన్‌ఛార్జికే లాభం వస్తుంది. కలెక్టర్ బిజీగా ఉంటారు. మంత్రులకు, ప్రిన్సిపల్ సెక్రెటరీలకు లేని వసతులు పర్సన్-ఇన్‌ఛార్జికి ఉంటాయి. జీప్, అటెండర్, డ్రైవర్‌ను తెచ్చి కలెక్టర్ డిస్పోజల్‌లో ఉంచాలి. మీటింగ్స్ సొసైటీ జ్యూరిస్‌డిక్షన్‌లో ఉండవు. కలెక్టర్ ఆఫీసులోనో, బంగ్లాలోనో ఉంటాయి. సూపర్‌విజన్ లేదు, కలెక్టర్స్ పోయే అవసరం లేదని అనుకుంటారు. వారికి ఆ ఓపికా ఉండదు., టైం ఉండదు. దాని వల్ల కోఆపరేటివ్ సిస్టం పర్పస్ డిఫీట్ అవుతుంది. బాబూరావుగారు చక్కగా చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో 1970-76లో ఇంట్రడ్యూస్ చేశారు. బిగినింగ్‌లో పరిస్థితి ఇప్పుడు లేదు. బిగినింగ్‌లో ఎకనమిక్ ఫీజిబిలిటీ కానీ, టెక్నికల్ ఫీజిబిలిటీ కానీ లేకుండా, ఏ రైతు అడిగినా, 10 పోల్స్, 20 పోల్స్ దూరంలో ఉన్నా చూడకుండా ఇచ్చేవారు. ఆ పరిస్థితి ఇప్పుడు లేదు. ఇప్పుడు ట్రాన్స్‌ఫార్మర్ కావాలంటే ఆరు నెలలు క్యూలో ఉండాలి. కన్స్యూమర్‌కు కనెక్షన్ కావాలన్నా ఆరు నెలలు క్యూలో ఉండాలి. ఫంక్షనల్ డ్యూటీస్, మెయిన్‌టెనెన్స్ తప్ప క్రొత్త కనెక్షన్స్ ఇవ్వడం లేదు. బాబూరావుగారు చెప్పారు. రిటైర్డ్ ఆఫీసర్స్‌ను ఇన్-ఛార్జిగా పెట్టడం వల్ల బ్యూరోక్రాట్ సిస్టమ్ డెవలప్ చేసి, వారిని పోషించడం తప్ప, రైతులను ఆదుకునే పరిస్థితి లేదు. ప్రజాస్వామ్యపరంగా ఎన్నికలు పెడితే బాగుంటుందని కోరాము. బిల్లు తెచ్చారు కనుక ఎన్నికలు ఎప్పుడు పెడతారో చెప్పాలి. ఆ విషయం చెప్పలేదు. ఎలక్ట్రిసిటీ రిఫార్మ్స్‌కు, దీనికి సంబంధం లేదు. సంబంధం ఉందనుకుంటే ఎప్పుడంటే అప్పుడు సొసైటీలను సూపర్‌సీడ్ చేసి, పర్సన్-ఇన్‌ఛార్జిలను పెట్టుకునే అధికారం ప్రభుత్వానికి ఉంది. సంవత్సరానికో, రెండు సంవత్సరాలకో వాడుకోవాలంటే వాడుకోవచ్చు. ఎప్పుడో వచ్చే దానికి ఇప్పుడు అవసరం లేదు. ఈ రోజున కరస్పాండెన్స్ లేదు, ఎలక్ట్రిసిటీ ఆఫీసర్స్‌తో నెగోషియేషన్ లేదు. ఇప్పుడు విచారిస్తాము అనడం సమంజసం కాదు. ఎప్పటి గురించో ఇప్పుడు చెప్పడం సమంజసం కాదు. మంత్రిగారు చెప్పాలి.

శ్రీ గద్దె బాబూరావు: వెంకటేశ్వర్‌గారు చెప్పారు. వాస్తవం. కలెక్టర్‌ను పర్సన్-ఇన్‌ఛార్జిగా పెడితే ఆ ఎం.డి ఎవరు ఉంటారో, వారు బోర్డ్ మీటింగ్‌కు పోవాలన్నా, ఏదయినా అర్జెంట్ ఫైల్స్ క్లియర్ చెయ్యాలన్నా, కనీసం ఇంటర్వ్యూ కూడా దొరకని పరిస్థితి ఉంటుంది. మరొక సమస్య ఉంది. ఇన్‌కమ్‌ట్యాక్స్ అనేది ఇక్కడ పెద్ద సమస్యగా ఉంది. మంత్రిగారు చెప్పారు. 6 సొసైటీలు లాభాలలో ఉన్నాయన్నారు. గత రెండు సంవత్సరాల నుంచీ ఫర్దర్ ఎన్‌హ్యాన్స్‌మెంట్‌కు కానీ డెవలప్‌మెంట్‌కు కానీ పోవడం లేదు. ప్రతి సొసైటీకి సంబంధించి కనీసం రు. 80 వేలు లేదా రు. 90 వేలు ఇన్‌కమ్‌ట్యాక్స్ సంవత్సరానికి కడుతున్నారు. ఎవరూ ఏమీ చెయ్యలేని పరిస్థితి. లాభాలు వచ్చే సొసైటీలకయినా ఒక యాక్షన్ ప్లాన్ తీసుకుని ఆ డబ్బు ఖర్చు చేస్తే, ఇన్‌కమ్‌ట్యాక్స్ కట్టే పని ఉండదు. అది చేస్తారా? లాభాలు వచ్చే సొసైటీలకు సంబంధించి చట్టంలో 10 శాతం ప్రజల కోసం ఖర్చు చెయ్యాలని ఉంది. ఆ పరిధిలో మంచినీటి బావులకు కానీ, రోడ్లకు కానీ, ఆరోగ్యానికి సంబంధించి కానీ ఖర్చు చెయ్యవచ్చని ఉంది. ఆ ప్రకారం కొంత ఖర్చు చేశారు. ఈ దరిమిలా ఈ ప్రాఫిట్‌లో 10 శాతం కూడా ఖర్చు చెయ్యడం లేదు. దీని మీద ఏం చర్యలు తీసుకుంటున్నారు? వెంటనే ఆదేశాలు ఇచ్చి, ఆ 10 శాతం ప్రాఫిట్‌ను ప్రజల బాగు కోసం ఖర్చు చేస్తారా? ఈ మూడు క్లారిఫికేషన్స్ అడుగుతున్నాను.

శ్రీ చిక్కాల రామచంద్రరావు: అధ్యక్షా, గౌరవసభ్యులు రామనారాయణ రెడ్డిగారు చెప్పారు. ఆత్మకూరు రెస్కోలో సరైన ఎంక్వయిరీ చెయ్యలేదని, మంత్రిగారికి పిటిషన్ ఇచ్చామని అయినా చెయ్యలేదని అన్నారు. ఆత్మకూరు రెస్కోకు 29.10.01న డైరెక్టర్ జనరల్ ఆఫ్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వారిచే ఎంక్వయిరీ చేయించడం జరిగింది. వారు కోఆపరేటివ్ సొసైటీల రిజిస్ట్రార్‌కు రిపోర్ట్ ఇచ్చారు. వారు సెక్షన్ 51 క్రింద ఎంక్వయిరీ చేశారు. ఈ లోగా ఎన్. వివేకానంద రెడ్డి అనే వ్యక్తి హైకోర్టుకు వెళ్లాడు. డబ్ల్యు.పి. నెం. 221741, 2001న వేశారు. దానిపై కోర్టులో పెండింగ్ ఉంది. మేము 26.2.01న కౌంటర్ వేశాము. ఎక్స్ ఎం.ఎల్.ఎ లక్ష్మీనాయుడు గారి మీద ఎంక్వయిరీ వేశాము.

సా 6.20

పోలీసు ఇన్స్పెక్టర్ గారు ట్రాన్స్‌కో విజిలెన్స్ వారు ఎంక్వయిరీ చేశారు. రిఫర్ చేసి 100 కెవి ట్రాన్స్‌ఫార్మర్, 21 స్తంభాలు అన్నీ కూడా ఐడెంటిఫై చేశారు. ఐడెంటిఫై చేసి ట్రాన్స్‌ఫార్మర్ స్వాధీనం చేసుకున్నారు. 21 స్తంభాలు లైన్‌లో ఉన్నాయి. కండక్టర్స్, ఇన్‌స్ట్రుమెంట్స్ అన్నీ ఉన్నాయి. అవన్నీ స్వాధీనం చేసుకోవలసిన అవసరం ఉంది. దాని మీద కేసు నమోదు చేశారు. క్రైమ్ నెంబర్ 15/2002 ఇవన్నీ చర్యలు తీసుకోవడం జరిగింది. అంతే కాకుండా కస్సరన్డ్ గుమస్తా అయిన జనార్ధనరెడ్డిని సస్పెండ్ చేయడం జరిగింది. అంతే కాకుండా కిష్టారెడ్డి గారు, పాపారావు గారు , పార్ధసారధి గారు, వెంకన్న గారు, బాబూరావు గారు చెప్పారు. ముఖ్యంగా వెంకన్న గారికి ముందే చెప్పాను. ఫోర్స్ 1976 లో ఎందుకు వచ్చింది అన్నారు. 1998 లో కూడా యాక్ట్ ఎమెండ్ చేయడం జరిగింది. దీనిని 1998 లో ఎమెండ్ చేసినప్పుడు "it shall be deemed to have come into force w.e.f. 1st November, 1976.

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్:- అధ్యక్షా, 1998 లో చేసిన తరువాత మధ్యలో ఏమీ తీసుకు రాలేదు.

శ్రీ చిక్కాల రామచంద్ర రావు:- ఆ యొక్క యాక్ట్‌కు అనుగుణంగా చేస్తున్నాము. అప్పుడు ఇది త్రీ ఇయర్స్‌కు చేశాము. 1998 నుంచి 2001 వరకు చేశాము. 2001 లో మళ్లీ చేశాము. 2002 వరకు ఉన్నాయి. మళ్లీ ఇప్పుడు చేస్తున్నాము. సేమ్ 1976 లో ఉన్న ప్రొవిజనే పెట్టడం జరిగింది. తరువాత ఎలక్షన్స్ గురించి నేను ముందే అన్ని విషయాలు తెలియజేశాను. ఎసెట్స్ అండ్ లయబిలిటీస్ ప్రాబ్లమ్స్ ఉన్నాయి. స్టాఫ్ ప్రాబ్లమ్ ఉంది. లిక్విడేషన్ చేయాలా, వద్దా అన్న ఆలోచన ఉంది. ట్రాన్స్‌కో, కో ఆపరేటివ్ డిపార్టుమెంటు రెండూ కలసి కూర్చుని చేయాలని ఉంది. చాలా విషయాలు చర్చించాలి. కన్స్యూమర్‌కు ఇచ్చే ట్యారిఫ్ ఏ విధంగా నిర్ణయించాలి అన్న విషయాలు అన్నీ చర్చించడానికి ఈ కమిటీ కూర్చుని త్వరలో నిర్ణయం తీసుకున్న తరువాత తప్పకుండా ఎలక్షన్స్ పెడతామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

CHAIRMAN: The question is:

"That this House disapproves the Andhra Pradesh Rural Electric Co-operatived Societies (Temporary Provisions) (Amendment) Ordinance, 2002, (A.P. Ordinance No.3 of 2002) promulgated by the Governor on 22nd May, 2002".

(Pause)

The motion was negastived and the Statutory Resolution was lost

CHAIRMAN: Now the Question is:

"That the Andhra Pradesh Rural Electric Co-operative Societies (Temporary Provisions) (Amendment) BIll, 2002 be taken into consideration"

(Pause)

The Motion wad adopted and the bill was considered.

## CLAUSES

CHAIRMAN: Now, the question is:"That Clauses 2, 3, 1, Enacting Formula and Long Title do stand part of the Bill"

(PAUSE)

The motion was adopted and the Clauses 2, 3, 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI CHIKKALA RAMACHANDRA RAO: Sir, I beg to move

"That the Andhra Pradesh Rural Electric Co-operative Societies (Temporary Provisions) (Amendment) Bill, 2002 be passed"

CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Rural Electric Co-operative Societies (Temporary Provisions) (Amendment) Bill, 2002 be passed"

(PAUSE)

The motion was adopted and the bill was passed.

## చట్టబద్ధ తీర్మానము
## 2. 2002, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ (సవరణ) ఆర్డినెన్సు (ఎ.పి.ఆర్డినెన్సు నెం . 5/2002)ను నిరాకరిస్తూ

SRI N. RAGHUVEERA REDDY: Mr. Chairman, Sir, I beg to move:

"That this House disapproves the Andhra Pradesh Panchayat Raj (Amendment) Ordinance, 2002 (A.P. Ordinance No.5 of 2002) promulgated by the Governor on 20th June, 2002"

CHAIRMAN: The Statutory Resolution was moved.

## ప్రభుత్వ బిల్లు
## 3. 2002, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ (సవరణ) బిల్లు (ఎల్.ఎ.బిల్లు 14/2002)

SRI P. SRINIVAS REDDY: Mr. Chairman, Sir, I beg to move:

"That the Andhra Pradesh Panchayat Raj (Amendment) Bill, 2002 be taken into consideration"

CHAIRMAN: The motion moved. Now discussion on both the statutory resolution and the Bill.

శ్రీ పి. శ్రీనివాస రెడ్డి:- అధ్యక్షా, ఇది ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ 1994 చట్టానికి కొన్ని సవరణలు. అందులో మొదటి సవరణ సెక్షన్-2 క్లాజ్ 12 కి ఇంతకు ముందు ఎక్జిక్యూటివ్ ఆఫీసర్ ఉండె. ఇప్పుడు గ్రామ కార్యదర్శిగా నియమించబడ్డారు కాబట్టి ఎక్జిక్యూటివ్ ఆఫీసర్ స్థానంలో గ్రామ కార్యదర్శి ఉంటారు.

సెక్షన్-3 లో దీనికి ఎమెండ్‌మెంట్ - ఒక గ్రామ పంచాయతీ ఏదైనా సందర్భంలో విడదీసినప్పుడు ఆ విడదీయబడిన గ్రామపంచాయతీకి కార్యదర్శిని నియమించే అధికారం కమిషనర్‌కు ఉండేది. అట్టి అధికారాన్ని ప్రభుత్వానికి కలిగిస్తూ ఈ సవరణ.

మూడవది. గ్రామ సభలు నిర్ణయించిన తేదీ తరువాత 10 రోజులలో జరగాలి. దానికి అధ్యక్షులుగా సర్పంచ్ గాని, ఉప సర్పంచ్ గాని ఉండవచ్చని సవరణ.

గ్రామ పంచాయతీలలో ఆ గ్రామ పంచాయతీ స్వయం సహాయక గ్రూపులు పంచాయతీల పరిధిలో ఈచ్ క్యాటగిరీ నుంచి కన్వీనర్లను గ్రామ పంచాయతీ సభ్యులుగా కో ఆప్ట్ చేయడానికి ఇది ఒక సవరణ. ఇంతకు ముందు కుష్టు రోగికి ఓటు చేయడానికి అనర్హతగా ఉండేది. అది తీసి వేస్తూ ఓటు వేయడానికి వీలు కలిగిస్తూ ఒక సవరణ. అదే విధంగా సెక్షన్-2 కొత్తగా ఏర్పాటు చేశాము. గ్రామ సభలు నిర్దేశించిన తేదీ తరువాత 10 రోజులలో సమావేశం జరపక పోతే నోటీసులు ఇచ్చిన తరువాత ఫలానా తేదీన జరపాలి అన్నప్పుడు ఆ విధంగా జరపనప్పుడు సర్పంచ్ పైన ఉప సర్పంచ్‌పైన పదవి కోల్పోవడానికి అవకాశం కల్పిస్తూ ఈ సవరణ.

అదే విధంగా ఆడిట్ విషయంలో నిర్ణయించిన కాల పరిమితిలో గ్రామ పంచాయతీల లెక్కలు ఆడిట్ చేయించడంలో విఫలం అయితే సర్పంచుల, ఉప సర్పంచుల పైన చర్య తీసుకోవడం కోసం ఒక సవరణ. అదే విధంగా గ్రామ కార్యదర్శి గ్రామ పంచాయతీ లో ప్రతి నెలా సమావేశం జరపాలి. కనీసం 90 రోజులలో జరపకపోతే ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శిపైన చర్య తీసుకోవడం ఒక సవరణ. ఒకవేళ సర్పంచ్ గారు అనుమతించక పోతే గ్రామ కార్యదర్శి నోటీసు ఇచ్చిన తరువాత కూడా సమావేశం జరపకపోతే గ్రామ కార్యదర్శే సమావేశం ఏర్పాటు చేయడానికి ఒక సవరణ. అదే విధంగా ప్రతి సంవత్సరం గ్రామ పంచాయతీ లెక్కలు ఆడిట్ చేయాలి. ఆడిట్ జాప్యం జరుగుతున్నది కాబట్టి లెక్కలు కరక్టు చేయడానికి ప్రతి సంవత్సరం ఛార్టెడ్ ఎకౌంటెంట్ ను డైరెక్టర్ ఆఫ్ ఆడిట్ వారి దగ్గర ప్యానల్ ఉంటుంది. ఆ ప్యానల్ నుంచి అందులో ఉన్న సి.ఏ ని నియమించుకుని వారు లెక్కలు ఆడిట్ చేయించుకోవాలి. అందులో ఉన్న లెక్కలను సీఘ్రుతరం చేయడానికి దోహద పడుతుంది. ఇది ఒక సవరణ. ఇది వరకు ఈ చట్టం ద్వారా ఏదైనా చర్య తీసుకోవలసి వస్తే డిస్ట్రిక్ట్ మున్సిఫ్ ఉండేవారు. ఇప్పుడు డిస్ట్రిక్ట్ మునిసిఫ్‌కు బదులు డిస్ట్రిక్ట్ కోర్టు అని మార్చడానికి దీనిలో ఉన్న ప్రధాన సవరణ. కనుక దీనిని గౌరవ సభ్యులు అందరూ ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:- అధ్యక్షా, మంత్రి గారు మరి ఇది పూర్తిగా తెలిసి ఈ బిల్లును సభ ముందు ఉంచారో, లేక అధికారులు తయారు చేస్తే ఇక్కడ తెచ్చి మా ముందు చదువుతున్నారో మాకు అర్థం కావడం లేదు. ఒకవేళ తెలిసి ఉండి ఇక్కడ పెడితే మాత్రం మంత్రి గారు చాలా తప్పిదం చేస్తున్నారు. మీరు ఇంకొకసారి ఆలోచన చేయండి అని మంత్రి గారికి చెబుతున్నాను. నాకు అనిపిస్తున్నది - మంత్రి గారు సీనియర్, పెద్దమనిషిగా కనిపిస్తున్నారు కాబట్టి ఇది తెలిసి తీసుకు రాలేదు. అధికారులు రాసి ఇచ్చిన దానిని చదివి వినిపించారు అనిపిస్తున్నది.

సెక్షన్–2 లో ఎగ్జిక్యూటివ్ అధారిటీ అన్న దానికి బదులు సెక్రటరీ గా చేసినా ఎటువంటి అభ్యంతరం లేదు. అది బాగానే ఉంది.

సా. 6–30

సెక్షన్ 3లో కమీషనర్ గారికి వున్న అధికారాన్ని గవర్నమెంట్‌కు బదాలాయించారు. అంటే డీ సెంట్రలైజేషన్ చేసేది పోయి, మనకు సమస్యలు త్వరగా పరిష్కారం కావాలనేది పోయి కమీషనర్ నుంచి పవర్స్ తీసి గవర్నమెంట్‌లో పెట్టుకున్నారు. కమీషనర్ కూడా సీనియర్ ఐ.ఎ.ఎస్. ఆఫీసరే. ఇది ఏ విధంగాను సబబు కాదు. అదే విధంగా గవర్నమెంట్ అంటే చివరకు సెక్రటరీనో, మంత్రిగారో, అది కూడా ముఖ్యమంత్రిగారి ఆఫీసుకే తాకట్టు పెడుతున్నారో కొంచెము వివరించాలి. ఏది ఏమైనా కూడా కమీషనర్లే అంటే సరిపోతుంది.

సెక్షన్ 6లో గ్రామ సభ పెట్టాలని, దానికి సర్పంచ్ లేక ఉప సర్పంచ్‌నో ప్రిసైడ్ చేయాలని అన్నారు. సంతోషం. బాగానే వున్నది. వాళ్లకు అధికారాలు ఏమీ లేకపోయినా కనీసం ఆ కుర్చీ అయినా మిగిల్చినందులకు మంత్రిగారిని అభినందిస్తున్నాను. ఏది ఏమైనా ఇక్కడకు వచ్చేసరికి కో ఆప్షన్ ఆఫ్ మెంబర్స్ ఫ్రం సెల్ఫ్ హెల్ప్ గ్రూప్, ఫంక్షనల్ గ్రూప్ అని అన్నారు.

సెక్షన్ 7లో సర్పంచ్ అధ్యక్షతలో కోఆప్టెడ్ మెంబర్స్‌ను ఎన్నుకోవాలని పెట్టారు. జిల్లా పరిషత్‌లు, మండలాలు చేస్తున్నాము. కో ఆప్షన్ అనేది ఎవరు చూసుకుంటారు? ఈ రోజు ఒక మైనారిటీ సభ్యుడిని మనం కో ఆప్ట్ చేసుకుంటే ఆ మండలంలో వున్న మెంబర్‌లు లేకపోతే ఆ జిల్లా పరిషత్‌లో వుండే మెంబర్‌లు, లేకపోతే మున్సిపాలిటీలో వున్న ఎలెక్టెడ్ మెంబర్లు చూసుకుంటారు. ఇది న్యాయమైనటువంటిది. సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు, ఫంక్షనల్ గ్రూపులు ఒక్కొక్కటి తీసుకోవాలనే దానిలో ఎవ్వరికి అభ్యంతరం లేదు. కాకపోతే ఎవరిని కో ఆప్ట్ చేసుకోవాలనే విచక్షణ కానీ, అధికారం కానీ ఆ గ్రామ పంచాయతీ మెంబర్లకు వదలాలి కానీ వారు ఇక్కడ ఎక్స్‌ప్లెయిన్ చేసిన ప్రకారం నాకు అర్థం అయినది ఆ గ్రూప్‌లో వున్న వాళ్లు ఎలెక్ట్ అయినా, ఆ ఎలెక్ట్ అయిన వాళ్లు ఇక్కడకు వస్తారు. కో ఆప్షన్ అన్న దానికి అవకాశం ఏమి వున్నది? ఇది తప్పు. ఆ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్‌లో కానీ లేకపోతే ఫంక్షనల్ బాడీస్‌లో కానీ వున్న వాళ్లను ఎవ్వరిని కో ఆప్ట్ చేసుకోవాలనే అధికారం ఈ ఎలెక్ట్ అయిన గ్రామ పంచాయతీ సభ్యులకే ఉంటుంది కానీ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్‌కు అధికారం వుండడం అనేది కరెక్ట్ కాదు. అలాంటప్పుడు కో ఆప్షన్ అనే దానికి అర్థమే లేదు. కో ఆప్షన్ వాళ్లకు ఎక్కడ ఇచ్చారు? దానికి అవకాశం లేదు. అది చాలా తప్పు.

సెక్షన్ 19లో కుష్టు రోగి అయినచో అనే సవరణకు మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. వాళ్లను అంటరాని వాళ్లుగా చూడకూడదు. ఆ సవరణకు మేము అభినందిస్తున్నాము.

ఆడిట్ విషయంగా డిస్ క్వాలిఫికేషన్ ఆఫ్ సర్పంచ్ ఆర్ ఉప సర్పంచ్ అన్నారు. ఆడిట్ చేయించకపోవడమనేది తప్పే.ఆడిట్ చేయించాలి. ప్రజా ధనానికి ఖచ్చితంగా ఆడిట్ అనేది జరగాలి. అంతవరకు మినిష్టర్‌గారితో అగ్రీ అవుతున్నాను.

ఇన్‌సర్షన్ ఆఫ్ న్యూ సెక్షన్ 20–ఎలో తీసుకువచ్చారు. గ్రామ సభను సర్పంచ్‌గారు కానీ, లేక ఉప సర్పంచ్‌గారు కానీ నిర్వహించకపోతే వాళ్లను అనర్హులుగా చేస్తాము. మరల వచ్చే ఎన్నికలలో వాళ్లు కంటెస్ట్ చేయడానికి వీలు లేదనేది తీసుకువచ్చారు. సమావేశాలు పెట్టాలి. మన రాష్ట్రం నుంచి ఒక ఉన్నత స్థాయికి ఎదిగిన బాలయోగిగారు ఆంధ్ర రాష్ట్రం లాంటి పెద్ద రాష్ట్రాలలో మినిమమ్ 100 రోజులు అసెంబ్లీ సమావేశాలు పెట్టాలంటే మనం 50 రోజులు ఈ సభను నిర్వహించుకోడానికే చాలా కష్టపడుతున్నాము. బాలయోగిగారిని మేము చాలా గౌరవిస్తాము. ఒక ప్రజాస్వామ్య వ్యవస్థను పటిష్టపరచడానికి, గౌరవం పెంచడానికి కృషి చేసిన వ్యక్తి కాబట్టి కాంగ్రెస్ పార్టీగా మేము ఆయన నియోజక వర్గంలో క్యాండిడేట్‌ను నిలబెట్టకుండా

యునానిమస్‌గా ఎన్నిక కావడానికి తోడ్పడ్డాము. అంటే అంత ఉన్నతమైన స్థాయిలో వున్న స్పీకర్‌గారు స్పీకర్ల సమావేశం నిర్వహించి చెప్పిన తరువాత కూడ వంద రోజులు సమావేశాలు నిర్వహించడం లేదు. సమావేశాలకు 10 రోజుల ముందు నోటీసు ఇస్తారు. కానీ ఇక్కడ గ్రామ సభను నిర్వహించక పోతే అతనిని డిస్‌క్వాలిఫై చేయడం ఎంత వరకు కరెక్ట్? ఈ రోజు రాష్ట్రంలో చాలా మంది కాంగ్రెస్ పార్టీ వాళ్లో, లేకపోతే కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వాళ్లో లేకపోతే వామ పక్షాలకు సంబంధించిన వాళ్ల సర్పంచ్‌లుగా ఎలెక్ట్ అయ్యారు. రేపు మీరు జన్మభూమి కార్యక్రమాలు పెట్టి గ్రామ సభలు పెట్టాలని నిర్దేశిస్తారు. అక్కడ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టే దానిలో భాగంగా అతను అక్కడ పార్టిసిపేట్ కాకపోతేనో మీరు కంపల్సరీగా ఒక సర్పంచ్ అనే వాడు స్వతంత్రంగా ఎలెక్ట్ అయిన వాడు. ఇక్కడి నుంచి నిర్దేశించే అధికారాలు మీకు లేవు. నెలకు ఒక సభ పెట్టుకోవాలి. లేకపోతే 90 రోజులకు ఒకటి జనరల్‌గా అందరితో కలిసి గ్రామ సభ పెట్టుకోవాలి. దానిలో తప్పు లేదు. దీని వెనుక వున్న తిరకాసు ఏమిటంటే ఎటు తిరిగి అక్కడ సభ పెట్టుకోవాలనేది సరైనది కాదని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. అంతేగాకుండా ఆడిట్ చేసుకోవాలనే దానిలో మేము సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాము. ఖచ్చితంగా ఆడిట్ జరగాలి. జరిగి తీరాలి.

సెక్షన్ 22 క్రింద డిస్ట్రిక్ట్ మున్సిఫ్ నుంచి డిస్ట్రిక్ట్ కోర్టుకు సబ్‌స్టిట్యూట్ చేశారు. ఎందుకు చేశారు? ఒక సర్పంచ్ అక్కడ మున్సిఫ్ దగ్గర ఏదైనా పంచాయతీకి సంబంధించి అక్కడ పరిష్కారం చేసుకోకుండా డిస్ట్రిక్ట్ కోర్టుకు తీసుకుపోవలసిన అవసరం ఏమి వచ్చింది? దానిని వివరించవలసిన అవసరం వున్నది. మంత్రిగారు కన్‌విన్స్ చేయగలిగితే మాకు ఏవీ అభ్యంతరం లేదు. కన్‌విన్స్ చేయకపోతే మాత్రం అది కరెక్ట్ కాదు. ఎందుకంటే సర్పంచ్ స్థాయి అనేది డిస్ట్రిక్ట్ లోపల తిరిగి రావలసిన అవసరం లేదు. మరి అక్కడనే పరిష్కారం చేసుకునే దిశలో అక్కడనే వారికి వదిలి వేయడం కరెక్ట్ అనేది నాకు అనిపిస్తున్నది.

తరువాత సెక్షన్ 31కు అమెండ్‌మెంట్ అన్యాయంగా వున్నది. దయచేసి ఆలోచన చేయాలి. నెలకు ఒక మీటింగ్ పెట్టాలి. సర్పంచ్ పెట్టాలి, లేక ఉప సర్పంచ్ పెట్టాలి. అమెండ్‌మెంట్ తీసుకువచ్చేముందు దయచేసి ఆలోచన చెయ్యండి. ఏదో కారణంతో సర్పంచ్ లేదా ఉప సర్పంచ్ పెట్టకపోతే నెక్స్ట్ అవకాశం ఎవరికి ఇవ్వాలి? అక్కడున్న మెంబర్లలో ఎలెక్ట్ చేసుకుని ఆ సమావేశానికి అతన్ని ప్రిసైడ్ చేయడం, లేకపోతే అతను మీటింగ్ కన్‌విన్స్ చేయడం ప్రజాస్వామ్యంలో ఒప్పుకోవచ్చు. మంత్రిగారు తెలిసి చేశారో, తెలియక చేశారో కానీ ఇక్కడ బాధ కలుగుతున్నది. పంచాయతీ సెక్రటరీ shall himself convene the meeting. Who is this Secretary? Is he an elected member? ప్రజాస్వామ్యంలో మహాత్మాగాంధీగారు కలలు కన్న గ్రామ స్వరాజ్యం రావాలని అందరం ఆకాంక్షిస్తూ వున్నాము . సర్పంచ్ ఫెయిల్ అయితే ఉప సర్పంచ్ వున్నారు. ఉప సర్పంచ్ ఫెయిల్ అయితే మెజారిటీ మెంబర్లు ఎవరినైతే ఎలెక్ట్ చేసుకుంటారో, వారు ఆ మీటింగ్ కన్వీన్ చేయాలి .కానీ పంచాయతీ సెక్రటరీ షల్ హిమ్‌సెల్ఫ్ కం ఇన్ ద మీటింగ్. ఇది తప్పు. అతను ఎవరు? ఎలా ఇస్తారు సెక్రటరీకి?
సా. 6.40

హూ ఈజ్ హి? ఎట్లా ఇస్తారు మీరు సెక్రెటరీకి? అది తప్పు, కరెక్ట్ కాదు. దీనికి కూడా మీరు విత్‌డ్రా చేసుకోవలసిన అవసరం ఉంది. ఈ ఎమెండ్‌మెంట్ సరైంది కాదు. సెక్షన్ 266 కు ఏమి ఎమెండ్‌మెంట్ తీసుకువచ్చారో నాకైతే అర్థం కాలేదు. ఎవ్రి లోకల్ బాడీ షెల్ ఎంగేజ్ చార్టర్డ్ ఎకౌంటెంట్ ఫర్ ది స్పీడీ ఫైనలైజేషన్ ఆఫ్ దెయిర్ ఎకౌంట్స్ అన్నారు. ప్రైవేట్ చార్టర్డ్ ఎకౌంటెంట్‌ను ఎంగేజ్ చేసుకోవాలన్నారు. నేను కూడా ఇన్‌కం టాక్స్ ఎసెసీనే. ఇక్కడ వున్నవాళ్లు చాలా మంది ఇన్‌కం టాక్స్ ఎసెసీలే. ప్రైవేట్ చార్టర్డ్ ఎకౌంటెంట్ అంటే మన కనుసన్నలలో పని చేసేవాడే కాని ప్రభుత్వానికి అతనిమీద నియంత్రణ లేదు. ఇది చరిత్ర చెప్పిన సత్యం . మీరు కంపల్సరీగా ఆడిట్ చేసుకోవాలనే ఆదేశం బాగానే ఉంది. అంతే తప్ప ప్రైవేటు చార్టర్డ్ ఎకౌంటెంట్ అనేది సమంజసం కాదు. కొన్ని దశాబ్దాలుగా లోకల్ ఫండ్ ఆడిట్ వుంది, అది స్టేట్ గవర్నమెంట్‌కు సంబంధించింది. అందులో దాదాపు రెండు వేల మంది సిబ్బంది ఉన్నారు. అలాంటప్పుడు వీటి ఆడిట్‌ను ప్రైవేటు చార్టర్డ్ ఎకౌంటెంట్స్‌కు అప్పగించడం సరైంది కాదు. ప్రైవేట్ చార్టర్డ్ ఎకౌంటెంట్‌ను ఎంగేజ్ చేసుకోవాలంటే డిస్ట్రిక్ట్ హెడ్‌క్వార్టర్స్‌కు పోవాలి. అతను

ఎంత డిమాండ్ చేస్తాడో తెలియదు. అతనికి ఎంత పర్సెంటేజ్ ఇవ్వాలో మీరు స్పెసిఫై చేయలేదు. వారికి 0.5 పర్సెంట్ ఇవ్వాలా లేక 0.1 పర్సెంట్ ఇవ్వాలా అనేది మీరు స్పెసిఫై చేయలేదు. దానిమీద వాడు ఎంత దండుకొంటాడో తెలియదు. ఒక విషయం మాత్రం చెప్పాలి, ఇది దొంగలకు తాళంచెవి ఇచ్చినట్టుగా వుంటుంది, ఇది సరైంది కాదు. గవర్నమెంట్ ఆడిటర్ల చేత ఆడిట్ చేయించకుండా ప్రైవేటువారి చేత ఆడిట్ చేయిస్తే వారు లాలూచీ పడి పూర్తిగా గండి కొట్టే అవకాశం వుంది. ఒక్క విషయం మంత్రిగారికి మనవిచేస్తున్నాను, ఒకసారి పునరాలోచన చేయాలని మనవిచేస్తున్నాను. ప్రపంచ వ్యాపితంగా ఎంతో గొప్ప పేరు వున్న అండర్‌సన్ అనే ప్రైవేటు కంపెనీ అనేక సంవత్సరాలుగా ఆడిట్ చేస్తున్నది. అమెరికాలోని ఎన్రాన్ మరియు ఓల్‌కామ్ అనే కంపెనీలలో అనేక బిలియన్ డాలర్ల కుంభకోణం జరిగింది. పెద్ద కుంభకోణం జరిగితే అండర్‌సన్ అనే ప్రై వేటు ఆడిట్ కంపెనీ చివరకు చేతులు ఎత్తివేసింది, ప్రేక్షక పాత్ర వహించింది. చివరకు సదరు కంపెనీలతో లాలూచీపడి తనకేమీ బాధ్యత లేదని తప్పించుకొంది. ప్రపంచ షేర్ మార్కెట్‌ను కుదిపివేసిన ఆ సంఘటన గురించి మీరు ఆలోచన చేయండని మీ దృష్టికి తెస్తున్నాను. అదేవిధంగా ఈ రాష్ట్రంలోని 593 మునిసిపాలిటీలలో ఆడిట్ బాధ్యతను 2001 జనవరిలో ప్రై వేటు ఆడిటర్స్‌కు అప్పగించారు, కాని వారు ఇప్పటివరకు ఆడిట్ పూర్తిచేసింది మూడింటిలో మాత్రమే. ప్రైవేటు వాళ్లకు ఆడిట్ అప్పగించి ఒకటిన్నర సంవత్సరం అయితే 593 మునిసిపాలిటీలలో ఇప్పటివరకు ఆడిట్ చేసింది మూడింటిలో మాత్రమే. వారు ఎంత స్పీడ్‌గా చేస్తున్నారో ఒక్కసారి ఆలోచించండి. అదీకాక ఈనాడు ప్రైవేటు ఆడిటర్లపై ప్రభుత్వ నియంత్రణ వుండడానికి ఒ క సిస్టం లేదు. దానినిగురించి ఆలోచన చేయవలసిన అవసరం వుందని కూడా మంత్రిగారిని అడుగుతున్నాను. ఇందులోని సెక్షన్ 20 –బి ప్రకారం సర్పంచులు ఆడిట్‌ను పూర్తి చేయించుకోలేకపోతే తన బాధ్యతనుంచి విరమించుకోవాలనే నిబంధన స్పష్టంగా వుంది. ప్రభుత్వ ఆడిట్ సరైంది కాదని ప్రైవేటు ఆడిటర్లకు అప్పజెప్పడంలో ఆంతర్యం ఏమిటో నాకు అర్థం కావడం లేదు. మీరుస్పెసిఫిగా చెప్పారు, ఈరోజున సర్పంచ్‌లు ఆడిట్ చేయించుకోకపోతే మీ పదవి ఊడిపోతుందని అంటారు, లోకల్ ఫండ్ వారి ద్వారా చేయించమంటే ఖచ్చితంగా పరుగెత్తుకు వస్తారు, తప్పించుకొనే సమస్య లేదు, ఎందుకంటే వారి పదవి ఊడిపోతుంది కాబట్టి. కాని ఈవిధంగా ఖచ్చితంగా ఆడిట్ చేయించుకోవాలన్న నిబంధన పెట్టి, లేదు నువ్వు ప్రైవేటు ఆడిటర్స్‌తో ఆడిట్ చేయించుకో అని అంటే ఇది ప్రభుత్వం లాలూచీ పడడంవల్ల జరిగిందా, దేనివల్ల జరిగింది? దీనిద్వారా ఏమి అర్థం వస్తుంది? ఇది చాలా తప్పు. మీరు చేసింది కరెక్ట్ కాదు. దీనిని మీరు ఉపసంహరించుకోవలసిన అవసరం ఉంది. అదేవిధంగా రాష్ట్రంలో ఆడిట్ శాఖను బలోపేతం చేస్తామని మంత్రులు అనేక సందర్భాలలో చెప్పారు. అలాంటిది ఈరోజు ఆడిట్‌ను ప్రైవేటువాళ్లతో చేయించుకొమ్మని చెప్పి చేతులు దులిపేసుకొంటే అయిపోతుందా? రాష్ట్రంలో రెండు వేల మంది ఆడిటర్స్ వున్నారు, జిల్లా పరిషత్‌లలోగాని, మండలాలలోగాని 90, 95 శాతం ఆడిట్ జరుగుతున్నది. రాష్ట్రంలో ఎస్టబ్లిష్డ్ సిస్టం వున్నది. జిల్లా పరిషత్‌లలోగాని, మండలాలలోగాని అధికారులు ఉన్నారు. అక్కడి అధికారులు ఆడిటర్స్‌ను ఎప్పటికప్పుడు తీసుకువెడుతున్నారు. అయితే గ్రామ పంచాయతీలలో మాత్రం ఒక సిస్టం ఎస్టబ్లిష్ అవ్వలేదు. అది ఖచ్చితంగా నిర్వహించబడలేదు. మీరు ఆడిట్ చేయించకపోతే మీ పదవులు ఊడిపోతాయంటున్నారు. ఇప్పుడు మీరు సెక్రెటరీలను పెట్టారు, ఆడిట్ చేయించే బాధ్యత సెక్రెటరీ మీద వుంది. ఇప్పుడు సెక్షన్–బి పెట్టారు కాబట్టి తమ పదవి ఊడిపోతుందనే భయంతో వారు ఆడిట్ చేయిస్తారు. కాని ఇప్పుడు మీరు ప్రైవేటు ఆడిటర్ల చేత ఆడింట్ చేయించుకొండి అని అంటే వారికి అదనంగా డబ్బు ఇవ్వాలి . ఇప్పుడు రాష్ట్రంలో వున్న 2000 మంది సిబ్బంది పనీపాటా లేకుండా ఉన్నారు. వాళ్లకు మీరు కంప్యూటర్స్ ఇవ్వవచ్చు. ఈనాడు రాష్ట్రంలోని అన్ని డిపార్ట్‌మెంట్లలో కంప్యూటర్ పెట్టారు. అలాంటప్పుడు లోకల్ ఫండ్ ఆడిట్ వారికి కంప్యూటర్లను ఎందుకు ప్రొవైడ్ చేయలేకపోయారు? ఇప్పటికైనా వారికి కంప్యూటర్లను ప్రొవైడ్ చేస్తే ఇమిడియట్‌గా సమస్య పరిష్కారమౌతుంకదా? మీరు ఈవిధంగా తీసుకురావడం అనేది ఏమాత్రం సమర్థనీయం కాదు. ఒకవేళ ప్రైవేటు ఆడిటర్స్ వచ్చినా వారు ఫైనాన్షియల్ ఆడిట్ మాత్రం చేయగలుగుతారు, ఒక బ్యాలెన్స్ షీట్ తయారుచేసి ముఖాన పడేస్తారు తప్ప అది పరిపూర్ణంగాను, సమగ్రంగాను ఉండడానికి అవకాశం లేనే లేదనేది ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇప్పుడు విలేజ్ సెక్రెటరీస్ వచ్చారు కాబట్టి రికార్డ్స్ అన్నీ ప్రాపర్‌గా వుంటాయి, లోకల్ ఫండ్ ఆడిట్‌ద్వారా ఆడిట్ చేయించవచ్చు. ఈ పరిస్థితులలో మీరు తీసుకువచ్చిన ఈ బిల్లు ఏమాత్రం సమంజసం కాదు. మీరు ఒక ప్రక్క గ్రామ

పంచాయతీలను బలోపేతం చేయాలంటూనే మరోప్రక్క ఇలాంటి చర్యల ద్వారా ఇంకా నిర్వీర్యం చేయడం అప్రజాస్వామ్యం, సరైంది కాదు. దయచేసి ప్రిస్టేజ్‌కు పోవద్దు, మంత్రిగారు చెడ్డ పేరు తెచ్చుకోవద్దు. రాజకీయాలలో వుంటాను, మళ్లీ ఎలక్షన్లనో పోటీ చేస్తాను అనుకొంటే ఒక్కరుకాదు, ఇద్దరు కాదు, 20 వేలకు పైబడి వున్న సర్పంచులదృష్టిలో మీరు ఏ పాత్ర వహిస్తారో ఆలోచన చేసుకోండి. మంత్రిగారు మా జిల్లాకు ఇన్‌ఛార్జ్ మంత్రిగా వున్నారు కాబట్టి వారంటే నాకు ప్రత్యేకమైన అభిమానం, వారికి చెడ్డ పేరు వస్తే మాకు కూడా బాధగా వుంటుంది కాబట్టి దీనిని
ఉపసంహరించుకొమ్మని చెప్పడంలేదు కాని సెలక్ట్ కమిటీకి పంపించండి. సెలక్ట్ కమిటీకి పంపినట్లయితే అవసరమైన మార్పులు, చేర్పులుచేసి మీరు గ్రామ సచివాలయం అనే కొత్త వ్యవస్థను తీసుకువచ్చారు కాబట్టి దానిని మరింత బలోపేతం చేసే అవకాశం ఉంది. సెలక్ట్ కమిటీకి పంపితే ఎక్స్‌పర్ట్స్‌ను, సర్పంచులను పిలిచి సమగ్రమైన బిల్లును తీసుకురావడానికి అవకాశం వుంటుంది కాబట్టి దయచేసి సెలక్ట్ కమిటీకి పంపించవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.
సా.6.50

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, పంచాయితీరాజ్ బిల్లును సభలో ప్రవేశపెడుతున్నారని నాకు చెపితే, నేను ఏమనుకొన్నానంటే, 73, 74 రాజ్యాంగ సవరణల ప్రకారం, క్రింది స్థాయిలో ఇంకా పవర్స్‌ను ఎక్కువ ఇవ్వడానికేమో అనుకొన్నాను. కాని ఈ బిల్లును చూస్తుంటే, వారికి ఉన్నటువంటి చిన్న చిన్న పవర్స్‌ను కూడ తీసేసుకొని, వారి మీద పెత్తనం చేద్దామనే ప్రయత్నం అక్కడక్కడ కనపడుతున్నది.

అధ్యక్షా, ఈ రోజున గ్రామ కార్యదర్శి వ్యవస్థను తీసుకొని వచ్చారు. కొన్ని గ్రామ పంచాయితీల్లో ఇప్పటికే డబ్బు లేదు. దానికితోడు గ్రామ పంచాయితీ కార్యదర్శిని తీసుకొని వచ్చి పెట్టారు. అటువంటి గ్రామాలను మీరు ఏమి చేస్తారు? దానికి ఆల్టర్‌నేటివ్స్ చెప్పి, మేము ఈ రకంగా ప్రొవైడ్ చేస్తున్నాం, లేదా వారికి భారం లేకుండా మేము చేసుకొంటున్నాం అనే మాట ఏదైనా ఉంటే అది చెప్పమనండి మేము సంతోషిస్తాం .

అదే రకంగా అధ్యక్షా, దీంట్లో కొన్ని సవరణలు తీసుకొని వచ్చారు. గ్రామ పంచాయతీలను విడగొట్టేటప్పుడు దానికి సంబంధించి ఈ సవరణ అన్నారు. కాని గ్రామ పంచాయితీలను విడగొట్టడానికి, కొన్ని కొత్త గ్రామ పంచాయితలను ఏర్పాటు చేయడానికి గవర్నమెంట్ దగ్గర ఏదైన పద్ధతి ఉందా? లేదా గవర్నమెంట్ వాళ్లు ఏది అనుకొంటే అది విడిపోతుందా? గ్రామ పంచాయితీని విడగొట్టడం అంటే ఏరియా ఇంత ఉంటే దానిని రెండు భాగాలుగా చేస్తామని అని చెపుతుందా? లేక రెండు పల్లెలు ఉన్నాయి, అవి రెండూ సెపరేట్‌గా ఉన్నాయి, అది వేరు, ఇది వేరు అని చెప్పండి. లేదా ఆ పల్లెలో ఇంత పాప్యులేషన్ ఉంది, కాబట్టి పాప్యులేషన్ ఆధారంగా డివిజన్ చేస్తున్నాం అన్నా చెప్పండి. కాదూ, దీనికి ఇంత ఇన్‌కమ్ ఉంది, ఆ గ్రామానికి ఇంకా ఎక్కువుగా ఉంది, కాబట్టి దాని ప్రకారం అయినా చేస్తాం అని చెప్పండి. ఆ రకంగాలేదు. విచక్షణారహితంగా ఉన్నాయి. కొన్ని గ్రామాల్లో ఏమో 20 నుండి 25 వేల వరకు జనాభా ఉంటుంది. అదే విధంగా ఒక పంచాయితీ పరిధిలోని పల్లెలు వేర్వేరుగా ఉన్న సందర్భాలు కూడ ఉన్నాయి. అట్లాగే కలిసి ఉన్న పంచాయితీలు కూడ ఉన్నాయి. ఇది ఏ రకంగా సమంజసం? అట్లాగే ఒకే రెవెన్యూ విలేజ్‌లో సర్వే నంబర్లు వేర్వేరుగా ఉంటున్నాయి. ఈ ఊరిలో ఉండి వ్యవసాయం చేసుకొంటే, అతనికి వేరే ఊరిలోని సర్వే నంబరుకు కలుపుతున్నారు. ఆ ఊరిలో ఉన్న సర్వే నంబరును ఈ ఊరికి కలుపుతున్నారు. దీంట్లో క్లాసికల్ కేసు ఏమిటంటే, నా నియోజకవర్గంలోని నాదర్‌గుల్, గుర్రంగూడ గ్రామాలున్నాయి. ఈ గ్రామాల్లో ప్రక్క ప్రక్కన ఒకే సర్వే నంబర్లు ఉంటాయి. అవి ఏ ఊరివో తెలియదు. దానిని ఆధారంగా చేసుకొని, మధ్యదళారీలు ఇష్టం వచ్చినట్లుగా భూములను అమ్ముకొంటున్నారు. దానివల్ల ఒక గ్రామానికి రావలసిన ఆదాయం మరొక గ్రామానికి పోతున్నది. దీని గురించి అనేక సందర్భాల్లో చెప్పినా, దానికి రెమిడీ లేదు. కనీసం ఇప్పుడైనా సమాధానం చెప్పేటప్పుడు, గ్రామ విభజన విషయంలో ఏమి చర్య తీసుకొంటారో మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

గ్రామ పంచాయితీలో కోఆప్టెడ్ మెంబర్స్‌గా స్వయం సహాయక గ్రూపుల కన్వీనర్లను ఎన్నుకొనే దాంట్లో ప్రాబ్లమ్ లేదు. వారిని ఇన్‌క్లూడ్ చేయండి. కాని ఎవరు చేయాలి? గ్రామ కార్యదర్శి చేయాలి, గవర్నమెంట్ అపాయింట్ చేయాలి అని అన్నారు. గవర్నమెంట్ అపాయింట్ చేయడం అంటే పంచాయితీకి ఎన్నుకొన్న వారు ఎక్కడకు తారండీ? జిల్లా పరిషత్, మండల పరిషత్, మున్సిపల్ కార్పోరేషన్లలో ఎన్నికైన ప్రతినిధులే తమ కోఆప్టెడ్ మెంబర్లను ఎన్నుకొనే అవకాశం ఉండగా, గ్రామ పంచాయితీకి వచ్చేసరికి ప్రభుత్వమే కోఆప్ట్‌చేసుకోవాలనే ఆలోచన ఎందుకు వచ్చింది? కాబట్టి దీని గురించి కూడ ప్రభుత్వం సవరణ తీసుకొని రావలసిన అవసరం ఉంది.

90 రోజుల లోపల గ్రామ పంచాయితీ సమావేశం నిర్వహించకపోతే, సర్పంచ్‌ను తీసేస్తామంటున్నారు. అంటే అది మెడ మీద కత్తి వంటింది అన్న మాట. ఇంతవరకు ఎవరినీ ఆ విధంగా తీయలేదు. తీసేస్తామని చెప్పి, నోటీసు ఇవ్వడం లేకపోతే క్రింద ఉన్నటువంటి ఆఫీసర్స్ తీసేస్తామని చెప్పగానే ఇమ్మీడియేట్‌గా వస్తారు స్టే కొరకు. స్టే కొరకు తీసుకొని వచ్చి , వాళ్లు ఏ పార్టీ వారు అయినా సరే, నా వేలు కింద ఉండాలనే పద్ధతి ఏదయితే ఉందో అది ప్రభుత్వానికి మంచిది కాదు. గతంలో కాంగ్రెస్,ఇప్పుడు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంది. వారి స్టే గడువు పూర్తి కాకపుందే వారి కన్నా ముందే మంత్రులు పదవులు పోయే అవకాశం ఉంది. కాబట్టి ఆ విధంగా కాకుండా, 90 రోజుల లోపల సమావేశం నిర్వహించకపోతే, వారి చెక్ పవర్ కట్ చేయండి. కొన్ని రోజులు సస్పెండ్ చేయండి. కొంత చెక్ చేయడానికి, వాచ్ చేయడానికి ఆ రకంగా కండిషన్స్ పెట్టండి. ఆల్‌రెడీ మీరు ఇప్పుడు కార్యదర్శులను తీసుకొనివచ్చారు. కాబట్టి సమావేశాలు జరిగేలా చూడవలసిన పని వాళ్లది. సర్పంచ్‌లు మరచిపోవచ్చు. వారు మరచిపోతే, వీళ్లు గుర్తు చేస్తారు. ఈ రోజున మండలాల్లో ఎం .డి.ఓ.లు అదే విధంగా గుర్తు చేస్తున్నారు. వారం, పది రోజుల ముందు గడువు అయిపోతుందని చెప్పి వాళ్లు గుర్తు చేస్తున్నారు కాబట్టి అడ్జస్టు అవుతున్నది. కాబట్టి సమావేశం నిర్వహించకపోతే చెక్ పవర్ కట్ చేసినట్లయితే సగం అధికారం అక్కడే పోయినట్లవుతుంది. కాబట్టి ఆ రకంగా ఆలోచించండి. డైరక్టుగా వారిని తీసివేయడం సరైంది కాదు.

కుష్టు రోగులు పంచాయితీ ఎన్నికల్లో పోటీ చేసే విషయంలో ప్రస్తుతం ఉన్న డిస్‌క్వాలిఫికేషన్‌ను తొలగించడం చాల చక్కటి నిర్ణయం . మా దగ్గర కుష్టు రోగుల కాలనీలున్నాయి. దాంట్లో ఆల్‌రెడీ వాళ్లు మెంబర్స్‌గా ఉన్నారు. వారిని ఏ రకంగానూ దూరంగా పెట్టడం లేదు. వారు ఆల్‌రెడీ కలిసిపోయారు. అయితే ఈ సవరణ చట్టం ద్వారా వారిని అర్హులను చేయడం సక్రమమైన చర్య . మా దగ్గర అంబర్‌పేటలో ఒక ప్రత్యేక కాలనీ ఉంది. దానిని డెవలప్ చేసుకొని, వారినే మెంబర్లుగా ఎన్నికయ్యారని ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను.

పంచాయితీ సెక్రటరీ మీటింగ్‌ను కన్వీన్ చేస్తారని చెప్పారు. ఆయన మీటింగ్‌ను కన్వీన్ చేయడంలో ప్రాబ్లమ్ లేదు. కాని ప్రిసైడ్ ఎవరు చేస్తారు? ప్రిసైడ్ చేసిన తరువాత ఎవరు నిర్ణయం తీసుకొంటారు? చట్ట ప్రకారం, గ్రామ పంచాయితీ సర్పంచులు, సభ్యులు రిజల్యూషన్స్ పాస్ చేయాలి. అక్కడ డిస్కస్ చేసి,గ్రామ సభ నిర్వహించి, అక్కడ అమలు చేయాలి. అంతేకాని, నాన్ అఫీషియల్‌ను ప్రిసైడ్ చేయవచ్చునంటూ తీసుకొని వచ్చిన సవరణ సరైనది కాదు. నాన్ అఫీషియల్స్‌కు పవర్స్ ఇవ్వడం సరైంది కాదు.

ఇక ఫైనాన్స్ విషయానికి వస్తే, ఆడిటింగ్‌కు సంబంధించి, ఫైనాన్స్‌మినిస్టర్‌గారు చాల సందర్భాల్లో చెప్పారు, గత 20, 30 సంవత్సరాలుగా ఆడిటింగ్ జరగలేదని. గ్రామ పంచాయితీల్లోనే కాదు, మున్సిపాల్టీల్లో, కార్పోరేషన్లల్లో ఎక్కడా జరగలేదు. మున్సిపాల్టీల్లో, మున్సిపల్ కార్పోరేషన్లల్లో ఆడిట్ ఆఫీసర్స్ అవేలబుల్‌గా ఉన్నప్పటికీ, ఆడిటింగ్ జరగలేదు. కాబట్టి గ్రామ పంచాయితీల్లో ఆడిటింగ్ జరగలేదు కాబట్టి పనిష్ చేస్తాం అనే పద్ధతి కాకుండా మీరు వాళ్లకు కొన్ని సదుపాయాలు ఇవ్వండి.

రా.7.00

కొన్ని అవకాశాలు ఇవ్వండి. ఆ రకంగా ఇస్తే వారు ఆడిటింగులోకి వస్తారు.

ఇదెలా వుంటుందంటే, ఈ ఆడిట్ వాళ్లు హైదరాబాదులో ఉదయం బయల్దేరి వస్తారు. వారొచ్చేసరికి సర్పంచి దొరకడు. వాళ్లు తిరిగి వెళ్లిపోతారు. వారొచ్చేసరికి సర్పంచి ఉండాలనేం లేదు. కాని రెస్పాన్సిబిలిటీ అనేది ఏదైతే సర్పంచికి పెట్టారో అది సరైనదే. మీరు ఈ ఆడిటింగ్ చేయనట్లయితే మీ మీద చర్య తీసుకోబడుతుందని అనేది సరైనదే. కాని ప్రతి చిన్న తప్పుకూ ఉరి వెయ్యడం సరి కాదు. చిన్న తప్పుకి కూడా ఉరి వేసే పద్ధతి ఎక్కడా లేదు. అటువంటి కోవకి ఇది రాకుండా చూడాలి.

ఈ ఆడిటింగుకు వచ్చేసరికి, ఈరోజు ప్రైవేటు వాళ్లకి 20 సంవత్సరాల నుంచి ఆగిపోయాయి. స్టేట్ ఆడిట్ డిపార్టుమెంటు చేయలేకపోతున్నారు కాబట్టి ప్రైవేటు వాళ్లకి మేమిస్తున్నామని అన్నారు. ప్రైవెటైజేషను చేస్తున్నామన్నారు. ఓకే. చార్టెర్డ్ ఎకౌంటెంట్స్‌కి ఇస్తారు. ఇంతకు ముందు స్టేట్ ఆడిట్ డిపార్టుమెంటు వాళ్లకు గ్రామ పంచాయతీ నుంచి డబ్బు కట్టేవాళ్లం కాదు. ఈరోజు ఆడిటర్సుకు ఫీజు ఎవరు కడతారు? ప్రభుత్వం చెల్లిస్తుందా? ఒక గ్రామ పంచాయతీకి ఇంత ఇస్తామని చెబుతారా? ఇప్పుడున్న వాళ్లకి జీతాలు కూడా లేవు. ఉన్న పనులే చేసుకోలేకపోతున్నామని అంటూవుంటే ఈ ఆడిటర్సుకి ఫీజు ఎలా ఇవ్వాలి వాళ్లు? మీకొక డిపార్టుమెంటు ఉంది. వాళ్ల దగ్గర నుంచి పనులు తీసివేసి, డిస్‌మేంటిల్ చేసి, వారికి వాలంటరీ రిటైర్‌మెంటు ఇవ్వదలచుకున్నారా? ఆ డిపార్టుమెంటును పనికిరానిదని పక్కన పెట్టదలచుకున్నారా? వారు 2 వేల మంది వరకూ ఉన్నారంటున్నారు. వాళ్లేం చేస్తారు? లేదా ఆడిటింగు సెల్ఫ్‌ఎసెస్‌మెంటులోకి తెస్తారా?

చార్టెర్డ్ ఎకౌంటెంట్స్ ఆడిట్ చేశాక ఆ రిపోర్టును సూపర్‌చెక్ చేసేవాళ్లెవరు? ఈరోజు ఒక డిపార్టుమెంటు పైన సూపర్ చెక్స్ చేయడానికి వుంది. మరి చార్టెర్డ్ ఎకౌంటెంట్స్ ఆడిట్ చేశాక దాని మీద చెకింగ్ ఉంటుందా? వీళ్లు ఎవరికి రిపోర్టు చేయాలి? లేదా సెంట్రల్ గవర్నమెంటులో ఉన్నట్లు సి.ఎ.జి. ఉన్నట్లు, తర్వాత హౌస్, పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ ఉన్నట్లు ఆ రకంగా చెకింగ్ ఉంటుందా? ఉంటే చెప్పండి. లేదూ, ఈ చార్టెర్డ్ ఎకౌంటెంట్స్ ఎవరైతే ఉన్నారో వాళ్లు ఇచ్చిన రిపోర్టును స్క్రీనింగు చేస్తామని, ఈ ఆడిట్ డిపార్టుమెంటు వాళ్లే సెంట్రల్ గవర్నమెంటులో సి.ఎ.జి. ఉన్నట్లు ఆ రకంగా పవర్సు వారికి ఇస్తామనే ఆలోచన ఉందా? అదైనా చెప్పండి. ఒకవేళ ఆ రకంగా ఉంటే అల్టిమేట్‌గా వాళ్లు రిపోర్టు వారివ్వాలి, దాని మీద చెక్ చేయడానికి మనకు హౌస్ కమిటీ ఉన్నట్లు ఆ లెవెల్లో ఒక కమిటీని వేసే ఆలోచన ఉందా?

అదే విధంగా ప్రైవేటు, ప్రైవేటు అని కొన్నిసార్లు క్రేజీగా పోతున్నాం. ఇంతకు ముందు వారు చెప్పారు. కొన్ని మునిసిపాలిటీలు అసలు రిపోర్టు ఇవ్వలేదు. వాళ్లమీద ఏం చర్య తీసుకున్నారు? చార్టెర్డ్ ఎకౌంటెంట్స్ తప్పుడు రిపోర్టు ఇస్తే, అడ్వకేట్సు మాదిరి బార్ కౌన్సిల్ లో కేన్సిల్ చేసినట్లు, ఆర్కిటెక్ట్సుకు వాళ్ల సర్టిఫికెట్సు కాన్సిల్ చేసినట్లు ఆ రకమైన చర్యకు అవకాశం దీనిలో ఉందా? చెప్పండి.

ఇంకొకటి, చార్టెర్డ్ ఎకౌంటెంట్స్ పెద్ద పెద్ద కంపెనీలు పిలిస్తేనే త్వరగా రారు. అటువంటిది చిన్న చిన్న గ్రామాలకు పిలిస్తే, అది కూడా రూ.10 వేలు ఆదాయం కూడా లేని గ్రామాల వారు పిలిస్తే వారు పోతారన్న విశ్వాసం మీకుందా? వాళ్లు పోకపోతే వాళ్లేం చేయాలి? సర్పంచి వదులుకోవాలా లేక ఆల్టర్నేట్ సిస్టం ఏమైనా ఉందా?

అలాగే, చార్టెర్డ్ ఎకౌంటెంట్స్‌కు రెమ్యూనరేషను ఎంత? కోటి రూపాయలున్న గ్రామ పంచాయతీలున్నాయి, రూ.10 వేలు కూడా ఆదాయం లేని పంచాయతీలున్నాయి. వాళ్లు ఏం రెమ్యూనరేషను ఇవ్వాలి? ఇది సర్పంచి ఇష్టమా? లేక మీరు పర్సంటేజి

డిసైడ్ చేసి, అట్లాగైనా పెడతారా? ఎందుకంటే ఒకవేళ అంతే ఖర్చుతో స్టేట్ ఆడిట్ డిపార్టుమెంటు వర్కవుట్ చేస్తామని అంటే మా వద్ద సర్ప్లస్ స్టాఫ్ ఉందంటే, వాళ్లతో చేయించుకోవచ్చా? లేదా, గ్రామ పంచాయతీవాళ్లు స్టేట్ ఆడిట్ డిపార్టుమెంటుతో గాని, చార్టెర్డ్ ఎకౌంటెంట్స్‌తో గాని రెండింటిలో దేనినైనా ఆప్ట్ చేసుకోవచ్చా? లేదా ఆల్టర్నేట్ అవకాశం కల్పిస్తారా? ఆ రకంగా వుంటే వారికి ప్రాధాన్యత ఇవ్వండి. వాళ్లు చేయలేని ప్లేసెస్‌లో వాళ్లు ప్రైవేటు వాళ్ల వద్దకు వెడతామంటే ఎలా చేయండి. అందుకని ఉన్న స్టాఫ్‌ను కాదని, వారి వద్దకు పోవడం సమంజసమా?

గ్రామ పంచాయతీలు ఆడిట్ కావడం లేదు. అంతకు ముందు రికార్డ్సు ఇచ్చేవాళ్లు కాదు. మీరు రెండు సంవత్సరాల క్రితం కొన్ని రూల్సు తెచ్చి, కంపల్సరీ అంటే ఇప్పుడు రికార్డ్సు ఇస్తున్నారు. కాని కార్యదర్శిని మనం ఎపాయింటు చేశాం. అనేక చోట్ల ఈరోజుకీ రికార్డ్సు ఇవ్వలేదు. అటువంటి వాళ్ల మీద ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి? చర్యలంటే సర్పంచిని తీసివెయ్యడం కాదు. క్రాస్ చెక్ చేసి, ప్రెషర్ తెచ్చి, ఎడ్యుకేట్ చేసి, రికార్డ్సు లేవు అంటే పాత రికార్డ్సు పక్కన పెట్టి ఈ కార్యదర్శులకు కొత్త రికార్డ్సు ఇవ్వమని చెప్పండి.

నేను ఈ మధ్య ఒక కార్యదర్శిని కలవడం జరిగింది. మా వద్ద కుర్మల్‌గూడా గ్రామానికి నేను, మండలాధ్యక్షులు, ఎండివో వెళ్లినపుడు కార్యదర్శి అక్కడ ఉండటం జరిగింది. 'ఏమమ్మా, రికార్డ్సు చూపించమ్మా' అంటే, రికార్డ్సు ఏమీ లేవని చెప్పింది. రోజూ వచ్చి పోతానంది. కనీసం అటెండెన్సు రిజిస్టరు కూడా లేదు. కేవలం డెత్, బర్త్ సర్టిఫికెట్సు మాత్రం ఇస్తున్నారట. వాటి రికార్డులైనా ఇవ్వమంటే నా డైరీలో రాసుకుంటున్నానంది. ఒక్క రికార్డు కూడా లేదు. కనీసం అటెండెన్సు లేదు. కొన్ని గ్రామాలకు పోయినపుడు మీ వద్ద ఎసెట్సు ఉన్నాయి, గ్రామ పంచాయతీలో అసెట్సు రికార్డ్సు ఉన్నాయా అంటే లేవు. కొంతమందికి అసలు రికార్డ్సు పెట్టాలన్న సంగతి తెలియదు. కాబట్టి గ్రామ పంచాయతీలలో ఏ రికార్డ్సు ఉండాలి? ఎట్లా మెయిన్‌టెయిన్ చేయాలి? అనేది కనీసం చెక్ లిస్టు కూడా ఈ గవర్నమెంటు ఈ రోజుకీ సప్లయి చేయలేదు. ఇది వాస్తవమా కాదా? దీనికి ఎవరు బాధ్యులు? అవేమీ ఆలోచించకుండా గ్రామాలకు కార్యదర్శులను పొండి, ఛేంజ్ వస్తుందని పంపించారు. ఆల్టర్నేట్ మనం ఆలోచించకుండా పంపడం వల్ల యుటిలిటీ లేదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఈరోజు ఆడిట్ విషయంలో మాట్లాడుతున్నారు. ఈ స్టేట్ ఆడిట్ డిపార్టుమెంటు వాళ్లు మండలాలు చేస్తారు, జడ్‌పిలు చేస్తారు. వారికి మార్కెట్ కమిటీలు కూడా ఉన్నాయి. కనీసం మనకు సంబంధించినంతవరకూ మండలాలు గానీ, జడ్‌పిలు గానీ ఆడిట్ చేస్తే కనీసం టైపు చెయ్యడానికి కూడా అక్కడ మనుషులు లేరు. కంప్యూటర్సు అంటున్నారు. రెండు మూడు నెలలకు కూడా రిపోర్ట్సు బయటకు రావడం లేదు. ఎందుకుంటే రిపోర్ట్సు బయటకు వస్తే వాళ్లు చేస్తున్న తప్పులు బయటకు వస్తాయి. ఇబ్బంది అవుతుంది. అందుకని టైపు చేయడానికి కూడా సహకరించడం లేదు. వీళ్లకు ఆల్టర్నేట్ సదుపాయం క్రియేట్ చేయండి. లేదా డైలీ వేజెస్ మీద ఎంగేజ్ చేయండి. దీని వల్ల కంట్రోల్ చేయగలుగుతారు గానీ సింపుల్‌గా ఇచ్చేసి, మీ బాధ మీరు పడండి. అంటే కాదు. చెక్స్, కౌంటర్ చెక్స్ ఉండవని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఉదాహరణకు కొన్ని ప్లేసెస్‌లో టైపిస్టులు లేరు. కంప్యూటర్ ఆపరేటర్సు లేరు. కంప్యూటర్సు వారు వెళ్లే టైముకి పని చేయవు. వెంటనే వీటిని సరిచేయాల్సిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

రా . 7 . 10

శ్రీ ఎన్ . ఇంద్రసేనా రెడ్డి : అధ్యక్షా, స్టేట్ ఆడిట్ డిపార్ట్‌మెంట్ వారు ఆడిట్ చేసిన అన్నింటనీ సి అండ్ ఏజికి ఎలా ఇవ్వాలో, అదేవిధంగా వీరికి కూడా రిపోర్టు ఇవ్వాలి . 1998 –99 నుండి ఎందుకు ఇవ్వలేదు ? ఎప్పుడు ఇస్తారు ? మన హౌస్ అయిపోయిన తరువాత, చేసిన తప్పులు మర్చిపోయిన తరువాత ఇస్తారా ? దీనికి ఎవరు బాధ్యులు ? ఉన్న సిస్టం,

ముందు రెగ్యులరైజ్ చేసి లోటుపాట్లు సరిచేయండి . అక్కడ గ్రామ పంచాయతీలలో క్రింద ఉన్నవాడి దగ్గర తప్పు జరిగింది కాబట్టి మొత్తం తప్పంతా అక్కడే జరుగుతుందనే పద్ధతి మంచిది కాదు . ఎలక్ట్రిసిటీ బోర్డుకు నష్టం వస్తుంది అనుకున్నప్పుడు రైతులకు చేయడం వలన నష్టం వచ్చింది అనే పద్ధతిలో మాట్లాడేవారు . గ్రామ పంచాయతీలలో ఉండేది సర్పంచి అనేది గమనించి అక్కడ నుండి రెక్టిఫై చేసుకుంటూ రావాలని ఈ సందర్భంగా మనవిచేస్తూ, ఈ బిల్‌లో కొంత అస్పష్టత ఉంది . దీనిని సరిచేయాల్సిన అవసరం ఉంది . దీనికి కావలసిన ఎమెండ్‌మెంట్స్ ప్రభుత్వం ప్రపోజ్ చేసి సభముందు పెడుతుందని భావిస్తున్నాను .

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఈ ఎమెండ్‌మెంట్‌కు సంబంధించి రఘువీరా రెడ్డిగారు, ఇంద్రసేనా రెడ్డిగారు అనేక సూచనలు చేసినదానితో ఏకీభవిస్తున్నాను . ఒకటి, రెండు విషయాలు మీద్వారా మంత్రిగారికి చెప్పేది ఏమిటంటే, గవర్నమెంట్ అంటే కమీషనర్ కాదా ? ఇక్కడ పెద్ద లొసుగు ఉంది . ఈ పదం కమీషనర్ In Sub-Section (2) (a) for the word 'Commissioner' the word 'Government' shall be substituted. (b) provided that the Government shall take into consideration the financial viability of the Gram Panchayath to be created before bifurcation of the said Gram Panchayath for the purpose of providing a Panchayath Secretary. ఇప్పటికే 73, 74 రాజ్యాంగ సవరణ ఐపోయిన తరువాత వారికి ఇవ్వాల్సిన అధికారాలు ఇవ్వలేదు . పోయినసారి ఈ సభముందే అనేక విషయాలు చెప్పారు . బదలాయించామని అన్నారు . అప్పుడు నేను మండల అధ్యక్షునిగా ఉన్నాను . ఆరోజు ఎదురు చూశాము . అప్పుడు రాలేదు . ఇప్పటివరకు రాలేదు . ఆ విధానం నిర్వీర్యం చేసి అధికారాలు లేకుండా ఉత్సవవిగ్రహాల మాదిరిగా ఎంపిపిలు, సర్పంచ్‌లు ఏదో రకంగా ఉంటే, గ్రామ పంచాయతీలకు సంబంధించి ఒక ఫైన్ మార్నింగ్ కల వచ్చింది . మళ్లీ ఎమెండ్‌మెంట్ తెచ్చారు . ఆడిట్ అడుగుతున్నాము . గ్రామసభలు పెట్టమంటే, నాన్ ప్రొడక్షన్ ఆఫ్ రికార్డ్స్ గురించి అడుగుతున్నారు . వారికి ఉన్నదానిని గురించి పవర్స్ గురించి ఏమి చెబుతున్నారు ? గవర్నమెంట్ అంటే ఇక్కడ అర్థం లోతుగా ఉంది . క్రింద ఉన్న మండలాల్లో గానీ, జడ్ పిలో గానీ, ఎం పిపిలలో గానీ ట్రాన్స్‌ఫర్ చేస్తే ఖచ్చితంగా నిబంధనలు పాటించాలి . 4 సంవత్సరాల క్రింద వున్నవారు అలాగే ఉంటారు . గవర్నమెంట్‌లో వున్నవారు నెలరోజుల్లో నిజామాబాద్ పోతే, మూడు నెలల్లో నల్గొండ వస్తారు . గవర్నమెంట్ ఇంత గొప్పగా ఏదయినా చేయవచ్చు . అదేమిటి అంటే గవర్నమెంట్ ఆర్డర్ . క్రింద వున్నవాడు సర్కారు కాదా ? వారిని చేయనివ్వము . ఎవరినీ ఏమీ చేయనివ్వము . చిత్తశుద్ధి ఉన్నప్పుడు స్థానికసంస్థలకు అధికారాలు ఇవ్వాలి అన్నారు . తప్పు ఉంటే గవర్నమెంట్ అప్పిలెంట్ అథారిటీ . మీరు ఆపివేయవచ్చు . గవర్నమెంట్ పేరుతో ఇర్రెగ్యులర్ ఆర్డర్లు పంపుతున్నారు . కాదంటే చూపించమనంటే చూపిస్తాను . దీనిమీద నుండి ఒక్క మాట వెనక్కుపోను . ఈ పరిస్థితిని మర్చిపోయి, మళ్లీ గవర్నమెంట్ కమీషనర్ అని ఇన్సర్ట్ చేస్తాము అంటే బాగాలేదు . ఇది మంత్రిగారు తప్పుదారి పట్టించారు . దయచేసి ఆలోచించండి . ఇప్పుడున్న పరిస్థితిలో ఇంకా గొప్ప విషయం ఏమిటంటే సెక్షన్ 4 కు సంబంధించి అధికారాలన్నింటినీ బైపాస్ చేసే పరిస్థితి కానీ మరొకటి కాదు . ఒకవైపు పటిష్టం చేస్తాము అంటున్నారు . మరొకవైపు ఆ చేత్తో ఇచ్చి, ఈ చేత్తో గుంజుకునే కార్యక్రమం తప్ప మరొకటి కాదు . సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్‌ను మనం అందరం ఆశీర్వదించాలి . అనేక రకాలుగా స్ట్రెంగ్తెన్ చేయాలి . గ్రామ పంచాయతీలలో వారికి ప్రాతినిధ్యం లేకపోతే వచ్చే నష్టం ఏమిటో చెప్పండి . గతంలో కోపరేటివ్ సొసైటీలకు సంబంధించి ఎన్నికలు గాని, గవర్నమెంట్ నామినేటెడ్ బాడీకి గానీ ఒక్క వోటు తో ఛైర్మన్‌షిప్ వచ్చింది . మీరు చేసినా, ఇంతకుముందు వున్నవారు చేసినా, నామినేటెడ్ పేరుతో వచ్చింది . సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు గ్రామపంచాయతీలలో ప్రాతినిధ్యం లేకపోవడం వలన వచ్చిన నష్టం ఏమిటి ? మీ అధికారులతో వివరాలు తెప్పించుకుని చెప్పండి . వారికి ఏమి ఇవ్వాలి ? జడ్‌పిలలో వద్దా ? మండలాల్లో వద్దా ? కోఆప్షన్ అంటే మీ అందరికీ తెలుసు . మన దగ్గర నుండి మొదలుపెడితే, క్రిందివరకు కోఆప్షన్ . లింగ్విస్టిక్ మైనారిటీస్ , మతపరమైన మైనారిటీస్ నెగ్గలేరు కాబట్టి ఇవ్వాల్సిన బాధ్యత రాజ్యాంగం ఇచ్చిన స్ఫూర్తితో వచ్చిన మాట . అది దేనికోసం . ముందు వారిని లాలించడం కోసమా ? ఇది ఎట్లా కరక్టు ? కోఆప్షన్ చేసుకుంటున్నాము . మంత్రిగారు ఒక విషయం ఆలోచించడంలేదు . కోఆప్షన్ అంటే నా దృష్టిలో మనం పంపింది

కోఅప్షన్ కాదు . హౌస్ కోపరేట్ చేసుకుంటే ఢిల్లీ సర్కారు కోఆప్ట్ చేసి పంపితే మనం ఏమీ అనము అంటే ఇది పెట్టడంలో కూడా న్యాయం ఉందా ? మనలను ఇంకా ఎవరు మించినా , రాష్ట్రప్రభుత్వం అధికారాలు తగ్గించితే మొట్టమొదట రియాక్ట్ అయేది మీరు, నేను . క్రింద వున్న వాళ్లకు సహకరించేది లేదు . చిన్న చేపను పెద్ద చేప, ఆ పెద్దచేపను ఇంకా పెద్దచేప మింగితే అవి పడతాయా ? ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఈవిధంగా మింగడం మన ప్రజాస్వామ్యం ఉండదు . అది మనలను కూడా మింగుతుంది . అందుకనే అని విషయాలు ఆలోచించాలి . ఇంకొక విషయం . ఆడిటింగ్ అంటున్నారు . మంత్రిగారికి బాగా తెలుసు . క్రిందిస్థాయిలో పంచాయతి సమితి గ్రామాలకు సంబంధించి అనుభవం వున్నవారు . ఇంతవరకు ఆడిటర్స్ రికార్డులు ఇవ్వలేదు . ఎండివో నోటీసు ఇచ్చినా ఇవ్వలేదు . కొత్త సర్పంచ్ గెలిచి వచ్చాక పాత రికార్డు ఇవ్వలేదు . ఎక్కడ రాస్తున్నారు అంటే తెల్లకాగితం మీద రాస్తున్నానని అంటున్నాడు . దీనివద్ద వారిని కంట్రోల్ చేసే పవర్ లేదు . ఇక్కడకు వచ్చి ఆ రకంగా ఆడిట్‌చేసి నాన్ ప్రొడక్షన్ ఆఫ్ రికార్డ్స్ కోసం సర్పంచ్ కి బాధ్యత పెట్టలేదు . అది పెడుతున్నారు కాబట్టి సి . ఏలకు ఇవ్వకండి . మీకు బాగా తెలుసు . ఇన్‌కం ఎస్ ఎస్ సి ఉంటే ఏ పద్ధతిలో రాసుకుంటే ఇన్‌కం ట్యాక్స్ బాగా తక్కువ కట్టవచ్చు అని ఇస్తారు . అక్కడ జమ చేస్తారు . గవర్నమెంట్‌కు వచ్చే ఆదాయం అంతా వాడు ఇంత, వీడు ఇంత మింగి వదిలిపెట్టే పరిస్థితి . సి . ఏ కు బాధ్యత ఎందుకు ఉంటుంది ? ఏదో పద్ధతి, యాక్షన్ క్లియర్‌గా ఉందంటే క్లియర్ . యథారాజా తథాప్రజా ఈ బాధ్యత పెట్టారు కాబట్టి వారిని అడగండి . ఇందులో లీగల్ కాంప్లికేషన్ వస్తుంది . దీనికి సంబంధించినంతవరకు ఎట్టి పరిస్థితిలోనూ సి . ఏల అవసరం లేదు . ఎక్కడయితే లోకల్ ఫండ్ వారు చేయలేక ఆడిట్ కాకపోతే స్పెషల్ పర్మిషన్ క్రింద పంపండి . ఆ విధంగా చేయకుండా ఈ పద్ధతిలో చేయడం అన్యాయం . లీగల్ కాంప్లికేషన్‌కు సంబంధించి 266 లో ఏమంటున్నారంటే, సి . ఏలతో ఆడిట్ చేసుకుంటామని పెడుతున్నారు గానీ 266 ఏమి చెబుతోంది ?

రా.7.2 0

రూల్ 266 ప్రకారంగా . The accounts of the Gram Panchayath, Mandal Parishad and Zilla Parishad shall be maintained in such a manner as may be prescribed. The accounts maintained by the local bodies shall be audited by the Director of State Audit appointed under Section (3) of the Andhra Pradesh State Audit Act of 1989. మరి మీరేమో దీనిని ఆడిట్ చేయడానికి చార్టర్డ్ అకౌంటెంట్స్‌కు ఇస్తామని అంటున్నారు. కాని సి.ఎ. లకు ఎక్కడ అధికారం వుంది? ఒకసారి స్టేట్ ఆడిట్ రూల్స్ చూడండి. రూల్ 12 సేవింగ్ క్లాజ్‌ను చూడండి. Consequent to all the rules relating to the audit statement of the audit objections the Sarpanch disallowance covered in any provisions of the act and the act of the local bodies the authority shall be extended. They are not consistent with these rules and the act is deemed to have come into force. It is very clear.The provisions made in this act are made only in consultation with the Finance Department in the Government. It is very clear. మీరు చెప్పినటువంటిది. Already, Panchayathi Raj act is very clear. ఒక వైపు పంచాయతీరాజ్ యాక్ట్ రూల్ 266 అని మీరంటున్నారు. అలాగే సెక్షన్ 3, ఆడిట్ రూల్ 12 ఒకటుంది. ఈ రెండూ పూర్తిగా కాంట్రాడిక్టరీగా వున్నాయి. అందువల్ల లీగల్ కాంప్లికేషన్స్ రావడానికి వీలుంది. కాబట్టి ఈ విషయాన్ని ఆలోచించి మరొకసారి అడగండి.

అటువంటపుడు చార్టర్డ్ అకౌంటెంట్స్‌కు వుండే వేలిడిటీ ఎంత? వారికి వుండే ఆన్సరబిలిటీ ఎంత? పోనీ వారిచ్చే అస్యూరెన్స్ ఎంతవరకూ కరెక్ట్ ? వారిచ్చిన అస్యూరెన్స్‌కు విరుద్ధంగా జరిగితే వారి మీద ఏ రకమైన చర్యలు తీసుకుంటారు? ఎవరైనా లీగల్ పరిజ్ఞానం వున్న వారు ఆస్థులను తమ పేరు మీద వుంచుకుంటున్నారా ? అందువల్ల ఈ పరిస్థితులలో మీరు చేస్తున్నది సరియైంది అని అనుకుంటే మేము చేయగలిగింది ఏమీ లేదు. కాబట్టి దీనిని సెలక్ట్ క మిటీకి పంపించండి.

ఇంతకు ముందు తమరే చూసారు. నీరు, చెట్లు, భూమికి సంబంధించిన సెలక్ట్ కమిటీలో బాగా థరోగా ఆలోచించి డిస్కస్ చేసి, అనేక అంశాలను పరిగణనలోకి తీసుకున్న తరువాత దానిని తీసుకొచ్చారు. ఇక్కడ అనేక రకాలైన లీగల్ కాంప్లికేషన్స్

రాబోతున్నాయి. అనేక రకాలుగా క్రింది స్థాయిలో వుండే అధికారాలను మింగబోతున్నారు. దీనిని సెలక్ట్ కమిటీకి పంపించడం మంచిది. చివరగా నేను చెప్పేది, మంత్రిగారు స్థానిక సంస్థల నుంచి వచ్చారు కనుక వారు బాగా అనుభవజ్ఞులు కనుక దీనిని బాగా అర్థం చేసుకుంటారని అనుకుంటాను. ఢిల్లీ నుంచి వచ్చి, ఇక్కడ మంత్రులతోసహా రాష్ట్రంలో వున్న వారినెవరినీ పిలవకుండా కేంద్ర ప్రభుత్వంలో వుండే ఉద్యోగులు ఏ గ్రామంలో అయినా, ఏ ప్రాంతంలో అయినా వారు మీటింగులు పెట్టుకుని, ఆ విషయాలను వారు మీకు చెప్పకపోతే, మీకు ఏమీ బాధ వుండకపోతే మాత్రం సెక్రటరీ అధ్యక్షత వహించి ఆ సమావేశాలను జరిపించవచ్చు. మీకైతే ఒక రూల్, వారికైతే ఒక రూల్ అంటే, అది చాలా అన్యాయం.

Already, Panchayathi Raj act is very clear. ఉప సర్పంచ్, సర్పంచ్‌ల ఆబ్సెన్స్‌లో ఏమి చేయాలంటే కోరమ్‌లో వున్న One of the Members will be in the Chair. ఇప్పుడే రఘువీరారెడ్డి గారు చెప్పారు. Most of the Sarpanches are not interested in the Janma Bhoomi programme. ఎందుకంటే నోడల్ ఆఫీసర్స్ సిస్టమ్ పెట్టి మురికి కాల్వల.దగ్గర నుంచీ అన్నీ మీరే మంజూరు ఇచ్చారు. ఇంక ఆయనెందుకు ? ఫలానా రోజున మీటింగ్ పెట్టమంటే పెట్టడు. ఇంకొక రోజున పెడతాడు. ఆ విధంగా ఇంకొక రోజున పెడతాను అన్న దానిని సాకుగా తీసుకుని గ్రామ కార్యదర్శిని చేతుల్లో పెట్టుకుని అధికారాలను బైపాస్ చేయడం కోసం, అధికారాలను స్వాలో చేయడం కోసం, దురుద్దేశాలతో కూడుకున్నది ఇదని మేము అంటున్నాము. ఇది వాస్తవంగా కూడా జరుగుతున్న పరిస్థితి. దయచేసి ఈ రకమైన నియంతృత్వ పోకడలు, ప్రజాస్వామ్యాన్ని అపహరించి, మొత్తానికి మొత్తం అపహాస్యం పాలు చేసే పరిస్థితి వద్దు.

దయచేసి 73, 74 రాజ్యాంగ సవరణలను మీరు గౌరవించండి. ఇప్పటికీ అవి స్ట్రెంగ్దెన్ చేయబడలేదు. కాబట్టి వాటిని స్ట్రెంగ్దెన్ చేయండి. గ్రామ పంచాయతీలకు అటువంటి దుస్థితి రానీయవద్దని తమరి ద్వారా ప్రభుత్వానికి సవినయంగా మనవి చేస్తూ, వారి అధికారాలను కాపాడాలని, ఈ రకమైన పరిస్థితి దాపురించకుండా చూడాలని కోరుతూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె.విజయ రామారావు : అధ్యక్షా, ఈ అమెండ్‌మెంట్ ప్రకారం సెక్రటరీ మీటింగ్‌ను కన్వీన్ చేస్తాడు తప్ప, అతను ప్రిసైడ్ చేయాలని లేదు.

SRI NOMULA NARASIMHAIAH: I understood it.

శ్రీ కె.విజయ రామారావు : సర్పంచ్ కాని, ఉపసర్పంచ్ కాని మీటింగ్స్ పెట్టడానికి ఒప్పుకోకపోతే, రెఫ్యూజ్ చేస్తే, సెక్రటరీకి మీటింగ్ కన్వీన్ చేయడానికి అధికారం వుంది కాని, ప్రిసైడ్ చేయడానికి కాదు.

శ్రీ నోముల నర్సింహయ్య : విజయ రామారావు గారికి బాగా తెలుసు, వారు బాగా అనుభవం వున్న వారు. గ్రామ కార్యదర్శి మీరు ఇంటర్‌ప్రెట్ చేసిన పద్ధతులలో నడిపిస్తారు. అయితే అందులో ఎవరు వున్నట్లు ? మీకు తెలుసు, జన్మభూమి సభలు పెడుతున్నాము. చదువు రాని సర్పంచ్‌లను వేదిక మీదకి పిలిచే దిక్కు లేదు. దయచేసి దానిని గురించి ఆలోచించమని కోరుతున్నాను.

శ్రీ కె.విజయ రామారావు : సర్పంచ్ మీటింగ్స్ పెట్టడానికి సిద్ధపడనపుడు, ఒప్పుకోనపుడు, సెక్రటరీ ఆ మీటింగ్స్ పెట్టడానికే ఇది తప్ప మీటింగ్స్ ప్రిసైడ్ చేయడానికి కాదని మరొకసారి తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ జి.అప్పల సూర్యనారాయణ : అధ్యక్షా, ప్రస్తుతం మనం మైక్రో లెవెల్‌లో ప్లానింగ్ తీసుకోవాలనేది మన ఆలోచన. మైక్రో లెవెల్‌లో ప్లానింగ్ తీసుకురాకపోతే మనం అభివృద్ధి సాధించలేము. మైక్రో లెవెల్ ప్లానింగ్ ద్వారా మనం అభివృద్ధి చేద్దామనే ఉద్దేశ్యంతో ఈనాడు మనం ముందుకు పోతున్నాము. మైక్రో లెవెల్‌లో మనం ప్లానింగ్‌ను పెట్టాలనుకునేటపుడు మనం కొన్ని రిఫార్మ్స్ తీసుకు రావాలనే ఉద్దేశ్యంతో ఈ రోజు ఈ అమెండ్‌మెంట్ తీసుకురావడం జరిగింది. ఈనాడు పంచాయతీ లెవెల్‌లో సర్పంచ్‌ను స్ట్రెంగ్తెన్ చేయాలనే ఉద్దేశ్యంతో ఈ విధంగా చేయడం జరిగింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు జన్మభూమి కార్యక్రమానికి వెళ్లినా అక్కడ మీటింగ్‌ను ప్రిసైడ్ చేసేది సర్పంచ్ తప్ప మరొకరు కాదు. ఎం.ఎల్.ఎ.లు కాని, మరెవరైనా కాని గ్రామాలను సందర్శించినపుడు సర్పంచ్ అధ్యక్షులుగా వుండాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం అనేక జి.ఒ.లను ఇచ్చింది.

అయితే సర్పంచ్‌ను స్ట్రెంగ్తెన్ చేస్తే, రైట్స్‌తోబాటు డ్యూటీస్‌ను కూడా rights and duties are correlative. అనే ఉద్దేశ్యంతో, సర్పంచ్‌ను స్ట్రెంగ్తెన్ చేయాలని, కొన్ని డ్యూటీస్ ఆయనకు ఇద్దామనే ఉద్దేశ్యంతో ఈ రిఫార్మ్స్ తీసుకురావడం జరిగింది. గ్రామ సెక్రటేరియట్ పెట్టడంవల్ల ప్రతి గ్రామానికి ఒక సెక్రటరీ వున్నారు. ఇంతకు ముందు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అనేక పంచాయతీలను చూస్తున్న సందర్భంలో ప్రతి గ్రామానికీ ఒక సెక్రటరీ వుండాలనే ఉద్దేశ్యంతో, ఇది ఫైనాన్షియల్‌గా చాలా ఎక్కువ కమిట్‌మెంట్ వున్నప్పటికీ కూడా, ఈనాడు ప్రభుత్వం సెక్రటేరియట్ ఏర్పాటు చేసి, ఒక సెక్రటరీని నియమించడం జరిగింది. ఆ సెక్రటరీ సర్పంచ్‌కు అన్ని విధాలుగా గైడెన్స్ ఇవ్వాలని, అన్ని రకాలుగా సహాయకారిగా వుండాలనే ఉద్దేశ్యంతో సెక్రటరీని ఏర్పాటు చేసారు కాబట్టి ఈ సందర్భంగా నేను ఒకటి చెబుతున్నాను.

కమీషనర్‌కు కాకుండా గవర్నమెంట్‌కు ఎందుకు ఇచ్చారని కొంతమంది ఈనాడు దీనితో విభేదిస్తున్నారు. ఈనాడు సెక్రటేరియట్ పెట్టాము కాబట్టి, అక్కడ సెక్రటరీ వున్నారు కాబట్టి, ఆయనకు ఫైనాన్షియల్ కమిట్‌మెంట్ వుంది కాబట్టి, ఆ ఫైనాన్షియల్ కమిట్‌మెంట్‌కు తగిన వయబిలిటీ ఆ పంచాయతీకి వుందా లేదా అనేది నిర్ధారణ చేయాలి కాబట్టి ఆ సెక్రటేరియట్ కోసం మన కమీషనర్‌ను కాకుండా గవర్నమెంట్ అయితే అన్నీ కూలంకుషంగా చూస్తారు, గవర్నమెంట్ అయితే వయబిలిటీ వున్నపుడు చర్య తీసుకుంటారనే ఉద్దేశ్యంతో కమీషనర్ ప్లేస్‌లో సెక్రటరీని పెట్టడం జరిగింది తప్ప ఇందులో ఏ మాత్రం గవర్నమెంట్‌కు బ్యాడ్ మోటివ్ లేదని మనవి చేస్తున్నాను.

అందుకోసం, సెక్రటరీ వున్నారు, అదే సందర్భంలో దానికి ఫైనాన్షియల్ కమిట్‌మెంట్ ఏమైనా వుంటే, ఆ ఫైనాన్షియల్ కమిట్‌మెంట్ కోసం ఆ అధికారం ఇవ్వడం జరిగిందని మనవి చేస్తున్నాను. అదే సందర్భంలో గ్రామాలలో సర్పంచ్‌లు మీటింగ్స్‌ను ప్రిసైడ్ చేస్తారు.

రా.7.30

అదే సందర్భంలో ఆయన లేకపోతే ఉప సర్పంచ్ మిటింగ్‌ని కండక్ట్ చేస్తారు. ఈ శాసనసభలో అనేక సందర్భాల్లో మనం డిస్కస్ చేశాము. అనేక చోట్ల ఈ సర్పంచులు మీటింగ్స్ కండక్ట్ చేయకుండా, సంతకాలు కలక్ట్ చేసి వారు వచ్చి ఈ మీటింగ్స్ జరిగేట్టు చేస్తున్నారనే అభిప్రాయం కనబరిచిన తరువాత, మనం ఈ సెక్రటేరియట్‌ని పెట్టుకొన్నాము. సెక్రెటరీని అసిస్టెంట్‌గా పెట్టుకొన్నాము. ఆయనని ఏదైనా కన్వీన్ చేయమని ఆర్డర్ ఇస్తే చాలు, ఆయన వెంటనే కన్వీన్ చేస్తారు. ఆ కన్వీన్‌చేసే విధానానికి ఆయన కట్టుబడకపోతే, ఈనాడు మనం మైక్రో లెవల్ ప్లానింగ్‌ని ఏ మాత్రం యింప్లిమెంట్ చేయలేము. ఆయన ఏ కారణం చేతనైనా కన్వీన్‌చేయకపోతే ఆయనపై వెంటనే యాక్షన్ తీసుకోవడం లేదు. ఆయనకు ఫలానా నోటీస్ ఇస్తున్నాము. ఈ సమయంలోపు ఫలానా టైమ్‌లో పెట్టమని షోకాజ్ నోటీస్ ఇస్తున్నారు. ఇంటిమేట్ చేస్తున్నారు. అప్పుడు కూడా నేను చేయనని ఉంటే అప్పుడు ఖచ్చితంగా యాక్షన్ తీసుకోవడంలో పొరపాటు లేదు. మునిసిపల్ కౌన్సిల్ లో ఒక ఎనాక్ట్‌మెంట్ ఉంది. మూడు మీటింగ్స్ మనం అటెండ్ కాకుండా ఉంటే ఆటోమెటిక్‌గా కౌన్సిల్ సీజ్ అయిపోతుందని మునిసిపల్ యాక్ట్‌లో ఉంది. ఇక్కడ

మనం మెంబర్స్‌గా కొంత టైమ్ తరువాత అటెండ్ కాకపోతే మన సభ్యత్వం కూడా సీజ్ అయిపోయే అవకాశం ఉంది. అందుకోసం టైమ్ లిమిట్ పెట్టి, ఆ టైమ్ లిమిట్ ద్వారా ఆ మీటింగ్స్ కండక్ట్ చేయాలన్నది ప్రభుత్వం ఇన్‌సిస్ట్ చేసినంత మాత్రంలో అది తప్పు. ఆ మాత్రం బాధ్యత తీసుకోను అంటే అది సరైన విషయం కాదేమో అని నా అభిప్రాయం. ఇంద్రసేనారెడ్డి గారు ఆయన మర్చే పోతే అని అన్నారు. ఇంటిమేట్ చేస్తున్నారు. షోకాజ్ నోటీసు ఇస్తున్నారు. షోకాద్ నోటీసు ఇచ్చిన తరువాత మీటింగ్ కండక్ట్ చేసే అవకాశం ఉందని మనవి చేస్తున్నాను. ఇక్కడ విలేజీ సెక్రెటరీ కన్వీన్ చేస్తున్నారు. ఒక ప్రొసీజరు ప్రకారం 90 రోజుల వరకు జరగనప్పుడు ఆయన కన్వీన్ చేస్తున్నారు కానీ, ఆయన ఎక్కడా ప్రిసైడ్ చేయడం లేదు. ఈ యాక్టు ప్రకారంగా సర్పంచ్, ఉప సర్పంచ్ ప్రిసైడ్ చేయాలి అని క్లియర్‌గా ఇచ్చారే తప్ప ఎక్కడా సెక్రెటరీ ప్రిసైడ్ చేయాలని ఎక్కడా ఎనాక్ట్‌మెంట్‌లో లేదు. సెక్రెటరీ ఎనాక్ట్‌మెంట్ ద్వారా చెప్పాలంటే ఆయన కన్వీన్ చేస్తారు తప్ప ఏ మీటింగ్‌ని కండక్ట్ చేయరని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. 90 రోజులైనా మీటిరిగ్ జరగకపోతే ఆ గ్రామ పరిస్థితి ఎట్లా ఉంటుందో ఒక సారి అర్థం చేసుకోవాలి. ఇటువంటి పరిస్థితులో మీటింగ్ కన్వీన్ చేసే విధానంలో తప్పేమీ లేదని తెలియజేసన్నా ను.

మన శాసనసభలో స్పీకర్, డెప్యూటీ స్పీకర్ లు లేకపోతే ప్యానల్ ఆఫ్ ఛైర్మన్స్ ఉండి హౌస్‌ని కండక్ట్ చేస్తున్నట్లు, ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ ఆ మీటింగ్స్‌లో లేనప్పుడు అక్కడ ఉన్న కోరమ్ ఆఫ్ మెంబర్స్‌లో ఒకరు ప్రిసైడ్ చేస్తారన్నది తప్పితే, ఈ విధానంలో ఆ సెక్రెటరీకి ప్రిసైడ్ చేసే అధికారం లేదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. కో ఆప్షన్ గురించి ఏ మాత్రం మరో విధంగా ఆలోచించాల్సిన అవసరం లేదు. కో ఆప్షన్‌కి ఏ మాత్రం ఓటు లేను. మునిసిపాలిటీలు తదితరాలు చూసినప్పుడు కావాల్సిన వారు వస్తున్నారు. వారు గైడెన్స్ ఇస్తారు. మునిసిపాలిటీల యాక్టులో కో ఆప్షన్ ఉన్నప్పుడు, తీసుకోవాలన్నప్పుడు, టౌన్ ప్లానింగ్‌లో ఏ మాత్రమైనా సరే మంచి ఎక్స్‌పీరియన్స్‌డ్ ఉంటే ఆయనను తీసుకోవాలి. మైనారిటీ ఆయన్ని తీసుకోవాలని ఒక క్వాలిఫికేషన్ ఇచ్చి ఆ క్వాలిఫికేషన్ ఉన్న వారిని ప్రాక్సీగా తీసుకోవాలని ఈనాడు మునిసిపల్ యాక్టు ప్రకారంగా అంటున్నాము. డ్వాక్రాని ఎంకరేజ్ చేయాలని అనుకొంటున్నాము. డ్వాక్రా మెంబర్స్‌ని ప్రిసైడ్ చేసి, ఎవరు బాగా యాక్టీవ్‌గా ఉ న్నారు. ఎవర్ని, వారంతా ఎలక్ట్ చేసుకొంటారో వారిని, ఆ కో-ఆప్షన్‌లో తీసుకువచ్చి, ఓటు లేనప్పుడు....... దాని వల్ల ప్రమాదం లేదు. ఇది ప్రజాస్వామ్యం మునిగిపోయే విధానం కాదు. ఎందుకంటే డ్వాక్రాలో చైతన్యం వస్తుంది. వారు కూడా వీరి తాలుకా సమస్యలు ఉంటే ఆ మీటింగ్‌లో మాట్లాడడానికి అవకాశం ఉంటుంది. అందుకే ఈ కో ఆప్షన్‌ని పెట్టడం జరిగింది. వెలుగు యింప్లిమెంట్ చేయాలనుకొన్నా, ఐ.సి.డి.ఎస్. లో దానిని చేయాలని అనుకొన్నా , సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్‌గానీ, ఎవరైనా రిప్రజంటేటీవ్ ఉన్నప్పుడు ఆ రిప్రజంటేటీవ్ పనిచేయడానికి అసిస్టెంట్‌గా ఈ సెక్రెటరీలను మనం ఉపయోగించుకోడానికి పనికి వస్తుంది. ఆ రకంగా గ్రామాల్లో ఉన్న మైక్రో ప్లానింగ్‌ని ఇంకా స్ట్రెంథెన్ చేసుకోడానికి అవకాశం ఉంటుంది. అందుకోసం కో ఆప్షన్‌కి ఓటు లేనప్పుడు దాని వల్ల ప్రమాదం లేదు. ఆయన వల్ల వచ్చే నష్టం లేదు. ఇటువంటి పరిస్థితుల్లో కో ఆప్షన్ తీసుకోవడం మంచిదే. ఖచ్చితంగా గ్రామ స్థాయిలో డిస్కషన్ అవుతుంది. మైక్రో ప్లానింగ్ విషయంలో వారి యొక్క అభిప్రాయం చెప్పడానికి అవకాశం ఉంటుంది. ఈ కో ఆప్షన్ విషయంలో మరో విధంగా ఆలోచించాల్సిన అవసరం లేదు.

అకౌంట్లు సక్రమంగా లేకపోవడం వల్ల క్రెడిబిలిటీని మనం ప్రజానీకానికి అందించలేకపోతున్నాము. ఈనాడు ప్రతి వ్యవస్థలో పొలిటీషియన్స్ ఒక క్రెడిబిలిటీ ఎస్టాబ్లిష్ చేసినప్పుడు పీపుల్ ర్యాలీ అవుతారు. కాబట్టి, అకౌంట్స్‌ని ఆడిట్ చేయాలని అనడమే కాకుండా, థర్డ్ క్వార్టర్ సక్సీడింగ్ ఇయర్‌లో జరిగేలోగా మనం ఈ విధానం అవలంభింపజేస్తున్నాము. ప్రభుత్వం డబ్బు ఖర్చు చేసేప్పుడు, ఆ ఖర్చుల యొక్క అకౌంట్స్ తెలియజెప్పకపోతే, ఈనాడు కేంద్ర ప్రభుత్వం కుడా డబ్బు ఇవ్వడం లేదు. ఇటువంటి పరిస్థితుల్లో డబ్బు తెచ్చుకోవాలన్నప్పుడు ఏ విధంగా ఖర్చు చేశామన్న విషయమై మూడు క్వార్టర్స్ తరువాత సక్సీడింగ్ ఇయర్‌లో చెప్పడానికి ఏమాత్రం అభ్యంతరం చెప్పాల్సిన అవసరం లేదు. నేను కోరేదేమంటే ఈ ఆడిటర్స్‌ని మనం తీసుకొన్నప్పుడు వారిపై రెస్పాన్సిబిలిటీ ఫిక్స్ చేయాలి. ఎవరైనా ఆ అకౌంట్లు ఇచ్చినప్పుడు సంబంధిత ఛార్టెడ్ అకౌంటెంట్లు మేము ఫైనలైజ్ చేస్తానని ముందుకు రావాల్సిన అవసరం ఉంటుంది. ఆయన లేకపోతే సర్పంచ్‌కి ప్రమాదము లేకుండా, సర్పంచ్

ఇచ్చిన అకౌంట్లను వెంటనే పూర్తి చేసే ఆ సమయాన్ని జీ.ఓ.లో ఫిక్స్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలి. అలా చేస్తే బాగుంటుంది. అప్పుడే క్రెడిబిలిటీ సర్పంచ్‌కి వస్తుంది. దీని వల్ల మంచే జరుగుతుంది. ప్రజాస్వామ్యంలో మనం క్రెడిబిలిటీతో వ్యవహరించకపోతే, నమ్మకం కలిగించకపోతే, ప్రజలను వెనక ర్యాలీ చేయించలేకపోతే మనం మైక్రో లెవల్ ప్లానింగ్ పెట్టుకోకపోతే, మన హక్కులతోబాటు మన బాధ్యతలను తెలుసుకోకపోతే ఈనాడు ప్రజాస్వామ్యాన్ని ముందుకు తీసుకుపోలేమన్న ఉద్దేశ్యముతో ఈ చక్కని ఎనాక్ట్‌మెంట్‌ని తీసుకురావడం జరిగిందని మనవిచేస్తున్నాను. నాకూ గ్రామాలు ఉన్నాయి. మా దగ్గర కూడా డిసిప్లీన్ కలిగిన సర్పంచులు ఉన్నారు. మా సర్పంచ్‌లు కూడా నేను చెప్పిన అభిప్రాయాన్నే వ్యక్తం చేస్తారన్న నమ్మకం నాకుందని తెలియజేస్తున్నాను. ఈనాడు చంద్రబాబునాయుడు గారు ప్రతి ఒక్కరూ రైట్స్‌తోబాటు డ్యూటీస్‌ని డిస్‌ఛార్జ్ చేయాలని, నియోజకవర్గాలకు వెళ్లాలని చెపుతున్నారు కాబట్టి మాకు ఇది కొత్త విధానం కాదని మనవిచేస్తున్నాను. ఈ బిల్‌ని బలపరుస్తున్నాను.

డా. ఎమ్. తిప్పే స్వామి(పలమనేర్): - అధ్యక్షా, ఈ అమెండ్‌మెంట్ పరిశీలిస్తే చాలా ముఖ్యమైన ఆసక్తికరమైన విషయాలు తెలుస్తున్నాయి. ప్రభుత్వం 8 సెక్షన్‌ని అమెండ్ చేసి, రెండు సెక్షన్స్‌ని 20 (ఎ) మరియు 22 (ఎ)ని ఇన్‌సర్ట్ చేసింది. ఈ సెక్షన్‌తోబాటు క్రొత్తగా మరో సెక్షన్ ఇన్‌సర్ట్ చేస్తే బాగుండేదని నా అభిప్రాయం.
రా.7.40

కొత్తగా ఇంకొక సెక్షన్‌ను కూడా ఇన్‌సెర్ట్ చేసి ఉంటే బాగుండేదని నా అభిప్రాయం . ఎందుకంటే ప్రభుత్వం ఒక కొత్త వ్యవస్థకు శ్రీకారం చుడుతున్నపుడు, కొత్త వ్యవస్థను ప్రజలకు అందజేస్తున్నపుడు ప్రభుత్వం గానీ, ఎవరైనాగానీ బలహీన వర్గాల వారిని , ఎస్‌సి, ఎస్‌టిలను మనం దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం ఎంతయినా ఉంది. ప్రభుత్వం పూర్తిగా ఎస్‌సి, ఎస్‌టిలను గురించి మరచిపోయింది. వారికి ఇవ్వబడుతున్న రిజర్వేషన్స్ గురించి పూర్తిగా మరచిపోయి, దాదాపు 24 వేల పైచిలుకు పోస్ట్‌లను భర్తీ చేయడం జరిగింది. ఆ విషయమై మేము పరిశీలిస్తే అందులో రెండు శాతం కూడా ఎస్‌టి, ఎస్‌లకు లేదని అర్థమవుతున్నది. కాబట్టి ప్రభుత్వం వారు మళ్లీ ఈ బిల్లును పరిశీలించి దీనిని సెలక్ట్ కమిటీకి పంపించి, ఎస్‌సి, ఎస్‌టిలకు అందరికీ పూర్తిగా న్యాయం చేసే మాదిరిగా రిజర్వేషన్స్ కల్పిస్తూ, ఈ బిల్లులో ఇంకో కొత్త సెక్షన్‌ను యాడ్ చేయవలసిందిగా కోరుతున్నాను. సెక్షన్ - 20- ఎ, 22-ఎ కాకుండా మరో కొత్త సెక్షన్‌ను పొందుపరచాలని కోరుతున్నాను. గౌరవ మంత్రి గారిని ఈ విషయమై అడిగితే ఆయన ఇవి కొత్త పోస్ట్‌లు కావు ఇతర డిపార్ట్‌మెంట్స్ నుంచి కూడా ఎంప్లాయీస్‌ను డ్రా చేసి ఫిలప్ చేస్తున్నాం , అందుచేత దీనిలో రిజర్వేషన్స్ పెట్టవలసిన అవసరం లేదని చెబుతున్నారు. నేననేది మీరు పోస్ట్‌లను ఎక్కడ నుంచి తీసుకు వచ్చినా సరే, you draw them from any Department. Our demand is that please give representation to SCs and STs. Their share must be fulfilled. వాళ్లకు రాజ్యాంగ బద్ధంగా రావలసిన శాతాన్ని మీరు అందించండి . You draw from any Department. Please see that their reservation quota is fulfilled. ఎస్‌సి, ఎస్‌టిలకు ఎంత రావాలో అంత శాతం రిజర్వేషన్స్‌ను తప్పకుండా భర్తీ చేయండి, దాని కోసం ఒక కొత్త సెక్షన్‌ను పొందుపరచడం చేయండి , కాబట్టి బిల్‌ను Please send this Bill to a Select Committee and see that reservation policy is implemented and their rights are protected.

శ్రీ బి. దుర్గా ప్రసాద రావు(గూడూరు):- అధ్యక్షా, ఈ అమెండ్‌మెంట్‌లో అన్ని విషయాలూ కూలంకషంగా పరిశీలించిన తర్వాతనే మంత్రి గారు బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. గ్రామ కార్యదర్శుల నియామకం తర్వాత ఈ సవరణ తప్పని సరిగా చేయవలసిన పరిస్థితి ఉంది. కమీషనరుకు బదులు గవర్నమెంటుకు బదలాయించడం జరిగిందని అన్నారు. కమీషనర్ ఉండేది సెక్రటేరియట్‌లో, అది హైదరాబాదులో ఉంది. అలాగే గవర్నమెంట్ ఉండేది కూడా హైదరాబాదులోనే.

ఇంకా ఏదో సుదూర ప్రాంతాలకు తీసుకు పోయామన్న బాధ లేకుండా అందరికీ అందుబాటులో ఉండాలన్న ఉద్దేశ్యంతో ఈ సవరణ తేవడం జరిగింది.

ముఖ్యంగా సెక్షన్ – 7 సవరణ ద్వారా పొదుపు లక్ష్మి, డ్వాక్రా గ్రూపులకు వీలు కల్పించారు. ఐతే మన మిత్రుల భయమంతా వాళ్లకు ఏదైనా ఓటింగ్ రేట్ కల్పిస్తామని కాబోలు. తద్వారా గతంలో 1989 లో కాంగ్రెసు గవర్నమెంటులో కోపరేటివ్ సొసైటీలకు ఎలక్షన్స్ జరిగినపుడు కేవలం ఇద్దరు మనుషులను గవర్నమెంట్ నామినేట్ చేయడం ద్వారాను, మెజారిటీ కో ఆప్షన్ ద్వారా ఇద్దనిరి నామినేట్ చేసి, మెజారిటీ సొసైటీలు గెలిచినా ఆ విధంగా వారు చేశారు. కాబట్టి వారికి ఆ అద్దంలో చూసే అలవాటు ఉంది కాబట్టి వారి ఆలోచనాసరళి అలా వుంది తప్ప మరోటి కాదు. మంత్రిగారికి సెక్షన్ – 7 అమెండ్‌మెంట్‌లో ఓటింగ్ రైట్ కోపరేటివ్ మెంబర్స్‌కు అని స్పెసిఫిక్‌గా మెన్షన్ చేస్తే క్లారిటీ ఉంటుంది. కాబట్టి ఆ విషయాన్ని కూడా తమ ద్వారా మంత్రి గారి దృష్టికి తెస్తున్నాను.

ఇక సర్పంచ్‌లకు మీటింగు జరిపే విధానం మీకందరికీ తెలుసు. మెజారిటీ 30 శాతం సక్రమంగా క్రమంగా మీటింగులు జరిపే వారున్నారు. కొంత మంది ఇప్పటికి కూడా గుత్తాధిపత్యంలా మినిట్స్ తమ చేతుల్లో పెట్టుకునే ఉన్నారు. ఈ రోజయ వంకు కార్యదర్శులకు అధికారాన్ని హ్యాండోవర్ చేయకండా ఉన్న కార్యక్రమాలు ఇంకా ఉన్నాయి. చాలా సార్లు మంత్రులకు, కలెక్టర్స్‌కు ఈ విషయమై ఫిర్యాదులు వస్తున్నాయి. కాబట్టి తప్పనిసరిగా చెక్ ఉండాలి. ఒక క్రమ పద్ధతిలో ప్రజాస్వామ్యాన్ని మనం నడిపించాలన్నపుడు ఈ విధమైన పరిస్థితుల్లో చెక్ ఉండక తప్పదు.

కాంగ్రెస్ వారు చెబుతున్నారు గాంధీ గారు కోరిన విధమైన స్వరాజ్యం , ప్రజాస్వామ్యం ఉండాలంటే కట్టడి, చెక్ ఉండక తప్పదని చెబుతున్నారు. అలాంటపుడు సక్రమంగా కార్యదర్శిం తన బాధ్యతను నిర్వహించడానికి అవకాశం ఉంటుంది. ఈ రోజు కూడా కార్యదర్శులు గ్రేట్ వన్ విడిఓలను వేసినప్పటికీ కూడా కొన్ని మిసాప్రియేషన్స్ జరిగితే కొంతమంది జిల్లాపరిషత్ ఛైర్మన్‌లు ఇంటర్ఫియర్ అయి ఎమ్‌డిఓలకు ఆదేశాలు ఇస్తున్నారు. ఆ సర్పంచుల మీద యాక్షన్‌అ తీసుకోవద్దు అని చెబుతున్నారు. మరి ఇది మంచి పద్ధతా? కాబట్టి ఉన్న లోపాలను తొలగించాలి అంటే మీరు చేసిన ఈ విధమైన సవరణ సక్రమమైనది అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఇక న్యాయపరంగా ఈ సర్పంచ్‌ల డిస్ క్వాలిఫికేషన్ అన్నది స్వయంగా చూసినట్లయితే దాదాపు మున్సిఫ్ కోర్టులో దాదాపు 5 లేక 6 సంవత్సరాలు అయినా కూడా పరిష్కారం అయ్యే పరిస్థితి లేదు. స్పెసిఫిక్‌గా అక్కడ ఎక్కువ పని భారం ఉంటుంది. దీనికి ప్రత్యేకంగా జెడ్జికి బదలాయింపు చేయవలసి ఉన్నందున సత్వర చర్యలు తినుకినేందుకు ఇది సరైన విధానమని తెలియజేస్తున్నాను.

లెప్రసీ పేషెంట్స్ అంటరాని వారని దూరంగా ఉంచడం అన్న విధానం పోయింది. లెప్రసీ క్యూరబుల్ డిసీజ్. వారు కూడా ఈ రోజు సమసమాజంలో జన జీవన స్రవంతిలో భాగంగా ఉండాలన్న భావంతో వారికి కూడా హక్కును కల్పించడం జరిగింది. ఇది హర్షదాయకం అని తెలియజేస్తున్నాను.

ఇక ఆడిట్ చేయడం గురించి చూసినట్లయితే గతంలో 10 సంవత్సరాంలుగా సర్చార్జ్ వేసినప్పటికి , సర్చార్జ్ వేయబడిన ఎంతమంది సర్పంచ్‌ల వద్ద నుంచి సర్చార్జ్ వసూలు చేశారు? ఎక్స్ సర్పంచ్‌ల వద్ద రూ. 5 లక్షలు లేక రూ. 10 లక్షలు పెండింగు ఉన్నప్పటికీ ఇప్పటికీ వసూలు చేయలేకపోయారు. అందువల్ల మన ఖజానాకు గండి పడింది. కొన్ని కోట్ల రూపాయలు వసూలు కావలసి ఉందని తెలియజేస్తున్నాను. ఎందుకంటే ఎలక్టెడ్ సర్పంచ్ మళ్లీ వచ్చే సరికి రిజర్వేషన్స్ మారి

పోరు వేరే సర్పంచ్ ఎన్నిక కావడం జరుగుతోంది. అతనికి పాత సర్పంచ్ బుక్స్ హ్యాండోవర్ చేసుకునేసరికే సగం పదవీ కాలం ముగుస్తున్నది. మరి అలాంటి పరిస్థితులలో వారి నుండి సర్చార్జ్‌లను ఏ విధంగా రాబట్టగలుగుతారు? ఎన్ని టిపిఓలలో ఎన్నిఎన్ని కేసులు పెండింగు ఉన్నాయో ప్రతి జిల్లా పరంగా ఒక సారి రివ్యూ చేసి తెప్పించుకోవలసిన బాధ్యత ఉందని మనవి చేస్తున్నాను. అందువల్ల ఆడిట్ కంపల్సరీగా ఉండాలి. అదే విధంగా విజయరామారావు గారు చెప్పారు. ఎక్కడా కూడా సెక్రటరీ ప్రిసైడ్ చేస్తారన్నది లేదు. మెజారిటీ ఎవరుంటే వారు సెలక్ట్ చేసుకున్న వ్యక్తితో ప్రిసైడ్ చేయవలసిన పరిస్థితి ఉంది తప్ప దీనిని భూతద్దంలో చూపించి లెంగ్తీ డిస్కషను జరిగిన తర్వాత మళ్లీ దీనిని సెలెక్ట్ కమిటీకి పంపించడం అంటే రెండు గంటల అసెంబ్లీ సమయం వృధా చేసినట్లు తప్ప ప్రయోజనం ఏమిటని నేను ప్రశ్నిస్తున్నాను. కనుక ఇది చాలా మంచి బిల్లు. దీనిని ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి చంద్ర బాబు గారి ఆలోచనా విధానానికి పరిపుష్టి కల్పించాలి ఒక మంచి పద్ధతిలో ఆడ్మినిస్ట్రేషన్ పోవాలి ట్రాన్స్‌పరెంట్ కావాలని తెలియజేస్తున్నాను. ఆ పద్ధతి లోనే కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇటీవల ఒక గ్రామ సభకు పోతే పిడి, డిఆర్‌డి, సిఇఓ నేనూ దాదాపు ఐదుగురు ఆఫీసర్లు ఒక గ్రామ సభకు పోయాము. కావాలనే ఒక సర్పంచ్ ఓ గంట లేటుగా రావడం జరిగింది. అలా అయినప్పటికీ మేము ఆ గంట సేపు అతను వచ్చేదాకి ఉండి సర్పంచ్ వచ్చిన తర్వాత సభను నిర్వహించి ఆ కార్యక్రమం చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. జన్మభూమి ఛైర్మన్ గా సర్పంచ్‌ను పెట్టిన తర్వాత సర్పంచ్‌కి అత్యున్నత ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వం ఇదని తెలియజేస్తూ ఈ బిల్లు నేను మద్దతు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా. ఎన్. సుధాకర్ రావు(చెన్నూరు) :- అధ్యక్షా, ఇంత సుదీర్ఘమైన చర్చ ఈ బిల్లు మీద జరిగింది.నేను దీని గురించి రెండు నిమిషాలు మాట్లాడి ముగిస్తాను. స్థానిక సంస్థలకు కాంగ్రెస్ పార్టీ వారు ఎలక్షన్స్ పెట్టకుండా ఎన్నో రోజుల నుంచి పెండింగు పెట్టారో సభ్యులు రఘువీరా రెడ్డి గారు మరచిపోయారు. . అలాంటి సందర్భంలో స్థానిక సంస్థలకు ఎలక్షన్స్ తెలుగు దేశం పెట్టిందన్న విషయాన్ని వారు గుర్తించాలి. మంత్రి గారిని ఈ విషయాలను గురించి అడిగే ముందు స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసినది, అవి పనికి రాకుండా చేసినది ఎవరు ? వారే ఆ విషయాన్ని వారు గుర్తుంచుకోవాలని కోరుతున్నాను.

తర్వాత గ్రామ సభలను నిర్వహించని సర్పంచ్‌లపై యాక్షన్ తీసుకోవడం కరెక్ట్. ప్రతి గ్రామంలో తప్పని సరిగా సభను నిర్వహించాలి. లబ్ధిదారుల విషయాలను గానీ, ఇతర విషయాలకు సంబంధించి చర్చించడానికి గ్రామ సభలు తప్పనిసరిగా నిర్వహించాలి . వాటిని పెట్టని సర్పంచ్‌లపై తప్పని సరిగా యాక్షన్ తీసుకోవాలన్న విషయమై మనం అంతా యునానిమస్‌గా సపోర్ట్ చేయాలి. సర్పంచ్‌లకు అటానమీ ఇవ్వలేదు అంటున్నారు. ఇవ్వడం జరిగింది. ఇప్పుడు ఉన్నంతగా కాంగ్రెస్ గవర్నమెంట్‌లో ఎప్పుడూ ఫండ్స్ మండలాలకూ, సర్పంచ్‌లకు రాలేదు. ఈ రోజు ఎక్కువగా ఫండ్స్ వస్తున్నాయి. కనుక అవి దుర్వినియోగం అయ్యేందుకు అవకాశం ఉంటుంది. కాబట్టి దానిని ఆడిట్ చేయాలి అలా ఆడిట్ జరుపుతున్నపుడు ఆడిటర్స్ ప్యానల్‌ను జిల్లా లెవల్‌లో ఫిక్సప్ చేయాలి . స్టేట్ లెవల్ కన్నా జిల్లా లెవల్‌లో ఫిక్స్ చేసి రేట్ ఫిక్స్ చేయాలని కోరుతున్నాను. గ్రామంలోని చిన్న పెద్ద అనే గ్రామ పంచాయితీలను గమనించి ఫిక్స్ చేయాలని కోరుతున్నాను.

తర్వాత లెప్రసీకి సంబంధించిన విషయం చూసినట్లయితే, లెప్రసీ క్యూరబుల్ అని అందరికీ తెలుసు. మంత్రి గారు, ముఖ్యమంత్రి గారు చేపట్టిన ఈ 1994 సవరించడానికి గాను పోయిన సెషన్‌లో పంచాయత్ రాజ్ మంత్రి గారు ఎన్నో మంచి సవరణలు తెచ్చారు.

రా.7.50

1994లోని చట్టానికి పంచాయితీరాజ్ శాఖ మంత్రిగారు పోయిన సెషన్‌లోనే ఎన్నో మంచి సవరణలు తీసుకొచ్చారు. లెప్రసీని ఇప్పటికైన తీసివేసినందుకు మంత్రిగారికి నేను ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. గ్రామసభలు పెట్టకపోతే నోటీస్ ఇచ్చుటలో డివిజన్‌లో పంచాయితీ అధికారి గురించి రాశారు. నాకు అందలేదని సర్పంచి తప్పించుకోవడం జరుగుతుంది . ఇంటికి అంటిస్తే నేను చూడలేదనడం దాని కొరకు రూల్సు పొజిషన్‌లో గ్రామ పంచాయితికి స్ట్రిక్టుగా ముట్టేటట్టు వాళ్ల మీద యాక్షన్ తీసుకొని ముందట వారి తరఫున ఎట్లా చేయలనో చేసుకోవలసిందిగా కోరుతున్నాను. ముఖ్యంగా ప్రతిది జన్మభూమి అనగానే వాళ్లకి భాదాకరంగా వుంటుంది. రఘువీరారెడ్డిగారు ప్రతి విషయం జన్మభూమి గురించి మాట్లాడుతున్నారు. జన్మభూమి గురించి దేశం అంతా తెలుసు జన్మభూమి సభకు సర్పంచి అధ్యక్షత వహిస్తున్నారు. దాని గురించి పెద్దగా ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు. మేజర్ గ్రామ పంచాయితీలో దుర్వినియోగం ఎక్కువ జరుగుతున్నది. మేజర్ గ్రామ పంచాయితీలో మానటరింగ్‌లో ఇ.ఒ. రోల్ కూడా ఉంటుంది. ఒక సర్పంచి, ఉపసర్పంచే కాదు ఇ.ఒ.ను కూడా కోఆర్డినేట్ చేసి వాళ్ల మీద యాక్షన్ తీసుకోవాలి, ఇ.ఒ. మీద కూడా ఎకౌంటబుల్టీ ఫిక్సు చేయాలి. వాటర్, ల్యాండ్, ట్రీస్ సెలక్టు కమిటిలో నేను మెంబరుగా ఉన్నాను ఈ ప్రభుత్వం ట్రాన్సరెన్సీ కొరకు ఆఫీసరును గుడ్ ఫైయిత్‌లోకాక ఎకౌంటబుల్టీ చేశాము. దీంట్లో కూడా ఎకౌంటబుల్టీ ఖచ్చితంగా ఫిక్స్‌అప్ చేస్తునందుకు మంత్రిగారిని అభినందిస్తున్నాను. కోఆప్టెడ్ జడ్‌పిటిసిలు, ఎంపిటిసిలకు వారు గ్రామ పంచాయితీలకు హాజరు అయ్యే దానికి అధికారం లేదు. కోఆప్టెడ్ జడ్‌పిటిసిలను ఏ మండలానికి హాజరు కావాలనో వారికి తెలియదు. జిల్లా పరిషత్తు మీటింగ్‌కు మాత్రమే హాజరు అవుతున్నారు. ఈ విషయం ఇదివరకే మంత్రిగారి దృష్టికి తీసుకొని వచ్చాను ఈ సారి వచ్చే సవరణలో అయినా ఈ విషయం చేర్చవలసిందిగ మంత్రిగారిని కోరుతున్నాను. కోఆప్టెడ్ జడ్‌పిటిసి మండల మీటింగ్‌కు పోలేని పరిస్థితి. దీని ఫైల్ సర్క్యులేషన్‌లో వుంది దయచేసి దీనిని తొందరగా చేసి వచ్చే సవరణలో అయినా కోఆప్టెడ్ జడ్‌పిటిసి ఏ మండలానికి హాజరు కావాలో జనరల్ బాడీకి కోఆప్టెడ్ ఎంపిటిసి ఏ గ్రామ పంచాయితీ మీటింగ్‌కు హాజరు కావాలనో చేయవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బైరెడ్డి రాజశేఖరరెడ్డి(నందికొట్కూర్) : అధ్యక్షా, ఈ బిల్లు యొక్క ఉద్దేశ్యం గ్రామ సభ ఖచ్చితంగా నిర్వహించాలని దానివల్ల వచ్చే ఉపయోగాలు అన్నీ గ్రామానికి దక్కాలన్నది ఉద్దేశ్యం .ఈ అంకౌంట్సులో ఆడిట్ చేయించుకోవడంలో చాలా జాప్యం జరుగుతోంది. ఇంతకుముందు దానిని సవరించే దాని కోసం ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. ఇది కొంతవరకు ఉపయోగపడుతుందని చెప్పి నేను గట్టిగా నమ్ముతున్నాను. ఈ సిస్టమ్‌లో అసిస్టెంటు సెక్రటరీని అపాయింటు చేసుకోవడం జరిగింది. గ్రామాల్లో ఇంతకుముందు వి.ఏ.ఓలుగా వుంటే అక్కడ కొన్ని గ్రామాల్లో పెత్తనం చెలాయించి ప్రజాకంటకులుగా ఉన్నటువంటి వాళ్లు సెక్రటరీలుగా అప్పు చేసుకుంటే వేరే గ్రామాలకు పోయేది వుంటుందని , అసిస్టెంట్ సెక్రటరీగా అయినాసరే ఆ గ్రామాల్లోనే ఉండి వాళ్ల చెప్పుచేతల్లో పెట్టుకోవాలని చెప్పి గ్రామ అసిస్టెంటు సెక్రటరీలుగా అప్పు చేసుకోవడం జరిగింది. వారి మీద ఏ రకంగా మనం కంట్రోల్ చేయగల్గితే అనేది మీ దృష్టికి తీసుకొనివస్తున్నాను. చాలామంది సర్పంచులుగా దళితులు, మహిళలను ఎన్నుకోవడం జరిగింది. నా దృష్టికి వచ్చిన విషయం దళిత సర్పంచి ఉన్నటువంటి ఒక గ్రామంలో ఆయన ఆఫీస్‌లో కుర్చీమీద కూర్చుంటాడని చెప్పి ఆ అసిస్టెంటు సెక్రటరీ దాదాపుగా 6 నెలలుగా అక్కడిపోలేదని చెప్పి గ్రామ సభ దృష్టికి తీసుకురావడం జరిగింది. దాని విషయంలో వాళ్ల మీద పూర్తిగా కంట్రోల్ చేసుకోవాలంటే ఖచ్చితంగా వాళ్ల మీద ట్రాన్సఫర్సు ఎఫెక్టు చేస్తే తప్ప ఈ సిస్టమ్ బాగుపడదు. ఎందుకంటే ఈ అసిస్టెంటు సెక్రటరీ బాగా ఊర్లో పాతుకుపోయి సెక్రటరీని తన చెప్పుచేతల్లోకి తీసుకొని వచ్చి గ్రామాల్లో తిరిగి తన పెత్తనాన్ని చెలాయిస్తున్నాడని చెప్పి నేను మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఎమెండుమెంటులో కోఆప్షన్ వర్డింగ్ చేసుకోవడం జరిగింది. సెల్ఫ్ హెల్పు గ్రూప్పు నుంచి ఎవరైనా వర్డింగ్‌లో కొంత మార్పు తీసుకొనివస్తే చాలా బాగుంటుదని నేను సలహా ఇస్తున్నాను. గ్రామాల్లో సెల్ఫ్ హెల్పు గ్రూప్పు కొన్ని గ్రామాల్లో 10,20, 25 గ్రూప్పు కూడా ఉన్నాయి. మనం ఏ గ్రూపు నుంచి తీసుకోవాలో క్లియర్‌గా లేదు, దానికి ఎవరు క్వాలిఫైడ్ కూడా చెప్పవలసిన అవసరం వుంది. ప్యానల్ ఆఫ్ ఆడిటర్సు చార్టెడ్ అకౌంట్సును మీరు ఫిక్సు చేస్తున్నారు. గ్రామం యొక్క చార్టెడ్ అకౌంట్సుకు ఇవ్వవలసిన ఫీజ్ గ్రామం భరించకుండా ప్రభుత్వమే భరిస్తే బాగుంటుందని చెప్పి మీ దృష్టికి తీసుకొనివస్తున్నాను. ముఖ్యంగా అసిస్టెంటు

సెక్రటరీస్‌ను కంట్రోల్‌లోకి తీసుకొనిరాకపోతే మనం ఏ ధ్యేయం పెట్టుకొని ఈ వ్యవస్థను ఏర్పాటు చేశామో అది నీరు కారిపోయే పరిస్థితి వుంది. ఈ విషయల్లో మరొకసారి ఆలోచన చేసి ఈ బిల్లులో మార్పులు తీసుకురావాలని నేను మనవిచేస్తున్నాను.

శ్రీ పి.శ్రీనివాసరెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు ఈ చట్టం సవరణపైన చాలా విషయాలు చెప్పారు. కేవలం మాటలతో సరిపుస్తే సరిపోదు. స్థానిక సంస్థలకు తెలుగు దేశం ప్రభుత్వానికి ప్రేమ లేనట్టు, కాంగ్రెస్ పార్టీకే వారి పట్ల ప్రేమ ఉన్నట్లుగా గౌరవ సభ్యులు రఘువీరారెడ్డిగారు చెప్పారు. నేను ఒకటి అడుగుతున్నాను. స్వాతంత్ర్యం వచ్చి 55 సంవత్సరాలు అయితే 7 సార్లు స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగితే అందులో మూడు సార్లు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే ఎన్నికలు జరిగిన విషయాన్ని గౌరవ సభ్యులు గ్రహించవలసిందిగా కోరుతున్నాను. 1987లో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగితే 1989లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చి ఎన్నికలు జరపాల్సిన గడువు 1992లో వుంటే 1994లో ప్రజలను వాళ్లను దించేంతవరకు ఎన్నికలు జరపలేదు. తిరిగి 1995లో తెలుగుదేశం ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చిన తరువాతనే స్థానికసంస్థలకు ఎన్నికలు జరిపాము. అంటే స్థానిక సంస్థల పట్ల ఎవరికి గౌరవం ఉందో దీనిని బట్టిఅర్థం అవుతుందని మీ ద్వారా వారికి తెలియచేస్తున్నాను. ముసలి కన్నీరు కారుస్తున్నారో, అసలు కన్నీరు కారుస్తున్నారో కాని కేవలం మాటలకే పరిమితం తప్పితే తెలుగుదేశం ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంది స్థానిక సంస్థలకు సరైనటువంటి అధికారాలు ఇచ్చి వారిని స్ట్రెంథనింగ్ చేసి సరైనటువంటి స్వయం పరిపాలన అందించాలన్నదే తెలుగుదేశం ప్రభుత్వం లక్ష్యం అని చెప్పి ఈ సందర్భంగా వారికి మనవిచేస్తున్నాను.
రా.8.00

అందులో భాగంగా ఈనాడు ఏ సవరణలు తీసుకువచ్చినా అవి స్థానికసంస్థలను బలోపేతం చేయటానికే ఉపయోగపడతాయి తప్పితే స్థానికసంస్థలను నిర్వీర్యం చేయటానికి కాదు. రాష్ట్రంలో 21,943 గ్రామపంచాయితీలు ఉన్నాయి. 1,319 గ్రామపంచాయితీలు మాత్రమే నోటిఫైడ్ గ్రామపంచాయితీలని పిలిచారు. మిగిలిన 20,624 నాన్‌నోటిఫైడ్ గ్రామపంచాయితీలు. లెక్కలు వ్రాసేవాడు, పారిశుధ్య కార్యక్రమాలు చేసేవాడు, గ్రామపంచాయితీ తీర్మానాలు అమలుచేసేవాడు ఎవరూ లేనందున ఈ 20,624 పంచాయితీలలో పరిపాలనా విధానం అస్తవ్యస్తమైన పరిస్థితుల్లో మొట్టమొదటిసారిగా మాండలిక రాజ్యాంగ విధానం 1985లో ఎన్.టి.ఆర్.గారు ప్రవేశపెట్టిన తరువాత మరొక్కసారి స్థానికసంస్థలకు సరైన అధికారాలు కల్పించి అక్కడ ఉన్న స్థానికసంస్థలను బలోపేతం చేయటానికి రెండవసారి చంద్రబాబునాయుడుగారి నాయకత్వంలో గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటుచేశాము. గ్రామపంచాయితీలలో గ్రామకార్యదర్శి వ్యవస్థను ప్రవేశపెట్టటానికి ముందు సర్పంచ్‌లు; రిజర్వేషన్‌లో వచ్చినవారు, చదువుకున్నవారు, చదువుకోనివారు రసీదు పుస్తకాలు వారే మెయింటైన్ చేయాలి, టాక్స్ వారే వసూలుచేయాలి, పారిశుధ్య కార్యక్ర మాలు వారే చూసుకోవాలి. ఈనాడు చక్కటి ఈ వ్యవస్థను ప్రవేశపెట్టాము, గ్రామకార్యదర్శి వ్యవస్థను ప్రవేశపెట్టాము. రాష్ట్ర రాజధానిలో తీసుకున్న నిర్ణయాలను గ్రామకార్యదర్శులు గ్రామస్థాయిలో అమలుచేస్తారు. ఒక ప్రభుత్వ ఉద్యోగి జవాబుదారీగా, పారదర్శకంగా పనిచేయటానికి ఈ సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టటం జరిగింది తప్పితే సర్పంచ్‌లమీద పెత్తనం చెలాయించటానికి కాదు. ఈనాడు అటువంటి 20,624 మంది గ్రామపంచాయితీ కార్యదర్శులకు ప్రభుత్వం వేతనం ఇస్తున్నది. అటువంటి పరిస్థితుల్లో ఇప్పుడు బైఫర్కేషన్ అనేది లేదు, బైఫర్కేషన్ చేయకూడదు. ఇతర రాష్ట్రాలతో పోల్చిచూసినప్పుడు మన వద్ద 21,943 గ్రామపంచాయితీలు ఉండగా ప్రక్కన ఉన్న కేరళలో కేవలం 900 గ్రామపంచాయితీలు మాత్రమే ఉన్నాయి. మన రాష్ట్రంలో ఎక్కువ గ్రామపంచాయితీలు ఉన్నాయి. వీటిని క్రొత్తగా బైఫర్కేట్ చేయాలనే ఆలోచన ఎక్కడా లేదు. ఒకవేళ ఏదైనా పరిస్థితి వస్తే గ్రామకార్యదర్శిని నియమించాము. పోస్ట్ శాంక్షన్ కావాలి. పోస్ట్ శాంక్షన్ చేసే అధికారం గవర్నమెంట్‌కు ఉన్నది. Government is competent for the creation of new posts.

సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్‌గురించి రఘువీరారెడ్డిగారు చెప్పారు. రాష్ట్రంలో నీటిసంఘాలు, డ్వాక్రా సంఘాలు, వనసంరక్షణ సమితులు, విద్యా కమిటీలు ఉన్నాయి. ఇటువంటి సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ ప్రతి గ్రామంలో ఉన్నాయి. అయితే ఇప్పటివరకు

గ్రామపంచాయితీ సర్పంచ్‌కుగాని, గ్రామపంచాయితీకిగాని వీటిని అజమాయిషీ చేసే అధికారం లేదు. వారేమి చేస్తున్నారో గ్రామపంచాయితీకి తెలియదు, గ్రామపంచాయితీ ఏమంటుందో వారికి తెలియదు. ఇటువంటి పరిస్థితుల్లో గ్రామపంచాయితీలను బలోపేతం చేస్తూ వాటిపై అజమాయిషీ చేసే అధికారం గ్రామపంచాయితీలకు కల్పించాలన్నదే మా ఉద్దేశ్యం తప్పితే వేరే ఉద్దేశ్యం కాదని మనవిచేస్తున్నాను. ఈనాడు సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ చాలా ఉన్నాయి. డ్వాక్రాసంఘాలు ఏమి చేస్తున్నాయో, వనసంరక్షణ సమితులు ఏమి చేస్తున్నాయో, నీటిసంఘాలు ఏమిచేస్తున్నాయో గ్రామపంచాయితీలకు తెలియదు. గ్రామంలో ఎన్ని రకాల సంఘాలు ఉంటే అన్ని రకాల సంఘాలనుండి, ఒక్కొక్క సంఘంనుండి ఒక్కొక్క వ్యక్తిని ఎన్నుకుని వారిని గ్రామపంచాయితీలో కోఆప్షన్ చేయటానికే ఇది చేయటం జరిగింది. గ్రామపంచాయితీలకు వాటిపై అజమాయిషీ చేసే అవకాశం లేని పరిస్థితుల్లో ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం ఈ సవరణ ద్వారా ఆ అవకాశాన్ని కల్పిస్తున్నది. స్థానికసంస్థలను బలోపేతం చేయటానికి ఇది ఉపయోగపడుతుందనటంలో ఎటువంటి అనుమానంలేదు.

గ్రామసభలగురించి మాట్లాడారు. గ్రామపంచాయితీ సర్పంచ్‌గాని, మెంబర్ సర్పంచ్‌గాని, సెక్రటరిగారుగాని ప్రతినెల గ్రామపంచాయితీ సమావేశాలు జరపాలి. 90 రోజులవరకు జరపకపోయినట్లయితే సర్పంచ్‌ను ఏమీ అనటంలేదు, 90 రోజుల లోపల సమావేశం జరిపించవలసిన బాధ్యత గ్రామకార్యదర్శి మీద పెట్టాము. నెలవారీ మీటింగ్స్ విషయంలో responsibility fixed on the village secretary, సర్పంచ్‌గారి మీద చర్య తీసుకోము. 6 నెలలకు ఒకసారి జరిపే గ్రామసభలు ఏప్రెల్ 14వ తేది, అక్టోబర్ 2వ తేదినాడు మాత్రం ఖచ్చితంగా జరపాలి. 10 రోజుల తరువాత జరిపితే ఎటువంటి యాక్షన్ లేదు. ఒకవేళ 10 రోజుల తరువాత కూడా జరపకపోతే నోటీసు ఇచ్చి ఫలానా తేదీ లోపల గ్రామసభ జరపాలి. ఆవిధంగా కూడా జరపకపోతే యాక్షన్ తీసుకుంటామని చెప్పాము తప్పితే అంతకుమించి మరొకటి కాదు. స్థానికసంస్థలపై పెత్తనం చెలాయించటం కాదు, ఒక పారదర్శకత, జవాబుదారీతనం, స్వయంపరిపాలనా విధానం కల్పించాలనే లక్ష్యంతోనే ఇవన్నీ తీసుకురావటం జరిగింది.

అదేవిధంగా ఆడిట్ విషయంగురించి చెప్పారు. ఆడిట్ డిపార్ట్‌మెంట్‌యొక్క నిర్లక్ష్యం కారణంగా, లెక్క సకాలంలో చేయకపోవటంవల్ల చాలా గ్రామపంచాయితీల్లో ఆడిట్ జరగటంలేదు. అందుకనే ఆల్టర్‌నేటివ్ ఎరేంజ్‌మెంట్స్ చేసుకోమన్నాము. ఆడిట్ డిపార్ట్‌మెంట్‌వారు అవకాశం ఉంటే చేయవచ్చు, లేకపోతే ఆ సమయంలో వారికి వీలుపడకపోతే డైరెక్టర్ ఆఫ్ ఆడిట్ ప్యానల్‌లో ఛార్టెడ్ ఎకౌంటెంట్‌ను నియమించుకునైనా సరే ఆడిట్ చేసుకునే అవకాశం ఉన్నది. ఈనాడు గ్రామపంచాయితీలకు వేలాది రూపాయలు వస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రప్రభుత్వం, వారియొక్క జనరల్ ఫండ్స్‌నుండి డబ్బులు వస్తున్నాయి. వాటికి జవాబుదారీతనం ఉండాలి, ప్రజలకు సరైన లెక్కలు చూపించాలి, ఆడిట్ జరిపించాలి. ఆడిట్ జరిపించనట్లయితే చిక్కులు వస్తాయనే లక్ష్యంతో ఈనాడు ఈ నిబంధన పెట్టాము. ఈనాడు రెండు విధాలుగా వారు ఆడిట్ నిర్వహించుకోవచ్చు. ప్రతి ఆర్థిక సంవత్సరం ముగిసిన తరువాత లేదంటే రాబోయే ఆర్థిక సంవత్సరం మూడవ క్వార్టర్ ముగిసే లోపల ఆడిట్ చేపించుకోవాలి. లేదంటే ఇబ్బందులు ఎదురవ్వవచ్చు. ఆవిధంగా ఆడిట్ చేయించకపోతే చర్య తీసుకుంటాము.

తిప్పేస్వామిగారు మాట్లాడుతూ గ్రామకార్యదర్శులుగా అపాయింట్ చేసినవారిలో రిజర్వేషన్ పాటించలేదని చెప్పారు. It is not a fresh appointment, it is only redeployment. ప్రస్తుతం ఉద్యోగాల్లో ఉన్నటువంటి వి.డి.ఓ. గ్రేడ్-1, గ్రేడ్-2, గ్రేడ్-3, జూనియర్ అసిస్టెంట్స్, బిల్ కలెక్టర్స్‌ను సర్‌ప్లస్ పూల్‌నుండి తీసుకుని రీడిప్లాయ్ చేశాము. అందులో అన్ని కులాలవారు ఉండవచ్చు. క్రొత్తగా అపాయింట్‌మెంట్స్ జరిపినప్పుడు రోస్టర్ సిస్టమ్, రిజర్వేషన్ సిస్టమ్ ఫాలో కావాలి. అయితే ఉన్నటువంటి ఉద్యోగులనే రీడిప్లాయ్ చేశాము కాబట్టి రిజర్వేషన్ అనే ప్రశ్నే ఉత్పన్నం కాదు. తప్పనిసరిగా రాష్ట్ర ప్రభుత్వం బ్యాక్‌లాగ్ పోస్టులు అన్నింటిని భర్తీచేస్తుంది. ఎస్.సి., ఎస్.టి., పి.హెచ్.సి. మొదలగు రిజర్వేషన్స్ ప్రకారమే వివిధ శాఖలలో ఉద్యోగస్తులను భర్తీచేస్తున్నాము. రాష్ట్రప్రభుత్వం క్రొత్త అపాయింట్‌మెంట్స్ చేసిన సందర్భంలో రిజర్వేషన్‌కు పూర్తిగా కట్టుబడి ఉంటుందని మీద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

ఇంద్రసేనారెడ్డిగారు రికార్డ్స్ విషయంలో ఒక విషయం చెప్పారు. ఏ రికార్డ్ మెయింటైన్ చేయాలి, ఏవిధంగా ఉండాలనే విషయంలో గ్రామకార్యదర్శులకు మేము ట్రైనింగ్ ఇచ్చాము. వారివద్ద లిస్ట్ ఉన్నది, అన్నిచోట్ల రికార్డ్స్ మెయింటైన్ చేస్తున్నాము. క్రొత్తక్రొత్తగా వచ్చిన వ్యవస్థ ఇది. ఒక్కసారి ట్రైనింగ్ సరిపోదు, పూర్తి స్థాయిలో ట్రైనింగ్ ఇవ్వాలి. డిపార్ట్‌మెంట్‌వారీగా ప్రతి ఫోర్ట్‌నైట్‌కు ట్రైనింగ్ ఇచ్చి ఇంకా సరైన అవగాహన కల్పించాలి. అందుకు అవసరమైన చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని మనవిచేస్తున్నాను.

దుర్గాప్రసాద్‌గారు మాట్లాడుతూ సెల్ఫ్‌హెల్ప్ గ్రూప్స్‌కు సంబంధించి కోఆప్షన్ తీసుకుంటే మంచిదని, అయితే వారికి ఓటింగ్ రైట్ ఉండకూడదని చెప్పారు. కోఆప్షన్ మాత్రమే ఉంటుంది తప్పితే ఓటింగ్ రైట్ కల్పించాలనేది ప్రభుత్వ ఉద్దేశ్యం కాదని తెలియచేస్తున్నాను. బైరెడ్డి రాజశేఖరరెడ్డిగారు మాట్లాడుతూ అసిస్టెంట్ సెక్రటరీస్‌గురించి చెప్పారు. విలేజ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్‌గా క్వాలిఫైడ్ పర్సన్స్‌ను అపాయింట్ చేసినప్పుడు కొంతమంది అన్‌క్వాలిఫైడ్ పర్సన్స్ మిగిలిపోయారు. వారిని ఏమీ చేయలేము. వారి రిటైర్‌మెంట్‌వరకు ఇక్కడే ఉంటారు, అసిస్టెంట్ సెక్రటరీస్‌గా పనిచేస్తారు. వారు గ్రామకార్యదర్శిగారి అధీనంలోనే పనిచేయాలి. ధిక్కరించినట్లయితే వారిపై తగిన చర్యలు ఈ రాష్ట్రప్రభుత్వం తీసుకుంటుంది. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇస్తుంది.

రా.8.10

చార్టర్డ్ అకౌంటెట్ల ఫీజులను గ్రామ పంచాయతీలుభరించే స్థితిలో లేనందున వాటిని ప్రభుత్వమే భరించాలని కొందరు సభ్యులు సూచించారు. ఆ విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందని తెలియజేస్తున్నాను. స్థానిక సంస్థలను బలోపేతం చేయడం కోసం ఈ యాక్ట్ దోహదపడుతుందని అందుకోసమే దీనినితీసుకువస్తున్నామని తెలియజేస్తున్నాను. స్థానిక సంస్థలను బలోపేతం చేయాలన్నా, పరిపాలనా విధానాలలో పారదర్శకత పాటించాలన్నా అది ఎవరికీ సాధ్యం కాదని కేవలం తెలుగుదేశం ప్రభుత్వ హయాములోనే అవి జరుగుతున్నాయని ఆ ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కుతుందని తెలియజేస్తూ ఈ బిల్లును ఆమోదించవలసిందిగా అందరికీ మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: అధ్యక్షా, మేము కాదన్నా మీరు ఈ బిల్లు పాస్ చేసుకుంటారు. కాని ఈ బిల్లు తీసుకురావడం వల్ల దాని యొక్క పరిణామాలు ఎలావుంటాయో మీ దృష్టికి తీసుకువచ్చి పునఃపరిశీలన చేయమని చెప్పాము. కాని మంత్రి గారు మీ కాంగ్రెస్ పార్టీ ఏమీ చేయలేదు. మేమే అన్నీ చేశామన్న రీతిలో మాట్లాడారు. ఎన్నికలు జరపడమనేది కాన్‌స్టిట్యూషనల్ ఆబ్లిగేషన్. గతంలో ఈ ఆబ్లిగేషన్ లేదు. అసలు ఈ చట్టాలను తీసుకువచ్చిందే మా కాంగ్రెస్ పార్టీ. స్వర్గీయ రాజీవ్ గాంధీగారు స్థానసంస్థలకు ఐదేళ్లకొకసారి తప్పనిసరిగా ఎన్నికలు జరపాలని 73, 74 సవరణలు తీసుకువచ్చారు. మీరు రాజకీయం చేయాలనుకుంటే, దీని మీద డిబేట్ చేయాలంటే మీరు గంటలు మాట్లాడితే నేను మీ అంత సేపు మాట్లాడలేకపోయినా నేను కూడా మాట్లాడగలను. ఈ రోజు మీరు గ్రామ పంచాయతీలకు సెక్రటరీలను తీసుకువచ్చారు. సరే. అది మంచిదే. అయితే ప్రజాస్వామ్యాన్ని హరించని రీతిలో వారు సర్పంచులకు సహకరించవలసి వుంటుంది గాని వారికే పెద్దరికం అంటగట్టడమనేది అప్రజాస్వామికమువుతుంది. ఈ బిల్లులో మీ ఆలోచనలు అటువైపు వున్నాయని స్పష్టమవుతున్నది. కాబట్టి ఒకసారి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. 73, 74 సవరణల ద్వారా స్థానిక సంస్థలకు 29 అధికారాలను ఇవ్వవలసివుంది. మరి మీరు ఆ అధికారాలను ఎందుకు ఇవ్వకుండా జంకుతున్నారు? ఆ విధంగా ఇచ్చినట్లయితే వాళ్లకు అన్ని అధికారాలు ఇచ్చినట్లవుతుంది కాబట్టి అప్పుడు వాళ్లు ప్రభుత్వ పెత్తనాన్ని ప్రభుత్వాన్ని లెక్క చేయరన్న ఉద్దేశంతో ఇవ్వడానికి జంకుతున్నారు. ఇక సెల్ఫ్ హెల్ప్ గ్రూపులను కూడా ఇందులోకి తీసుకువస్తామని చెబుతున్నారు. మంచిదే. సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల్లో కూడా ఎన్నికైన వారే వున్నారు కాబట్టి వారిని ఇందులోకి తీసుకురావడానికి మేము వ్యతిరేకం కాదు. వారిని ఇందులోకి కోఆప్ట్ చేసుకోండి. అయితే ఆ కోఆప్ట్ చేసుకునే అధికారం ఆ

గ్రామపంచాయతీ మెంబర్లకు మాత్రమే ఇవ్వండి. జిల్లా పరిషత్తులో, మండల పరిషత్తులో మైనారిటీలను కోఆప్ట్ చేసుకునే అధికారం వారికి ఏవిధంగా వుందో అదేవిధంగా సెల్ఫ్ హెల్ప్ గ్రూపులను కూడా ఇందులోకికోఆప్ట్ చేసుకునే అధికారం ఎలెక్టెడ్ బాడీకే వుండాలి. అంతే కాని మీరు మీకు కావలసిన వాళ్లను అందులోకి కోఆప్ట్ చేసుకోవడమన్నది మంచిది కాదు. ఎందుకంటే ఇది వివాదాలకు తావిచ్చి కోర్టుల చుట్టూ తిరగడానికి అవకాశం కల్పిస్తుంది.కాబట్టి మంత్రి గారిని నేను దీనిని రీకన్సిడర్ చేయాలని కోరుతున్నాను.ఇక మంత్రి గారు తెలిసి అన్నారో తెలియక అన్నారో కాని every local bodyshall engage chartered accountants అన్నారు. ప్రతి లోకల్ బాడి కూడా చార్టర్డ్ అకౌంటెంట్‌తో ఆడిట్ చేయించాలని చెప్పడం జరిగింది. కాని మంత్రి గారు మాట్లాడుతూ లోకల్‌ఫండ్ ఆడిటర్స్‌తో చేయించుకోవచ్చు లేకపోతే చార్టర్డ్ అకౌంటెంట్లతోనైనా ఆడిట్‌చేయించుకోవచ్చునన్నారు. it is left to them అన్నారు. మరి ఆవిధంగా ఇందులో లేదే? ఇంతకుముందు గౌ.సభ్యులు ఇంద్రసేనా రెడ్డి గారు కూడా దాని గురించి సజెషన్ ఇచ్చారు. మరి ఆవిధంగా చేస్తూ దీనికి ఒక అమెండ్‌మెంట్ చేయండి.అప్పుడు అది రీజనబుల్‌గా వుంటుంది. ఇక కోర్టుల పరిధి గురించి చెప్పవలసి వస్తే దీనికి డిస్ట్రిక్ట్ కోర్టు వరకు ఎందుకండీ? ఇప్పటికే డిస్ట్రిక్ట్ కోర్టులకు అప్పీల్‌కు వెళ్లడానికే గగనంగా మారింది. ఆ లాయర్ల ఫీజులు, కోర్టు ఫీజలు అవీ కలిసి తడిసిమోపెడవుతున్నాయి. కాబట్టి డిస్ట్రిక్ట్ కోర్టు వరకు అవసరం లేదు.మున్సిఫ్ కోర్టు వరకు చాలు. అందువల్ల దానిని మున్సిఫ్ కోర్టు వరకు అని అమెండ్ చేయవలసిన అవసరముంది. ఇక సర్పంచ్‌గాని, ఉప సర్పంచ్‌గాని లేనప్పుడు నిర్ణీత సమయాలలో సెక్రటరీ మీటింగ్‌ను కన్వీన్ చేయాలని ఇచ్చారు. ఆవిధంగా కన్వీన్ చేసినప్పుడు ఆ మీటింగులకు ఎవరు ప్రిసైడ్ చేస్తారు? సర్పంచ్, ఉప సర్పంచ్ లేనప్పుడు మెజారిటీ మెంబర్స్ ప్రిసైడ్ చేస్తారా? ఎవరు చేస్తారన్నది చెప్పలేదు కాబట్టి అందులో స్పష్టత లేదు. దాని గురించి ఆలోచించండి. మీరు చట్టాలు చేయండి. కాని ఇలాంటి పనికి మాలిన చట్టాలను తీసుకువచ్చి ప్రజల మీద రుద్ద కండి. కాబట్టి ఇటువంటి విషయాలలో ప్రతిష్టకు పోకండి. పశుబలం వుంది కదా అని పనికి మాలిన చట్టాలను 20 వేల మంది సర్పంచుల మీద రుద్దకండి. ఇది పాస్ అయిపోతే చాలనుకుంటున్నారు. కాని ఇది పాస్ అయి బయటకిపోయిన తరువాత మీకుఅనేక ఇబ్బందులు ఎదురవుతాయి.దీనివల్ల భవిష్యత్తులో మీరు రాజకీయంగా నష్టపోతారు. కాబట్టి దీనిని సెలెక్ట్ కమిటీకి పంపించమని కోరుతున్నాను.

డా.ఎమ్.తిప్పేస్వామిః అధ్యక్షా, మంత్రి గారు రిజర్వేషన్ల పాటింపు గురించి మాట్లాడుతూ గవర్నమెంట్ రీడిప్లాయ్‌మెంట్ క్రింద గ్రామ కార్యదర్శులను నియమించడం వల్ల రిజర్వేషన్స్ పాటించవలసిన అవసరం లేదన్నారు. మీరు ఎక్కడ నుంచయినా తీసుకోండి. అయితే వాటికి కూడా ఎస్సీ, ఎస్టీరిజర్వేషన్లను అమలు చేసేలా చర్యలు తీసుకోండి.ఇవి మంచి పోస్టులు. మంచి అధికారాలుండే పోస్టులు. రిజర్వేషన్ నిబంధనలను అమలు పరచడానికి మీరు ఎందుకు నిరాకరిస్తున్నారు? ఎస్సీ, ఎస్టీలు ఈ పోస్టులు నిర్వహించడానికి అనర్హులా? కాబట్టి ఇప్పటికైనా వీటికి రిజర్వేషన్ నిబంధనలను అమలు పరచే విధంగా ఒక క్లాజ్‌ను ఇన్‌సర్ట్ చేయండి. ఇప్పటికే ఎస్సీ, ఎస్టీలకు మంచి పోస్టులివ్వకుండా చేస్తున్నారు.ఎస్సీ, ఎస్టీలు ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్. అధికారులైనవారికి మంచి పోస్టింగులు ఇవ్వకుండా వారిని లూప్‌లైన్లలో వేస్తున్నారు. కాబట్టి కనీసం ఈ పోస్టులలో నైనా వాళ్లను నియమించేలా రిజర్వేషన్ నిబంధనలు పాటిస్తూ చర్యలు తీసుకోవలసిన అవసరముంది.

రా. 8.20

వీళ్లందరినీ లూప్ లైన్లలోనో, పనికి రాని పోస్టులలోనే వేస్తోంది ఈ ప్రభుత్వం . ఇప్పటికైనా సరే ఈ విలేజ్ సెక్రటరీ పోస్టులలో ఎస్.సి, ఎస్.టి. రిజర్వేషన్‌ను పాటించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః అధ్యక్షా, 73, 74 అమెండ్‌మెంట్స్ గురించి మంత్రిగారు ఏమీ చెప్పలేదు. ఈ కోఆప్షన్ మెంబర్ విషయంలో కూడా వారు ఖచ్చితమైన హామీ ఏమీ ఇవ్వలేదు. దాని గురించి చెప్పను కూడా చెప్పలేదు. ఎలెక్ట్ చేయాలన్న దాని విషయంలో, క్రింది స్థాయిలో గ్రామంలో వుండే ఆ చిన్న పోస్టు కు కూడా మీరెందుకు ఎపాయింట్‌మెంట్ చేయాలండీ? వాళ్లనే ఎలెక్ట్ చేసుకోమని చెప్పండి. వాళ్లే వాళ్ల ఇష్టం వచ్చిన వాళ్లను, ఎవరిని కావాలంటే వారిని ఎలెక్ట్

చేసుకుంటారు. ఉపసర్పంచును ఎలెక్ట్ చేసుకుంటున్నారు కదా అలాగే కోఆప్షన్ మెంబర్ కూడా చేసుకుంటారు. మీకేమి ఇబ్బంది? పంచాయితీ సెక్రటరీ మీటింగును కన్వీన్ చేస్తారన్నారు. ప్రిసైడ్ ఎవరు చేస్తారని నేను అడిగాను. సర్పంచు లేనపుడు, ఉప సర్పంచు లేనపుడు అక్కడ వున్న మెంబర్స్‌లో సీనియర్ మెంబర్ ఎవరైతే వున్నారో, వాళ్లకున్నటువంటి పోస్టును బట్టి గాని, వయసును బట్టి గాని వాళ్లే ప్రిసైడ్ చేస్తారని చెప్పండి. ఆ పర్టిక్యులర్ మీటింగుకు ఎవరినో ఒకరిని వారు ఎలెక్ట్ చేసుకునే పద్ధతి పెట్టండి. This procedure is there in other areas. మీరు ఈ విషయాన్ని మైకులో చెబితే రికార్డుల్లోకి వెళ్లి ఒక ఎస్యూరెన్స్ క్రింద వస్తుంది. అప్పుడు మాకు కొంత విశ్వాసం వుంటుంది.

అదే విధంగా ఆడిట్‌కు సంబంధించి ఛార్టర్డ్ ఎకౌంటెంట్స్‌కు పంచాయితీ నుంచి కాకుండా మేమే డబ్బులు చెల్లిస్తామనే ఎస్యూరెన్స్ అయితే ఇచ్చినట్లుగా వుంది గాని అందులో క్లారిటీ లేదు.

SRI K. VIJAYARAMA RAO: I would like to clarify. Every meeting of Gram Sabha shall be convened by the Executive Officer. Even now it is being convened by the Executive Officer. The meeting shall be presided over by the Sarpanch and in his absence Upa Sarpanch will preside over the meeting. There is no doubt at all as to who will preside over the meeting.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః అధ్యక్షా, విజయరామారావుగారు నేను చెప్పింది వినలేదు. సర్పంచు లేకుంటే ఉపసర్పంచు ఆటోమేటిక్‌గా మీటింగుకు సంబంధించి ప్రిసైడ్ చేస్తారు. అందులో అనుమానం లేదు. వీళ్లందరూ లేకుండా సెక్రటరీ మీటింగును కన్వీన్ చేయవలసిన అవసరం లేదు.

SRI K. VIJAYARAMA RAO: As far as this amendment is concerned, ఈ అమెండుమెంటులో లేని అధికారాన్ని, ప్రిసైడ్ చేసే అధికారాన్ని, మీటింగును కన్వీన్ చేసే అధికారాన్ని ఇస్తున్నారన్నారు. అది కరెక్టు కాదని నేను అంటున్నాను.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డిః కన్వీన్ చేయాలంటే సర్పంచ్ ఓ.కె. చేసిన తర్వాతే చేయాలి. టైము లోపల చేయకపోతే Secretary can take a decision and convene the meeting. ప్రిసైడ్ చేసే విషయంలో సర్పంచ్ లేనపుడు ఉపసర్పంచ్ ప్రిసైడ్ చేస్తారని చెప్పారు. అందులో ఎటువంటి వివాదం లేదు. వాళ్లు చేయదలుచుకుంటే చేస్తారు, వాళ్లు చేయని సందర్భంలో అక్కడ మెంబర్స్‌లో ఎవరో ఒకరు చేసేలా ఆల్టర్‌నేటివ్ సిస్టంను మీరు దీంట్లో ప్రొవైడ్ చేయమంటున్నాం, అందులో పొరపాటు ఏముంది? ఛార్టెడ్ ఎకౌంటెంట్స్ విషయంలో, రిపోర్టులకు సంబంధించి వాళ్లకు వాళ్లే ఫైనలా? వారు ఎవరికి రిపోర్టు చేయాలి? దీని విషయంలో క్లారిటీ లేదు. ఇంతకుముందు నేను చాలా స్పష్టంగా చెప్పాను. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ లాగా ఇక్కడ ఏమైనా అటువంటిది వుందా? దీన్ని వాళ్లకు రెఫర్ చేస్తారా? అదే విధంగా ఈ స్టేట్ ఆడిట్ డిపార్టుమెంటు వారి రిపోర్టులు ఎప్పుడు తయారవుతున్నాయి? కనీసం ఆ డిపార్టుమెంటు చరిత్రలో ఎప్పుడైనా ఈ అసెంబ్లీలో కనీసం ఒక రిపోర్టునైనా పెట్టారా? కనీసం మా పదవీ కాలం పూర్తి అయ్యే లోపల పెడతారా? ఎందుకంటే 1998 నుంచి ఈనాటి వరకు పెట్టలేదు. ఎం దుకంటే టైపిస్టు లేడు, ఎవరూ లేరని అంటారు.

ఇకపోతే రికార్డుల విషయం చెప్పారు. మీదగ్గర చెక్‌లిస్టు ఏమైనా వుంటే మాకు ఇవ్వండి చూస్తాం . నేను పది గ్రామాలు తిరిగాను, ఎక్కడా కూడా చెక్ లిస్టు లేదు. ఎంఆర్‌ఓలను, ఎండిఓలను అడిగాను ఎవ్వరూ చెప్పలేదు. ఏఏ రికార్డులు ఆఫీసుల్లో పెట్టాలో చెప్పాం, ట్రెయినింగ్ ఇచ్చామని చెబుతున్నారు. మేము చెప్పిన తర్వాత కొత్త రికార్డులను తీసుకొచ్చి పెట్టారు. చెక్‌లిస్ట్ వుందని చెప్పగానే సరిపోదు. కాబట్టి మేము చెప్పిన సవరణలు తీసుకరండి. ఈ బిల్లును సమర్ధించాలనే వుంది.

అయితే గ్రామ పంచాయితీలకు సంబంధించి విషయాలను మరింత క్లిష్టతరం చేసే విధానం సరైనది కాదని, మార్పులు చేయమని మరొకసారి మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, రెండు మూడు క్లారిఫికేషన్స్ వున్నాయి, దయచేసి మంత్రిగారు స్వీకరించాలని కోరుతున్నాను. రికార్డులు ఇప్పటి వరకు ఇవ్వనటువంటి పాత సర్పంచుల విషయంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎప్పుడో ఒకసారి బిల్లు, చట్టం తీసుకొస్తున్నాం . ఇవి సమగ్రంగా వుండాలని ఇంతకు ముందు చెబితే మంత్రిగారు దానికి ఏమీ సమాధానం చెప్పలేదు. ఈ బిల్లులో ఆడిటర్స్ 'కూడా ' అని అన్నారు. వాళ్లు సెకండరీగా వుండకూడదు. వాళ్లను ప్రైమరీగా పెట్టండి. కాని ఎక్కడైతే సర్పంచు నాకు కావడం లేదన్నపుడు పర్మిషన్ అడిగితే, పర్మిషన్ ఇచ్చి అప్పుడు ఆడిటర్స్‌ను సెకండరీగా పెట్టండి. ఛార్టర్డ్ ఎకౌంటెంట్స్‌ను ప్రైమరీ చేసి ' వీళ్లని కూడా' అంటే ఎలా? లయబిలిటీ లేని వాణ్ణి పెడుతున్నాం, వాడిదేమి ఉందండీ, ''గుడిసె, గుడిసె మీద తంతె ఒడిసె'' . ఆ పని మాత్రం చేయకండి.

సర్పంచు, ఉపసర్పంచులు మీటింగులు పెట్టకపోతే పదవులను కోల్పోతారని చెప్పారు. కార్యదర్శి మీద డిసిప్లినరీ యాక్షన్ తీసుకుంటామన్నారు. ఇది ఎలా కరెక్ట్? అసలే ఊడబెరుకుతున్నారు, మళ్లీ డిసిప్లినరీ యాక్షనా? అధ్యక్షా, ఈ బిల్లుకు సంబంధం లేదు గాని మంత్రిగారు ఆలోచించవలసిన అవసరం వుంది. ప్రజాస్వామ్యంలో అత్యున్నతమైన ఈ శాసనసభ నుంచి మనం మాట్లాడుతున్నాం . ఇప్పుడు గ్రామ పంచాయితీ కార్యదర్శులకు సంబంధించి రూల్ ఆఫ్ రిజర్వేషన్ లేకపోవడం వల్ల, కొత్త వ్యవస్థ కాబట్టి పెట్టలేకపోతున్నామంటున్నారు, కాని కానిస్టిట్యూషనల్ స్పిరిట్ ఏమంటే ఎక్కడైతే గ్రామ స్థాయి వ్యవస్థ వుందో ఆ పోస్టులలో దామాషా పద్ధతుల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ వుండడం వల్ల ఆ వర్గాలకు మానసిక ధైర్యం వుంటుంది. ఆరోజు రామారావుగారి పుణ్యాన ఊడబెరికేసిన పెత్తందార్లందరినీ, ఉన్నత వర్గాలను ఇప్పుడు మీరు కార్యదర్శులుగా తీసుకొచ్చి పెట్టారు. ఐ యామ్ ఛాలెంజింగ్ ఇట్. పెద్ద వాళ్లంతా వచ్చి ఈ కార్యదర్శుల పోస్టులను ఆక్యుపై చేసుకున్నారు. ఇది కొత్త వ్యవస్థ కాదు. కాని జరిగేందేమిటి? ఎస్.సి, ఎస్.టి., బి.సి. లలో ఒక్కరైనా రిజర్వేషన్ పద్ధతిలో కార్యదర్శిగా వున్నారా? ఇంతకుముందే సోదరులు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి చెప్పారు. ఊడబీకిన విఏఓ లను, పట్వాదారులను సహాయ కార్యదర్శులుగా వేసుకుంటున్నారు. అక్కడ ఒక విలేజ్‌లో సర్పంచుగా ఆమె పైన కూర్చుంటే, సహాయ కార్యదర్శిగా వున్న వ్యక్తి అక్కడికి పోవడం లేదట . ప్రజాస్వామ్య పద్ధతిలో ఆలోచించవలసిన అవసరం లేదా? ఎన్నిసార్లు చెప్పాలి. దయచేసి క్రింది వర్గాల మనోభావాలను కాపాడాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి. శివరామ్: అధ్యక్షా, ఇక్కడ ఒక పాయింట్ వుంది. అక్కడక్కడ కొన్ని పెద్ద గ్రామ పంచాయితీలున్నాయి. ఒక్క పంచాయితీ క్రింద నాలుగైదు గ్రామాలు కూడా వున్నాయి. ఒక్కొక్క గ్రామానికి అయిదారు కిలోమీటర్ల దూరం కూడా వుంది. వాటిని డివైడ్ చేసినపుడు, ఆర్థిక పరిపుష్టి వుంటేనే కుదురుతుంది, లేకపోతే లేదనే ఒక మాట ఇక్కడ వాడారు. వాళ్ల గతి అలాగే వుండాలా? గ్రామ పంచాయితీ హెడ్ క్వార్టరుకో లేదా సర్పంచు, లేదా పంచాయితీ కార్యదర్శి వద్దకు వెళ్లాలంటే పదిహేను కిలోమీటర్లు పోవలసిన గ్రామాలు కూడా మాదగ్గర వున్నాయి. కాబట్టి ఒకే కండిషన్ కాకుండా, కరువుకు ఏవిధంగానైతే అయిదారు కండిషన్స్‌ను క్రైటేరియగా తీసుకుంటున్నారో అదే విధంగా ఇక్కడ కూడా తీసుకోవాలి. There should be a provision for division. కొత్త పంచాయితీల ఫార్మేషన్‌కు అవకాశం కల్పించాలి. అక్కడ స్థానికంగా వున్న పరిస్థితులను మనసులో పెట్టుకుని చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

రా.8.30

శ్రీ శ్రీరామ్ భద్రయ్య(మహబూబాబాద్): అధ్యక్షా, ఈ గ్రామ పంచాయితీ వ్యవస్థలో కార్యదర్శుల మిస్ అప్రాప్రియేషన్ జరిగింది. పది, పదిహేను చెక్కులలో అవినీతి జరిగింది. గ్రామ పంచాయితీ సర్పంచ్, ఇఒల జాయింట్ సిగ్నేచర్ ఉంటుంది.

కాబట్టి మిస్ అప్రాప్రియేషన్ జరిగినప్పుడు జాయింట్ సిగ్నేచర్ కాబట్టి ఇద్దరినీ సస్పెండ్ చేయాలి. మామహబూబాబాద్‌లో ఆ నిధులు దుర్వినియోగం అయ్యాయి. కాబట్టి ఆ ఇద్దరినీ సస్పెండ్ చేసే విధానం ఉండాలి. మహబూబాబాద్‌లో మేజర్ గ్రామ పంచాయితీలో నిధులు బాగా దుర్వినియోగం అయ్యాయని ఒక ఇఒను సస్పెండ్ చేశారు. సర్పంచ్‌ని కూడా సస్పెండ్ చేయమని పంచాయితీరాజ్ శాఖ కమీషనర్‌కు చెప్పినా సంబంధిత డిపిఒ చర్య తీసుకోవడం లేదు. కాబట్టి వారిని ఇద్దరిని సస్పెండ్ చేసి చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పి.శ్రీనివాస రెడ్డిః అధ్యక్షా, రఘువీరా రెడ్డిగారు ఒక మాట అన్నారు. ప్రతి మంచి విషయం కూడా వారికి పనికి రాని విషయం . ప్రభుత్వం ఏ మంచి పని చేసినా తిరస్కరించడం వారి విధానం . మంచి పనులు అన్నీ పనికి రావు. వారి విధానం వేరు. శాసనసభ అత్యున్నతమైన విలువ గలది. మెజారిటీ ప్రభుత్వం ప్రజల అవసరాల మేరకు ఏది చేస్తే బాగుంటుందో అది చేస్తుంది. పశు బలం అక్కరలేదు. భుజబలం అక్కరలేదు. సర్పంచ్‌గారికి సెక్రటరీగారు సహాయకారిగా ఉంటారు. సర్పంచ్‌గారి మీద పెత్తనం చేయడానికి సెక్రటరిగారు లేరు. మినిస్టర్సుకు సెక్రటరీలు, జిల్లాపరిషత్ ఛైర్మన్‌కు సిఇఒ, ఎమ్‌పిపికి ఎమ్‌డిఒ అదే విధంగా గ్రామ పంచాయితీలో సర్పంచ్‌గారికి సెక్రటరీ గారు ఉంటారు. ఆ లోటును భర్తీ చేయడానికి ఆ విధంగా చేశాము. అందువల్ల అలా ఉంచామని మనవి చేస్తున్నాను. ప్రిసైడ్ విషయంలో ఇంద్రసేనారెడ్డిగారు చెప్పారు. రెండు రకాల సమస్యలున్నాయి. గ్రామ సభ ఆరు రోజులకు ఒకసారి జరిగితే దానిలో సర్పంచ్‌కాని, ఉప సర్పంచ్ కాని అధ్యక్షత వహించాలి. ఒకవేళ సమావేశాలు జరపక పోతే నోటీసు ఇచ్చి యాక్షన్ తీసుకుంటారు. గ్రామ పంచాయితీలకు సర్పంచ్, ఉప సర్పంచ్ అధ్యక్షత వహించాలి. గ్రామ పంచాయితీ నెలవారీ సమావేశాలకు సర్పంచ్ లేనప్పుడు ఉప సర్పంచ్, ఉప సర్పంచ్ లేకపోతే సీనియర్ మెంబర్ చేత ప్రిసైడ్ చేయించి ఆ సమావేశాన్ని జరుపుతారని తెలియ చేస్తున్నాను. అదే విధంగా ..........

శ్రీ ఎన్.రఘువీరారెడ్డిః అఫీషియల్ అమెండ్ మెంట్ తీసుకొని రమ్మని చెప్పండి.

శ్రీ పి.శ్రీనివాస రెడ్డిః రెండవది ఈ అపాయింట్‌మెంట్ విషయంలో రిజర్వేషన్ గురించి తిప్పేస్వామిగారు చెప్పారు. ఇంతవరకు భర్తీ చేసిన దానిలో ఎస్‌సి, ఎస్‌టి, బిసిలు లేరని కాదు. రీ డిప్లాయ్‌మెంట్ విషయంలో వారు పూర్తిగా లేకుండా లేరు. వచ్చిన ఉద్యోగావకాశాలలో ఈ క్యాటగిరీకి చెందిన వారు కూడా ఉన్నారు. ఈ గ్రామ కార్యదర్శులను రీడిప్లాయ్‌మెంట్ కాకుండా కొత్తగా అపాయింట్‌మెంట్ చేసే సందర్భంలో జిల్లాను యూనిట్‌గా తీసుకొని ఆయా క్యాటగిరీల ప్రకారం ఎస్‌సి, ఎస్‌టి, బిసిల రిజర్వేషన్ పాటిస్తామని తెలియ చేస్తున్నాను. ఆర్టికల్ 73, 74 ప్రకారం స్థానిక సంస్థలను స్ట్రెంతెన్ చేయడంలో ప్రభుత్వానికి రెండవ అభిప్రాయం లేదు.

ఛైర్మన్ః మినిస్టరుగారు తమరు చెప్పిన అమెండ్‌మెంట్‌ను రూల్సులో ఇన్‌కార్పోరేట్ చేయవచ్చు కదా. ఇక్కడ అమెండ్‌మెంట్ తేనక్కరలేదు.

శ్రీ పి.శ్రీనివాస రెడ్డిః 73, 74లోని 29 అంశాలలో స్థానిక సంస్థలకు అప్పచెప్పడంలో ఇప్పటికే 17 అంశాలను అప్పచెబుతూ జిఒ చేశాము. దానిని ఇంప్లిమెంట్ చేయడానికి సిద్ధంగా ఉంది. ఏ అంశాలు అప్పచెప్పాలో వాటిని ఇంప్లిమెంట్ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. పదకొండవ షెడ్యూల్‌లో అంశాల ప్రకారం అప్పచెబుతుంది. ఆడిట్ విషయంలో గౌరవ సభ్యులు చెప్పారు. రెండు విధాలుగా చేయమని చెప్పాము. ఆడిట్ విషయంలో చాలా జాప్యం జరుగుతుంది. గ్రామ పంచాయితీలకు ఆర్థిక సంవత్సరం ముగిసిన తరువాత ఆడిట్ జరగడం లేదని, రెండు ఆల్టర్‌నేటివ్స్‌గా తీసుకోవడం జరిగింది. ఆ విధమైన అవకాశం కలిగిస్తామని తెలియ చేస్తున్నాను. చెక్‌లిస్టు గురించి ఇంద్రసేనారెడ్డిగారు చెప్పారు. వారికి ట్రెయినింగ్ ఇచ్చిన సందర్భంలో చెక్, సేల్‌డీడ్స్, అంశాలపై రికార్డులు స్పష్టంగా ఉండాలి. గౌరవ కార్యదర్శికి గ్రామ పంచాయితీలో ఈ వ్యవస్థ

ఏర్పాటు చేసిన తరువాత ఏ రికార్డులు ఉండాలో స్పష్టంగా చెప్పడం జరిగింది. దానిని గౌరవసభ్యులకు ఇస్తామని చెబుతున్నాము. కోర్టుల విషయంలో ఆడిట్ విషయంలో కూడా చెప్పారు. The Audit Department will perform the charted accountant work. దాని లెక్కలను వెరిఫై చేస్తుందని చెప్పారు. టు అవైడ్ లిటిగేషన్ ఇన్ ది లోయర్ కోర్ట్. ఇది డిస్ట్రిక్ట్ కోర్టుకు అధికారం ఇచ్చారు. కాబట్టి ఈ విషయంలో.......

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డిః ఈ విషయంలో చార్టర్డ్ అకౌంటెంట్సు ఇచ్చిన రిపోర్టును, ఈ రిపోర్టు మీద అజమాయిషీ ఉందా? ఇవన్నీ చెక్ చేసే సిస్టమ్ ఉందా? ఆడిట్ డిపార్ట్‌మెంట్ చేస్తుందా? లేక కొత్తది ఉందా?

శ్రీ పి.శ్రీనివాస రెడ్డిః అవసరమైతే స్టేట్ ఆడిట్ డిపార్ట్‌మెంట్ అవసరమైతే చెక్ చేస్తుంది.
రా. 8.40

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి ః స్టేట్ ఆడిట్ చేస్తామన్నారు, అంటే వారుచేసిన దానిమీద చెక్ చేస్తారన్నమాట.

శ్రీ పి. శ్రీనివాస రెడ్డి ః అవసరం అనుకొంటే. ఇక సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ చాలా ఉన్నాయి. కేటగిరీవారీగా చూస్తే డ్వాక్రా సంఘాలు 50 ఉన్నాయి, వి.ఎస్.ఎస్. మొదలైనవి ఉన్నాయి. కాబట్టి ఈ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ వారిలోంచి ఒక వ్యక్తిని ఒక వ్యక్తిని సెలక్ట్ చేసుకొంటారు.....

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః ఎవరు చేస్తారు?

శ్రీ పి. శ్రీనివాస రెడ్డి ః వారు చేసుకొంటారు ఎమాంగ్ ది సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్. ఎందుకంటే నెంబర్ ఆఫ్ గ్రూప్స్ ఉన్నాయి. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ సెలక్ట్ చేసి కొఆప్ట్ చేసుకొంటారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి ః సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు సెలక్షనా లేక ఎలక్షనా? మాకు కావలసింది ఎలక్షన్. మీరు సెలక్షన్ పెడతారా లేక ఎలక్షన్ పెడతారా అది చెప్పండి...

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి ః సెల్ఫ్ హెల్ప్ గ్రూపులలోంచి ఎమాంగెస్ట్ దెమ్ ఎలక్ట్ చేసుకొంటారని మంత్రిగారు అంటున్నారు. ఎవరు కన్వీన్ చేస్తారు. వారిలో ఎవరో ఒకరు ఎలక్ట్ అయితే ఆమోద ముద్ర ఎవరు వేస్తారు? మీరు చెప్పినట్టు ప్రతి గ్రామంలో 10, 15, 20 గ్రూప్స్ ఉన్నాయి. వారిలో ఎవరిని సెలక్ట్ చేసుకోవాలనేది గ్రామ పంచాయతీలకు వదలివేయండి. ఆవిధంగా ఎమెండ్‌మెంట్ తీసుకురండి. గ్రౌండ్ రియాలిటీస్ ఏమిటంటే 15, 20 మంది వస్తారు నేను కావాలి, నేను కావాలి అని. హూ ఈజ్ గోయింగ్ టు డిసైడ్ ఇట్? ఎవరిని కోఆప్ట్ చేసుకోవాలనే అధికారం జిల్లా పరిషత్‌లకు, మండలాలకు వున్నట్టే ఇక్కడ పంచాయతీలకు ఇవ్వండి. లెట్ దెమ్ కొఆప్ట్. ఆవిధంగా అఫిషియల్ ఎమెండ్‌మెంట్ తీసుకురండి. ఇక మంత్రిగారు ఇంకొకటి చెప్పారు, అది తప్పు. ఇకపోతే లిటిగేషన్‌ను తగ్గించడానికి వారు మున్సిఫ్ కోర్టు కాకుండా డిస్ట్రిక్ట్ కోర్టుకు వెళ్లవచ్చునన్నారు. వారు డిస్ట్రిక్ట్ కోర్టుకు పోయే అవకాశం ఉందా? దయచేసి మీరుమున్సిఫ్ కోర్టు అనే పెట్టండి. ఇక సెక్రెటరీగారు మీటింగ్ కన్వీన్ చేస్తారన్నారు, అయితే ఎవరు ప్రిసైడ్ చేస్తారనేది ఇందులో స్పష్టంగా లేదు, క్లారిటీ లేదు. ఇప్పుడు అఫిషియల్ ఎమెండ్‌మెంట్ తెస్తామంటున్నారు. అదేవిధంగా ఆడిట్‌కు సబంధించికూడా అఫిషియల్ ఎమెండ్‌మెంట్ తీసుకువస్తామంటున్నారు.....

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి : ఆల్‌రెడీ ఉంది.....

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : ఏమి ఉంది? ఇది తప్పుల తడకగా ఉంది? దయచేసి ప్రిస్టేజ్‌కు పోవద్దు. రేపు దీనిని ఎమెండ్‌మెంట్స్‌తో తీసుకురండి, మేము డిస్కషన్ అవసరం లేకుండానే పాస్ చేస్తాము. నేను చెప్పిన అంశాలు పొందుపరచండి. కొఆప్ట్ చేసుకొనే అధికారం మెంబర్స్‌కు ఇచ్చే అంశం పొందుపరచండి, అట్లాగే ఆడిట్ విషయంలో కూడా అఫిషియల్ ఎమెండ్‌మెంట్ తీసుకురాలేదు. ఇక చార్టర్డ్ ఎకౌంటెంట్‌ను పంచాయత్ షెల్ ఎపాయింట్ అన్నారు. ఇది అస్పష్టంగా ఉంది. కాబట్టి మీరు అఫిషియల్ ఎమెండ్‌మెంట్స్ తీసుకురండి, మీరు టేబుల్ మీద పెడితే ఏమీ మాట్లాడకుండా వి విల్ యాక్సెప్ట్ ఇట్.

చైర్మన్ : రఘువీరారెడ్డిగారూ, ఆక్ట్ తయారైన తరువాత ఇన్‌కార్పొరేట్ చేస్తారు.

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి : ఆక్టులోని సెక్షన్ 266 లోనే ఇది ఉంది. అదేవిధంగా సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ విషయంలో చెప్పారు , ఎవరు సెలక్ట్ చేయాలనేది – కొఆప్షన్ ఇన్ ది మ్యానర్ ప్రిస్క్రయిబ్డ్ అని రూల్స్‌లోపెడతాము.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : నో, నో .....

శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి : కోర్టు విషయం చెప్పారు, లోయర్ కోర్ట్ ఓన్లీ సివిల్ కేసెస్‌కు పరిమితం కాబట్టి క్రిమినల్ అండ్ సివిల్ రెండూ చేసేందుకు డిస్ట్రిక్ట్ కోర్టుకు బదలాయించడం జరిగింది.

SRI N. INDRASENA REDDY ; Is it criminal case to go to Sessions Court?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : విత్ డ్యూ రెస్పెక్ట్ టు ది మినిస్టర్ మున్సిఫ్ కోర్టు అంటే మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు, వారు రెండూ చేస్తారు, క్రిమినల్ కేసులు చేస్తారు, సివిల్ కేసులు చేస్తారు. మంత్రిగారూ, ఐ యామ్ సారీ, వారికి తెలియకుంటే తెలియజెప్పవలసిన బాధ్యత మాపైన ఉంది. సర్పంచును జిల్లా హెడ్‌క్వార్టర్‌కు పొమ్మనడం తప్పు. మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో సివిల్, క్రమినల్ రెండు కేసులూ విచారణ చేస్తారు. అందువల్ల దయచేసి ఎమెండ్‌మెంట్ తీసుకురావాలి. 20 వేల పంచాయతీలకు సబంధించిన దీనిని అంత తొందరతొందరగా చేయవలసిన అవసరం లేదు. ప్లీజ్ కం టుమారో. మీరు ఒప్పుకొన్నది ఒకటి అయితే ఇందులో ఉన్నది మరొకటి. మీరు ఎమెండ్‌మెంట్స్‌తో రండి, వి విల్ అప్రూవ్ ఇట్.

శ్రీ అయ్యాజీ వేమ, మానేపల్లి : అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ డిస్ట్రిక్ట్ మున్సిఫ్ కోర్టు పరిధిలో వున్న వ్యాజ్యాలను డిస్ట్రిక్ట్ కోర్టు పరిధిలోకి తీసుకువస్తామన్నారు. ఇందులో లీగల్ ఆబ్లిగేషన్స్ ఉన్నాయి. టెరిటోరియల్ జ్యూరిస్‌డిక్షన్ పరిధిలో వున్న పంచాయతీలు, ఎం.పి.టి.సి. లు ఎలక్షన్స్ ఏ డిస్ట్రిక్ట్ మున్సిఫ్ కోర్టు పరిధిలో అయితే జరుగుతుందో అదే పరిధిలో పంచాయతీలకు సంబంధించిన విచారణ కూడా జరగాలి. మంత్రిగారికి గాని, ఈ బిల్లును తయారుచేసిన వ్యక్తికిగాని లీగల్ యాస్పెక్ట్స్ మీద అవగాహన లేనట్టు స్పష్టమౌతోంది. ఇక వి.ఎస్.ఎస్.లో రిజర్వేషన్ విధానం లేదు. ఇందులో జిల్లాను యూనిట్‌గా తీసుకోవడం వల్ల కొఆప్టెడ్ మెంబర్స్ కూడా ఒక ప్రాంతానికి పరిమితమైనవారే వుండే అవకాశం వుంది కాబట్టి అలా కాకుండా మండలాన్ని ఒక యూనిట్‌గా తీసుకొనేందుకు ప్రభుత్వం ఏమైనా ఆలోచన చేస్తుందా అని అడుగుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మంత్రిగారికి పదేపదే చెప్పాము. అందరు అధికారులు ఇక్కడ వున్నారు, వారు మంత్రిగారిని గైడ్ చేసే పద్ధతిలో గైడ్ చేయాలి. డిస్ట్రిక్ట్ మున్సిఫ్ అంటే సివిల్ కేసులను చూస్తారు, ఆయన జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఔతున్నారు. కాబట్టి సర్పంచుల విషయంలో, గ్రామ పంచాయతి మెంబర్స్ విషయంలో ఎలక్షన్ పిటిషన్స్ ఓ.పి.లు వేసినప్పుడు ఇట్ ప్యూర్లీ పర్టెయిన్స్ టు డిస్ట్రిక్ట్ మున్సిఫ్. అందువల్ల డిస్ట్రిక్ట్ మున్సిఫ్ అయితే మంచిగా ఉంటుంది, స్పీడీ ట్రయల్ అవుతుంది. అది ఆలోచించాలి. ఇక రెండవది మంత్రిగారు చెపుతున్నారు, అనేక సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల వారు వున్నారు. ఎవరినైనా ఒకరిని లింగ్విస్టిక్ మైనారిటీలాగా గ్రామ పంచాయతీ బాడీ ఎన్నుకోడానికి ఎమెండ్‌మెంటే తేవాలి.....

చైర్మన్ : ఆక్టులో ఉందట....

శ్రీ నోముల నర్సింహయ్య : ఆక్టులో లేదు అది. ఆక్టులో లేదు కాబట్టి తీసుకువస్తే మంచిది. ఇక డిస్ట్రిక్ట్ మున్సిఫ్ వుంటే మంచిది, మరొకసారి మీరు లీగల్‌గా అడగండి, కాస్త ఆలస్యమైనా ఇబ్బంది పడవలసిన అవసరం లేదు. ఇక రిజర్వేషన్ విధానం వుంది, దానిని వేరే రకంగా చేస్తున్నారు. ఎస్.సి., ఎస్.టి. ల గురించి ప్రమేయం లేదు అనను.
రా. 8.50

సిస్టమ్ కొత్తగా వుంది . ఈ సిస్టమ్‌లో వారిని ఫిలప్ చేయండి? ఇబ్బంధి లేదు . ఎస్‌సి, ఎస్‌టి, బిసి .లు వున్నారు . ప్రపోర్షనేట్ పద్ధతిలో లేదు . రూలు ఆఫ్ రిజర్వేషాన్ లేదు . అది చేయాలి . రేపు చర్చ కూడా అవసరం లేదు . రేపు పెట్టండి? డిస్కషన్ లేకుం డా పాసు చేస్తాము .

శ్రీ టి . దేవేందర్ గౌడ్ – రూలు ఆఫ్ రిజర్వేషన్ గురించి నర్సింహయ్యగారు రిపీటెడ్‌గా చెప్పుతున్నారు . ఇక్కడ రూలు ఆఫ్ రిజర్వేషన్ ఖచ్చితంగా ఫాలో చేయడం జరుగుతుంది . జిల్లాను ఒ యూనిట్‌గా తీసుకోవడం జరుగుతుంది .ఎంతెంత మందికి రావాలో ఆ విధంగా ఫిక్సు చేయాలని చెప్పాము . రిడెప్లాయిమెంటు కంప్లిట్ స్టేజికి వచ్చింది . ఏ కెటగిరికి ఎంత వస్తుందొ రిడెప్లాయిమెంటులో అది కూడా వర్కు అవుట్ చేయాలని చెప్పుతున్నాను . రావలసిన క్యాటగిరికి ఏది అయితే వుందో కంపల్‌సరిగా అదే క్యాటగిరితో నింపడం జరుగుతుందని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను .

శ్రీ రఘువిరారెడ్డిగా రు చెప్పారు . వారు ఒకసారి ఆలోచించుకోవాలి . వారు అధికారంలో ఉన్నప్పుడు ఎలక్షన్స్ జరిగాయి . గ్రామస్థాయిలో వున్న సొసైటిస్‌లో కొ – ఆప్షన్ తీసుకోవడం జరిగింది . అధికారాలు తీసుకోవాలనే ఉద్దేశ్యంతో గవరనమెంటు చేత నామినేషన్ చేయించారు . కొంత మందిని కావాలని చేతుల్లోకి తీసుకున్నారు . గ్రామాలలో వున్న డ్వాక్రా గ్రూప్స్ వున్నాయో, గ్రామాలలో పంచాయతిరాజ్ సెక్రటరిస్ వున్నారో, గ్రామ సర్పంచులు వున్నారో, గ్రూపు లీడర్సు ఉన్నారో ఎమాంగ్ గ్రూప్ లీడర్సు ఎన్నుకునే అవకాశాం వుంది . దానికి పంచాయతిలో చేయాలనేది సరైంది కాదు . ఎమాంగ్ గ్రూపు లీడర్సును ఎన్నుకునే విధంగా వుందని నెను గారవ మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ పి . శ్రీనివాస రెడ్డి– ప్రెసైడింగు విషయంలో సెక్షన్ 37 క్లియర్‌గా వుంది . "Safe as otherwise provided by or under this Act, every meeting of Grama Panchayat shall be presided over by the Sarpanch in his absence up-sarpanch and in the absence of both Sarpanch and upa-Sarpanch, by the member chosen by the meeting presided over.... It is very clear. ఆడిట్ విషయంలో సెక్షన్ 3 లో ఆడిట్ విషయంలో – for the purpose of proper maintenance of accounts and the matters connected there with or incidental thereto, it shall be competent for the director of the state audit to issue such directions as deems necessary to the Chief Executive who shall ensure that such directions are carried out by the said local bodies. కోర్టు

విషయంలో రెండవ ఒపినియన్ లేదు . అది రూల్సులో ఫ్రేమ్ చెస్తాము . దానిని పరిధిలోకి తీసుకోము . There is no second opinion about that. గౌరవసభ్యులు ఈ బిల్లును పాసుచెయాలని కోరుతున్నాను .

శ్రీ ఎన్ . రఘువీరారెడ్డి– ప్రొటెస్టు చేస్తాము . ఇక్కడ చట్టాలు చెసుకోవడానికి వచ్చాము . ఇష్టం వచ్చింది వ్రాసి, ఇష్టం వచ్చింది చెప్పేది కాదు . దయచేసి ఆలోచించండి? మంత్రిగారుచదువుతూ అన్నారు . చట్టంలో ఆల్‌రెడి వుంది అని . అలాంటప్పుడు మీరు సర్పంచ్‌గాని, ఉపసర్పంచ్‌గాని ప్రెసైడ్ చెయాలని ఎమెండుమెంటు ఎందుకు తెచ్చారు? ఇప్పుడె చెప్పారు – shall be convened and presided over by the Sarpanch and in his absence by the upa-Sarpanch.. మళ్లీ తీసుకురావలసిన అవసరం ఏమి వుంది? Why it is like that? ....

CHAIRMAN: We are not going into that. If you want to protest, you protest. But, if you go on speaking , there is no end to it.

SRI T. DEVENDER GOUD: There is a lot of difference between Grama Sabha and Grama Panchayat. గ్రామ పంచాయతి ఎప్పుడూ ఒక ప్లేసులో మిటింగు వుంటుంది . ఉపసర్పంచ్ లేకపోతే, వచ్చిన మెంబర్సు నుంచి ఒకరిని ఎనునకుంటారు . మండాలలో, జిల్లాపరిషత్తులలో కూడా అదే వుంది . గ్రామపంచాయతి కూడా ఆ విధంగా జరుగుతుంది . గ్రామ సభ కోసం దీంట్లో మాట్లాము తప్ప , గ్రామ సభ, గ్రామ పంచాయతి అని కన్‌ఫ్యూజన్ వుండదు . మీరు అందరిని కన్‌ఫ్యూజ్ చేస్తున్నారు . ఏక్టు క్లియర్‌గా వుంది . ప్రతిది క్లియర్‌గా డిస్కస్ చేయడం జరిగింది . ప్రతి పాయింటు కూడా క్లియర్‌గా వుంది . ఎక్కడా కూడా కన్‌ఫ్యూజన్ లేదు . ఇది ఒక మంచి ఏక్టు . మంచి సజెషన్స్ ఇచ్చారు . సెల్ఫ్ హెల్పు గ్రూపులు నుంచి తీసుకున్నప్పుడు – యు ఎలౌ , ఎవరు అయినాసరె ఎన్నుకోవడానికి అని మంత్రిగారు చెప్పారు . ఆల్‌రెడి వుంది కదా? While prescribing the rules, we will definitely consider your suggestions. Therefore I request the Members to kindly cooperate with the Government in passing this bill. సమయం రా . 9.00 అయింది . పాసు అయ్యేటట్లుగా కోపరెటు చెయాలని కోరుతున్నా ను .

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి– గ్రామ సభలకు, గ్రామ పంచాయతి మీటింగులకు ఇంతవరకు సర్పంచులుగాని, ఉపసర్పంచ్‌గాని ప్రెసైడ్ చేస్తున్నారు . ఇప్పుడే కాదు – గ్రామసభలు చాలా కాలం నుంచి వున్నాయి . అది తీససుకురావలసిన అవసరం ఏమి వుంది? అందువల్ల చెప్పుతున్నాను . క్లారిటి తీసుకురావలసిన అవసరం వుంది . రెండవది – హోం మినిష్టరుగారు మాట్లాడుతూ అన్నారు – రూల్సులో తీసుకువస్తామని – క్లియర్‌గా వుంది . One representative from each category of self help group / functional group to be elected in a meeting of the self-help groups / functional group, which shall be presided over by the Sarpanch for co-option in the manner prescribed అని వుంది . ఇప్పుడు చేస్తామంటె ఎట్లా సార్ . ఈ చట్టాన్ని ఈ విధంగా పాసు చెయడం చూస్తె, మనం ఏమి మాట్లాడుకుంటునానమో బయట ప్రజలు నవ్వుకుంటారు . "to be, shall be elected amongst themselves" మీరు అది తొలగించండి? అయిపోతుంది కదా? కోఆపెడ్ బాడి అంటె సరిపోతుంది కదా? ఇంకొకటి ఏమిటంటె, ఆల్‌రెడి మా చట్టంలోనే వుంది అంటున్నారు . క్లియర్‌కట్‌గా వ్రాశారు . హోం మినిష్టరుగారూ వినండి? ''Every local body shall engage chartered accountant" అని వుంది . ఇది పెట్టలేదు . లోకల్ ఆడిట్ అయినా చేసుకోవచ్చు . ఏది అయినా చేసుకోవొచ్చు అంటె ఎట్టా? ఇది ఫంక్షన్ కాదు . డిస్కషన్, తీర్మానాలు చేయాలి . అదే తీర్మానం చెస్తారు . చట్టాలు చెసేటప్పుడు అనుకునేది ఒకటి, జరిగేది ఒకటి – ఆయాం వెరి సారి సార్ ..మేము స్ట్రాంగ్‌గా ప్రొటెస్టు చేస్తున్నాము . ప్రజాస్వామ్యయుతంగా మళ్లీ ఒకసారి అప్పీలు చేస్తున్నాను . మీరు కన్‌విన్సు అయ్యారు . We strongly register our protest. Therefore I request the Government to come in a proper form and we will definitely co-operate with the Government in this regard.

CHAIRMAN: The question is:

"That this House disapproves the Andhra Pradesh Panchayat Raj (Amendment) Ordinance, 2002 (A.P. Ordinance No.5 of 2002) promulgated by the Governor on 20th June, 2002".

(PAUSE)

The Motion was negatived and the Statutory Resolution was lost.

CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Panchayat Raj (Amendment) Bill, 2002 be taken into consideration"

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

రా. 9.00

**CLAUSES 2 TO 4**

CHAIRMAN: There are no amendments to Clauses 2 to 4 and they are before the House. The question is:

"That the Clauses 2 to 4 do stand part of the Bill"

(PAUSE)

The Motion was adopted and the Clauses 2 to 4 were added to the Bill.

**CLAUSE 5**

SRI P. SRINIVAS REDDY: Mr. Chairman, Sir, I beg to move:

"That in the Sub-Section (3) of Section 7, add the following at the end:

They shall have the right to speak in and otherwise to take part in the proceedings of any meeting but they shall not be entitled to vote at any such meeting"

CHAIRMAN: Motion moved. The question is:

"That in the Sub-Section (3) of Section 7, add the following at the end:

They shall have the right to speak in and otherwise to take part in the proceedings of any meeting but they shall not be entitled to vote at any such meeting"

(PAUSE)

The Motion wad adopted and the amendment was carried.

CHAIRMAN: The question is:

"The Clause 5 as amended do stand part of the Bill"

(PAUSE)

The Motion was adopted and the Clause 5 as amended was added to the Bill.

**CLAUSE 6**

CHAIRMAN: There are no amendments to Clause 6 and it is before the House. The question is:

"That the Clause 6 do stand part of the Bill"

(PAUSE)

The Motion was adopted and the Clause 6 was added to the Bill.

**CLAUSE 7**

SRI P. SRINIVAS REDDY: Mr. Chairman, Sir, I beg to move:

"That in Clause 7, in Section 20 A, in the Marginal Heading, for the words "Disqualification of Sarpanch or Upa-Sarpanch for failure to close and audit of the account" substitute the words "Disqualification of Sarpanch or Upa-Sarpanch for failure to convene the meetings of Gram Sabha"

CHAIRMAN: Motion moved. The question is:

"That in Clause 7, in Section 20 A, in the Marginal Heading, for the words "Disqualification of Sarpanch or Upa-Sarpanch for failure to close and audit of the account" substitute the words "Disqualification of Sarpanch or Upa-Sarpanch for failure to convene the meetings of Gram Sabha"

(PAUSE)

The Motion was adopted and the amendment was carried.

SRI P. SRINIVAS REDDY: Mr. Chairman, Sir, I beg to move:

"That in Clause 7, in Section 20 B, in the Marginal Heading, for the words "for failure to close and audit of the account" substitute the words "for failure to close audit of the accounts".

CHAIRMAN: Motion moved. The question is:

"That in Clause 7, in Section 20 B, in the Marginal Heading, for the words "for failure to close and audit of the account" substitute the words "for failure to close audit of the accounts".

(PAUSE)

The Motion was adopted and the amendment was carried.

CHAIRMAN: The question is:

"That Clause 7 as amended do stand part of the Bill"

(PAUSE)

The Motion was adopted and the Clause 7 as amended was added to the Bill.

**CLAUSES 8 TO 13, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE**

CHAIRMAN: There are no amendments to Clauses 8 to 13, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That the Clauses 8 to 13, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill"

(PAUSE)

The Motion was adopted and the Clauses 8 to 13, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI P. SRINIVAS REDDY: Mr. Chairman, Sir, I beg to move:

"That the Andhra Pradesh Panchayat Raj (Amendment) Bill, 2002 be passed"

CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Panchayat Raj (Amendment) Bill, 2002 be passed"

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

CHAIRMAN: The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow i.e. on 24th July, 2002.

(The House then adjourned at 9.04 p.m. to meet again at 8.30 a.m. on Wednesday, the 24th July, 2002)